# శ్రీ ధాతృనామ సంవత్సర

## సిద్ధాన్త పంచాఙ్గమ్

## 1996-97



ప్రచురణ: తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

N. Anantha-Padmanabhan

శ్రీయై నమః

శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరాభ్యాం నమః

# శ్రీ ధాతృనామ సంవత్సర

## సిద్ధాన్త పంచాఙ్గమ్

## 1996-97

తిరుమల తిరుపతి దేవస్థానముల ఆస్థాన సిద్ధాన్తి,

శ్రీ తంగిరాల ప్రభాకర పూర్ణయ్య సిద్ధాంతిగారిచే విరచితము.

తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన పణ్డితులు

అప్పికట్ల శ్రీమాన్ పణ్డిత వేదాన్తం దేశికాచార్యులవారిచే పరిష్కృతము

తిరుమల తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారగు

మహారాజశ్రీ ఎమ్. రమేష్‌కుమార్, ఐ.ఏ.ఎస్., గారిచే ప్రకటింపఁబడినది.

తిరుపతి

1996

## శ్రీ వేంకటేశ భగవాన్



ఓమ్ ॥ మర్యాదా శరణం వ్రజేతి వరదా సంసారసింధుస్తదా ।
జానుం సంప్రశ్రితీతి జానుమపి పాణిభ్యాం స్వయం దర్శయన్ ।
శేషాద్రౌ జగతోః స్వ దక్షిణధియాః తిష్ఠద్దయా సాగరః।
పశ్యైశ్రియాంసి చతుర్భుజః కలయతాం శ్రీ శ్రీనివాసః ప్రభుః ॥

కీ.శే. శ్రీమాన్ పణ్డిత వేదాన్తం జగన్నాథాచార్యః
తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన విద్వాన్.

# శ్రీ ధాతృనామ సంవత్సర

# సిద్ధాన్త

# పంచాఙ్గ పీఠికా


పంచాంగకర్త :

తిరుమల తిరుపతి దేవస్థానముల ఆస్థానసిద్ధాంతి అగు

శ్రీ శ్రీ దైవజ్ఞశేఖర బ్రహ్మశ్రీ తంగిరాల చినహనుమత్సిద్ధాంతిగారి కుమారుడు

శ్రీ ప్రభాకర పూర్ణయ్య సిద్ధాంతి

తిరుమల తిరుపతి దేవస్థానముల ఆస్థాన సిద్ధాంతి, STD: 088222 ఫోన్: 5364

(పూర్ణ జ్యోతిర్నిలయం)

రేలంగి - తణుకు తాలూకా,

పశ్చిమ గోదావరిజిల్లా (ఆంధ్ర)

# శ్రీ పద్మావతీ దేవి



ఓమ్ । ఈశానాం జగతోఽస్య వేంకటపతేర్విష్ణోః పరాం ప్రేయసీం ।
తద్వక్షఃస్థల నిత్యవాసరసికాం తత్ క్షాంతిసంవర్ధినీమ్ ।
పద్మాలంకృతపాణిపల్లవయుగాం పద్మాసనస్థాం శ్రియం ।
వాత్సల్యాదిగుణోజ్జ్వలాం భగవతీం వందే జగన్మాతరమ్ ॥

N. Ananthapadmanabh
26



శ్రీరస్తు
శ్రీ లక్ష్మీ వేంకటేశః ప్రసన్నో భవతు
శ్రీ శ్రీనివాసాయ పరస్మై బ్రహ్మణే నమః

# పీఠికారంభః

ఓమ్ । శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే ।
యస్యద్విరదవక్త్రాద్యాః పారిషద్యాఃపరశ్శతమ్ ।
విఘ్నం విఘ్నంతి సతతం విష్వక్సేనం తమాశ్రయే ।
శ్రీమాన్ శ్రీశేషసూర్యో ధరశిఖరసరిస్పందిపాదారవింద-
ద్వంద్వో మందీకృతేందుద్యుతియువిరువిరస్వాన్తసస్వాంత సేతు ।
లక్ష్మీం లక్ష్మీ వియోగాసహవిజహృదయఃకోఽపి కారుణ్యపూర్ణో
దేవశ్శ్రీప్రఫుల్లాంబుజదళనయనస్సర్వదా సర్వదో వః ।
కందర్పకోటి సదృశం కమనీయవేషం ముక్తావళీంలలితకంఠ ముదారహారమ్ ।
పీతాంబరద్యుతి విరాజిత దివ్యదేహం శ్రీ వేంకటేశ వపురాత్మని సన్నిధత్స్వ ।
మానతీత ప్రథిత విభవాం మంగళం మంగళానాం
వక్షఃపీఠిం మధువిజయినో భూషయన్తీం స్వకాన్త్యా ।
ప్రత్యక్షానుశ్రవిక మహిమ ప్రార్థినీనాం ప్రజానాం
శ్రేయోమూర్తిం శ్రియమశరణస్త్వాం శరణ్యాం ప్రపద్యే ।
శ్రీ విష్ణుచిత్తకుల నందనకల్పవల్లీం శ్రీరంగరాజహరిచందన యోగదృశ్యామ్ ।
సాక్షాత్ క్షమాం కరుణయా కమలామివాన్యాం గోదామనన్యశరణశ్శరణం ప్రపద్యే ।
నిత్యోర్ధ్వపుండ్రవిలసన్ముఖాంబుజం లలితోపవీతకలితోరువక్షసమ్ ।
కరపద్మవజ్రకలితత్రిదండకం కలయే యతీంద్రమహనీయవిగ్రహమ్ ।
ఆరోగ్యం పద్మబంధుర్వితరతు సతతం సంపదం శీతరోచిః ।
భూలాభం భూమిపుత్రస్సకలగుణయుతాం వాగ్విభూతిం చ సౌమ్యః ।
సౌభాగ్యం దేవమంత్రీ వితరతు సతతం భార్గవశ్శౌర్యమార్కిః ।
ధైర్యం రాహుశ్శ్రీకీర్తిం సకలభ యుతాం కేతురిష్టార్థసిద్ధిమ్ ।

అబ్దాదౌ బంధుసంయుక్తో మంగళస్నానమాచరన్ । వస్త్రైరాభరణైర్దేహమలంకృత్య తతశ్శుచిః ॥
శ్రీ వేంకటాచలాధీశం శ్రీనిధిం కరుణానిధిమ్ । నమస్కృత్యహృషీకేశం యతిరాజం చ నిత్యశః ॥
సంవత్సరఫలం సమ్యగ్యశ్శృణోత్యేకమానసః। దద్యుర్మనోరథం సర్వం దేవతాఃఫలముత్తమమ్॥
జ్యోతిశ్శాస్త్రం మహాపుణ్యం ప్రమాణత్వేన నిశ్చితమ్ । చంద్రార్కౌ తత్రసాక్షిత్వం భజేతేనిశ్చలంయుతః॥
యథాశిఖామయూరాణాంనాగానాంమణయోయథా । తథా వేదాంగశాస్త్రాణాం జ్యోతిషం మూర్ధ్ని సంస్థితమ్॥

శ్రీవత్స జన్మాఽఖిల సౌరతంత్ర సిద్ధాంత విజ్ఞానమతిర్హ నామాన్ ।
శ్రీ తంగిరాలాన్వయజోఽహమార్యఃశ్రీ శేషశైలేశ కృపావిశేషః ॥
సోహం యథామతి మతాని విమృశ్య విద్వదాచారరీతిమవిలంఘ్య గురూపదేశమ్ ।
శ్రీ వేంకటేశకృపయా వితనోమి సాంగం పంచాంగమత్ర విబుధాస్సదయా భవంతు ॥

### గురువందనమ్

దైవజ్ఞ ప్రథమస్య పూర్ణ యశసశ్శ్రీలాంపూర్ణస్య యః
పుత్రశ్శ్రీ సిద్ధన్తి వంశజని ముఖ్యప్రాజ్ఞశాస్త్రీ కృతీ ।
సూర్యార్యాది పురాతనాధ్భుతసిద్ధాంతేషు గోలాదివి-
త్రిస్కంధాంబుధిపారగం మమ గురుం వందే సదా శ్రేయసే ।

### దైవజ్ఞ ప్రశంసా, దైవజ్ఞ వివాహః

శ్రీ వేంకటేశా నృసింహలాట శేషాదిదేవై రభిరక్ష్యమాణమ్ ।
గోదావరీ పశ్చిమయోజనాంత శ్రీగౌతమీతీర విరాజమానమ్ ।
శ్రీవేదవేదాంగ విదుత్తమైర్బుధైః జ్యోతిర్విదగ్రేసర పండితైశ్చ ।
ఉద్యైర్వదాన్యైరభిభూషితం చ చకాస్తి రేలంగిపురం మనోజ్ఞమ్ ।

యద్వంశే బహువశ్చ్యతిష్మ్యతివిధా సజ్జ్యోతిషే పండితాః
శ్రీవత్సాభిధగోత్రజాస్త దనుమత్స్వాతామహో౽త్యంతధీః ।
శ్రీమత్పండిత పార్శ్వధామ హనుమాన్వేదార్థవిత్సాత్త్విక-
స్తత్తత్కర్మసు కాలనిర్ణయకృతే పంచాంగకర్తా పురా ।

తస్యాత్మజో వేంకటకృష్ణ సోమయాజీసు సిద్ధాన్తవిదగ్రగణ్యః
శ్రీరామభక్తః ప్రతివత్సరం సత్పంచాంగమత్యంతముదా౽కరోచ్చ
జ్యాయాన్ వేంకటహనుమాన్ ద్వితీయోఽస్య పూర్ణదైవజ్ఞ
స్తార్తీయో౽హం హనుమాన్ వేంకటకృష్ణాఖ్యదైవవిత్పుత్రాః

సత్పారద్యమాతా హనుమత్సిద్ధాంతినః తృతీయస్తేషు
ప్రభాకరపూర్ణశర్మాహం శ్రీనివాసకరుణాకాంక్షీ
అమార్యం స్వవనోంగి౽రో౽ ప్రియముఖరావత్సర్చ్యాసాన్మాపి
నాచార్యావరాన్నయా మమనసా శ్రీతాతపాదం గురుమ్
పంచాంగం విరచయ్య వేంకటపతేః పాదాబ్జయోరర్పితం
పశ్చ్రియాంపి దయామయః కలయ తాం శ్రీ వేంకటేశః ప్రభుః

తిరుమల తిరుపతి దేవస్థానముల ఆస్థాన సిద్ధాంతి.

## అథ బ్రహ్మణః ఆయుః ప్రమాణాదికం

శ్రీమద్భగవద్దివ్యనాభికమల జాతస్య పరార్థద్వయజీవినః చతుర్ముఖస్య బ్రహ్మణః పరమాయుః వర్ష శతమేవ । తత్ప్రమాణ సౌరాబ్దాః 31104000 కోట్లయః । ద్వితీయ పరార్థే ప్రథమవాసరే గతఘటికాదయః ఘడి 17 విఘ 42 ప్రాణకాల (0) గుర్వ క్షరోచ్ఛారకాలః 3 నిమేషః 19లవ త్రుటయః 3 సంప్రతి చతుర్థ్రేత్రుటౌ గతసౌర మాసాదయః 2,14,27,32 ఇదానీం శ్వేతవరాహకల్పే స్వాయంభువాద్యాః షణ్మనవో గతాః సప్తమే వైవస్వత మన్వంతరే 27 మహాయుగాని గతాని. అథ 28 తమే మహాయుగే వర్తమానం కలియుగం వ్యవహ్రియతే.

"యుగంభవేత్ వత్సర పంచకేన యుగాని తు ద్వాదశ వర్షషష్ట్యాం" అను ప్రమాణముచే ప్రభవాది 5 సం॥ రములు ఒక యుగము చొ॥న (5X12 60) 12 యుగములుగా నగుచున్నది. ఇట్లుగ కృష్ణయజుర్వేద తైత్తిరీయ బ్రాహ్మణము 10 ప్ర॥ పాఠకము, 4వ అనువాకము చెప్పుచున్నది.

1 2 3 4 5

సంవత్సరోఽసి, పరివత్సరోఽసి, ఇదావత్సరోఽసి, ఇదువత్సరోఽసి, ఇద్వత్సరోఽసి

। ఇతి । ఇందులకు విద్యారణ్య భాష్యము.

ప్రభవాదిషు షష్టి సంవత్సరేషు ఏకైకస్మింశ్చక్రమేణ సంవత్సర పరివత్సరాది శబ్దాః వర్తన్తే ...............హే అగ్నేత్వం సంవత్సరోసి ప్రభవాది రూపోసి, పరివత్సరోసి -- విభవ రూపోసి, ఇదావత్సరోసి - శుక్లరూపోసి, ఇదువత్సరోసి - ప్రమోదరూపోసి. ఇద్వత్సరోసి - ప్రజాపతిరూపోసి, పంచస్వేతేషు అనుగతాకారః వత్సరః ఏతద్రూపోసి.

ఏవమంగిరశ్శ్రీముఖ భావ యుగాదిషు ఏకాదశసు పంచకేషు యోజయితవ్యం.

అనగా, ప్రభవాది అయిదు సంవత్సరములు, "1. సంవత్సరము, 2. పరివత్సరము, 3. ఇదావత్సరము, 4. ఇదువత్సరము, 5. ఇద్వత్సరము" అను నామములు కలవై యున్నవి. ఇటులనే మిగతా ప్రతి అయిదు సంవత్సరములకు నామములు తెలియుదగియున్నది. ఇప్పుడు బృహస్పతి దేవతాకముగు ద్వితీయ యుగమున (వర్తమానమున పంచవత్సరాత్మకమగు ద్వితీయ యుగమున) 5వది అగు రుద్రదేవతాక, ఇద్వత్సర నామముగల ఈ ధాత (ధాతృ) నామ సం॥రమునందు రజతదానము విశేష పుణ్య ఫల ప్రదము.

దయా సముద్రుడగు శ్రీ వేంకటేశప్రభువు అన్నియును శుభప్రదములుగను, సుఖప్రదములుగను ఉండునట్లు అనుగ్రహింతురుగాక.

# శ్రీ తిరుపతి (వేంకటాద్రి) నగర్యాః

విషువచ్ఛాయాంగులాని 2-55 అక్షాంశాః + 13.44

భూమధ్యాత్ దేశాంతరకాలః ఘ॥ 0-29 గం. + 0-12 విః

అయనాంశాః భా. 23-48.23

స్ఫుటలగ్న ప్రమాణ, పుష్కరకాలాః

| | | | | | |
|---|---|---|---|---|---|
| మేషస్య | 4-28 | 3-3 | తులాయాః | 5-18 | 4-14 |
| వృషభస్య | 5-4 | 2-22 | వృశ్చికస్య | 5-31 | 1-17 |
| మిథునస్య | 5-30 | 4-24 | ధనుషః | 5-19 | 3-43 |
| కర్కాటకస్య | 5-28 | 1-16 | మకరస్య | 4-44 | 2-13 |
| సింహస్య | 5-10 | 3-38 | కుంభస్య | 4-14 | 3-23 |
| కన్యాయాః | 5-6 | 2-23 | మీనస్య | 4-8 | 0-58 |

ఈ లగ్న ప్రమాణములు ఈ కాలమునకు తిరుపతికి చేయబడినవి. ఇవియే స్ఫుటలగ్న ప్రమాణములుగ గ్రహించవలెను. తిరుపతి ప్రాంతంలోని అలవాటులో ఉన్న పాతలగ్న ప్రమాణములు ప్రాచీనకాలములో సాధించబడినందున పరిగ్రాహ్యములు గావు.

తిరుపతి నుండి రాజమండ్రికి దేశాంతరకాలము

| సాయనమాసము | మేష | వృషభ | మిథున | కర్కాటక | సింహం | కన్యా |
|---|---|---|---|---|---|---|
| | + ౩౨ | + ౩౯ | + ౪౫ | + ౪౮ | + ౪౫ | + ౩౯ |
| | తులా | వృశ్చిక | ధనుః | మకర | కుంభ | మీన |
| | + ౩౨ | + ౨౪ | + ౧౬ | + ౧౯ | + ౧౬ | + ౨౪ |

పై సంస్కార విఘడియలను తిథ్యాదికమునందు మేషాది సాయన మాసారంభ దినమున సంస్కరించగా రాజమండ్రికి సూర్యోదయాది కాలమగును. మాసాది నుండి తిరిగి మాసాంతము వరకు అనుపాతముచే మధ్యదినము లందు సంస్కరించవలెను.

పరమ దినప్రమాణం 32-2, పరమ క్షయదిన ప్రమాణం 27-57

# తిరుపతి (వేంకటాద్రి) ప్రాంతమందు సూర్యోదయాస్తమయ కాలములు

| 1996 నెల | తేది | సూ. ఉ. గం.-ని. | సూ. అ. గం.-ని. | 1996-97 నెల | తేది | సూ. ఉ. గం.-ని. | సూ. అ. గం.-ని. |
|---|---|---|---|---|---|---|---|
| మార్చి 1996 | 20 | 6-20 | 6-20 | | 30 | 6-06 | 6-01 |
| | 25 | 6-17 | 6-20 | అక్టోబర్ '96 | 1 | 6-06 | 6-00 |
| | 30 | 6-14 | 6-20 | | 5 | 6-06 | 5-57 |
| ఏప్రిల్ | 1 | 6-12 | 6-20 | | 10 | 6-07 | 5-54 |
| | 5 | 6-09 | 6-21 | | 15 | 6-08 | 5-51 |
| | 10 | 6-06 | 6-22 | | 20 | 6-08 | 5-48 |
| | 15 | 6-03 | 6-22 | | 25 | 6-09 | 5-46 |
| | 20 | 5-59 | 6-23 | | 30 | 6-10 | 5-54 |
| | 25 | 5-57 | 6-24 | నవంబర్ | 1 | 6-11 | 5-43 |
| | 30 | 5-55 | 6-24 | | 5 | 6-12 | 5-41 |
| మే | 1 | 5-54 | 6-24 | | 10 | 6-14 | 5-39 |
| | 5 | 5-53 | 6-25 | | 15 | 6-16 | 5-39 |
| | 10 | 5-51 | 6-27 | | 20 | 6-18 | 5-38 |
| | 15 | 5-50 | 6-28 | | 25 | 6-21 | 5-38 |
| | 20 | 5-49 | 6-30 | | 30 | 6-24 | 5-39 |
| | 25 | 5-48 | 6-31 | డిసెంబరు | 1 | 6-24 | 5-39 |
| | 30 | 5-48 | 6-32 | | 5 | 6-26 | 5-40 |
| జూన్ | 1 | 5-48 | 6-33 | | 10 | 6-29 | 5-42 |
| | 5 | 5-48 | 6-34 | | 15 | 6-32 | 5-44 |
| | 10 | 5-48 | 6-36 | | 20 | 6-34 | 5-46 |
| | 15 | 5-49 | 6-37 | | 25 | 6-37 | 5-49 |
| | 20 | 5-50 | 6-38 | | 30 | 6-40 | 5-52 |
| | 25 | 5-51 | 6-38 | జనవరి '97 | 1 | 6-40 | 5-52 |
| | 30 | 5-52 | 6-40 | | 5 | 6-42 | 5-56 |
| జూలై | 1 | 5-52 | 6-40 | | 10 | 6-43 | 5-58 |
| | 5 | 5-54 | 6-40 | | 15 | 6-44 | 6-01 |
| | 10 | 5-55 | 6-40 | | 20 | 6-45 | 6-04 |
| | 15 | 5-56 | 6-40 | | 25 | 6-45 | 6-07 |
| | 20 | 5-58 | 6-40 | | 30 | 6-44 | 6-08 |
| | 25 | 5-59 | 6-39 | ఫిబ్రవరి | 1 | 6-44 | 6-10 |
| | 30 | 6-00 | 6-38 | | 5 | 6-43 | 6-11 |
| ఆగష్టు | 1 | 6-00 | 6-37 | | 10 | 6-42 | 6-14 |
| | 5 | 6-01 | 6-36 | | 15 | 6-40 | 6-15 |
| | 10 | 6-02 | 6-34 | | 20 | 6-38 | 6-16 |
| | 15 | 6-03 | 6-31 | | 25 | 6-36 | 6-17 |
| | 20 | 6-04 | 6-28 | మార్చి | 1 | 6-32 | 6-18 |
| | 25 | 6-04 | 6-26 | | 5 | 6-30 | 6-18 |
| | 30 | 6-05 | 6-22 | | 10 | 6-27 | 6-19 |
| సెప్టెంబరు | 1 | 6-04 | 6-21 | | 15 | 6-24 | 6-20 |
| | 5 | 6-05 | 6-18 | | 20 | 6-20 | 6-20 |
| | 10 | 6-05 | 6-16 | | 25 | 6-17 | 6-20 |
| | 15 | 6-06 | 6-12 | | 30 | 6-14 | 6-20 |
| | 20 | 6-06 | 6-08 | ఏప్రిల్ | 5 | 6-9 | 6-21 |
| | 25 | 6-06 | 6-04 | | 8 | 6-6 | 6-21 |

శ్రీ మహాగణపతయేనమః

# ఉపయుక్త శ్లోకములు
# నిత్యధ్యాన శ్లోకములు

**శ్రీ గణేశ స్తోత్రం**

శ్లో॥ శ్రీమద్గణేశం విధిముఖ్య వంద్యం గౌరీసుతం విఘ్నతమోదినేశం ।
కళ్యాణ సంవర్ధిత భక్తలోకం సర్వార్థ సిద్ధ్యర్థమహం భజామి ॥

**శ్రీ సరస్వతి స్తోత్రం**

శ్లో॥ సరస్వతి త్వయందృష్ట్వా । వీణాపుస్తకధారిణీ ।
హంసవాహన సంయుక్తా । విద్యాదానకరీమమ ॥

**శ్రీ వేంకటేశ్వర స్తోత్రం**

శ్లో॥ శ్రియఃకాన్తాయ కళ్యాణ । నిధయే నిధయేఽర్థినాం ।
శ్రీ వేంకట నివాసాయ । శ్రీనివాసాయ మంగళం ॥

**శ్రీ భూదేవి స్తోత్రం**

శ్లో॥ విష్ణుశక్తి సముత్పన్నే । శంఖవర్ణ మహీతలే ।
అనేక రత్న సంభూతే । భూమిదేవి నమోస్తుతే ॥

**శ్రీ గురు ప్రార్థన**

శ్లో॥ నిత్యానందైక కందాయ । నిర్మలాయచిదాత్మనే ।
జ్ఞానోత్తమాయ గురవే । సాక్షిణే బ్రహ్మణేనమః ॥

**పరమ భాగవతోత్తములు**

శ్లో॥ ప్రహ్లాద నారద పరాశర పుండరీక ।
వ్యాసాంబరీష శుక శౌనక ।
భీష్మ దాల్భ్యాన్, రుక్మాంగదార్జున ।
వశిష్ఠ విభీషణాదీన్ పుణ్యానిమాన్ పరమభాగవతాన్ స్మరామి

**వ్యాసప్రార్థన**

శ్లో॥ అచతుర్వదనో బ్రహ్మ । ద్విబాహురవరోహరిః ।
అఫాలలోచన శ్శంభు । ర్భగవాన్ బాదరాయణః ॥

నవగ్రహ ప్రార్థన

శ్లో॥ నమస్సూర్యాయ చంద్రాయ । మంగళాయ బుధాయచ ।
గురు శుక్ర శనిభ్యశ్చ । రాహవే కేతవేనమః ॥

గోమాత ప్రార్థన

శ్లో॥ గావో మేమాతరస్సర్వా । గావోమే పితరస్సదా ।
గావో మమాగ్రతస్సంతు । గావోమే సంతుపృష్ఠతః ।
గావోమే పార్శ్వతస్సంతు । గవాంబ్యందేవసామ్యహం ॥

బిల్వవృక్ష ప్రార్థన (మారేడు)

శ్లో॥ త్రిదళం త్రిగుణాకారం । త్రినేత్రంచ త్రియాయుధం ।
త్రిజన్మ పాపసంహారం । ఏకబిల్వం శివార్పణం ॥

అశ్వత్థ ప్రార్థన (రావిచెట్టు)

శ్లో॥ మూలతో బ్రహ్మరూపాయ । మధ్యతో విష్ణురూపిణే ।
అగ్రత శ్శివరూపాయ । వృక్షరాజాయతేనమః ॥

సంధ్యా దీపం ప్రార్థన

శ్లో॥ శుభం భవతు కల్యాణి । ఆరోగ్యం ధనసంపదం ।
మమశత్రు వినాశాయ । సాయం జ్యోతిర్నమోస్తుతే ॥

వాల్మీకి ప్రార్థన

శ్లో॥ కూజన్తం రామ రామేతి । మధురం మధురాక్షరం ।
ఆరుహ్య కవితా శాఖాం । వన్దే వాల్మీకి కోకిలం ॥

ఔషధ సేవ

శ్లో॥ ధన్వంతరిం గరుత్మంతం । ఫణిరాజంచ కౌస్తుభం ।
అచ్యుతం చామృతం చంద్రం । స్మరేదౌషధకర్మణి ॥

చంద్ర దర్శనం (నెంపొడుపు)

శ్లో॥ క్షీరసాగర సంపన్న । లక్ష్మీప్రియ సహోదర ।
హిరణ్య మకుటాన్ భాస్వత్ । బాలచంద్ర నమోస్తుతే ॥

పరాశర ప్రార్థన

శ్లో॥ ధర్మజ్ఞం ధార్మికం ధీరం । ధర్మాత్మానం దయానిధిం ।
ధర్మశాస్త్ర ప్రవక్తారం । పరాశరమునింభజే ॥

తులసీ ప్రార్థన

శ్లో॥ యన్మూలే సర్వతీర్థాని । యన్మధ్యే సర్వదేవతాః ।
యదగ్రే సర్వవేదాశ్చ । తులసీంత్వాం నమామ్యహమ్ ॥

సూర్యస్తవం

శ్లో॥ ఉదయే బ్రహ్మరూపశ్చ । మధ్యాహ్నేతు మహేశ్వరః ।
అస్తకాలే స్వయం విష్ణుః । త్రిమూర్తిశ్చ దివాకరః ॥

ప్రదక్షిణ నమస్కారం

శ్లో॥ అన్యథా శరణం నాస్తి । త్వమేవ శరణం మమ ।
తస్మాత్ కారుణ్య భావేన । రక్షరక్ష జనార్దన ॥
రక్షరక్ష పరమేశ్వర
రక్షరక్ష గణాధిప
రక్షరక్ష మహేశ్వరి

నిద్రలేచునపుడు (భూ ప్రార్థన)

శ్లో॥ సముద్ర వసనే దేవీ । పర్వతస్తన మండితే ।
విష్ణుపత్ని నమస్తుభ్యం । పాదస్పర్శం క్షమస్వమే ॥

కర దర్శనం

శ్లో॥ కరాగ్రే వసతే లక్ష్మీః । కరమధ్యే సరస్వతీ ।
కరమూలే స్థితా గౌరీ । ప్రభాతే కరదర్శనం ॥

భుజించునపుడు

శ్లో॥ అన్నం బ్రహ్మరసో విష్ణుర్భోక్తా దేవో మహేశ్వరః
ఏవం సంచిత్య భుంజానో దృష్టిదోషైర్నలిప్యతే ॥

భుజించిన పిదప

శ్లో॥ అగస్త్యం కుంభకర్ణంచ । శమ్యంచ బడబానలం ।
ఆహార పరిణామార్థం । స్మరామిచ వృకోదరం ॥

** ** **

శ్లో॥ శ్రీ కల్యాణ గుణావహం రిపుహరం దుస్స్వప్న దోషాపహం
గంగాస్నాన విశేషపుణ్యఫలదం గోదాన తుల్యంనృణాం ।
ఆయుర్వృద్ధిదముత్తమం శుభకరం సంతాన సంపత్ప్రదాం
నా నా కర్మ సుసాధనం సముచితం పంచాంగ మాకర్ణ్యతాం ॥

| | | | |
|---|---|---|---|
| కలియుగాబ్దములు | 5097 | శ్రీ శంకరాచార్యాబ్దములు | 2068 |
| విక్రమార్క శకాబ్దములు | 2053 | శాలివాహన శకాబ్దములు | 1918 |
| హిజరీ శకాబ్దములు | 1416-17 | శ్రీరామానుజాబ్దములు | 979 |
| శ్రీమధ్వాచార్యాబ్దములు | 879 | భారత స్వతంత్రాబ్దములు | 49 |
| ఆంధ్రరాష్ట్రావతరాబ్దములు | 40 | ఇంగ్లీషు | 1996-97 |

## నవనాయక నిర్ణయము

| | | | | | |
|---|---|---|---|---|---|
| రాజా | -- | బుధః | అర్ఘాధిపతిః | -- | శుక్రః |
| మంత్రీ | -- | శనిః | మేఘాధిపతిః | -- | శుక్రః |
| సైన్యాధిపతిః | -- | శనిః | రసాధిపతిః | -- | గురుః |
| సస్యాధిపతిః | -- | కుజః | నీరసాధిపతిః | -- | కుజః |
| ధాన్యాధిపతిః | -- | రవిః | శుభులు 4 + పాపులు 5 = 9 మొత్తం. | | |

## ఉపనాయక నిర్ణయము

| | | | | | |
|---|---|---|---|---|---|
| పురోహితః | -- | కుజః | నరాధిపతిః | -- | శనిః |
| పరీక్షకః | -- | కుజః | గ్రామాధీశః | -- | కుజః |
| గణకః | -- | బుధః | వస్త్రాధీశః | -- | గురుః |
| గ్రామనాయకః | -- | శనిః | రత్నాధీశః | -- | కుజః |
| దైవజ్ఞః | -- | శుక్రః | వృక్షాధిపతిః | -- | రవిః |
| రాష్ట్రాధిపతిః | -- | బుధః | జంగమాధిపతిః | -- | కుజః |
| సర్వదేశోద్యోగాధిపతిః | -- | శనిః | సర్పాధిపతిః | -- | బుధః |
| అశ్వాధిపతిః | -- | శనిః | మృగాధిపతిః | -- | శుక్రః |
| గజాధిపతిః | -- | కుజః | శుభాధిపతిః | -- | బుధః |
| దేవాధిపతిః | -- | కుజః | స్త్రీణామధిపతిః | -- | శుక్రః |
| పశూనామధిపతిః | -- | శుక్రః | శుభులు 9 + పాపులు 12 = 21 మొత్తం. | | |

# సంవత్సర ఫలిత సారాంశము

అస్మిన్ శకే శా॥ శాలివాహనః చాంద్ర సౌరమానవశాదయం శ్రీధాత (ధాతృ) నామ సం॥ బార్హస్పత్యమానేన శ్రీశాలివాహనే శ్రీ 'విరోధి' వత్సరః గురూదయవశాదయం వైశాఖాద్యః.

అత్ర ప్రభవాదిక్రమేణ శేష (షష్టి) పంచవత్సరాత్మక యుగాని భవంతి. తదుక్తం శ్రీ పతినా యుగంభవేద్వత్సర పంచకేన యుగానితు ద్వాదశ వర్ష షష్ట్యాం. తత్రైతేషాం యుగానాం మధ్యే బృహస్పతి దేవతాకం ద్వితీయ యుగం వర్తమానం, తత్రైవ సంవత్సర పరివత్సర పంచానాం మధ్యే వర్తమానం బృహస్పతి దేవతాకం ద్వితీయ యుగం. పంచవత్సరాత్మక ద్వితీయ యుగే సంవత్సర పరివత్సరేడా వత్సరానువత్సరేద్వత్సరాణాం పంచానాం మధ్యే రుద్ర దేవతాకే ద్వత్సర నామకః శ్రీధాతృ నామ సంవత్సరః అస్మిన్నిద్వత్సర నామ సంవత్సర ధాతృసంవత్సరే రజితదానం విశేష కర్తవ్యం, తత్పూర్వ వర్షే రజితదానాత్పూర్ణ ఫలం స్మృతం. ఈ సంవత్సరము నవనాయకులలో నల్వురు శుభులు, ఐదుగురు పాపులైరి. 21 మంది ఉపనాయకులలో 9 మంది శుభులు, 12 మంది పాపులైరి.

రాత్రి యందార్ద్రా ప్రవేశము సస్యవృద్ధి, పశునాయకుడు బలరాముడు, గోష్ఠాకార ప్రాపకుడు శ్రీ కృష్ణుడు, గోష్ఠ బహిష్కర్త యముడు, పశుక్షేమము శ్రద్ధ అవసరము. 3 కుంచముల వర్షము అందు 8 భాగములు సముద్రములందును, 9 భాగములు పర్వత ప్రాంతములందును, 3 భాగములు భూమి యందును వర్షించును. 16 వీసములలో 7½ వీసముల పంట పండును. అందు మొదటి పంట విస్తారము. చైత్రపూర్ణిమ సంపూర్ణ చంద్ర గ్రహణము, మాఘబహుళ అమావాస్య అన్యగాన దృశ్యాదృశ్య సూర్యగ్రహణము అధికాషాఢమాసము, దేవదేవుడు శ్రీ వేంకటరమణునికి రెండు బ్రహ్మోత్సవములు ఇందు విశేషములు.

| | | | |
|---|---|---|---|
| ర చం కు<br>శ కే | శు | | |
| బు | వర్షలగ్నము | | ల |
| గు | | | రా |

| | | | |
|---|---|---|---|
| కు శ<br>కే | ర బు | శు | |
| చం | జగల్లగ్నము | | |
| గు | | | ల<br>రా |

వర్షలగ్నమును పరిశీలించగ లగ్నమున కర్మమున ఐదుగ్రహముల పంచగ్రహకూటమి కలదు. అందు అధికార వ్యాపార మహాగ్రహములకు పీడ కల్గినది. ధన స్థానమున పూర్ణ ధనవ్యయ కారకుడు రాహువు (ధనాగారమునకు చిల్లు), రాజ్యాధిపతి గ్రహమునకు భాగ్యస్థితి, లగ్నమునకు పూర్ణగురుని శుభదృష్టి కల్గినది. పరిశీలించగ క్రమ కష్టనష్టములు ఉపద్రవములు యుద్ధ భయములు, అధికధనవ్యయములు కల్గును. తూర్పు ఈశాన్య దిశలందధికారిష్టములు, సంకటములు, అటువిటి నష్ట నాశనములు, ప్రజాపీడలు.

జగల్లగ్నమును పరిశీలించగ ధన, అధికార గ్రహములకు షష్టాష్టక దోషస్థితి, కేంద్రములందు పండాం పాపగ్రహముల ప్రాబల్యము వున్ననూ గురుశుక్రుల స్వక్షేత్రస్థితి వలన కొంతవరకు శాంతిదాయకమని చెప్ప వచ్చును. భారతవర్షమున శుభమహాదశ వుండుట చాలా విశేషము. వ్యయ గ్రహప్రాబల్యమధికముగానుండ మూలధనవ్యయములు, తరచు వాహన ప్రమాదములు, అధికారిక దుర్వ్యయములు సూచించుచున్నవి. ఏప్రిల్, మే ప్రాంతము లందు ధాన్యాదులకుసమధరలు, ఉత్తరాది ప్రాంతములందరిష్టములు, ఏవ స్త్రీం ప్రాభవమధికము. అధికార వర్గ మార్పులు, ముఖ్యులకు పరీక్షాకాలము, వ్యవసాయ ఫలపుష్ప వనములభివృద్ధి సాధకములు. వృత్తివారలకు పురోభివృద్ధి, సంస్థలందు ఉపద్రవములు సమ్మెలు మొదలగు సూచనలు. జూన్, జూలై ప్రాంతములందు బంగారు రాగి లోహ వ్యాపారములలో అవకతవకలు, ఉపద్రవములు, కొంతవరకు శాంతి, ఆగష్టు, సెప్టెంబరులందు అధికార వర్గ స్వల్ప మార్పులు, దేశఖ్యాతి, విజయము, జలవృష్టి, దుర్భిక్షత, ఆహార పదార్థములకధిక ధరలు ఈ సమయమున దక్షిణాది ప్రాంతమున అరిష్టములు, అహంకారములు, అక్టోబరు, నవంబరు ప్రాంతములందు జలప్రవాహములు, జలములందు గాలి ప్రమాదములు, అధికారులకు ప్రజాపీడన, రక్షకభటుల వర్గ అశాంతి, మెట్టభూములు విశేషపంటలు. డిశంబరు, జనవరి ప్రాంతములందు వ్యాపార సంస్థలందు దాడులు ప్రజా వ్యాపారములందు అస్థిమితములు, అనావృష్టి, అధికశీతలత, ఫిబ్రవరి, మార్చి లందు ప్రజోత్సాహకార్యములు, ఆడంబరములరీత్యా అధికధన వ్యయములు, ధాన్యాదులకధిక ధరలు, క్రీడారంగ విజయములు మొదలగు ఫలితములుండును.

మొత్తము మీద జూలై నుండి డిశంబరు, మార్చి తరువాత వాతావరణములు భేదముగను దుర్భిక్షములు, అరాచకములు వుండును. పరిపాలన ప్రజారంజకముగ వుండును. ఈసమయములందు అతివృష్టి, అనావృష్టి, ఉష్ణ దాహక, వర్ష వాతావరణములు అధికముగ వుండును. కేంద్ర మంత్రివర్గం స్థిరంగ వుండును. రాష్ట్ర ప్రభుత్వం జూన్, సెప్టెంబరు మాసములందు పడిదుడుకులు ఎదుర్కొన్న వలసి వచ్చిననూ ప్రజారంజకముగా పరిపాలన కల్గును. మొత్తం మీద సంవత్సర ఫలితములో సంవత్సర పూర్వార్థము బాగున్నది. దైవకార్యములు అధికముగ కల్గును.

కలియుగ నాథుడు, కామితార్థ ప్రదాయి, సర్వాకర్షిత సౌందర్య స్వరూపుడు శ్రీ లక్ష్మీ వేంకటరమణుడు లోకమునకు శాంతి రక్షణ, సన్మార్గములను కల్గించుగాక.

మంగళమహత్

శుభంభూయాత్

## కర్తరీ నిర్ణయము

ది. 4-5-1996 వైశాఖ బహుళ పాడ్యమి శనివారం డొల్లు కర్తరీ ప్రారంభము. 10-5-96 వైశాఖ బహుళ అష్టమీ శుక్రవారం రాత్రి 4-33 నిలకు కృత్తిక కార్తె (అగ్ని) నిజ కర్తరీ ప్రారంభము. 28-5-96 దశమీ మంగళవారం కర్తరీ త్యాగము.

## మౌఢ్య నిర్ణయము

గురుమౌఢ్యము: 6-1-1997 మార్గశిర బహుళ తదియా మంగళ వారం ప్రాగస్తమిత గురు మౌఢ్యమి ప్రారంభమయి, పుష్య బహుళ అష్టమీ శనివారం 1-2-97 తేదీ పశ్చాదుదిత గురు మౌఢ్యత్యాగమగును.

శుక్రమౌఢ్యము: 6-6-1996 జ్యేష్ఠ బహుళ పంచమీగురువారం పశ్చాదస్తమిత శుక్ర మౌఢ్య ప్రారంభమయి 16-6-96 అధికాషాఢ శుద్ధ పాడ్యమి ఆదివారం త్యాగమగును. మరల 25-2-97 మాఘ బహుళ తదియా మంగళవారం ప్రాగస్తమిత శుక్రమౌఢ్యము ప్రారంభమయి శ్రీఈశ్వరనామ సంవత్సరము వైశాఖ శుద్ధవిదియా గురువారం 8-5-97 తేదీ త్యాగము అగును.

## పుష్కర నిర్ణయము

25-12-96 మార్గశిర బహుళపాడ్యమీ బుధవారం రాత్రి (26-12-96)కు శ్రీ తుంగభద్రానదీ పుష్కరములు ప్రారంభమగును.

## గ్రహణ నిర్ణయములు

### చంద్రగ్రహణము

తేది 3-4-96 చైత్ర పూర్ణిమా బుధవారం రాత్రి (తెల్లవారితే 4 తేదీ గురువారం) హస్తా నక్షత్రమునందు కల్గును. గ్రస్తాస్తమయ అద్భుత చంద్ర గ్రహణము రాహుగ్రస్తము, కృష్ణవర్ణము - పశ్చిమదిశ స్పర్శ - నైఋతిదిశ మోక్షము.

| | |
|---|---|
| స్పర్శకాలము రాత్రి ఐ.ఎస్.టి. | గం. 3-51 ని. |
| నిమీలన కాలః | 4-57 |
| మధ్యకాలః | 5-40 |
| ఉన్మీలన కాలః (4వ తేది ఉదయం) | 6-22 |
| శుద్ధ మోక్ష కాలః | 7-27 |
| గ్రహణాద్యంత పుణ్యకాలః | 3-36 |



### నిత్యభోజన ప్రత్యాబ్దికాది నిర్ణయము

ఈ గ్రహణము తెల్లవారుఝామున కల్గి సూర్యోదయానంతరము విడుటచే పగటి యందు ప్రత్యాబ్దికాదులు యధాకాలమున ఆచరించి కర్తలు భుజింపవచ్చును.

గ్రస్తే చంద్రే త్వంగతే చేత్తదహ్ని కుర్యాత్ప్రత్యాబ్దం యధాకాలమే చేత్యుక్తత్వాత్ నిత్యభోజనంతు అస్మిన్ గురువాసరే రాత్రౌ శుద్ధ చంద్ర బింబందృష్ట్వా భుంజీయాత్. గ్రస్తాస్తమానంతు రవీందూ ప్రాప్నుతోయది తయోః పరేద్యు

దుద యేష్వార్ఘ్యా ధ్యన హరేన్వరః అను కారికననుసరించి నిత్యభోజనం రాత్రి శుద్ధచంద్ర బింబము చూచిన తరువాత భుజింపవలెను.

ఈ గ్రహణము హస్తానక్షత్రము - కన్యారాశి యందు కలుగుటవలన హస్త నక్షత్రము కన్యారాశి వారు చూడరాదు. యథాప్రకారము శాంతి జరిపించుకొనవలెను.

## సూర్యగ్రహణము

తేదీ 9-3-1997 మాఘ బహుళ అమావాస్యా ఆదివారం పూర్వాభాద్రా నక్షత్రము కుంభరాశి యందు చూడామణి నామక కేతుగ్రస్త ముఖ్యమానోదయ సూర్యగ్రహణము కలుగును. ఇది సూర్యోదయానంతరము 11 నిమిషములు మాత్రము కన్పించును. తిరుపతి ప్రాంతమునకు సూర్యోదయము 6-17 ని॥లు గ్రహణమోక్షం 6-28 ని॥లు. ఇది ఆంధ్రప్రదేశ్ నందు దృశ్యాదృశ్యముగ వుండును.

## చాంద్రమానాబ్ద ఫలము

శ్లో॥ అబ్దేతు ధాతా నిఖిలాధరిత్రీ ప్రదాయినీ సర్వజనేప్సి తార్థాన్ ।
భూదేవ భూ భృన్నికరాశ్చ సర్వేమఖ క్రియాద్యుత్సవ తత్పరాః స్యుః॥

ఈ సంవత్సరము "ధాతృ" సంవత్సర మగుట వలన భూమి సర్వజనాల కోరిక ప్రకారం నిర్మాణములభివృద్ధి కలుగును. సస్య వృద్ధి, పశు వృద్ధి, మధ్యమము. బ్రాహ్మణులు, రాజులు దైవకార్యములు చేయుట యందాసక్తి కల్గివుందురు.

## బార్హస్పత్య మానాబ్దఫలము

శ్లో॥ విరోధి వత్సరే లోకాః పరస్పర విరోధినః ।
భూరి భూత యుతా భూమి ర్భూరి వారిసమాకులా ॥

బార్హస్పత్యమానమున "విరోధి" సం॥ర మగుట వలన జనులందు స్నేహ శాంతులు లోపించు చుండును. భూమి పూరకములుగను, స్వల్ప పశువృద్ధితోనూ వుండును. వర్ష సమృద్ధి కలుగును.

## గురూదయాబ్ద ఫలము

శ్లో॥ వైశాఖే ధర్మనిరతాః ప్రజా స్స్యుర్భూమి పాస్సదా ।
సంపూర్ణ ఫలదా ధాత్రీ ద్విజాశ్చాధ్వర తత్పరాః ॥

రాజులు ప్రజలు ధర్మాసక్తి కల్గివుందురు. జలప్రవాహములు అధికము. ధాన్యము ధరలు మిశ్రమముగా నుండును.

## పశుపాలకాది నిర్ణయము

ఈ సంవత్సరము పశుపాలకుడు బలరాముడు, గోష్ఠాగార ప్రాపకుడు శ్రీకృష్ణుడు. గోష్ఠాద్బహిష్కర్త యముడు గాన పశువులందు క్షీర సమృద్ధి మధ్యమము. వాని గురించి అధిక శ్రద్ధలు అవసరము. క్షీర ధరలధికము మొదలగు ఫలితములు.

## రాజా బుధః ఫలం

శ్లో॥ బుధేబ్ద వార్షేత్వ వరం సస్యం శ్రేష్ఠంచ వృష్టిర్మిపీడితానాం ।
ప్రభూత వాయుర్భువి మధ్య వృష్టిర్గదాహతః ప్రోద్గత రాజ కోపః ॥

రాజ బుధుడౌట వలన సస్యములు బాగుగ ఫలించును. పూర్వ సస్యములు బాగుండును. శాస్త్రకారులకు, కళాకారులకు, రచయితలకు ప్రోత్సాహ కాలము. వాయుపీడ అధికము. వాతావరణ కాలుష్యం అధికము. ముఖ్య అధికారులకు భయం. పరీక్షా కాలము.

## మంత్రి శనిః ఫలం

శ్లో॥ మంద వృష్టిర్మంద సస్యం సర్వే పాపరతానరాః ।
ప్రజాపీడాభవేన్నిత్యం సూర్య పుత్రస్య మంత్రితః ॥

తక్కువ వర్షములు తరుచు కురియుట, ధాన్యాదులకు ధరలు పెరిగి పెంపాటు, స్వల్ప ధాన్య పంటలు, యాంత్రిక, తైలవ్యాపార రంగము లవ్వి వృద్ధి కల్గును. ప్రజలందు అనారోగ్యము హెచ్చును

## సేనాధిపతిః శనిః ఫలం

శ్లో॥ అధర్మిణో నృపాస్సర్వాహినాః పాపకృతో నరాః ।
పరస్పరం క్షోభకృతః సేనాధీశశనైశ్చరే ॥

ప్రజలకు రక్తకళటుల ద్వారా అనారోగ్యములు, నలుపు పంటలు నల్లని ధాన్యములు బాగుగ పండుట, చోర వాహన బాధలధికమగుట, రాజకీయ పడిదుడుకులు పెంపాటు

## సస్యాధిపతిః కుజః ఫలం

శ్లో॥ సువృష్టి పూర్వదేశేషు సమ్యగ్దా శ్చణ కాదయః ।
రక్త భూమిస్తు ఫలితా పూర్వస స్యాధి పేకుజే ॥

కందులు, మిర్చి, వేరుశనగ, ఎరుపు పుష్పములు విరివిగ ఫలించును ఎరుపు భూములు విశేషముగ పండును. కీటక బాధ అధికము.

## ధాన్యాధిపతిః రవేః ఫలం

శ్లో॥ మధ్యవృష్టిః ఫలం స్వల్పమ వర్తంచ మహద్భయం ।
రక్త సస్యాని జాయంతే మార్యేధాన్యాధి పేపలి ॥

గోధుములు, ఎరుపు ధాన్యములు, పులవలు, ప్రత్తి, మామిడి, కొబ్బరి మొదలగు వానికి ధరలు స్వల్పముగ హెచ్చి తగ్గును. ధరలు కంట్రోలగును. బంగారాది లోహములకు ధరలు పెరిగి పెంపాటు, గూండాల వలన, రక్తకళటుల వలన ముప్పు కల్గ మందును.

## అర్ఘాధిపతిః శుక్రః ఫలం

శ్లో॥ అర్ఘాధిపే యదాశుక్రే సర్వ ధాన్యార్ఘ వృష్టి కృత్ ।
శ్వేత ధాన్యం మహర్ఘితః సుభిక్షం స్యాన్న భూతలే ।

వస్త్రములు, దూది, పట్టు, రాగి, తెలుపు ధాన్యములు, చెక్కెర, మొదలగునవి సుభిక్షముగ నుండును. లోహముల ధరలు మధ్యమములు.

## మేఘాధిపతిః శుక్రః ఫలం

శ్లో॥ అతివృష్టి స్సుభిక్షంచ సస్య వృద్ధిర్నిరామయః ।
క్షీర ప్రదాస్సదాగావః శుక్రే మేఘాధి పేసతి ।

అతివృష్టి, సుభిక్షము సంవత్సర ఉత్తరార్థము వరకు వర్షములు, పశుక్షీర వృద్ధి కల్గును.

## రసాధిపతిః గురుః ఫలం

బంగారము, వెండి, నెయ్యి మొదలగు ధరలు ప్రజల కందుబాటులో నుండును, వర్షాధిక్యత హెచ్చు, పప్పు, చింత పండు, ఉప్పు మొదలగు వాటికి కాలమానము కొంతవరకు అనుకూలము.

## నీరసాధిపతిః కుజః ఫలం

ఇందు ఫల, పుష్ప జాతులు సమృద్ధి, చందనము, కట్టెలు ధరలు హెచ్చు తగ్గులు. ఇనుము, మిర్చి, [illegible] ఎరువులు. ధాన్యం, బియ్యం ధరలు కంట్రోలు అగును.

## ఆఢక స్థితి నిర్ణయం

3 కుంచముల వర్షము, అందు 8 భాగములు సముద్రము లందును, 9 భాగములు పర్వతము లందును, 3 భాగములు భూమి యందును వర్షించును. ఈ వర్ష కుంచము ఉగాది నుండి 20-3-96 నుండి 11-5-96 వైశాఖ బహుళ నవమి వరకూ బాల్య బ్రాహ్మణుని చేతి యందును. మే నుండి సెప్టెంబరు 28 తేదీ వరకూ యువ్వన బ్రాహ్మణుని చేతి యందును, 3-2-97 పుష్య బహుళ ఏకాదశి వరకూ బాల్య బ్రాహ్మణుని చేతి యందును, తరువాత సంవత్సరాంతం వరకూ యువ్వన బ్రాహ్మణుని చేతి యందును వుండును. బాల్య బ్రాహ్మణుని చేతి యందుండు కాలమున అనుత్సాహము, యువ్వన బ్రాహ్మణుని చేత యందుండు సమయమున పాలు, ధాన్యాదులు మధ్యమ ఉత్పత్తి కల్గును, సామాన్యము

## రవి వార ఫలం

13-4-96 దశమీ, తత్కాల ఏకాదశీ శనివారం సాయంత్రం మేషరాశి ప్రవేశము, ఇందు సుభిక్షము, వర్షములు, అధిక ధరలు, కలహములు, అల్ప వృష్టి, రాత్రి యందార్ద్రా నక్షత్రమున ప్రవేశమగుటచే సస్యాభివృద్ధి [illegible] మఘాది తృతీయ మందగుటచే వర్షాభావము హెచ్చు.

## చంద్ర వార ఫలం

కృష్ణ శుక్ల ప్రతిపత్ శనివారమగుటచే సామాన్య ఫలితము, ప్రజానాశము. మహిపతులకు వ్రత భంగము. ఆషాఢ శుక్ల పంచమి శనివారమగుటచే అన్ని ప్రాంతములందు భయోత్పాతములు, పాడి పంటలు [illegible]

కల్గును. ఆషాఢ శుక్ల నవమి స్వాతి కల్గుటచే గాలి అధికము. బీజవృద్ధి తక్కువ. పుష్య బహుళ అమావాస్య శుక్రవారమగుట వలన సంక్రాంతి తరువాత సుభిక్షము, చోరుల వలన, దుర్మార్గుల వలన ధన, మాన, ప్రాణ హానులు మొదలగు ఫలితములు సూచించు చున్నది.

* * *

## పురోహితాది ఉపనాయక ఫల నిర్ణయం

పురోహిత, గణక, పరీక్షకాది ఉపనాయకులు -- గ్రహములు శుభులైన శుభఫలములను, పాపులైన పాప ఫలితములను ఇచ్చెదరు.

## మకర సంక్రమణ పురుష లక్షణము

ది. 14-1-1997 తేదీ శ్రీధాతృనామ సం॥ర పుష్య శుద్ధ ౬ మంగళవారం ఉ.ఘ. ౫-౧౯ వి.లకు ఉ.గం.8-46 ని॥లకు ఉత్తరాభాద్రా నక్షత్రము, పరిఘయోగము, కౌలవ కరణము, కుంభలగ్నము నందు రవి మకరరాశిలోనికి ప్రవేశము కలుగును.

మహోదర నామధేయము - చోరులకు సుఖము, బిల్వోదక స్నానం - మహాభయం, తిలాక్షతాధారణ - తిలల కధికధరలు, హరితవస్త్ర ధారణ - యుద్ధభయం, కుంకుమ చందనగంధలేపనం - స్త్రీలకు దోషము, వకుళ పుష్పం - ఆకలి భయము, ముత్యాల ఆభరణం - శుభదాయకం, తామ్రపాత్రయందు భోజనం - రాగిలోహ నాశనకరం, భక్ష్యాహారం - విప్రులకు వృద్ధి, మామిడిపండు భోజనం - పశుల కరిష్టం, వరాహ వాహనము - రాజ పీడ, అసి (కత్తి) ఆయుధము - వ్యాధివృద్ధి, కాంచన (పచ్చని) ఛత్రధారణము - శుభప్రదము, ఉత్తర దిగ్గమనం - తద్దేశారిష్టం, నిలబడే అవస్థ - అల్పకల్లోలము, లజ్జాచేష్ట - ప్రజా సౌఖ్యం మొదలగు లక్షణములు కల్గి మకర సంక్రమణ పురుషుడు వుండును.



ఇందు శుక్లపక్షము - ప్రజలకు రాజులకు పీడ (అధికార పీడ), షష్ఠి తిథి - కలహము, మంగళవారం - ప్రజా దుఃఖము, ఉదయకాలము - అధికారుల సమస్యలు, కుంభలగ్నము - రోగోపద్రవములు, తృతీయ ముహూర్తము - అధిక ధరలు, మున్నగు ఫలితములు కలుగును.

కందాయ ఫలములు

| అశ్వి | భర | కృత్తి | రోహి | మృగ | ఆర్ద్రి | పున | పుష్య | ఆశ్లే | మఘ | పుబ్బ | ఉత్త | హస్త | చిత్త |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 3 | 6 | 1 | 4 | 7 | 2 | 5 | 0 | 3 | 6 | 1 | 4 | 7 | 2 |
| 0 | 1 | 2 | 0 | 1 | 2 | 0 | 1 | 2 | 0 | 1 | 2 | 0 | 1 |
| 4 | 2 | 0 | 3 | 1 | 4 | 2 | 0 | 3 | 1 | 4 | 2 | 0 | 3 |
| **స్వాతి** | **విశా** | **అనూ** | **జ్యేష్ఠ** | **మూలం** | **పూ-షా** | **ఉ-షా** | **శ్రవ** | **ధని** | **శత** | **పూ-భా** | **ఉ-భా** | **రేవ** | |
| 5 | 0 | 3 | 6 | 1 | 4 | 7 | 2 | 5 | 0 | 3 | 6 | 1 | |
| 2 | 0 | 1 | 2 | 0 | 1 | 2 | 0 | 1 | 2 | 0 | 1 | 2 | |
| 1 | 4 | 2 | 0 | 3 | 1 | 4 | 2 | 0 | 3 | 1 | 4 | 2 | |

ఇందలి బేసి సంఖ్యలు శుభలాభమును, సమసంఖ్యలు సమఫలమును, శూన్య సంఖ్యలు శూన్య ఫలితమునిచ్చును. మొదటనున్న రోగ భయమును, మధ్య నున్న మనోభీతిని, చివరనున్న హానిని తెలుపును. ఒక్కొక్క సంఖ్య 4 మాసములుండును.

## ఆదాయవ్యయములు -- రాజపూజ్యావమానములు

| రాశి | ఆదాయం - వ్యయం | రాశి | రాజపూజ్యం-అవమానం |
|---|---|---|---|
| మేషం | 5 - 5 | మేషం | 3 - 1 |
| వృషభం | 14 - 11 | వృషభం | 6 - 1 |
| మిథునం | 2 - 11 | మిథునం | 2 - 4 |
| కర్కాటకం | 11 - 8 | కర్కాటకం | 5 - 4 |
| సింహం | 14 - 2 | సింహం | 1 - 7 |
| కన్య | 2 - 11 | కన్య | 4 - 7 |
| తుల | 14 - 11 | తుల | 7 - 7 |
| వృశ్చికం | 5 - 5 | వృశ్చికం | 3 - 3 |
| ధనుస్సు | 8 - 11 | ధనుస్సు | 6 - 3 |
| మకరం | 11 - 5 | మకరం | 2 - 6 |
| కుంభం | 11 - 5 | కుంభం | 5 - 6 |
| మీనం | 8 - 11 | మీనం | 1 - 2 |

సర్వాదాయము 105 - సర్వవ్యయము 96 = మిగులు +9.

## వర్ష ధాన్య ప్రమాణములు

వర్షం 5, ధాన్యం 9, శీతం 17, తృణం 9, ఉష్ణం 11, మాధురం 13, ప్రజావృద్ధి 15, నాశ 15, రాజవిద్వేషం 11, ఉద్రేకం 5, పుణ్యం 5, పాపం 5, వ్యాధి 19, ఉపశమనం 15, ఆహారం 9, అనాహారం 13, జననం 13, మరణం 9, దేశోపప్లవం 9, దేశస్వాస్థ్యం 9, చోరభయం 13, శాంతి 13, అగ్నిభయం 13, శాంతి 13, మృగోపద్రవం 11, క్షామం 5, కీటక భయం 5, నాశ 13, మూషికవృద్ధి 13, నాశ 5, సర్పోపద్రవం 7, నాశ 7, కామం 15, క్రోధం 13, లోభం 19, మోహం 19, మదం 15, మాత్సర్యం 19, సుఖం 7, దుఃఖం 7, భోగం 11, విడంబం 7, మహోపద్రవ 13, ద్వేషం 15, స్నేహం 17, అప్రతిష్ఠ 9, ద్యూతం 3, మత్తత 13, పురుషోత్పత్తి 5, స్త్రీ ఉత్పత్తి 13, ధాతువృద్ధి 3, భయం 9, శౌర్యం 15, దుష్టశిక్షణ 3, శిష్టపరిపాలన 3, సత్యం 19, అసత్యం 19, విశ్వాసం 5, అవిశ్వాసం 7, దయ 9, నిర్దయ 11, న్యాయం 13, అన్యాయం 15, జ్ఞానం 5, అజ్ఞానం 13, కాపట్యం 17, విస్ఫుటం 9, ధార్మికం 17, అధార్మికం 1, పక్షి వృద్ధి 3, నాశ 2, గోవృద్ధి 4, నాశ 4, మహిషవృద్ధి 2, నాశ 5, మృగవృద్ధి 4, ఛాగవృద్ధి 1, నాశ 2, వైశ్యవృద్ధి 3, నాశ 3, శూద్ర వృద్ధి 5, నాశ 2, మ్లేచ్ఛ వృద్ధి 4, నాశ 4, సంకర వృద్ధి 3, నాశ 4, వనచరత్వం 2, నాశ 2, అశ్వవృద్ధి 4, నాశ 4, గజవృద్ధి 4, నాశ 2, ఉష్ట్రవృద్ధి 1, నాశ 1, విప్రవృద్ధి 4, నాశ 2, క్షత్రియవృద్ధి 4, నాశ 1, మరకతవృద్ధి 4, మాణిక్యవృద్ధి 3, వజ్రవృద్ధి 4, వైఢూర్యం 5, గోమేధికవృద్ధి 1, ఇతర రత్నములు 1, క్షుధా 15, తృష్ణ 11, నిద్ర 3, ఆలస్యం 1, ఉద్యోగం 5, శాంతం 11, క్రోధం 3, దంభం 1, మిత్రభేదం 13, ఇష్టత 7, అతివృష్టి 15, అనావృష్టి 15, స్వచక్రభయం 5, పరచక్రభయం 13, రస నిష్పత్తి 11, ఫలనిష్పత్తి 9.

* * *

## సంవత్సరఫలము

| | | | | | |
|---|---|---|---|---|---|
| అశ్విని | పుష్యమి | స్వాతి | అభిజిత్ం | వార్షి | అర్థలాభము |
| భరణి | ఆశ్లేష | విశాఖ | శ్రవణం | " | మనస్తాపము |
| కృత్తిక | మఖ | అనూ | ధనిష్ఠ | " | రాజపూజ్యత |
| రోహిణి | పుబ్బ | జ్యేష్ఠ | శత | " | యుద్ధభయము |
| మృగ | ఉత్తర | మూల | పూ.భా. | " | అలంకారప్రాప్తి |
| ఆర్ద్ర | హస్త | పూ.షా. | ఉ.భా. | " | రోగభయము |
| పునర్వసు | చిత్త | ఉ.షా | రేవతి | " | ఆయుర్వృద్ధి |

## 1996-97 శ్రీ ధాత్రి నామ సంవత్సర కార్తెలు, వృష్టి నిర్ణయములు

| సం. | కార్తెలు | తేదీలు | వారం | ప్రవేశం | నక్షత్రం | గణం | రాశి | జంతువులు | ఫలితములు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | భరణి | 27-4-96 | శని | ఉ.9-35 | ఆశ్లేష | రాక్షస | కర్కాటకం | పిల్లి | అనావృష్టి, దాహకం |
| 2. | కృత్తిక | 10-5-96 | శుక్ర | రా.4-33 | ధనిష్ఠ | రాక్షస | కుంభం | గుర్రం | అనావృష్టి,మేఘాడంబరత |
| 3. | రోహిణి | 25-5-96 | శని | రా.1-53 | పుబ్బ | మనుష్య | సింహం | ఎలుక | ఉష్ణం, వాయుమిశ్రితం, స్వల్ప వర్షం |
| 4. | మృగశిర | 7-6-96 | శుక్ర | రా.1-31 | శత | రాక్షస | కుంభం | గుర్రం | నిర్జలనావృష్టి, వాయు ప్రాబల్యం |
| 5. | ఆర్ద్ర | 21-6-96 | శుక్ర | రా.1-26 | మఖ | రాక్షస | సింహం | ఎలుక | సమోష్ణం, సస్యోచితం |
| 6. | పునర్వసు | 5-7-96 | శుక్ర | రా.4-05 | పూ.భా. | మనుష్య | కుంభం | సింహం | సస్యోచితవృష్టి |
| 7. | పుష్యమి | 20-7-96 | శని | రా.6-33 | పుబ్బ | మనుష్య | సింహం | ఎలుక | అతివృష్టి, వర్షములు |
| 8. | ఆశ్లేష | 3-8-96 | శని | ఉ.6-01 | ఉ.భా. | మనుష్య | మీనం | గోవు | సువృష్టి, ఖండప్రాంతం |
| 9. | మఖ | 16-8-96 | శుక్ర | రా.4-45 | ఉత్తర | మనుష్య | కన్య | గోవు | సువృష్టి, సస్యోచితం |
| 10. | పుబ్బ | 30-8-96 | శుక్ర | రా.1-14 | ఉ.భా. | మనుష్య | మీనం | గోవు | సువృష్టి, సస్యోచితం |
| 11. | ఉత్తర | 13-9-96 | శుక్ర | రా.7-03 | ఉత్తర | మనుష్య | కన్య | గోవు | అతివృష్టి, మేఘాడంబరత |
| 12. | హస్త | 27-9-96 | శుక్ర | ఉ.9-15 | ఉ.భా. | మనుష్య | మీనం | గోవు | అతివృష్టి, జలప్రవాహములు |
| 13. | చిత్త | 10-10-96 | గురు | ఉ.10-26 | ఉత్తర | మనుష్య | కన్య | గోవు | సువృష్టి సస్యానుకూలం |
| 14. | స్వాతి | 24-10-96 | గురు | ఉ.8-05 | ఉ.భా. | మనుష్య | మీనం | గోవు | అనావృష్టి జలప్రవాహము |
| 15. | విశాఖ | 6-11-96 | బుధ | ప.3-11 | పుబ్బ | మనుష్య | సింహం | ఎలుక | అనావృష్టి, చలి, తుషారం |

## శ్రీ ధాత్రినామ సంవత్సరములో గ్రహసంచారములు

### రవిచారః

చైత్ర శుద్ధ ౧౦ శని, మేషే రవిః, వైశాఖ బ.౧౨ మంగళ వృషభే; జ్యేష్ఠ బ.౧౪ శుక్ర మిథునే, నిజాషాఢశుద్ధ ౧ మంగళ కర్కాటకే, శ్రావణ శు.౨ శుక్ర సింహే, భాద్రపద శు.౪ సోమ కర్కాటకే, ఆశ్వయుజ శు.౫ గురు తులాయాం; కార్తీక శు.౬ శని వృశ్చికే, మార్గశిర శు.౫ ఆది ధనుషి, పుష్య శు.౬ మంగళ మకరే; మాఘ శు.౫ బుధ కుంభే, ఫాల్గుణ శు.౬ శుక్ర మీనే రవిః.

### కుజసంచారః

వైశాఖ శు.౬ బుధ మేషే స్వక్షేత్రే, జ్యేష్ఠ బ.౩ మంగళ వృషభే, నిజాషాఢ శు.౧ మంగళ మిథునే, శ్రావణ బ.౨ శుక్ర కర్కాటకే, ఆశ్వయుజ శు.౭ శని సింహే, మార్గశిర శు.౭ మంగళ కన్యాయాం, ఫాల్గుణ ౧౫ సోమ, సింహే వక్రకుజః.

### బుధచారః

చైత్ర శు.౧౨ గురు మీనే, బ.౨ శుక్రమేషే, వైశాఖ బ.౫ మంగళ వృషభే, వైశాఖ బ.౧౪ గురు మేషేవక్రీ, జ్యేష్ఠ బ.౬ శుక్ర వృషభే; అధికాషాఢ శు.౧౩ శని మిథునే; బ.౧౩ శని కర్కాటకే; నిజాషాఢ శు.౧౩ ఆదిసింహే, శ్రావణ శు.౫ సోమ కన్యాయాం; భాద్రపద శు.౬ బుధ సింహేవక్రీ, భాద్రపద బ.౮ శుక్ర కన్యాయాం, ఆశ్వయుజ శు.౧౨ బుధ

# 1996-97 శ్రీ ధాత నామ సంవత్సర మాసాధిపతులు

| నెం. | ఇంగ్లీషు తేదీలు | తెలుగు మాసములు | అశ్విని మఖ మూల | భరణి పుబ్బ పూషా | కృత్తిక ఉత్తర ఉషా | రోహిణి హస్త శ్రవణం | మృగ చిత్త ధనిష్ఠ | ఆర్ద్ర స్వాతి శతభిషం | పునర్వసు విశాఖ పూభా | పుష్యమి అనూరాధ ఉభా | ఆశ్లేష జ్యేష్ఠ రేవతి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 20-3-96 | చైత్రం | బుధుడు | గురుడు | చంద్రుడు | శుక్రుడు | రవి | రాహువు | కేతువు | శని | కుజుడు |
| 2 | 18-4-96 | వైశాఖం | శని | కుజుడు | బుధుడు | గురుడు | చంద్రుడు | శుక్రుడు | రవి | రాహువు | కేతువు |
| 3 | 18-5-96 | జ్యేష్ఠం | రాహువు | కేతువు | శని | కుజుడు | బుధుడు | గురుడు | చంద్రుడు | శుక్రుడు | రవి |
| 4 | 17-6-96 | అధిక ఆషాఢం | శుక్రుడు | రవి | రాహువు | కేతువు | శని | కుజుడు | బుధుడు | గురుడు | చంద్రుడు |
| 5 | 16-7-96 | నిజాషాఢం | గురుడు | చంద్రుడు | శుక్రుడు | రవి | రాహువు | కేతువు | శని | కుజుడు | బుధుడు |
| 6 | 15-8-96 | శ్రావణం | కుజుడు | బుధుడు | గురుడు | చంద్రుడు | శుక్రుడు | రవి | రాహువు | కేతువు | శని |
| 7 | 13-9-96 | భాద్రపదం | కేతువు | శని | కుజుడు | బుధుడు | గురుడు | చంద్రుడు | శుక్రుడు | రవి | రాహువు |
| 8 | 13-10-96 | ఆశ్వయుజం | శుక్రుడు | రవి | రాహువు | కేతువు | శని | కుజుడు | బుధుడు | గురుడు | చంద్రుడు |
| 9 | 12-11-96 | కార్తీకం | గురుడు | చంద్రుడు | శుక్రుడు | రవి | రాహువు | కేతువు | శని | కుజుడు | బుధుడు |
| 10 | 11-12-96 | మార్గశిరం | కుజుడు | బుధుడు | గురుడు | చంద్రుడు | శుక్రుడు | రవి | రాహువు | కేతువు | శని |
| 11 | 10-1-97 | పుష్యం | కేతువు | శని | కుజుడు | బుధుడు | గురుడు | చంద్రుడు | శుక్రుడు | రవి | రాహువు |
| 12 | 8-2-97 | మాఘం | శుక్రుడు | రవి | రాహువు | కేతువు | శని | కుజుడు | బుధుడు | గురుడు | చంద్రుడు |
| 13 | 10-3-97 | ఫాల్గుణం | గురుడు | చంద్రుడు | శుక్రుడు | రవి | రాహువు | కేతువు | శని | కుజుడు | బుధుడు |

ఫలితములు: జన్మ లేక నక్షత్ర గడికి క్రింది వరుసలోని మాసాధిపతికి గల ఫలితములను ప్రక్క పేజిలో చూసుకోవలెను.

## మాసాధిపతుల ఫలితములు

జన్మ రేక నామ నక్షత్ర గడికి క్రింద వరుసలోని మాసాధిపతికి గల ఫలితాలను ప్రక్క పేజీలో చూడవలయును.

రవి : పనులలొందర, ఒత్తిడి, ఆలస్యం, తూర్పుప్రయాణము. దుఃఖం, శిరోవేదన, భయం, రాజభీతి, నిరుత్సాహం, ఆశాభంగం, శ్రమ, కోపం. శాంతికి -- రుద్రాభిషేకం, సూర్యస్తుతి.

బుధ : బంధు గోష్ఠి, విద్వజ్జన సంగమం, వర్తక జనస్నేహం, వ్యాపారవృద్ధి, భవిష్యత్ ఆలోచనలు, హాస్యసంభాషణ, ధనలాభం, ప్రయత్నసిద్ధి, విష్ణుభక్తి.

రాహు : ఆత్రుత, స్మశాన దర్శనం, దైన్యం, వ్యసనం, కడుపునందు, బొడ్డునందు వ్యాధి, కోపం, ధననష్టం, ప్రయాణంలో దొంగలభయం. శాంతికి -- దుర్గాపూజ, రాహుపూజ.

గురుడు : ధనలాభం, గురు ఆదరణ, జ్ఞానం, సుఖం, భార్యకు ఆభరణములు, సంతానసౌఖ్యం, పడమరకు ప్రయాణం, మంచి వస్త్రధారణ, స్థిరవృద్ధి, సర్వశుభం.

కేతువు : బంధువైరం, దుష్టస్త్రీ పీడ, మనోచాంచల్యం, దైవభక్తి, అతికోపం, దీర్ఘతర్కం, పుణ్యకర్మలు, స్వల్పాధికారం, పాములవల్ల ప్రమాదం, తఱచుద్రవ్యనష్టం. శాంతికి -- మహారుద్రాభిషేకం, కేతుస్తుతి.

చంద్రుడు : మాతృసౌఖ్యం, దధ్యన్న సౌఖ్యం, స్త్రీ సంభోగసుఖం, మనోనిర్మలత, ఆనందం, గౌరవం, కృషి, వ్యాపారాదులు, పెద్దల దర్శనం, సర్వ ప్రయత్నసిద్ధి, స్త్రీ సహాయం, శుభం.

శని : నల్లని జంతువుల వలన భయం, నల్లని వస్త్ర లాభం, కోపం, పరపీడ, నీచభయం, దుర్వార్తా శ్రవణం, నీచకార్యాచరణము, బుద్ధి మాంద్యము, అనవసర ప్రసంగము, విరక్తి, గర్భశూల, గుండెపోటు. శాంతికి -- రుద్రాభిషేకం, తైలాభిషేకం, శనిస్తుతి.

శుక్రుడు : తెల్లని బట్టను ధరించుట, పరిమళ ద్రవ్యోప యోగము, స్త్రీ సంభోగ సౌఖ్యం, నూతన పరిచయములు, స్థిరలాభం, మధురపదార్థలాభం, ధనలాభం, స్త్రీ లాభం, గో లాభం, సర్వం సుఖం.

కుజుడు : అధికారుల బెడద, ఆయుధముల వలన భయము, కార్యనాశనం, మనస్తాపం, మనో కాఠిన్యం, దక్షిణ, నైఋతి దిశ ప్రయాణం, ఔషధసేవ, ధనాలోచన, ధనమునకు యిబ్బంది, అకారణ విరోధం, రక్తదర్శనం, ఒత్తిడులు, పనులలో ఆటంకము. శాంతికి-- శివునకు అభిషేకం, కుజస్తుతి.

* * *

# ప్రశ్న ప్రకరణము

1. **ప్రశ్నవిషయము :** ప్రశ్నించిన వేళకు లగ్నము మేషమైనచో మానవవిషయము, వృషభమైన పశు విషయము, మిథునమైన ధన పరము, కటకమైన వ్యవహారము, సింహమైన రాజకీయము, కన్యయైన వధూ ప్రసక్తి, తులయైన లోహ విషయం, వృశ్చికమైన వ్యాధి, ధనస్సయిన ధనపరము, మకరము మనోచింత, కుంభం గృహ విషయము, మీనమైన ప్రయాణ విషయము అని తెలుప వలెను.

2. **పనియగునా? కాదా? :** ప్రశ్నించినవేళకు లగ్నము మీన మిథున కన్యలైన శీఘ్రముగా పని యగును. తులా, కుంభ, వృషభములైన కార్యసాఫల్యము. మేష ధనుస్సింహము లందు కార్యాలస్యము, మకర, వృశ్చిక, కటకము లందు కార్య నాశనమని ఎరుగ వలెను.

3. **పుట్టబోవునది స్త్రీ శిశువా? పురుష శిశువా? :** ప్రశ్న లగ్నం నుండి 9-5-7-3 స్థానములందు రవి, కుజ, గురులున్నచో పుత్రుడని, 2-4-6 స్థానములలో చంద్ర, శుక్రులున్నచో పుత్రికయని, 2-4-6-8 స్థానములలో శని, బుధులున్నచో నపుంసకుడని చెప్పవలెను. లగ్నాత్తు చతుర్థమున ఎన్ని గ్రహము లుండిన అందరు సంతానమని అనగా 2 వున్న కవలలని, 3 వున్న ముగ్గురని చెప్పటకూడా కలదు.

4. **మరియొక పద్ధతి :** గర్భిణీ స్త్రీ యొక్క నామాక్షరముల సంఖ్యను 7చే గుణించి దానికి ఆనాటి తిథి సంఖ్యను కలిపి, 9చే భాగించవలెను. వచ్చిన శేషము సరి సంఖ్యయైన స్త్రీ శిశువని, బేసియైన పురుష శిశువని తెలియ వలెను.

5. **ప్రయాణ లాభాలాభములు :** తన నీడ వల్ల కలిగిన పాదచ్ఛాయల సంఖ్యను 3చే గుణించి 13 కలిపి 8చే భాగించగా శేషం 1 అయిన ధనలాభం, 2 ధన నాశనం, 3-4-7 అయిన ప్రమాదం, 5-6 అయిన శుభం, 8 అయిన ప్రాణాపాయ మని చెప్పవలెను.

6. **దేశాంతర మేగిన వారు ఎప్పుడు వత్తురు? :** ప్రశ్న లగ్నమున బుధ, చంద్ర, కేతువులున్నచో తిరుగు మార్గమందున్నాడని, గురు, శుక్రులున్న చేరువకు చేరినాడు. ఒకటి రెండు నాళ్ళలో రాగలడని, కుజ, రవులున్నచో ఇంకా అక్కడనే ఉన్నాడని, శని, రాహువులున్నచో అనారోగ్యము వలన రాలేకపోయినాడని తెలియవలెను.

7. **మరి యొక్క పద్ధతి :** ప్రశ్నించిన వానిని 27 లంకె లోపల ఒక లంకె చెప్పమని అది అశ్విన్యాది నక్షత్రములలో ఏ నక్షత్రమగునో చూచి, ఆర్ద్ర మొదలు ఆ నక్షత్రమువరకు లెక్కించి దానిని 7 చే భాగించగా శేషం 1 అయిన శీఘ్రముగా వచ్చునని, 2 అయిన అక్కడనే వున్నాడని, 3 అయిన యింటికి వచ్చుచున్నాడని, 4 సమీపమునకు చేరుకున్నాడని, 5 మార్గ మధ్య మందున్నాడని, 6 జబ్బుపడి యున్నాడని, 7 మృత్యు గతమని తెలియ వలెను.

8. **నష్టద్రవ్య ప్రశ్న :** కేంద్ర, త్రికోణ, అష్టమ, ధన (4,7,10,11,9,8,2) స్థానములందు శుభ గ్రహ సంబంధము లేనిచో, పాప గ్రహ సంబంధములోయున్న పాపులున్న యెడల పోయిన సొమ్ము దొరకదనియు, ఆ ప్రయత్నమందు మరికొంత ద్రవ్యము ఖర్చు అగునేగాని ప్రయోజన ముండదని తెలుపవలెను. మరియు 1,5,9,2,3,10,11 స్థానములలో శుభ గ్రహములు బలవంతులై యుండగా 1,5,9,4,7,10,8,11 స్థానములలో పాప గ్రహములు లేని యెడల పోయిన సొమ్ము తిరిగి దొరుకునని చెప్ప వలెను.

9. నక్షత్రమును బట్టి చోర ప్రశ్న : 1. రోహిణి, పుష్యమి, ఉత్తర, విశాఖ, పూర్వాషాఢ, ధనిష్ఠ, రేవతి -- అను యీ 7ను అంధక నక్షత్రము లనబడును. ఈ వారం యందు దొంగిలింప బడిన వస్తువులు తిరిగి లభించునని చెప్పబడినది. 2. మృగశిర, ఆశ్రేష, హస్త, అనూరాధ, ఉత్తరాషాఢ, శతభిషం, అశ్విని -- ఇవి 7ను మందాక్షము లన బడును. ఈ వారంలో పోయిన సొమ్ము కొంచెము ప్రయత్నముపై లభించును. 3. ఆర్ద్ర, మఖ, చిత్త, జ్యేష్ఠ, అభిజిత్, పూర్వాషాఢ, భరణి -- ఈ 7ను మధ్యమములు. ఈ వారందు పోయినవి తిరిగి లభించుట కష్టం. మిక్కిలి ప్రయాసముపై లభించిన లభించ వచ్చును. 4. పునర్వసు, పుబ్బ, స్వాతి, మూల, శ్రవణం, ఉత్తరాభాద్ర, కృత్తిక ఈ 7ను సులోచనము లనబడును. ఈ వారంలో పోయిన వస్తువులు తిరిగి దొరుకుట అరుదు అని రత్నమాలావచనము.

10. ఉద్యోగ ప్రశ్న : ప్రశ్న లగ్నమునకు 7, 10 స్థానములలో శుభ గ్రహములున్నను లేదా శుభగ్రహ వీక్షణమున్నను త్వరలో ఉద్యోగము లభించునని చెప్పవలెను.

11. పెండ్లి ఎప్పుడు జరుగును : ప్రశ్న లగ్నము మేషము లగాయితు సమరాశు లందుండి, శుక్రుడు సమరాశులలో యున్నచో త్వరలోనే పెండ్లి జరుగునని చెప్ప వలెను.

## నవరత్నముల ఉంగరము

సర్వ గ్రహమ్రగహములకు, పీడాపరిహారమునకును, సర్వులూ ధరించదగినది నవరత్నముల ఉంగరము. ఇందు ఏఏ రత్నము ఎచ్చట నుండవలెనో ఈ దిగువ చిత్రమునందు చూపబడినది.

| ఈశాన్యం | తూర్పు | | | ఆగ్నేయం |
|---|---|---|---|---|
| | బుధ<br>పచ్చ | శుక్ర<br>వజ్రం | చంద్ర<br>ముత్యం | |
| ఉత్తరం | గురు<br>పుష్యరాగం | సూర్య<br>కెంపు | కుజ<br>పగడం | దక్షిణం |
| | కేతు<br>వైడూర్యం | శని<br>నీలం | రాహు<br>గోమేధికం | |
| వాయువ్యం | పశ్చిమము | | | నైఋతి |

ఇట్టి ఉంగరము ధరించుటచే-దీర్ఘరోగములు, శతృత్వములు ఋణపీడలు తొలగిపోవును. ఆదాయము వృద్ధియగును. వ్యసనములు నశించును. సర్వాంగత్వము కల్గును. కుటుంబసౌఖ్యం, సత్సంతానం దైవభక్తి, సర్వసంపద్వృద్ధి కలుగును. చంద్రబలాదులును చూచుకొని ఇష్టదైవమువద్ద వుంచి పూజించి అనంతరము ధరించవలెను.

శ్రీ

# వర్ష యోగములు

చైత్రమాసము: ఇందు రవి, శుక్ర, కేతువులకు మహావాయు, వాయు, దహన - కుజ, బుధ, గురు, శని, రాహువులకు రస, సౌమ్య, దహనవాడులందు సంచారము. శు.౯ వరకు పురశ్శుక్రుడు. శు.౧౫ లగాయితు పురోబుధుడు, బ.౧౦ లగాయితు పురశ్శుక్ర. బ.౧౦ వరకు రవి కుజ ఏక రాశిస్థితి శు.౧ లగాయితు శు.౧౦ పంచగ్రహకూటమి. బ.౧౦ లగాయితు మేఘాడంబరము. ఖండవృష్టి చాంద్రయోగమువే మార్చి 20,21,28 ఏప్రిల్ 3,4,8,9,11,12,16,17 లలో ఖండవృష్టి.

వైశాఖమాసము: గురు, శని, రాహులకు సౌమ్య - మిగిలిన గ్రహములకు వాయు, మహావాయు, దహనవాడీసంచారం. శు.౨ కుజ చలనం. శు.౧౭ లగాయితు బ.౩ వరకు పురశ్శుక్రుడు. బ.౧౭ వరకు పురోబుధః శు.౪ లగాయితు బ.౧ వరకు బుధ, శుక్ర ఏకరాశిస్థితి. శు.౬ లగాయితు ౯ వరకు వతంగ మార్గకుజుడు. శు.౬ లగాయితు బ.౧౭ వరకు రవి కుజ సమాగమం. శుద్ధమున వాయుమేఘాడంబరం శు.౪ లగాయితు ఖండవృష్టి. చాంద్రయోగమువే ఏప్రిల్ 18,19,24,25,26,30, మే 1,4,5,9,10,13,14 తేదీలలో మేఘాడంబరం, ఖండవృష్టి.

జ్యేష్ఠమాసము: ఇందు గురు, శని, రాహులకు సౌమ్య వాడీ, మిగిలిన గ్రహములకు వాయు, మహావాయు, దహనవాడీసంచారం. బ.౩ కుజ చలనం, బ.౪ శుక్రాస్తమయం. శు.౧౦ లగాయితు వక్ర శుక్ర బుజార్బుధులు వృష్టిప్రదులు. బ.౩ లగాయితు బ.౧౮ వరకు రవికుజ ఏకరాశిస్థితి, బ.౩ వరకు పురశ్శుక్రరవిమధ్యమం. అనావృష్టి ప్రదం. శుద్ధమున అనావృష్టి బహుళమున వర్షసూచన, చాంద్రయోగమువే మే 22,23,27,28,30,31, జూన్ 1,2,3,4,7,10,11,14,15 తేదీలలో ఆకస్మిక వర్షసూచనలు.

అధికాషాఢం: ఇందు రవి, గురు, శని, రాహువులకు సౌమ్యదహనవాడీ, కుజ, బుధ, శుక్ర, కేతువులకు వాయు, దహనవాడీ సంచారము, శు.౧ శుక్రోదయము, బ.౧౩ ం పురోబుధుడు. బ.౧౮ ం శనివక్రము శు.౧౩ వరకు బుధ శుక్రసమాగమము. బ.౭ వరకూ శుక్రోవక్రిబుజార్బుధః బ.౧౩ం పురో బుధ రవి మధ్యమం శు.వ మేఘ ప్రాబల్య వర్షములు బ.వ అనావృష్టి. చాంద్రయోగమువే జూన్ 19,20,24,25,29,30, జూలై 7,8 వర్షములు.

నిజాషాఢం: ఇందు రవి, బుధ, గురు, శని, రాహువులకు సౌమ్య, రస, జలవాడీ, కుజ, శుక్ర, కేతువులకు దహన, వాయు వాడీసంచారం. శు.౧ కుజచలనం శు.౧ ం. పురోబుధుడు శు.౧౫ ం గురు శుక్ర సమసప్తకము. శు.౧౮ ం పురో బుధ రవి మధ్యమం శు.వ మేఘప్రాబల్యం. అనావృష్టి, బ.వ అతివృష్టి చాంద్రయోగములు జూలై 1,6,17,21,25,26,28,31 ఆగస్టు 1,3,10,11,13 తేదీలలో వర్షములు కురియును.

శ్రావణమాసము: ఇందు గ్రహములన్నిటికి సౌమ్యరస, జల, వాడీసంచారము. బ.౩ కుజచలనం, శు.౪ ం పురోబుధుడు. బ.౫ ం బుధో వక్రి బుజాశ్శుక్రః శు.౧ ం బ.౮ వరకూ కుజ, గురు సమసప్తకము. శు.౭ వరకు పురశ్శుక్ర రవి మధ్యమం. బ.౮ ం పురో బుధ రవి మధ్యమం. శు.౪ ం బ.౮ వరకు పురశ్శుక్ర రవి మధ్యమం. మాసమంతయు ఎక్కువ వర్షములు. చాంద్రయోగమువే ఆగస్టు 17,18,21,22,28,29,31 సెప్టెంబరు 6,7,9,10,11 తేదీలలో వర్షములు.

భాద్రపదమాసము: ఇందు గ్రహములన్నిటికీ సౌమ్య, జల, అమృత నాడీసంచారం, శు.౨ వరకూ పురోబుధః, శు.౧౫ వరకూ బుధో వక్రీఋజుర్గురుః, ఋజుశ్శుక్రా, బ.౨ ౦ బుధ శుక్రులకు ఏకరాశిస్థితి బ.౨ ౦ పశ్చిమదిశ మఘాది పంచకశుక్రుడు, శు.౪ వరకు పురోబుధ రవి మధ్యమం, శు.౬ పురశ్శుక్ర రవి మధ్యమం. మాసమంతయు చక్కని వర్షములు. చాంద్రయోగముచే సెప్టెంబరు 15,16,18,19,23,24,25,28 అక్టోబరు 2,3,6,7,9,12 తేదీలలో వర్షములు.

ఆశ్వయుజమాసము: ఇందు రవికి దహనవాయునాడీ. మిగిలిన గ్రహములకు సౌమ్య, రస, జల, అమృతనాడీసంచారం. శు.౨ కుజ చలనం. శు.౨ ౦ సింహంలో కుజ సంచారం. బ.౧౪ ౦ పురోబుధ రవిమధ్యం, శు.౧ చాతుర్గ్రహ కూటమి. మాసమంతా అనావృష్టి హెచ్చు. తుషారవృష్టి కల్గి. మేఘాడంబరము చాంద్రయోగముచే అక్టోబరు 16,17,20,21,22,24,25,28,29 నవంబరు 3,4,7,8 వర్షములు.

కార్తీకమాసము: ఇందు రవి, బుధ, శుక్రులకు దహన, వాయు, మహావాయునాడీ, కుజ, గురు, శని, రాహులకు జల, రస, సౌమ్యనాడీ సంచారం. శు.౬ వరకూ పురోబుధుడు. శు.౯ ౦ పురోగురుడు. శు.౧౩ ౦ పశ్చిమదిశ ప్రాతిత్రయ శుక్రుడు, శు.౫ ౦ బ.౫ వరకు పురోబుధ, రవి మధ్యమం. మాసమంతా సింహాంగారకుడు. శు.న అనావృష్టి బ.న ఖండవృష్టి. చాంద్రయోగముచే శుద్ధ ప్రాంతమున పశ్చిమ గాలితో కూడిన వర్షములు కురియును. నవంబరు 12,13,15,19,20,22,30 డిశెంబరు 2,6,9,10 వర్షములు.

మార్గశిరమాసము: ఇందు రవి, శుక్రులకు వాయు, మహావాయు, దహననాడీ, మిగిలిన గ్రహములకు రస, సౌమ్య, దహననాడీ సంచారం. శు.౮ కుజచలనం, బ.౧౨ గుర్వస్తమయం. బ.౧౧ ౦ బుధ, శుక్రసమాగం, బ.౧ వరకు పశ్చిమదిశ ప్రాతిత్రయశుక్రః, శు.౨ వరకు సింహాంగారకః శు.౨ ౦ పురోగురు రవి మధ్యమం. మాసమంతా మేఘాడంబర తుషారవృష్టి, పర్వత ప్రాంతమందధిక వర్షం. డిశెంబరు 11,16,17,20,21,27,28, జనవరి 2,3 ఆకస్మిక వర్షసూచనలు.

పుష్యమాసము: ఇందు గ్రహములన్నిటికీ రస, జల అమృత, సౌమ్యనాడీ సంచారము, బ.౫ గురూదయము. శు.౯ వరకూ పురోగురుడు, బ.౯ వరకూ బుధ శుక్రసమాగము. బ.౧౨ ౦ పునః బుధ, శుక్ర సమాగము. శు.౪ ౦ గురు శుక్రసమాగమము. బ.౧౨ ౦ పునః బుధ, శుక్ర సమాగమము. శు.౫ వరకు బుధోవక్రీ ఋజుశ్శుక్రః. మాసమంతా మేఘాడంబరం, ఖండవృష్టి, చాంద్రయోగముచే జనవరి 11,14,15,18,19,23,24,29,30, ఫిబ్రవరి 2,3 లలో ఖండవృష్టి.

మాఘమాసము: ఇందు గ్రహములన్నిటికీ రస, జల, అమృత, సౌమ్య నాడీసంచారము. బ.3 శుక్రాస్తమయం, శు.౫ ౦ పురశ్శని, మాసమంతా బుధ శుక్రులకు ఏకరాశిస్థితి పూర్ణిమవరకూ గురు శుక్రసమాగమం. బ.౨ వరకూ బుధ గురు సమాగమం. శు.౧౨ పంచగ్రహకూటమి. శు.న ఖండవృష్టి. బ.న అనావృష్టి. చాంద్రయోగముచే ఫిబ్రవరి 11,12,15,16,20,21,25,26 ఖండవృష్టి.

ఫాల్గుణమాసము: ఇందు గ్రహములన్నిటికీ రస, జల, అమృత, సౌమ్య నాడీసంచారము, శు.౯ వరకూ పురశ్శని. శు.౧౨ చాతుర్గ్రహకూటమి, బ.౪ లగాయితు పురోబుధుడు, శు.౧౫ లగాయితు సింహంలో కుజవక్రం. శు.న తుషారాలు, బ.న అనావృష్టి. చాంద్రయోగమునచే మార్చి 10,11,15,16,24,25,26, ఏప్రిల్ 2,3,6,7 వర్షసూచనలు.

## వరకుల ధరలు

**చైత్రమాసము:** శు.౧౦ లగాయితు కుంకుమాదులకు, బ.౨ లగాయితు యువ, గోధుమ, ధాన్యములకు చెరకు, పాలు, మిర్చి, చింతపండు, బెల్లములకు, మాసమంతయు శాలి, శర్కర, దూది, పగడం, కంచు మొదలగు లోహములకు ధర హెచ్చును. నువ్వులు, నూనె, బెల్లం, పోకలు, తెల్లవస్త్రములు, పెసలు, మినుములు, కందులు, ధర సమము. శు.౧౧ లగాయితు నెయ్యి, మణులు, ముత్యములు, ఆకులు, వక్కలు, శ్రీఫలములకు ధర హెచ్చును.

**వైశాఖమాసము:** మాసమంతయు ధాన్యము, పగడము, కంచు, లోహజాతులు, నెయ్యి, నూనె, బెల్లం, పోకలు, తెల్లవస్త్రములు, పసుపు, కొబ్బరి, చింతపండు, కూరలు ధర పెరుగును. శు.౯ లగాయితు పొట్టు ధాన్యములు, వక్క, యాలకులు, జాజీఫలం, కొబ్బరి, పెసలు, మిరియాలు, ఓషధులు ధర హెచ్చును.

**జ్యేష్ఠమాసము:** శు. ౧౨ లగాయితు ధాన్యాదుల ధర హెచ్చును, మాసమంతయు నెయ్యి, పశువులు, పసుపు, కూరలు, ధాన్యము, చింతపండు, మానెలు, పెసలు, మినుములు, కుంకుళ్ళు, ఇనుము, వస్త్రములు, కంబళ్ళు, మిర్చి, బెల్లం, జీలకర్ర ధర హెచ్చును, బ.౯ లగాయితు ఆహారపదార్థములకు ధర.

**అధికాషాఢమాసము:** శు.౧ లగాయితు దూది, వస్త్రములు, నూలు, నువ్వులు ధర హెచ్చి, బ.౮ లగాయితు తగ్గును. మాసమంతయు ధాన్యం, కందులు, పెసలు, మిర్చి, మినుములు, ధర పెరుగును. శు.౫ లగాయితు తైలము, ఉప్పు, రసద్రవ్యములు, చింతపండు, బెల్లం, కస్తూరి, సుగంధద్రవ్యములు ధర హెచ్చును. బ.౫ లగాయితు బంగారం, తెల్లనివస్తువులు, సైంధవలవణం, వేరుశెనగ ధర హెచ్చును.

**నిజాషాఢమాసము:** శు.౧౧ వరకు దూది, నూలు, వస్త్రములు, పొట్టుధాన్యములకు ధర హెచ్చును. మాసమంతయు గోధుమ, శనగలు, కందులు, బెల్లం, పసుపు, వస్త్రములు, నెయ్యి, మిర్చి, ఆవాలు, నువ్వులు, కొబ్బరి, కూరలు ధర పెరుగును. శు.౫ లగాయితు బంగారము, వెండి, నార, ఆకులు, సజ్జలు, నూనె, ఇంగువ ధర హెచ్చును. బ.౪ లగాయితు బియ్యం, అడవిపెసలు ధర హెచ్చును.

**శ్రావణమాసము:** మాసమంతయు పసుపు, వస్త్రములు, నువ్వులు ధర నిలబాటు, కొబ్బరి, వేరుశెనగ ధర పెరుగును. శు.౨ లగాయితు నూనె, నెయ్యి, శెనగలు, బెల్లం, పొట్టు ధాన్యములు, అడవి పెసలు, మిరియాలు, సర్వౌషధులకు, బ.౨ లగాయితు కంబళ్ళు, ధావళీలు, పశువులు, నువ్వులు, వెండి మొదలగు లోహజాతులు ధర హెచ్చును.

**భాద్రపదమాసము:** శు.౧౦ లగాయితు ధాన్యాదులకు, బ.౪ లగాయితు మినుములు, పెసలకు ధర హెచ్చును. కూరలు, చింతపండు, వస్త్రములు, నువ్వులు, కొబ్బరి, వేరుశెనగ ధర సమం. శు.౧ లగాయితు పశువులు, బియ్యం, కొర్రలు, ఉల్లి, కలప, వక్కలు, ముత్యములకు ధర హెచ్చును. శు.౫ లగాయితు బెల్లం, ఖండశర్కర, నువ్వులు, నూనె, నేయి, సన్నబియ్యం, రత్నాలు, దుంపలకు, బ.౧ లగాయితు శ్రీగంధం, కస్తూరీ, కర్పూరం, దేవదారు, అగరు, రక్తచందనం, కందగడ్డలకు బ.౧౩ లగాయితు బంగారం, రత్నములు ధర హెచ్చును.

**ఆశ్వయుజమాసము:** మాసమంతయు ధాన్యం, కందులు, పెసలు, మిర్చి ధర హెచ్చును. నువ్వులు, పసుపు, ధర నిలబాటు శు.౧౩ లగాయితు వక్కలు, మిరియాలు, ఆవాలు, మానెవస్తువులకు, బ.౧౧ లగాయితు వడ్లు, గోధుమ, పెసర, నిరుశెనగ, ఆహార పదార్థములకు, అనుములు, వెండి, బంగారం, ధాతువస్తువులు, రత్నములు ధర హెచ్చును.

**కార్తీకమాసము:** శు.౧ లగాయితు అగడు, మాసెలు, పశువులు ధర హెచ్చును, ధాన్యాదులు ధర సమం. శు.౧౧ లగాయితు చెరకు, వరి, నెయ్యి, బెల్లం, పశువులు తోళ్ళు బ.౧౪ లగాయితు ధాన్యాదులకు ధర పెరుగును. మాసమంతా ధాన్యం, కందులు, పసుపు, వస్త్రములు, మిర్చి, ఆవాలు, నువ్వులు, కొబ్బరి, అనుములు, శనగలకు బ.౫ లగాయితు కర్పూరం, పాదరసం, ఇంగువ, బంగారం, వెండికి ధర హెచ్చును.

**మార్గశిరమాసము:** మాసమంతయు నెయ్యి, పశువులు, పసుపు, ఉసిరి, పిప్పళ్ళు, మిర్చి, బెల్లం, చింతపండు ధర హెచ్చును. పెసర, మినుము ధర సమం. శు.౫ లగాయితు తెల్లని వస్తువులు, పుష్పాలు, ధాన్యం ధర హెచ్చును. బ.౪ లగాయితు వక్కలు, యాలకులు, జాజి, కొబ్బరి, పొట్టు ధాన్యములు, నెయ్యి, దుంపలు, పాలు, మాసె, మణులు, రసద్రవ్యాలు, చందనం ధర హెచ్చును.

**పుష్యమాసము:** శు.౯ లగాయితు స్వల్పధాన్యాలు, నెయ్యి, ఉప్పు - శు.౧౩ వరకు పశువుల ధర హెచ్చును. మాసమంతయు పసుపు, ఇంగువ, అల్లం, జాజి, పోక, నవరత్నములు, దూది, రసద్రవ్యాలు, బెల్లం, మిర్చి, చింతపండు, కొబ్బరి, ధాన్యం, కూరలు, పెసర, మినుములు, నువ్వులు, వేరుశెనగ ధర సమం.

**మాఘమాసము:** ప్రారంభమున నెయ్యి, బెల్లం, ఉప్పులకు - బ.౨ లగాయితు పశువులకు శు.౪ వరకు ధాన్యాదులకు, శు.౪ లగాయితు చెరకు, అవిశె, శనగ ధర హెచ్చును. శు.౧౩ లగాయితు గోవులధర పెరుగును. మాసమంతయు పసుపు, కూరలు, చింతపండు ధర తగ్గును. మాసె, పెసర, మినుము, కుంకుళ్ళు, ఇనుము, వస్త్రాలు, కంబళ్ళు ధర పెరుగును. శు.౧ లగాయితు వెండి, బంగారం, ధాతువులు, మణిముత్యాలు, భోజ్యములకు, తీగ నేలశనగలకు బ.౧౦ లగాయితు చక్కెర, వడ్లు, నువ్వులు ధర పెరుగును.

**ఫాల్గుణమాసము:** బ.౧౧ లగాయితు అగరు, మాసెలకూ, శు.౬ లగాయితు పశువులకు, శు.౧౩ లగాయితు కుంకుమాదుల ధర హెచ్చును. మాసమంతా పసుపు, ధాన్యం, కొబ్బరిధర నిలబాటు, వాలాజీ, వస్త్రములు, నువ్వులు, చింతపండు, పెసర, మినుం ధర హెచ్చును. శు.౯ నుండి కొర్రలు, మూలవస్తువులు, సర్వధాన్యములు, ధాతువులు, ఓషధులు దేవదారుకు - బ.౮ లగాయితు నెయ్యి, మణిముత్యాలకు ధర పెరుగును.

* * *

# మేషరాశి

## (అశ్విని 1,2,3,4 పాదములు, భరణి 1,2,3,4 పాదములు, కృత్తిక 1వ పాదము)

ఆదాయం: 5 వ్యయం: 5 — రాజపూజ్యం: 3 అవమానం: 1

ఈ రాశి వారికి గురుడు సంవత్సరాది నుండి డిసెంబరు 25 వరకు 9ట రజితమూర్తి. తదాది వత్సరాంతం వరకు 10ట రజితమూర్తి. సం॥రం అంతయూ రాహువు 6ట. కేతువు 12ట రజితమూర్తులు. వత్సరం అంతయు శని 12ట తామ్రమూర్తి.

ఈ రాశివారికి గురుడు వత్సరం అంతయు పూర్తియోగకారకుడు. శని వ్యయమందు పీడను, వ్యయాప్తి, శ్రమను కల్గించును. జూలై నుండి నవంబర్ ప్రాంతమందు కార్యవక్రములను, ఊహించని విశేష ఫలితములిచ్చును. కేతువు వ్యయమందు గతంకంటె కొంచెం నయం, రాహువు ధనవ్యయములు కల్గించుచూ యోగించును.

ఈ రాశివారికి పట్టుదల అధికముగా ఉండును. గత రెండు సం॥లుగా కల్గుచున్న ఒడిదుడుకులు తొలగి కార్యోన్ముఖులగుదురు. నూతన వ్యాపార వ్యవహారములకు ధనవ్యయములకు లెక్కించక ముందడుగువేసి సత్ఫలితముల నొందుదురు. తరచూ త్రిప్పట, నేత్రపీడ, పరగృహవాసము, అకాలభోజనం, దైవబ్రాహ్మణభక్తి, ధర్మకార్యసిద్ధి మరియు వ్యాపార గృహనిర్మాణములు, డాంభికత్వము, సం॥రం పూర్వార్థం ధనవ్యయం, ఉత్తరార్థం ధనలాభము పొందుదురు.

ఈ సం॥ ప్రారంభమున స్థిరార్జిత పూర్వాస్తుల మార్పు ఆలోచనలు కల్గిననూ అభివృద్ధిచేయుదురు. మహోత్సాహము ఎక్కువగా ఉండును. ఉన్నతికార్యములకై ధనవ్యయం చేయుదురు. కళత్రపుత్రసౌఖ్యము, గౌరవము, సోదరప్రేమ, కాని జూలై, ఆగష్టులయందు వ్యతిరేకత - సెప్టెంబర్, అక్టోబర్ ప్రాంతములందు అసుఖము, బంధు మిత్రుల అపవాదములు - డిసెంబర్ తరువాత శత్రు విజయం, యత్నకార్యసిద్ధి మున్నగు లక్షణములు కల్గివుందురు. జనవరి, ఫిబ్రవరి ప్రాంతమందు కుటుంబము యందు ఆరోగ్యలోపములు, సర్వదా మనస్తాపము, చేయు వ్యవహారములందు నిలకడ తక్కువగా ఉండుట, నిరతాన్నదానము, కుటుంబం గురించి ఘనతగా చెప్పుకొనుట మొ॥గు లక్షణములుండును.

ఈ రాశివారికి గత ఫిబ్రవరిలో ఏలినాటి శని ప్రారంభమైనది. దీనిద్వారా అప్పుడప్పుడు వ్యయప్రయాసలు, మనో అస్థిమితము కార్యములందు నిదానము తక్కువగా ఉండుట. భీతి, నల్లటి జంతుభయం, ప్రవాసము వృథావ్యయం మున్నగు లక్షణములు ఉండును.

వివాహ శుభకార్య భూగృహనిర్మాణ లాభములు కలుగును. తలచని తలంపుగా వ్యాపార ధనలబ్ధి కల్గును. 4,5,7,10,11,3 మాసములు అంతగా కలిసిరావు. ఈ మాసములందు మౌనం, దూరదృష్టి, ఆరోగ్య మెలుకువ చాలా మంచిది.

విద్యార్థులకు ప్రోత్సాహకరమైన కాలము, గాని ఆంగ్లము, సైన్సు సబ్జక్టులందు అధిక శ్రద్ధ చూపవలెను. ఇంజనీరింగ్, గణిత భాషేతర విద్యార్థులకు పదోన్నతి ఉద్యోగులకు సం॥ర ప్రారంభ చివరల యందు మెలుకువ అవసరం.

షేరు వ్యాపారులకు 4,5,9,10,12,1,3 మాసములు యోగప్రదము, రైసుమిల్లర్లకు యాంత్రిక, తైలవ్యాపారులకు ఇనుము, భూ, జల లాభములు, వ్యయములు కల్గుచున్ననూ గతంకంటె చాలామేలు. సంస్థలను పునర్నిర్మాణము చేయుచుందురు. అపరములు, ధాన్యం, ఫ్యాన్సీ, రసాయన వ్యాపారులకు 2,4,5,8,9,12,1 మాసములు విశేషయోగములు, వైద్య, న్యాయవాద వృత్తులవారికి అభివృద్ధి కల్గును. కాంట్రాక్టర్లు, వ్యవసాయదార్లకు, నిర్వాదార్లకు రాణింపుగల కాలము. జాయింట్ అవసరంలేదు. అప్రయత్నముగా వివాహ శుభకార్యములు భూగృహ నిర్మాణాదులు కలిసి వచ్చును. ఉన్నత మనస్తత్వముతో సంఘ వ్యవహారములు నిర్వహించుటలో వీరికి వీరే సాటి.

అశ్వినివార్కి వైఢూర్యం, పగడం యోగించును. భరణివార్కి వ్యాపార లాభములు ఒడిదుడుకులు, వజ్రం లేక పగడం లేక పుష్యరాగం ధరించుట మంచిది. కృత్తిక వార్కి ఉత్సాహకరమైన కాలం.

మొత్తంమీద ఈ రాశివార్కి గత సం॥రం కంటె చాలామేలు. శనివార నియమములు, రుద్రాభిషేకములు, శివ సహస్ర పారాయణములు, శని, కుజ, రాహు జపములు చేయుట శుభ ఫలితములు ఇచ్చును.

వీరికి అదృష్టసంఖ్య 9. 1,3,5,8 సంఖ్యలు, తేదీలు సోమ, గురు, శనివారములు కలిసివచ్చిన మరింత లాభం.

స్త్రీలు గురు, శుక్రవార నియమములు, లక్ష్మి, విష్ణు పూజలు చేయుటవలన గృహమునందు శాంతి కల్గి వృద్ధి కలుగును.

## వృషభరాశి

(కృత్తిక 2,3,4 పాదములు, రోహిణి 1,2,3,4 పాదములు, మృగశిర 1,2 పాదములు)

ఆదాయం: 14 వ్యయం: 11 రాజపూజ్యం: 6 అవమానం: 1

ఈ రాశివార్కి గురుడు ఉగాది నుండి డిసెం॥ 25 వరకు 8ట సువర్ణమూర్తి. తరువాత వత్సరాంతం వరకూ 9ట రజతమూర్తి. శని వత్సరమంతయు 11ట రజతమూర్తి. రాహువు 5ట, కేతువు 11ట వత్సరమంతయు సువర్ణమూర్తులు.

వీరికి డిసెంబరు 25 వరకు గురుడు అష్టమంలో శ్రమ కారి, వ్యయ ప్రయాసలను కల్గించువాడైనను దోషి అయినను మూర్తిమంతము రీత్యా తటస్థం. డిసెంబరు తరువాత సుమారుగ యోగించుచుండును. కేతువు లాభమందు యోగకారకుడు. రాహువు అనుమానములను, పుత్రాది ఆరోగ్య, విద్యా సమస్యలను కల్గించును. గౌరవ ప్రాధాన్యత తగ్గుచుండును గాన మెలకువ వహించవలెను.

ఈ రాశివార్కి ముందు జాగ్రత్త చర్యలు అవసరము. నిశ్చిత మనస్తత్వ, శరీర తత్త్వములు గలవారు. సంఘజీవి, ఇతరులకు ఉపయోగపడుటలో వీరికి వీరే సాటి. నేర్పు, భోగము, కళాప్రియత్వము, బుద్ధికుశలత గాని ప్రతిపనికి శ్రమపడుచుండుట, స్వల్పలాభములైనను అధిక వ్యయప్రయాసలతో పొందుట. నరముల, శిరో ఆరోగ్య లోపములు, కుటుంబ సంతానరీత్యా అస్థిమితము. మనోవ్యాకులత మొదలగు లక్షణములు కల్గివుందురు. వీరికి సంవత్సర పూర్వార్ధముకంటె ఉత్తరార్ధము చాలా మేలు. తరచు పిత్రార్జిత ఆస్తుల మార్పు గురించి ఆలోచన, ఔషధసేవ, ఉన్నతాధికార మిత్రలాభము, స్థానచలన చింత, నేత్రములు, మోకాలు, పాదములందు ఆరోగ్య లోపములు కల్గివుందురు. సంవత్సర చివరకు గృహలాభము, ధర్మకార్యసిద్ధి, గో, దైవబ్రాహ్మణభక్తి, ధనలాభము, అత్యధిక శ్రమమీద కార్యసాఫల్యత కలిగివుందురు. ఆయుర్వృద్ధి, చంచలత్వము మున్నగు లక్షణములు కలుగును.

ఏప్రిల్, మే లందు మనో ఆనందము, అతిచాతుర్యత, అలంకార వస్త్రధారణము, మితభాషణము, స్త్రీవాంఛ, ఆకస్మిక ధనలాభము, కొంచెము త్రిప్పట, వాతతత్వ ఆరోగ్యలోపము సూచనలుండును. జూన్,జూలై లందు అనుకున్నవి కానట్లు కానివి అయినట్లు, సంఘము, కళలగురించి ప్రశంసలు, ధాతృత్వం, తగని కోరికలు, వర్తక, బంధు, ఉన్నతాధికార మిత్రత్వము, పితృమూలక స్థిరవివాదము, సోదర ప్రేమ, కాని వ్యతిరేకత మున్నగు లక్షణములుండును.

ఆగష్టు, సెప్టెంబరులందు గుప్తరోగములు, విశేషలాభములు, అస్థిమితము మున్నగు సూచనలు కల్గును. అక్టోబరు, నవంబరు, డిసెంబరు మాసములందు కుటుంబ సమస్యలు, నూతన వ్యాపారములు, గృహ నిర్మాణములు గురించి ప్రయత్నములు. శుభకార్య నిశ్చయములు సంతానరీత్యా వ్యవహార సమస్యలు - స్థిరవృద్ధి, జనవరి తరువాత భాగ్యవృద్ధి, స్వల్ప అశాంతి, ప్రయాణాభిలాషణము మంత్రాభిలాష కలుగుచుండును.

విద్యార్థులు అత్యధిక శ్రద్ధచూపిన గాని ఉత్తీర్ణులు కాలేరు. గణితము, వృత్తి విద్యలవారికి అత్యధిక శ్రద్ధ, పట్టుదల అవసరము. సైన్సు, న్యాయవాద వృత్తి, లలితకళల వారికి కొంతవరకు అనుకూలము.

వ్యాపారులకు విలువలు కలసిరావు. జాయింట్లు తగ్గించి వ్యాపారము చేయుట మంచిది. వ్యవసాయదారులకు శ్రమ మిగులును.

అపరములు, కిరాణా, రవాణా, ఫ్యాన్సీ, లైను వ్యాపారముల వారికి శ్రమ కల్గినా భవిష్యత్‌లో కలసివచ్చును. నిదానించి వ్యాపారము చేయవలెను. ఫైనాన్స్, వస్త్ర, లైను, యాంత్రిక ఇతర వ్యాపారులకు అధికారుల ఆకస్మిక దాడులెదుర్కొనవలసివచ్చును. న్యాయవాద, సిఏ, స్వతంత్రవృత్తులవారికి మే నుండి సెప్టెంబరు సమీపములందు ఉన్నతి కల్గును.

కృత్తిక వారు కెంపు మరియు పగడము ధరించుట మంచిది, సూర్య నమస్కారములు చేయవలెను. రోహిణివారికి ముత్యము లేక మయూర నీలము ధరించుట మేలు. మానవాంశములు అభివృద్ధి చెందును. మృగశిరవారికి కొంతవరకు మేలు.

ఈ రాశివారికి అదృష్టసంఖ్య 6. మొత్తంమీద ఈ రాశివారు గురు, రాహు, కుజ గ్రహజపములు - గురువార నియమములు - మహా మృత్యుంజయ జపము - రుద్రాభిషేకములు, - అంగార స్తోత్రములు, దుర్గాపూజలు జరిపిన మేలు.

ఈ రాశివారికి మొత్తంమీద సామాన్య ఫలితములున్నను సం॥ర చివరనుండి ఉత్సాహము, ఆర్థికవృద్ధి, ఆరోగ్య లాభము, సంఘ జీవనము కలుగును.

స్త్రీలు శుక్ర, శనివార నియమములు, లలితా, శివ ఆరాధనలు చేయుట మంచిది. కుటుంబమందు శాంతి కలుగును.

## మిథునరాశి

(మృగశిర: 3,4 పాదములు, ఆర్ద్ర 1,2,3,4 పాదముల, పునర్వసు 1,2,3 పాదములు)

ఆదాయం 2, వ్యయం 11 — రాజపూజ్యం 2, అవమానం 4

ఈ రాశివారికి గురుడు డిసెంబరు 25 వరకూ 7ట లోహమూర్తి. తదుపరి సంవత్సరాంతం వరకూ 8ట సువర్ణమూర్తి. శని సంవత్సరమంతయు 10ట లోహమూర్తి. సంవత్సరమంతయు రాహువు 4ట, కేతువు 10ట లోహమూర్తులు.

ఈ రాశివారికి డిసెంబరు వరకు నైసర్గిక శుభగురుని వీక్షణముచే కొన్ని ముఖ్య ఇబ్బందుల నెదుర్కొనవలసినను తట్టుకొందురు. డిసెంబరు తరువాత అష్టమ గురుడు దోషి అయినను మూర్తిమంతము రీత్యా యోగప్రదుడే. రాహుకేతువులు ప్రతిబంధకము, భాగ్యస్థ శుభకార్య వివాదములు కలిగింతురు. ఈ సంవత్సరమున ఈ రాశివారికి పాపగ్రహ బలాధిక్యత సూచించుచున్నను కొంతవరకు శుభగ్రహ వీక్షణము కలుగుటచే సమాన ఫలితములు సంభవించును.

మొత్తంమీద ఈ రాశివారికి సంవత్సరమంతయు సామాన్యకాలం. ఇతరులను నమ్మక స్వయంప్రతిపత్తి, దూరాలోచన కావలెను. తరచూ పాపకార్యాసక్తత, చేయువృత్తియందు అపనమ్మకములు. మానసికాందోళనలు కలుగుచున్నను శుభగురుని వీక్షణము వలన ఉపశమనము కలుగుచుండును. వ్యవహారములందు తొందరపడరాదు. కోర్టువ్యవహారములు నిలిచి పుండును. వీరికి మనో నిలకడ తక్కువగా ఉండుటచే కుటుంబ సమస్యలు, వృత్తి సమస్యలు కలుగుచుండును.

విద్యార్థులకు కొంతవరకు సామాన్యకాలము. గణితం, ఆంగ్లము. సైన్సు విద్యార్థులకు అధికశ్రద్ధ అవసరము. ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆకస్మిక బదిలీలు, అధికార ఒత్తిడులెదుర్కొనవలసివచ్చును. ఇంజనీర్లు, న్యాయవాద సైన్సు వృత్తులవారికి సంవత్సరం ఉత్తరార్థమంత మంచిది కాదు. సంవత్సరాంతమునందు కొద్ది నయము.

డాక్టర్లు, యాంత్రిక, తైల వ్యాపారులకు పరీక్షాకాలము. వీరికి 7,8,12,1,2, మాసములందు సమస్యలచే శాంతము, ఓర్పు అవసరము.

వ్యవసాయదారులకు సరిహద్దు సమస్యలు, పెట్టుబడులు, శ్రమ మిగులును. కిరాణా, కలప, పొగాకు, ఫైనాన్స్ వ్యాపారులకు, మత్స్యకారులకు 4,5,7,9,10,12,1,3 మాసములు పురోభివృద్ధి, అనుకూల ఫలితములు కలుగును. రైస్‌మిల్లర్లు, వస్త్రములు, కాంట్రాక్టు వ్యాపారులకు మిశ్రమముగా నడచును.

శాస్త్రకోవిద, వృత్తి కళాకారులకు 6,7,9,10,11,1,3 మాసములందు ప్రతిబంధకములు కలుగుచున్ననూ సంవత్సరాంతము నుండి అభివృద్ధి కలుగును.

స్పెక్యులేషన్‌లు, లాటరీలు యోగించవు. జాయింట్‌లు అనుకూలము కావు. పేపరు, స్టేషనరీ, రసద్రవ్య వ్యాపారులకు 6,7,8,1,2,3 మాసములందు అసుఖము, అనిద్ర, ఆరోగ్య లోపములు, విఘ్నములు మిగిలిన మాసములందు కొంతవరకు లాభములు కలుగును.

రైస్‌మిల్లర్లకు, యాంత్రిక వ్యాపారులకు పునర్నిర్మాణములు. పెట్టుబడులు పెట్టవలసి వచ్చినను సంవత్సరాంతం నుండి కలసివచ్చును.

మృగశిరవారు పచ్చ, కనక పుష్యరాగములు ధరించిన యోగించును. ఆర్ద్రవార్కి గోమేధిక నీల పుష్యరాగాభరణములు, పునర్వసువారికి కెంపు, పుష్యరాగాభరణములు ధరించుట మేలు.

మొత్తంమీద ఈ రాశివారికి 4,6,7,8,10,11,3 మాసములందు కుటుంబములో శుభములు, భూగృహ నిర్మాణములు కలసివచ్చును. సంవత్సర మధ్యయందు వ్యవహార వ్యాపారమెలుకువ కలుగుటచే వ్యవహార జయము, యత్నబదిలీలు కలుగును. సమస్యలకు చాలావరకు పరిష్కారములు కలుగును.

ఈ రాశివారు దోషనివారణకై తరచూ రుద్రాభిషేకములు, మంగళ, శనివార నియమములు అందు నవగ్రహ స్తుతి, శ్రీదుర్గా పారాయణ, కుజ, శని, రాహు, కేతు, గురు గ్రహజపములు. శ్రీశివలింగ దర్శనము చేయుట అత్యుత్తమదాయకము, పరోక్షంగా శుభములు కలుగును.

స్త్రీలు అంగారక, ఆంజనేయ, శివదుర్గా సహస్ర అష్టకములు పఠించుటవలన కుటుంబమందు శాంతి, సంతాన, విద్యాభివృద్ధి, వ్యవహారసిద్ధి, భర్తృ, పుత్రసౌఖ్యములు కలుగును.

ఈ రాశివారికి అదృష్టసంఖ్య 5. 1,2,8 సంఖ్యలు, తేదీలు ఆది, సోమ, బుధ, శుక్రవారములు యోగప్రదములు.

## కర్కాటకరాశి

(పునర్వసు 4వ పాదము, పుష్యమి 1,2,3,4 పాదములు, ఆశ్రేష 1,2,3,4 పాదములు)

**ఆదాయం 11, వ్యయం 8** **రాజపూజ్యం 5, అవమానం 4**

ఈ రాశివారికి గురుడు డిసెంబరు 25 వరకూ 6ట సువర్ణమూర్తి. తదాది వత్సరాంతం వరకూ 7ట లోహమూర్తి. శని వత్సరమంతయు 9ట తామ్రమూర్తి. వత్సరమంతయు రాహువు 3ట, కేతువు 9ట రజితమూర్తులు.

ఈ రాశివారికి గురుడు షష్ఠమందున్ననూ మూర్తిమంతముచే శుభవ్యయకారి, యోగప్రదుడు, తరచు శుభ వ్యయములను, ఉత్సాహమును, నిరుత్సాహంను కలిగించుచుండును. డిసెంబరు తరువాత మధ్యమ ఫలితము. శని, కేతువు, అసౌఖ్యమును, ఆరోగ్యమును, కీర్తి, స్థిరాస్థితమును గురించిన సమస్యలు కలిగించును. రాహువు ధనలాభమును, ఉత్సాహమును, కార్యసిద్ధిని కలిగించును. గతంలోని నిరుత్సాహములు తొలగి కార్యోన్ముఖులగుదురు. వివాహ, భూగృహ నిర్మాణ మార్పు చేర్పులనుకూలము. ఈ సంవత్సరం ఉత్తరార్థముకంటె పూర్వార్థమే మేలు.

ఈ రాశివారికి సుకుమారత్వము భోగలాలసత్వము. కార్య స్వయం నిర్ణయము, తరచూ శ్రమ, త్రిప్పట, పితృవర్గ ఆస్తుల మార్పు గురించిన సమస్యలు. పాదములు, కటిప్రదేశము, శిరస్సునందనారోగ్యములు కలుగుచుండును. వంశగౌరవమునకు ప్రాధాన్యమిత్తురు. ధనమునకు, కీర్తికి లోటురాదు. సంఘోపన్యాసములు, సాంఘిక సేవలు, వ్యక్తి విజయములు, స్వల్ప అపవాదములు, కుటిలబుద్ధి, రసాయన వస్తువుల ద్వారా భయము, తరచూ స్వల్పకాల రోగము, మాతృవర్గరీత్యా అనారోగ్యము కలుగుచుండును.

ఏప్రిల్, మే ప్రాంతములందు శుభకార్యనిర్వహణ, రాజయోగము, ఉద్యోగప్రాప్తి, ఇతరులచే కొంత ఈర్ష్యా చూడబడుట జరుగును. జూన్, జూలైలందు నేత్ర అనారోగ్యము, మనోఅశాంతి, నిరాశ, స్త్రీజనాలయందు మనస్తాపము, ప్రయాణములు ముప్పగు సూచనలు. ఆగష్టు, సెప్టెంబరులందు ఆకస్మిక ధనలాభము, లాటరీభాగ్యము, స్వల్ప ఆరోగ్యలోపము. అక్టోబరు, నవంబరులందు చేతియందు ధనము లేకున్నను ఇతరముల గురించి యత్నములు, స్వల్ప రక్తదర్శనము, పూర్వార్జితవ్యయములు, నర్తకి బంధుమిత్రత్వములు, యౌవనభోగము, సంతాన అనారోగ్యము, మొదలగునవి సూచించును. డిసెంబరు, జనవరిలందు ఉన్నతాధికార స్నేహమిత్ర బంధువర్గముల రీత్యా ధనవ్యయములు. కళత్ర స్వల్ప అనారోగ్యములు. సోదరప్రేమ కాని వ్యతిరేకత. వివాహశుభకార్యనిశ్చయాదులు, ఫిబ్రవరి, మార్చిలందు దుష్టభాషణము, ముందు ధనవ్యయము, తరువాత లాభము, జపతపసమారాధనలు, క్షీరాన్న భోజనము, సుశయనము, అలంకార ప్రీతి, నిర్మలత, ఏకాగ్రత కలుగును.

విద్యార్థులకు గతంకంటె చాలా మేలు. సైన్సు, ఆంగ్లము సబ్జక్టులు అధికకృషి అవసరము. మిగిలిన విద్యార్థులకు పదోన్నతి - ఉద్యోగలాభములు కలసివచ్చును. ఉద్యోగులు, స్వతంత్ర వృత్తుల వారికి ఉన్నతమైన కాలమే.

వ్యవసాయదారులకు మంచికాలము, జాయింట్లు, నిలువలు కొంతవరకు మేలు. ఇంజనీర్లు, సైన్సు, సినీలలిత కళ, శాస్త్ర కోవిదులకు గతంకంటె చాలా వృద్ధి, ప్రత్యేక గుర్తింపులుండును. తైల, వస్త్ర, ఫైనాన్స్, ఆర్థికశాఖ, రసాయనిక, మత్స్య, కోళ్ళ పరిశ్రమల వారికి మిశ్రమఫలితములు. కిరాణా, కలప, మిర్చి, స్టేషనరీ వ్యాపారులకు సంవత్సర ప్రారంభాంత్యములు కలసివచ్చును. నూతన వ్యాపారము ప్రారంభము చేయుట ఉత్తమము. వివాహ, భూగృహ నిర్మాణ శుభాదులు అయత్నంగా కలసివచ్చును. షేర్లు చిన్నతరహా వ్యాపారులకు విశేషము.

పునర్వసువారు నీల పుష్యరాగాభరణము, ఆకుపచ్చ ధరించుటమేలు. పుష్యమి వారికి ఉత్తరార్థం విశేషం. ఆశ్లేషవారికి పచ్చ, ముత్యం యోగము.

గ్రహదోష నివారణకై గురు, శని, కేతు జపములు, విష్ణుస్తోత్ర, సరస్వతి స్తోత్ర పఠనలు చేయుట, ఆది, శనివార నియమములు విశేషముగా యోగించును.

వీరికి అదృష్టసంఖ్య 2. 1,3,4,9 తేదీలు సంఖ్యలు, ఆది, సోమ, బుధ, శుక్రవారములు కలసిన మరింత మేలు.

స్త్రీలు గురువార నియమములు శ్రీలక్ష్మి, కృష్ణ, సుబ్రహ్మణ్యస్తోత్రములు చేయుటచే ఆరోగ్యవృద్ధి, కుటుంబమందు శాంతి సౌఖ్యములు, ధనవృద్ధి కలుగును. భూగృహప్రాప్తి కలుగును.

## సింహరాశి

(మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు, ఉత్తర 1వ పాదము)

**ఆదాయం 14, వ్యయం 2** — **రాజపూజ్యం 1, అవమానం 2**

ఈ రాశివారికి గురుడు డిసెంబరు 25 వరకు 5వ తామ్రమూర్తి. తరువాత సంవత్సరమంతయు 6వ సువర్ణమూర్తి. శని సంవత్సరమంతయు 8వ సువర్ణమూర్తి. సంవత్సరమంతయు రాహువు 2వ, కేతువు 8వ తామ్రమూర్తులు.

ఈ రాశివారికి గురుబలము బాగున్నది. రాహు కేతువులు ధనవ్యయం, ప్రయాణము, మాటనిలకడ తక్కువను కలిగించును. అష్టమ శని అష్టకష్టములను కలిగించు క్రమకారి. పాపి అయిననూ మూర్తిమంతం రీత్యా విశేష ధనయోగమును, క్రమతో ఉన్నత వ్యాపారములను కలిగించును. ఆరోగ్య లోపములను సూచించును నివృత్తి చేయుచుండును.

వీరికి భోగము - మాట చెలాయింపు, శోధనము, నైపుణ్యములు, సంతాన సహకారముతో కార్యజయము, అపవాదము మరియు పరాపేక్ష, ఇతరులకు దూరంగా వుండుట, శత్రువిజయము, ఏదో విధముగ ధనసమృద్ధి కలుగుచుండును. శని, కుజ, కేతు గ్రహములవలన పాదములు, కటిప్రదేశములందు అనారోగ్యము, ఉష్ణతత్వంగా ఆరోగ్యలోపములు, ప్రతిపనియందు అధికశ్రమ కలుగుచున్ననూ, పంచమ గురుడు మూర్తిమంతమురీత్యా లోపమే అయిననూ యోగకారకుడే సంవత్సరాంతమునకు యోగదాయకముగ నుండును.

ఏప్రిల్, మే లందు రాజయోగము, ఉద్యోగప్రాప్తి, సమర్థత, నిర్మలము కాని ఏకాగ్రత, ఘనతపవాంఛలు, కొంచెము కఠిన మనస్తత్వము, వ్యవహారములందు స్వల్పజయము మున్నగు సూచనలు. వృత్తివ్యాపార కష్టనష్టాలు, అవమానం, కలహం, శస్త్రచికిత్స వంటి అవయోగ సూచనలు కూడా వుండుటచే జాగ్రత్త అవసరము. ఉత్తరార్థము కొంతలో కొంత మేలుగా వుండును.

జూన్, జూలై లందు రాజముద్రాధికార లాభము, వ్యవహార జయమే. ఆర్థికమైన ఇబ్బందులు తొలగి, కాస్తంత ఆదాయము కనబడును. మనోధైర్యము కలిగి ఉత్తరార్థములో క్రమేణా అనుకూలత ఏర్పడుసూచనలున్నవి. ఆగష్టు, సెప్టెంబరులందు గట్టిగా మాట్లాడుట, స్త్రీజనులయందు మనస్తాపము, స్వస్థాన అభివృద్ధికై ప్రయత్నములు, భూగృహసంబంధమైన మార్పులు, గర్వప్రాప్తి, ఆగష్టునెలలో అన్ని విధములా అనుకూలముగా వున్ననూ సెప్టెంబరులో పరిస్థితులు తారుమారుగా పరిణమించి ఆందోళన కలిగించగలవు. మెలకువ అవసరము. అక్టోబరు, నవంబరు లందు భోగము, సౌఖ్యము, పుణ్యదాన ధ్యానసక్తత, కార్యలాభము కలుగును. డిశెంబరు నెలలో ఊహించని వివాదములు, విఫల ప్రయత్నములవలన నిరుత్సాహము, చేయుపనులయందు ప్రతికూల పరిస్థితులు, అనారోగ్యము, ఆర్థికచికాకులు, మనో అశాంతి వంటివి కలిగినను మిత్రుల సహకారముతో నెగ్గుకుని రాగలరు. డిసెంబరు తరువాత ఆత్మీయ ధనలాభము, కార్యనిమగ్నత, ఉదరము, నడుము సంబంధ నొప్పులు, కీళ్లనొప్పులు, విద్యావైజ్ఞానిక ఆసక్తి.

విద్యార్థులకు గురుబలముచే ఉత్తీర్ణత ఆంగ్లము, సైన్సు విద్యార్థులకు అత్యధిక శ్రద్ధ అవసరము. ఉపాధ్యాయులకు ఇతర ఉద్యోగులకు సంవత్సర మధ్యయందు, చివరయందు పై అధికార్ల ఆకస్మిక తనిఖీలు, బదిలీలు, ఇంజినీరింగ్, న్యాయవాద వృత్తులవారికి విశేషమైన కాలము. యాంత్రిక, తైలవ్యాపారులకు కొంచెము ఆర్థిక ఇబ్బందులున్నను విశేషించి వ్యాపారవృద్ధి కలుగును. స్వతంత్ర వృత్తివారికి సినీ, వైద్య వృత్తులవారికి నిలబాటుగలకాలం.

కాంట్రాక్టర్లకు, జాయింటుదార్లకు పెట్టుబడులే మిగులును. వ్యవసాయదార్లకు భూప్రాప్తి, బియ్యము, కిరాణా, వస్త్ర వ్యాపారులకు మిగిలిన వ్యాపారులకు 4,5,7,9,11,12,2 మాసములు విశేషము. షేర్లు తగ్గించవలెను.

మఘవారికి వైఢూర్యము, పగడము ధరించుటవలన యత్నకార్యసిద్ధి కలుగును. పుబ్బవారికి వజ్రం, పగడము, ఉత్తరవారికి కెంపు, పగడం ధరించుట మేలు.

ఈ రాశివారికి అదృష్టసంఖ్య 1. 3,5,6,9 తేదీలు, సంఖ్యలు, ఆది, బుధ, శుక్రవారములు కలిసివచ్చిన శుభప్రదము.

మొత్తంమీద ఈ రాశివారు తైలాభిషేకములు, శివేశ్వర, రుద్రాభిషేకములు, రవి, కుజ, శని జపశాంతులు, శనివార నియమములు చేసిన మేలు కలుగును. ఆర్థిక విషయమై ఉన్నతమైన ఖర్చులు, మార్పు చేర్పులు ఉండుటచే బహుజాగ్రత్త అవసరము.

స్త్రీలు గురు, శుక్రవార నియమములుండుట, పార్వతీశ్వర, సుబ్రహ్మణ్య పూజలు చేయుటవలన, పగడము ధరించుటవలన ఋణవిముక్తి, ఆరోగ్య లాభములు కలుగును.

# కన్యారాశి

(ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు, చిత్త 1,2 పాదములు)

ఆదాయం 2, వ్యయం 8 రాజపూజ్యం 4, అవమానం 7

ఈ రాశివారికి డిసెంబరు 25 వరకు గురుడు 4వ రజితమూర్తి, తరువాత సంవత్సరాంతమువరకు 5వ తామ్రమూర్తి. శనివత్సరమంతయు 7వ రజితమూర్తి. వత్సరమంతయు రాహువు జన్మమందు, కేతువు 7వ రజితమూర్తులు.

ఈ రాశివారికి వత్సరమంతయు శని, కేతువులు దోషులు ప్రతిబంధకులు అయినను గురుడు స్వక్షేత్రసౌఖ్యస్థితివలన సౌఖ్యము, మేలు కలుగును.

ఈ రాశివారికి తరచూ వ్యాపకములు, కార్యదక్షత, గో, పశు వృద్ధి, శత్రువుల పరాజయము, స్వల్ప ఆదరణ అన్నియు తెలిసినవారివలె నటించుట, వ్యాపార రంగ సంస్థలో ఇతరులవలన వీరికి ఒడిదుడుకులు, వీరివలన ఇతరులకు విశేష ధనలాభము, ఆకస్మికముగా ధనము లభించినప్పుట, ఖర్చు అగుట, తరచూ కోపతత్వము మొదలగు లక్షణములు కలిగిఉందురు. పరుల వ్యవహారములందు తలదూర్చుట మంచిదికాదు, బంధుత్వములు, శుభకార్యములందు మౌనం వహించుట మంచిది. దూరప్రయాణములు సర్వదా ఆనందదాయకం.

4,5 నెలలందు వృత్తి వ్యాపారములలో అనుకోని ఆటంకములు, మనస్తాపం, స్త్రీకలహం. వ్యవసాయ, ధనలాభములు, స్త్రీ మూలక ధనలాభములు మొదలగు సూచనలు.

6,7 మాసములందు క్రమక్రమాభివృద్ధి, ఏదో విధముగా చేతికి సొమ్ము అందుట, పుణ్యక్షేత్ర సందర్శనము, న్యాయాన్యాయ విచక్షణము, సంతానము, పదవి గురించి ఆందోళన, పరాక్రమము మొదలగు సూచనలు.

8,9 మాసములందు శత్రుపీడ, ఇంటా బయటా సమస్యలు, నేత్ర అనారోగ్యములు, వ్యాపారమార్పుల ఆలోచన వంటి సూచనలున్నను గతంలోకంటె కొంత అభివృద్ధి, చిక్కులనుండి బైటపడుట, ఋణవిముక్తులగుట, మనోధైర్యమువంటి అనుకూల వాతావరణములు కూడా ఏర్పడు సూచనలున్నవి.

10,11 మాసములందు సద్వ్యయము, భోగము, ఆకస్మిక ధనప్రాప్తి. అనారోగ్యము, స్థానచలనము, వృధా ప్రయాణములు, అప్పుడప్పుడు యత్నకార్య భంగములు కలుగుచుండును.

12,1 మాసములందు తీక్షణబుద్ధి, విద్యామంత్ర సాధన విద్యాభిలాషణము, ఉన్నత మిత్రాధికారుల ద్వారా ధనవ్యయం భూగృహ వ్యాపారాలు నిలుపుదల, మిగిలిన మాసములందు ఇతరుల సహకారములతో కార్యజయము, చేయు వృత్తియందు మార్పులు.

విద్యార్థులకు కుటుంబ, వాతావరణ ప్రతిబంధకములు గణితం, సైన్సు, న్యాయవాదవృత్తి విద్యార్థులకు పదోన్నతి, మిగిలిన విద్యార్థులకు తగు శాంతులు చేయించుకొనుటద్వారా ఉత్తీర్ణత లభించవచ్చును. అధికారులు, ఉపాధ్యాయులు, బ్యాంకర్లు, ఆకస్మిక దాడుల నెదుర్కొనవలసి వచ్చును.

అన్ని రంగముల వ్యాపారములకు పెట్టుబడులు తగ్గించి నామ మాత్ర వ్యాపారములు చేయుట విశేషము. కంట్రాక్టర్లకు, ఇంజనీర్లకు వృద్ధి కలుగుకాలము. స్వతంత్రవృత్తులవారికి సంవత్సరాంతమునుండి యోగించును. కోర్టు, జంచరములు, యాంత్రిక వృత్తులవారికి మిశ్రమ ఫలితము, షేర్లు అనిశ్చితము, స్పెక్యులేషన్ పెద్దగా ఫలించదు.

ఉత్తరవారు వజ్ర, పగడము ధరించుట మంచిది, హస్తవారికి ముత్యము, నీలము యోగించును, చిత్తవారికి పగడం, పుష్యరాగము మంచిది.

ఈ రాశివారికి అదృష్టసంఖ్య 5. 1,2,3,6,7 సంఖ్యలు, సోమ, బుధ, గురువారములు యోగ్యప్రదములు.

మొత్తంమీద ఈ రాశి వారికి ఈ సంవత్సరం మెమ్మది, ఓర్పు, శాంత చిత్తము, ఇతరుల విషయములో జోక్యము చేసుకొనకుండుటవలన భవిష్యత్తునకు బలము కలుగును. భూగ్రహమార్పులు సంవత్సర మధ్యయందు అనుకూలించును. మహాప్రాణ్య, దుర్గాపూజలు, మృత్యుంజయ జపములు, సంపూర్ణ నవగ్రహ జపములు చేయించుట ద్వారా ఋణవిముక్తి, మనశ్శాంతి, జయములు, ఉద్యోగ, వ్యాపారాది కుటుంబ సౌఖ్యములు కలుగును.

స్త్రీలు, గణేశ, ఆంజనేయ పూజలు, సోమ వార నియమములు జరిపించుట శ్రీలక్ష్మీ రమణుల ఆరాధన చేయుట ద్వారా సౌభాగ్యవృద్ధి, సంతానవృద్ధి, కుటుంబశాంతి కలుగును.

## తులారాశి

### (చిత్త 3,4 పాదములు, స్వాతి 1,2,3,4 పాదములు, విశాఖ 1,2,3 పాదములు)

ఆదాయం 14, వ్యయం 11 — రాజపూజ్యం 7, అవమానం 7

ఈ రాశివారికి గురుడు డిశెంబరు 25 వరకూ 3ట లోహమూర్తి. తరువాత వత్సరమంతయు 4ట రజితమూర్తి. శని వత్సరమంతయు 6ట లోహమూర్తి. వత్సరమంతయు రాహువు 12ట, కేతువు 6ట లోహమూర్తులు. ఈ సంవత్సరం గురుడు ఉత్తరార్థమందు యోగ్యుడు, పూర్వార్థము మధ్యమము. శని చాలా యోగకారకుడే. రాహు కేతువులు యోగ్యులే.

ఈ రాశివారికి గతంకంటె చాలా మేలు. గతంలోని వ్యవహార ఆటంకములు, చిలిపి వాదోపవాదాలు తొలగి ఉత్సాహము కలుగును. తరచు ధనవృద్ధి కలుగుచుండును. ధనవ్యయమును లెక్కించరు. నూతన వ్యాపార శుభకార్య గృహనిర్మాణాదులందు ధనము లేకున్నమా లెక్కించక సఫలము పొందెదరు. ముఖవర్చస్సు, శత్రు, చోర, రాజ నిర్భయత, వాక్పటుత్వము, సౌఖ్యము, సంతోషము, శుభకార్యసిద్ధి, పశువృద్ధి కలుగును. మంచివారివలన ఆదాయము కల్గును.

4,5,6 మాసములందు శరీర మానసిక అశాంతి, క్రయవిక్రయ కుశలత, శుభోజనము, ప్రతిపనియందు నిమగ్నత, తీరని కోరికల కోరుట, గుప్తరోగపీడ, ముఖము, కంఠము సంబంధము ఆరోగ్యలోపములు స్వల్ప శస్త్రచికిత్సలు, కోర్టు వ్యవహార పరిష్కారములు. మిత్రలాభము, బంధుమిత్రాదుల సహాయ సంపత్తులు లభ్యమగుట మొదలగునవి మిశ్రమ ఫలములుండును.

7,8 మాసములందు కొద్ది సోదర వైరములు, ముందు ధనలాభము తరువాత ఖర్చు, ఉద్యోగాది ప్రాప్తి, మంచి కలుగును.

9,10 మాసములందు ప్రయాణములు, రాజముద్రాధికారములు స్వయంకృషిచే ప్రశంసలు, ఆడంబరముచే ధనవ్యయము, భోగి గుణభోగములు.

11,12 మాసములందు చేర్పు, రోగం, పాధు సంఘజీవనం, స్త్రీ సౌఖ్యము, అలంకార వస్త్రధారణములు, మహా ఆనందములు. యౌవనభోగము మొదలగు లక్షణములు. మిగిలిన మాసములు గో, పశువృద్ధి, పాండిత్యగోష్ఠి, గృహ నిర్మాణములు కొంచెం దీనత్వము, వ్యవహార - రాజీలు, అంగీకారములు, విశేషదీర్ఘకాలిక సంస్థానిర్మాణమునకై ఉత్సాహ ప్రయత్నములు కొంతవరకు ఫలించుట మున్నగు లక్షణములుండును.

విద్యార్థులకు గతంకంటె మేలు. సైన్సు, భాషేతర విద్యార్థులు అధికశ్రద్ధ చూపవలెను. ఉపాధ్యాయులు, ఇంజనీరింగ్, బ్యాంకింగ్ అధికార్లకు అక్టోబరు ప్రాంతమునందు యత్నబదిలీలు, మిగిలిన ఉద్యోగులకు సంవత్సరాంతమునుండి అభివృద్ధి కలుగును. వ్యవసాయదార్లకు పెట్టుబడులకు లోటురాదు. రాజకీయములు అనుకూలము కావు. కాంట్రాక్టర్లు, వ్యాయవాద, సినీవృత్తులవారికి 4,6,9,10,1 మాసములు కలిసిరావు. రైస్‌మిల్లర్లు, యాంత్రిక తైలవ్యాపారులు, రాయి, కలప, వ్యాపారులకు

లాభములు, వ్యయములు సమానము. కిరాణా, ధాన్యం, వస్త్రము, షేర్లు, ఫైనాన్స్, బియ్యం, చిత్ర పరిశ్రమలు వ్యాపారులకు అధికారిక, వాతావరణ ప్రతిబంధకములు కలిగినమా విశేషకాలమే. విద్యార్థులకు మిశ్రమ ఫలితములు. మిగిలిన వ్యాపారులకు సంవత్సర మధ్యయందు మంచి కాలము. మొత్తంమీద వ్యాపారులకు 6,7,8,10,12,1,3 మాసాలు కలిసివచ్చును.

చిత్తానక్షత్రం వారికి పగడం, ముత్యం ధరించుట ఉత్తమం. గతంలోని దోషము చాలావరకు నయమగును. సుబ్రహ్మణ్యారాధన అవసరము.

స్వాతివారికి సెప్టెంబరు ప్రాంతమందు స్థానచలనం, గోమేధికం, నీలము ధరించుట ఉత్తమం.

విశాఖవారికి పగడం, నీల పుష్యరాగం, మంగళవార నియమములు మేలు.

ఈ రాశివారికి అదృష్టసంఖ్య 6. 1,3,4,5,8,9 సంఖ్యలుగల తేదీలు, ఆది, సోమ, గురు, శనివారములతో కలిసివచ్చినచో మరింత యోగ్యప్రదములు.

మొత్తంమీద ఈ రాశివారికి ఉత్తరార్థముకంటె పూర్వార్థం మేలు. చంద్ర, కుజ, రాహు గ్రహములకు శాంతులు - దుర్గా, లలితా పూజలు, ఆంజనేయ స్తోత్రములచే విశేషములు.

స్త్రీలు లక్ష్మీ, శివ, గణేశ ఆరాధనలు చేయుటవలన కుటుంబమందు అభివృద్ధి కలుగును.

## వృశ్చికరాశి

(విశాఖ 4వ పాదము, అనూరాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు)

ఆదాయం 5, వ్యయం 5 రాజపూజ్యం 3, అవమానం 3

ఈ రాశివారికి డిసెంబరు 25 వరకు గురుడు 2ట తామ్రమూర్తి. తరువాత వత్సరాంతం వరకు 3ట లోహమూర్తి. శని వత్సరమంతయు 5ట సువర్ణమూర్తి. వత్సరమంతయు రాహువు 11ట. కేతువు 5ట తామ్రమూర్తులు.

వీరికి గురుడు డిసెంబరు వరకూ చాలావరకు యోగకారకుడు. డిసెంబరు తరువాత సామాన్యుడు. శని మూర్తిమంతం రీత్యా పూర్ణ యోగకారకుడు. రాహువు కేతువులు వ్యయమును, సంతాన ఆరోగ్య లోపములను సూచింతురు.

ఈ రాశివారిలో పట్టుదల అధికము. వ్యాపార దక్షత, ప్రయాసతో ధనార్జన, అధికారలాభము, తరచూ పోటీపూత, కార్యములు గురించి తొందర, స్వకీయబలం, ఉద్యోగలాభము, కార్యసిద్ధి, వ్యాపార లాభము, వాక్ పటుత్వము మున్నగు లక్షణములు కలుగును.

4,5 మాసములందు శత్రువిజయం, మాతృసౌఖ్యము, ముందు ధనవ్యయము తరువాత ధనలాభము. ఉద్యోగరీత్యా దూరప్రాంత గమనము. శత్రుభీతి, స్త్రీ అపవాదములు, మున్నగు లక్షణములుండును. ప్రయాణములందు జాగ్రత్త అవసరం.

6,7 మాసములందు ప్రతిపనియందు విమగ్నత, శ్రమ, వృథావ్యయం, నడుముబాధ, బహువిధ చికాకులు, వస్త్రాలంకార స్త్రీ సౌఖ్యము, ధనవృద్ధి మున్నగు లక్షణములు కల్గును.

8,9 మాసములందు దుష్ట భాషణం, స్వల్పరుణములు, మృష్టాన్న భోజనము, ఉద్యోగప్రాప్తి, సమర్థత, వ్యాపార విజయము, ఖ్యాతిప్రాప్తి, జ్వరాది భయములు, స్త్రీ కలహం, సంఘములో గౌరవం తగ్గకుండుట మొదలగు సూచనలు.

10,11,12 మాసములలో ఆడంబరత, కీర్తి, పౌరుషం, సౌఖ్యము, వివాహ శుభకార్య ప్రయత్నములు ఫలించుట, వ్యాపారములందు అభివృద్ధి, గొప్పవారి పరిచయాలు, బంధు మిత్ర సహాయం, దూరప్రయాణం, అధికశ్రమ, విలాసాల కోసం ఖర్చులు మొదలగు ఫలితములుండును.

మిగిలిన మాసములందు విద్యా, ఉద్యోగ, అభివృద్ధి, యత్నబదిలీలు, ఇతరులవల్ల ఉపకారం, ఉత్సాహము మొత్తంమీద మంచిగా ఉండును.

విద్యార్థులకు ఉత్తీర్ణత ప్రత్యేక గుర్తింపులు కలుగును. న్యాయవాద, రసాయనిక, వ్యాపారులకు మిశ్రమకాలము. ఉపాధ్యాయులు, బ్యాంకింగ్, లెక్చరర్స్, డాక్టర్లకు సంవత్సరం ప్రారంభం - చివరలందు విశేషలాభములు.

అపరములు, మిర్చి, కొబ్బరి, కలప వ్యాపారులకు, రసాయనిక వ్యాపారులకు 4,5,7,10,1,2 మాసములు కాక మిగిలినవి యోగదాయకములు. వ్యవసాయదార్లు జాయింటుదార్లకు మిశ్రమ ఫలితములు - ధన సమృద్ధి కలవు. జంతరములు, కోళ్ళు, ఫైనాన్స్, క్షీర, బియ్యం, ధాన్యం వ్యాపారులకు 5,7,8,11,1,3 మాసములు కాక మిగిలిన మాసములు విశేషలాభము కలుగును.

కంట్రాక్టర్లకు, సినీ కళాకారులకు, రైస్‌మిల్లర్లకు, క్రమేణా అభివృద్ధి కలుగును. స్వతంత్ర వృత్తులు, షేర్లు, స్పెక్యులేషన్ యోగించును. వస్త్రములు, ఇతర వ్యాపారులకు మే ప్రాంతంలందు అనుకూలం కాదు.

విశాఖవారు పగడం, ముత్యం ధరించుట మంచిది.

అనూరాధవారు నీలమణి, పగడం ధరించుట మేలు. రుద్రాభిషేకములు జరిపించిన ప్రోత్సాహకరముగా వుండును.

జ్యేష్ఠవారికి పగడం యోగించును.

మొత్తంమీద ఈ రాశివారికి స్థిరవృద్ధి, సంతాన సమస్యలు, ఆత్మగౌరవ సమస్యలు, కార్యములందు పట్టుదల, దైవకార్యదీక్షలు, సంవత్సరాంతమునందు భూగృహ స్థిర మార్పులందు వివాదములు మొదలగు ఫలితములున్ననూ వివాహాది శుభాకార్యములు ధన ఆరోగ్యములకు మేలైన కాలముగానే గ్రహించవలెను.

వీరికి అదృష్టసంఖ్య 9. మరియు 1,3,4,6,8 తేదిలు సంఖ్యలు, ఆది, సోమ, గురు, శుక్రవారములు యోగించును.

ఈ రాశివారు లక్ష్మీనృసింహ ఆంజనేయపూజలు, భ్రమరాంబ అష్టకము. చంద్రశేఖరాష్టకము పఠించుట, రవి, చంద్ర, కుజ గ్రహజపములు ఆది, శనివారములు చేయుట విశేషము.

స్త్రీలు ఆదివారములు సూర్య, లక్ష్మీస్తోత్రములు చేయుటవలన భర్తృపుత్ర, సత్ సంతాన యోగములు - ఋణవిముక్తి కలుగును.

## ధనూరాశి

(మూల: 1,2,3,4 పాదములు, పూ.షా. 1,2,3,4 పాదములు, ఉ.షా. 1 పాదము)

ఆదాయం: 8 వ్యయం: 11 రాజపూజ్యం: 6 అవమానం: 3

ఈ రాశివారికి ఈ సంవత్సరం గురుడు డిసెంబరు 25 వరకు జన్మమందు సువర్ణమూర్తి. తరువాత సంవత్సరం అంతయు 2ట తామ్రమూర్తి. శని వత్సరమంతయు 4ట రజితమూర్తి. రాహువు వత్సరమంతయు 10ట కేతువు, 4ట సువర్ణమూర్తులు.

ఈ రాశివారికి గురుడు జన్మమందు యోగకారకుడే. శని, రాహు, కేతువులు కేంద్రములందు వ్యవహార ప్రతిబంధకులు, తరచు వ్యవహార ఒత్తిడులు, చికాకులు, కార్య ఆటంకములు, మనో అస్థిమితము అర్ధాష్టమశని స్థితివలన బంధువైరములు, అసౌఖ్యము, అనిద్ర, గృహబాధ మరియు సంవత్సర మధ్యయందు వక్రఫలితములు కల్గించును. తరచు అకాలనిద్ర, పరగృహ భోజనములు కలుగుచుండును.

ఈ రాశివారు సంవత్సరమంతయు ఇంటా బయటా సమస్యలు ఎదుర్కొనవలసివచ్చును. స్వస్థానబలము గురించి, గౌరవం గురించి, చేయు వృత్తులయందు ఉన్నతిగురించి తపన పడుచుందురు. అసలే స్వయంశక్తి, మృదుత్వము, కఠినత్వము, సత్యవాక్కు మొదలగు లక్షణములు కలిగిననూ వీరివలన ఇతరులకు ఉపకారము కల్గిననూ, ఇతరులవలన వీరికి

ఇబ్బందులు ఎదురగుచున్ననూ లెక్కించరు. అలంకారప్రాప్తి, పాండిత్యగోష్ఠి, సుఖభోగము, స్వకీయబలము, మొదలగు లక్షణములు కలిగిఉందురు. నూతన వ్యాపారాదులందు తలదూర్చరాదు. పెట్టుబడులు భవిష్యత్తులో కలిసివచ్చును. నరముల నిస్సత్తువ, మోకాలు నొప్పులు, మొదలగు లక్షణములుండును. వివాహ, వ్యాపారాదులు బహువిధానముతో నిర్వహించుట మంచిది.

4,5 మాసములందు మాతులసౌఖ్యము, మిత్ర, అధికారులవలన ధనవ్యయము, వృత్తి వ్యాపారములలో ఆకస్మికముగా చిక్కులు, అనారోగ్యము మొదలగు లక్షణములుండును.

6,7 మాసములందు వ్యవహారకుశలత, కుటుంబ కలహములు, అమృతమనోవాంఛ, వాతావరణ ప్రతిబంధములు, ప్రయాణ జాగ్రత్త, మనసంపన్న కార్యవ్యయము, ఋణపీడ, ఔషధసేవ, భార్యకు అనారోగ్యము మొదలగు లక్షణములుండును.

8,9 మాసములందు రాజయోగము, ఉద్యోగప్రాప్తి, సమర్థత, మాతృ అనారోగ్యము, నమ్మినవారిచే దగాపడుట, కొంత అనుకోని లాభముగా వుండుట.

10,11 మాసములు అన్ని రంగముల లాభము, పరాక్రమము, దాంబికము, కాని - సంతాన చింత, అనారోగ్యము, ఔషధసేవనం, పరుల వ్యవహారములలో తలదూర్చుటచే పరాభవములు పొందుట, స్వల్ప జప తప సమారాధనలు, కంగారుచే కార్యభంగము మొదలగు లక్షణములుండును.

11వ నెలచివరలో ధనాదాయము బాగుగా లభించుట, కొంత సంఘగౌరవము, చిక్కులూ - చికాకులూ - ఋణబాధలూ క్రమక్రమేణా తగ్గుట మున్నగు సూచనలు. డిసెంబరు నుండి రాజకార్యదీక్ష, వోటపూత, అకాల ప్రయాణములు, శ్రమ, ధనవ్యయం, కుటుంబ ఆనందము, శుభకార్యసిద్ధి మున్నగు సూచనలుండును.

విద్యార్థులకు అత్యధిక శ్రద్ధ ఉన్న కాని ఉత్తీర్ణులు కాలేరు, కుటుంబ వ్యవహార, రాజకీయములందు తలదూర్చరాదు. ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగులకు యత్నకార్యబదిలీలు, స్వతంత్ర వృత్తులవారికి, కళాకారులకు భవిష్యత్తును తీర్చిదిద్దేటట్లుగా పరీక్షాకాలము. నిర్మాదాదులకు ఆలస్యముగ లాభములు కలిసివచ్చును. ఇతర వ్యాపారులకు సంఘ ఇబ్బందులు కలుగుచున్ననూ నేర్పుచే వృద్ధి పొందగలరు. రైస్‌మిల్లర్లు, కంట్రాక్టర్లకు నిదానము అవసరము. వ్యవసాయ, మత్స్యవ్యాపారులకు ప్రతికూలం.

మూలవారికి వైఢూర్యము, గురువార నియమములు.

పూర్వాషాఢవారికి పగడము, పచ్చ ధరించుట మేలు.

ఉత్తరాషాఢవారు కెంపును ధరించుటచే మేలు కలుగును.

ఈ రాశివారికి అదృష్టసంఖ్య 3. 1,2,3,5,7,9 మాసములు, తేదీలు ఆది, గురు - శనివారములు యోగ్యప్రదములు. సంపూర్ణ నవగ్రహ జపములు - సాయి, విష్ణు, లక్ష్మీ స్తోత్రపారాయణములు యోగించును.

## మకరరాశి

(ఉత్తరాషాఢ: 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు, ధనిష్ఠ 1,2 పాదములు)

ఆదాయం: 11 వ్యయం: 5 రాజపూజ్యం: 2 అవమానం: 6

**ఈ రాశివారికి శనివత్సరమంతయు 3ట సువర్ణమూర్తి. గురుడు డిసెంబరు 25 వరకు 12ట రజితమూర్తి. తరువాత వత్సరమంతయు జన్మమందు సువర్ణమూర్తి. వత్సరమంతయు రాహువు 9ట, కేతువు 3ట రజితమూర్తులు.**

వీరికి గత $7\frac{1}{2}$ సంవత్సరాలుగా ఉన్న ఏలినాటి శని పూర్తిగా తొలగుటచే మనఃస్థిమితము, స్వకీయబలము, ఉద్యోగలాభము మొదలగు శుభ ఫలితములనిచ్చును. గురుడు వ్యయమందున్నను, స్వక్షేత్రవర్తి గాన సంతాన సౌభాగ్యం. వృద్ధి, తరచూ ధనవ్యయమును సూచించును ధనవృద్ధి, వివాహ భూయోగములు కలిగించును. రాహువు భాగ్యమందు పితృమూలక సమస్యలను, సెప్టెంబరు, అక్టోబరు ప్రాంతములందు స్వల్ప శస్త్ర చికిత్స తద్వారా ఆరోగ్యము కలిగించును. పూర్వాన్నంగురించి అత్రుత. వీరికి తక్కువమంది స్నేహితులతో ఒంటరి జీవితాభిలాషగము కోరుచుందురు. పట్టుదల హెచ్చు, కేతువు వ్యయమందు తీర్థయాత్రలు, ఇష్ట దేవతాదర్శనము మున్నగు శుభములు కలిగించును.

మొత్తంమీద ఈ రాశివారికి గతంకంటె చాలా మేలు. వివాహ, శుభకార్యములు, భూప్రాప్తి, గృహ నిర్మాణములు తప్పనిసరిగా కలసివచ్చును. లావాదేవీలు నివృత్తి అగును. వ్యాపారాదులందు విజయము కలుగును. సంవత్సర ప్రారంభమున దూరప్రయాణములు. ఒంటరి జీవితాభిలాషణములు. ప్రతాపము, సంతానమునందు అప్పుడప్పుడు ఆరోగ్యలోపములు, అధికశ్రమ, ఇతరుల వ్యవహారములలో తలదూర్చుటవలన కించపడుట మొదలగు లక్షణములుండును. సంవత్సర మధ్యయందు దైవకార్యములు చేయుట యందు ఆసక్తి, మృష్టాన్న భోజనములు. కళత్రరీత్యా వివాదములు - (ఈ సమయమున అంగారక జపశాంతులు మేలు.) ధనలబ్ధి, కార్యసిద్ధి, శృంగారాభిలాషగము. స్త్రీ మూలక విరోధములు మొదలగు ఫలితములు కలుగును. సంవత్సరాంతమందు శుభకార్యసిద్ధి, అధిక ధనవ్యయము, పితృవర్గ వివాదములు, బాహుబలము, కవిత్వగోష్ఠులు, గృహనిర్మాణ కార్యములు కలసివచ్చును. నూతన వ్యాపారములకు ప్రయత్నములు - పెట్టుబడులు, అలంకార వస్త్రధారణ, సుఖ గౌరవములు, పరోపకారములు మున్నగు ఫలితములు కలుగును.

విద్యార్థులకు ఉన్నతి కలుగును. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు సంవత్సరం మిశ్రమ ఫలితములు ఇతర ఉద్యోగులకు తక్కువవారి సహకారములు కొరవడవచ్చును. గణితము, న్యాయవాద విద్యార్థులకు కొంచెము మిశ్రమము. ఉద్యోగులకు ఉన్నతి, యత్నస్థానబలము, కలసివచ్చును.

ఇంజనీర్లు, వ్యవసాయదార్లు, కాంట్రాక్టర్లకు మిశ్రమ ఫలితములు. వ్యాపారులకు కిరాణా, ఆపరములు, కలప, పుగాకు, వస్త్ర, సైనాన్స్, మత్స్య వ్యాపారులకు 5,8,9,1,2 మాసములు జాగ్రత్త అవసరము. రైస్‌మిల్లర్లకు మార్పు చేర్పులు కలసివచ్చును. తైల, యాంత్రిక, రసాయన స్టేషనరీ వ్యాపారులకు సంవత్సర ప్రారంభమున కలసివచ్చును. స్పెక్యులేషన్ యోగించును. జాయింట్లు విలువలు కలసిరావు.

ఉత్తరాషాఢ వారికి కెంపు - పచ్చ ధరించుట, శ్రీసూర్య నమస్కారములు చేయుట మంచిది.

శ్రవణం వారికి ముత్యము, పగడము ధరించుట, - శ్రీలక్ష్మి, గణేశ ఆరాధనలు రుద్రాభిషేకములు చేయుట మంచిది.

ధనిష్ఠవారికి చాలా వరకు నయము, పగడము ధారణ, శనివార, మంగళవార నియమములు చేయుట ఉత్తమము. గతంలోని వివాదములు సించి వుండును.

మొత్తంమీద ఈ రాశివారికి సూర్యనమస్కారములు, అంగారక, గురు, శుక్ర గ్రహజపశాంతులు, విష్ణు, దక్షిణామూర్తి ఆరాధనలు చేయుట అత్యుత్తమము.

ఈ రాశివారికి అదృష్టసంఖ్య 8. మరియు 3, 1, 2, 4, 9 తేదీలు సంఖ్యలు, సోమ, శుక్ర, శనివారములు కలసివచ్చును.

గురువునకు జప, పూజా, దాన, స్తోత్ర పారాయణములు చేయుట సర్వదా ఉత్తమము. ప్రత్యేకించి స్త్రీలు ఆంజనేయ, పార్వతీ, లలితా పూజలు చేయుటవలన మంగళవార నియమములు చేయుట వలన కుటుంబమందు భర్త్రు పుత్ర సౌఖ్యము, ఋణవిముక్తి (సర్పదోష [illegible]) శాంతి కలుగును.

## కుంభరాశి

(ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం 1,2,3,4 పాదములు, పూ.భా.1,2,3 పాదములు)

ఆదాయం: 11 వ్యయం: 5 — రాజపూజ్యం: 5 అవమానం: 6

ఈ రాశివారికి గురుడు డిశంబరు 25 వరకు 11వ లోహమూర్తి. తదాది వత్సరాంతం వరకు 12వ రజితమూర్తి. శని వత్సరమంతయు 2వ లోహమూర్తి. వత్సరమంతయు రాహువు 8వ, కేతువు 2వ లోహమూర్తులు.

ఈ రాశివారికి గురుబలము బాగున్నది. ఏల్నాటిశని చివరి భాగము నడుచుటచే అనుమానములు, మందగమనము, స్వజన విరోధములను కలిగించుచున్నను, దోషి అయినను రాజ్యాధిపతి గాన పరీక్షించి వ్యవహార విజయాలను కలిగించును. రాహువు-కేతువులు మనోవ్యాకులతను, భయమును కలిగించుచుండినను గురుబలముచే సంవత్సర పూర్వార్థమున కొంతమేలు కలుగును.

ఈ రాశివారు గౌరవమునకు ప్రాకులాడుచుందురు. చేతిలో ధనము నిలవకున్నను లోటురాదు. సంవత్సర ఉత్తరార్థమునకు వాతాతత్త్వముగను, నడుము-కటి ప్రాంతములందు ఆరోగ్య లోపములను కలుగు చుండును. శతృమిత్రత్వములు కలుగుచుండును. సంవత్సర పూర్వార్థమున స్వర్ణమణి రత్నలాభము, పుణ్యకథాశ్రవణము, పితృవర్గ అనబలము, వ్యాపారాదులలో ఇతరుల సమస్యలు కలుగును. అక్టోబరు తరువాత వ్యాపారరీత్యా గమనములు, శత్రు భీతి, స్వల్ప అపవాదములు, భక్తి, న్యాయవర్తన కలిగినను మంచి కల్గును. సంవత్సరాంతమునందు రవి, అంగారక స్తోత్ర జపశాంతులు చేయించుటచే ఉత్సాహము, ధనసర్దుబాట్లు ఆరోగ్య సౌఖ్యములు కలుగును.

మొత్తంమీద దైవభక్తి. వ్యాపారస్తులలో కొద్దిమందికి అఖండలాభములు కలుగును. వ్యాపారస్తులకు సంవత్సర పూర్వార్థం మేలు. ఉద్యోగస్తులకు స్థాన నిలకడ, అధికారభీతి, కొద్దిమందికి ఉద్యోగ వ్యయములు సూచింపబడుచున్నవి. శనికి తైలాభిషేకం, రుద్రాభిషేకం, కొన్ని శాంతులు చేయించుకొనుటచే మనఃస్థిమితము, ఉద్యోగస్థిరత్వం కలుగును.

విద్యార్థులకు అత్యధిక శ్రద్ధ ఉన్న కాని ఉత్తీర్ణులు కాలేరు. కుటుంబ వాతావరణ ప్రతిబంధకములుండుటచే గణేశ, దత్తాత్రేయ, సరస్వతీ ఆరాధనలు చేయించుటవలన కొంతమేలు కలుగును.

ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆకస్మిక బదిలీల నెదుర్కొనగలరు. తమకంటె క్రిందవారి సహకారము వాంఛింపవలసి వచ్చును. ఇంజనీర్లు, వైద్యవృత్తి, న్యాయవాద వృత్తివారికి సంవత్సర పూర్వార్థము మేలు. అపరములు, కలప, రసాయనిక, స్టేషనరీ, వస్త్ర వ్యాపారులకు నిదానం మీద లాభం కల్గును. రైస్‌మిల్లర్లకు, యాంత్రిక వ్యాపారులకు, సినీ కళాకారులకు 4,5,6,12,1,3 మాసములు అభివృద్ధి. సంవత్సర మధ్యయందు మాత్రం పెట్టుబడులు తగ్గించుట మేలు. కాంట్రాక్టర్లకు, జాయింటుదార్లకు మిశ్రమ ఫలితం, సాంకేతిక వృత్తి, స్వతంత్రవృత్తి, శాస్త్ర కోవిదులకు ప్రస్తుత ఫలితం తక్కువగా ఉన్నను ముమ్ముందు ప్రోత్సాహకరంగా ఉండును.

ధనిష్ఠవారు పగడం, నీలమణి ధరించుట మేలు. దత్తాత్రేయ, రామచంద్ర ఆరాధనలు చేయుట మంచిది.

శతతార వారు ముత్యం ధరించుట మేలు. తరచూ రుద్రాభిషేకములు, సాయి, సుబ్రహ్మణ్య స్తోత్రములు జరుపుట మంచిది.

పూర్వాభాద్ర వారు దక్షిణామూర్తి దుర్గాపూజలు జరుపుట - పగడం, పుష్యరాగాభరణం ధరించుట మేలు.

మొత్తంమీద ఈ రాశివారికి వత్సరం అంతయూ ఎన్ని ప్రతిబంధకములు, దోషములున్నను డిశంబరు వరకూ గురుబలంచే శ్రమను దోషమును, ధనమును లెక్కించరు. లోటురాదు.

5,7,8,10,11,1 మాసములు విశేష లాభములు, నవగ్రహ జపశాంతులు, మృత్యుంజయ జప రుద్రాభిషేకములు, శివలింగ దర్శనములు, శుభకార్యసిద్ధి ఉత్సాహమును, శాంతిని కలిగించును.

ఈ రాశివారికి అదృష్టసంఖ్య 8. 1,3,4,7,9 తేదీలు, సంఖ్యలు - ఆది, గురు, శుక్రవారములు కలిసిన మరింత యోగములు.

ప్రతి మంగళవార నియమములు, అంగారక, సుబ్రహ్మణ్య, ఆంజనేయ పూజలు జరుపుటచే కుటుంబమున శాంతి కలుగును.

## మీనరాశి

### (పూ.భా. 4వ పాదము, ఉ.భా. 1,2,3,4, రేవతి 1,2,3,4)

ఆదాయం: 8 వ్యయం: 11 రాజపూజ్యం: 1 అవమానం: 2

ఈ రాశివారికి డిసెంబరు 25 వరకు గురుడు 10ట సువర్ణమూర్తి. తరువాత వత్సరం అంతయు 11ట లోహమూర్తి. వత్సరమంతయూ శనిజన్మమందు సువర్ణమూర్తి. రాహువు 7ట, కేతువు జన్మమునందు సువర్ణమూర్తులు.

ఈ రాశివారికి డిసెంబరు 25 వరకు మూర్తిమంత రీత్యా గురుబలం బాగున్నది. వీరికి సంవత్సర పూర్వార్థమునందు సమస్త కోరికలును నెరవేరును. రాహు కేతువుల దోషలు, కష్టనష్ట వ్యయప్రయాసలు, మనోచాంచల్యం, శ్రమ, త్రిప్పట, పట్టుదల, దైవక్షేత్ర సందర్శన, భార్యాభర్తలందు ఆరోగ్యలోపములు, వాత-పిత్త ఆరోగ్య లోపములు. కుటుంబ ఘనత చాటుట, మృష్టాన్నభోజనం నిరతాన్నదానయోగం మొదలగు ఫలితములు కలుగును.

వ్యాపారములందు పెట్టుబడులు తగ్గించి మెలగుట మంచిది, మాట నిదానము చాలా అవసరము. సంవత్సర ప్రారంభము మరియు చివరలయందు భూగృహమార్పులు, శుభకార్యాదులును చేయుదురు. వాహన సౌఖ్యము తక్కువగా యుండును. సంవత్సర పూర్వార్థమున బంధుమిత్రులతో సఖ్యము, నిరతాన్న దానములు, మృష్టాన్న భోజనములు చేయుచూ ఘనతను సంపాదించెదరు. సెప్టెంబరు ప్రాంతమందు వ్యవహారములందు చిక్కులు, ఆరోగ్యమునందు లోపములు, ఆర్థికనష్టములును సూచితములగుటచేత బహుజాగ్రత్తగా మెలగుట మంచిది. కొంత అనుమాన ధోరణి తగ్గించుకొనవలెను. అందువలన కొంత ధైర్యము, శ్రేయస్సును కలుగును.

ప్రతి విషయమందును - ముందుగా కంగారు పడుచుందురు. ఆయాసము, అసంతుష్టి, ముఖ్య స్నేహితుల వలన వ్యయము జరుగును.

4,5 మాసములందు ఆకస్మిక ధనలాభం, క్షేత్ర పశులాభం, మిత్ర కళత్రరీత్యా అవరోధాలు, నేత్ర అసౌఖ్యము మున్నగు సూచనలు.

6,7 మాసములందు వర్తక మిత్ర బంధులాభములు, యౌవన భోగం, స్థాన చలనం, బుద్ధి చాతుర్యత, సంఘ గౌరవములు, కొద్ది అనారోగ్య ఉపశమనములు.

8,9 మాసములలో జీర్ణరోగ శమనము, స్వల్ప అసౌఖ్యం, గృహలాభములు, ధనవృద్ధి మొదలగు లక్షణములుండును.

10,11 మాసములందు శత్రు విజయము, మనోవాంఛాసిద్ధి, శుభ మూలక ధనవ్యయం, ఇంద్రియ నిర్వీర్యత స్త్రీ పరాఙ్ముఖము, మందర రూప ధనయోగ భోగము మొదలగు లక్షణములుండును.

12,1 మాసములందు ఉద్యోగప్రాప్తి, స్థిరత్వవృద్ధి, స్వకీయ పరీక్ష. స్వంత వ్యాపార బలములు, లావాదేవీలందు స్వల్ప జయములు, రాజకీయ సంబంధ స్నేహభావ ఉన్నతాధికారుల స్నేహం కల్గును.

విద్యార్థులకు రెండవభాగము చూడవల్సివచ్చును. ప్రక్కవారి వలన అపకారం కలదు. దైవారాధనలు, గ్రహజపములు, అత్యధిక శ్రద్ధ, అవసరములు. సాంకేతిక విద్యార్థులకు మాత్రం ఉన్నతస్థాయి.

రైస్‌మిల్లర్లు, వ్యవసాయదార్లు, ఇతర వ్యాపారులు విరామించుట మంచిది. కంట్రాక్టర్లు, జాయింట్‌లు, స్పెక్యులేషన్‌లు, షేర్లు యోగించవు. కిరాణా, తైలం, యాంత్రిక, వస్త్ర వ్యాపారులకు - స్టేషనరీ వ్యాపారులకు నామమాత్రపు వ్యాపారం చేయుట మంచిది. శాస్త్ర కోవిదులు, కళాకారులకు పూర్వార్థం మేలు.

పూర్వాభాద్ర వారు పుష్యరాగాభరణము, పగడం ధరించుట ఆంజనేయ పూజలు చేయుట ఉత్తమము.

ఉత్తరాభాద్ర వారికి గృహాది స్థిరములు కలిసివచ్చును. రుద్రాభిషేకములు, బాలా, గణపతి, శివస్తోత్ర పఠనం మంచిది.

రేవతి వారికి చాంచల్యం, మౌనం మేలు.

మొత్తంమీద ఈ రాశివారికి సంవత్సరం పూర్వార్థము యోగదాయకము. సంపూర్ణ నవగ్రహ జపములు, గణపతి, సుబ్రహ్మణ్య, రుద్రాభిషేకములు, మంగళ, శనివార నియమములు యోగ్యప్రదములు.

ఈ రాశివారికి అదృష్టసంఖ్య 3. 1,2,8,9 తేదీలు, సంఖ్యలు, సోమ, బుధ, గురువారములు కలిసివచ్చును.

స్త్రీలు లలితా, దుర్గా, నృసింహ పూజలు, సోమవార నియమములు చేసిన భర్తృపుత్ర సౌఖ్యములు, ధనవృద్ధి, శాంతి కలుగును.



## శుభముహూర్తముల సందర్భము

ఇందు బాహుళ్యముగ శుభముహూర్తములను నిర్ణయించి వ్రాసితిని. ఇందు వ్రాయబడిన వానికి స్వల్ప దోషములున్నను వానికి పరిహారములను గమనించియే వ్రాయబడినవి. ఏకవింశతి మహా దోషములు, ఉపదోషములు, మీన చైత్ర, ఆర్ద్రా, వేధలు మున్నగు వానికి దేశవ్యవస్థను గమనించి వ్రాయబడినవి. కేవలము నిర్దుష్టమగు లగ్నములు సంవత్సరమునకు 3,4, కూడ దొరకుట కష్టము. సుప్రసిద్ధ సిద్ధాంతులను చిరకాలమునుండి గుణదోషములను నిరూపణ చేయుటయు వ్రాయుటయుగలదు. మరియు ప్రజాబాహుళ్యమునకు ఉపయోగించుకొనుటకు కొంతవరకు ముహూర్తములు వ్రాయబడినవి. సహృదయులు వానిని గమనించి క్షీరనీర న్యాయముగా గ్రహించి ఆచరణ యోగ్యములగు వానిని ప్రజలకు అందచేయవలసినదిగా మనవి చేయుచున్నాము. -- పంచాంగకర్త.

## శుభముహూర్తాలు

### చైత్ర మాసము (20-3-96 నుండి 17-4-96 వరకు)

మార్చి 20 శుక్లపతి. బుధ. ఉ.భా. సంవత్సరాదిన్నేవ నవవస్త్రాభరణధారణ రాజదర్శనాదీనాం మేషేర ఉ.గం. 8-51. రేవతి డోలారోహణ క్రయవిక్రయాదీనాం కర్కాటకేర ప.గం. 2-05.

21 గురు. విదియ. అశ్విని డోలారోహణస్య సింహేర పా.గం. 5-13, వివాహస్య తులార రా.గం. 9-40, ధనూర రా.గం. 1-48.

24 ఆది. పంచమి. రోహిణి వివాహగృహప్రవేశాదీనాం ధనూర రా.గం. 1-36 (ఉ.చంద్రః).

28 గురు. నవమి. పునర్వసు అన్నప్రాశనోపనయనాక్షర స్వీకార గృహారంభ క్రయవిక్రయాదీనాం మేషేమకరాంశ ఉ.గం. 8-20, పుష్యమి గృహారంభస్య మకరేర. రా.గం. 2-52.

29 శుక్ర. దశమి. పుష్యమి గర్భాదానస్య తులామకరాంశ రా.గం. 9-9 గృహప్రవేశాదీనాం వృశ్చికేర రా.గం. 10-8.

31 ఆది. ద్వాదశి. మఘ వివాహస్య మేషేమకరాంశ ఉ.గం. 8-10 వృషభేర ఉ.గం.9-38.

ఏప్రిల్ 5 శుక్ర. బ.విదియ. స్వాతి గృహారంభస్య మకరేర రా.గం. 2-20.

7 ఆది. చవితి. అనూరాధ డోలారోహణ క్రయ విక్రయాదీనాం మిథునర ప.గం. 11-57 వివాహ గర్భాదాన గృహ ప్రవేశాదీనాం వృశ్చికేర రా.గం. 9-34 ధనుర్మకరాంశ రా.గం. 12-42 (ఉ.శుక్ర, రిఫచంద్రః) వివాహస్యమకరేర రా.గం. 2-13.

10 బుధ. సప్తమి. పూ.షా. ఆశ్వలాయనోపనయనస్య మేషేర ఉ.గం. 7-30

11 గురు. అష్టమి. ఉ.షా. అన్నప్రాశన వివాహాదీనాం మేషనవమ ఉ.గం. 7-27 వివాహగృహ ప్రవేశాదీనాం వృశ్చికేర రా.గం. 9-17.

12 శుక్ర. నవమి. ధనిష్ఠ వివాహస్య మకరేర రా.గం. 1-54.

13 శని. దశమి. ధనిష్ఠ అన్నప్రాశనస్య వృషభోర్ధః ఉ.గం. 8-48.

## వైశాఖ మాసము (18-4-96 నుండి 17-5-96 వరకు)

20 శని. శుక్ల తదియ. వివాహ గర్భాదాన గృహ ప్రవేశాదీనాం ధనూర రా.గం. 11-51 వివాహస్య మకరోర రా.గం. 1-21.

21 ఆది. చవితి. రోహిణి అన్నప్రాశనోపనయనాక్షర స్వీకార వివాహ క్రయవిక్రయ మాతవ గృహారంభ కూపారంభాదీనాం మిథునంర ఉ.గం.11-4, డోలారోహణ క్రయ విక్రయాదీనాం కర్కాటకోనంతాంర ఉ.గం. 12-0 వివాహగర్భాదాన గృహప్రవేశాదీనాం వృశ్చికోనము రా.గం 8-37, మృగశిర వివాహ గృహ ప్రవేశాదీనాం కుంభో నంతాంర రా.గం. 3-37.

22 సోమ. పంచమి. మృగశిర అన్నప్రాశనోపనయన, లక్షరస్వీకార గృహారంభ ప్రవేశ యాత్రా క్రయ విక్రయాదీనాం మిథునంర ఉ.గం. 11-0, గర్భాదాన గృహ ప్రవేశాదీనాం ధనూర రా.గం. 11-44 (అ చంద్ర, ఒ శుక్ర).

24 బుధ. షష్ఠి. పునర్వసు అన్నప్రాశ నోపనయనాక్షరస్వీకార గృహారంభాదీనాం మిథునంర ఉ.గం. 10-52.

25 గురు. సప్తమి. పుష్యమి అన్నప్రాశనోపనయనాక్షరస్వీకార గృహారంభ ప్రవేశ యాత్రా క్రయవిక్రయ దేవతా ప్రతిష్ఠాదీనాం వృషభో రాజా ఉ.గం. 7-58, డోలారోహణస్య కర్కాటకోర ప.గం. 11-44 గృహప్రవేశస్యకుంభో నంతాంర రా.గం. 3-21.

27 శని. నవమి. మఘ వివాహస్య ధనూర రా.గం. 11-24.

28 ఆది. దశమి. మఘ వివాహస్య వృషభోర ఉ.గం. 7-47 మిథునం నంతాంర ఉ.గం. 10-36.

29 సోమ. ఏకాదశి. ఉత్తర గృహప్రవేశస్య వృశ్చికోర రా.గం. 8-12.

మే 1 బుధ. త్రయోదశి. ఎత్త గర్భాదాన గృహప్రవేశాదీనాం వృశ్చికోనంతాంర రా.గం. 7-59 ధనురపిర రా.గం. 11-10.

2 గురు. చతుర్దశి. స్వాతి వివాహస్య వృశ్చికోర రా.గం. 7-55 ధనురపి నంతాంర రా.గం. 11-6.

4 శని. బ.పాడ్యమి. అనూరాధ వివాహ గర్భాదాన గృహప్రవేశాదీనాం వృశ్చికోర రా.గం. 7-48, వివాహస్య మకరోర రా.గం. 12-28 వివాహ గృహప్రవేశాదీనాం కుంభోనంతాంర రా.గం 2-47.

5 ఆది. విదియ. అనూరాధ అన్నప్రాశనోపనయనాక్షర స్వీకార వివాహ విద్యారంభ గృహారంభ ప్రవేశ యాత్రా క్రయ విక్రయాదీనాం మిథునంర ఉ.గం. 10-10, డోలారోహణ క్రయవిక్రయా దీనాం సింహో నంతాంర ప.గం.2-17.

8 బుధ. పంచమి. పూ.షా. అక్షరాయనోపనయనస్య మిథునం హోరోపి బలి ఉ.గం. 9-58, ఉ.షా. డోలారోహణ, క్రయవిక్రయాదీనాం సింహోర ప.గం. 2-7, వివాహ గర్భాదాన గృహప్రవేశాదీనాం ధనుర్నంతాంర రా.గం. 10-44.

9 గురు. షష్ఠమి. ఉ.షా. అన్నప్రాశన ఉపనయన అక్షరస్వీకార వివాహ గృహారంభ ప్రవేశాదీనాం వృషభో నను ఉ.గం. 7-06, శ్రవణ వివాహ గర్భాదానాదీనాం వృశ్చికోనంతాంర రా.గం. 7-29. ధనూర రా.గం. 10-40.

12 ఆది. దశమి. పూ.భా. అక్షరాయనోపనయనస్య మిథునంర ఉ.గం. 9-44.

## జ్యేష్ఠ మాసము (18-5-96 నుండి 16-6-96 వరకు)

19 ఆది. శుక్ల విదియ. మృగశిర అన్నప్రాశన ఉపనయన, అక్షరస్వీకార వివాహక్రయ విక్రయాదీనాం కర్కాటకోర ఉ.గం. 10-13, వివాహ గర్భాదానాదీనాం ధనూర రా.గం. 9-59, వివాహస్య కుంభోర రా.గం. 1-48.

20 సోమ. తదియ. ఆర్ద్రా అశ్వలాయనోప నయనస్య మిథునంర ఉ.గం. 9-13, ఆర్ద్ర గర్భాదానస్య ధనూర రా.గం. 9-56.

24 శుక్ర. సప్తమి. మఖ వివాహస్య ధనూర రా.గం. 9-40.

27 సోమ. దశమి. ఉత్తర గర్భాదాన గృహ ప్రవేశాదీనాం ధనుర్మతాంర రా.గం. 9-23.

29 బుధ. ద్వాదశి. చిత్త అన్నప్రాశన ఉపనయన, అక్షరస్వీకార, గృహప్రవేశాదీనాం మిథునంర ఉ.గం. 8-36 గృహప్రవేశస్య ధనూర రా.గం. 9-20, కుంభోర రా.గం. 1-9.

30 గురు. త్రయోదశి. స్వాతి వివాహగర్భా దానాదీనాం ధనుర్మతాంర రా.గం. 9-16 మకరోర రా.గం. 10-46.

జూన్ 1 శని. పూర్ణిమ. అనూరాధ వివాహ గృహప్రవేశాదీనాం ధనూర రా.గం. 9-9.

5 బుధ. చవితి. ఉ.షా. అన్నప్రాశనస్య కర్కాటకోమతాంర ఉ.గం. 9-5.

6 గురు. పంచమి. శ్రవణ అన్నప్రాశనస్య కర్కాటకోర ఉ.గం 9-0.

## అధికఆషాఢ మాసము (17-6-96 నుండి 15-7-96 వరకు)

19 బుధ. తదియ. పుష్యమి డోలారోహణస్య తులార ప.గం. 3-53

23 ఆది. సప్తమి. ఉత్తర అన్నప్రాశనస్య కర్కాటకోరః ఉ.గం.7-56.

26 బుధ. దశమి. చిత్త అన్నప్రాశనస్య కర్కాటకోర ఉ.గం. 7-45, స్వాతి. డోలారోహణస్య సింహోర ఉ.గం. 10-55

27 గురు. ఏకాదశి. స్వాతి అన్నప్రాశనస్య కర్కాటకో మతాంర ఉ.గం. 7-42.

జూలై 3 బుధ. తదియ. శ్రవణ అన్నప్రాశనస్య సింహోర ఉ.గం. 10-29 డోలారోహణస్య తులార ప.గం. 2-48.

4 గురు. చవితి. ధనిష్ఠ అన్నప్రాశనస్య కర్కాటకోర ఉ.గం. 7-14.

5 శుక్ర. పంచమి. శతభిషం అన్నప్రాశనస్య సింహోమతాంర ఉ.గం. 10-20.

## నిజాషాఢ మాసము (16-7-96 నుండి 14-8-96 వరకు)

22 సోమ. సప్తమి. హస్త అన్నప్రాశనస్య సింహోర ఉ.గం. 9-15.

31 బుధ. శు.పాడ్యమి. శ్రవణ అన్నప్రాశనస్య సింహోర ఉ.గం. 8-40.

ఆగస్టు 8 గురు. దశమి. రోహిణి అన్నప్రాశనస్య కర్కాటకోర ఉ.గం. 8-43.

## శ్రావణ మాసము (15-8-96 నుండి 12-9-96 వరకు)

17 శని. తదియ. ఉత్తర దోలారోహణ క్రయ విక్రయాదీనాం వృశ్చికోర ప.గం. 12-55 హస్త - వివాహ గృహారంభాదీనాం కర్కాటకో మతాంతర తె.గం. 4-23.

21 బుధ. సప్తమి. అనూరాధ వివాహ గృహారంభాదీనాం కర్కాటకోర తె.గం. 4-07.

24 శని. దశమి. మూల అన్నప్రాశన వివాహ గృహారంభా దీనాం తులార ఉ.గం. 11-29, దోలారోహణ క్రయ విక్రయాదీనాం వృశ్చికోర ప.గం. 12-26.

26 సోమ. త్రయోదశి. ఉ.షా. అన్నప్రాశన గృహారంభ వాణిజ్యాదీనాం తులార ఉ.గం. 11-21.

28 బుధ. పూర్ణిమ. శతభిషం వివాహస్య మేషో నవమ రా.గం. 10-17.

31 శని. బ.తదియ. ఉ.భా. అన్నప్రాశన వివాహ గృహారంభ క్రయ విక్రయాదీనాం తులార ఉ.గం. 11-
రేవతి వివాహగర్భాదానా దీనాం మేషోర రా.గం. 10-8 వివాహ గృహారంభ ప్రవేశాదీనాం మిథున
నవమ రా.గం. 2-24.

సెప్టెం. 1 ఆది. చవితి. రేవతి అన్నప్రాశన వివాహ గృహారంభ వ్యాపారాదీనాం తులార ఉ.గం. 10-57, అశ్వి
దోలారోహణ క్రయ విక్రయాదీనాం ధనుర్మతాంతర ప.గం. 3-05, వివాహ విశేషాదీనాం మేషోమతాం
రా.గం. 10-6.

2 సోమ. పంచమి. అశ్విని అన్నప్రాశన గృహారంభ వ్యాపారా దీనాం తులాహోరః ఉ.గం. 10-53

4 బుధ. సప్తమి. రోహిణి వివాహస్య మేషో నవమ రా.గం. 9-53.

6 శుక్ర. నవమి. ఆర్ద్ర గర్భాదానస్య మేషోర రా.గం. 9-44.

## భాద్రపద మాసము (13-9-96 నుండి 12-10-96 వరకు)

14 శని. శు.విదియ. హస్త అన్నప్రాశనస్య వృశ్చికోర ఉ.గం. 11-2.

15 ఆది. తదియ. చిత్త అన్నప్రాశనస్య తులార ఉ.గం. 10-01 దోలారోహణస్య ధనూర ప.గం. 2-8.

18 బుధ. షష్ఠి. అనూరాధ అన్నప్రాశనస్య తులాహోరః ఉ.గం. 9-50.

22 ఆది. దశమి. ఉ.షా. దోలారోహణస్య తులార ఉ.గం. 9-33.

23 సోమ. ఏకాదశి. శ్రవణ అన్నప్రాశనస్య తులా హోరః ఉ.గం. 9-29. వృశ్చికోర ఉ.గం. 10-26.

27 శుక్ర. పూర్ణిమ. ఉ.భా. అన్నప్రాశనస్య వృశ్చికోర ఉ.గం. 10-10.

## ఆశ్వయుజ మాసము (13-10-96 నుండి 11-11-96 వరకు)

అక్టో.16 బుధ. చవితి. అనూరాధ అన్నప్రాశన వివాహాదీనాం తులార ఉ.గం. 7-56 దోలారోహణ వాణిజ్యాదీనా
కుంభోర ప.గం. 3-53.

17 గురు. పంచమి. మూల వివాహస్య సింహోర రా.గం. 3-25.

20 ఆది. అష్టమి. శ్రవణ మకరో మతాంతర ప.గం. 1-19 వివాహస్య వృషభోర రా.గం. 8-15.

21 సోమ. దశమి. ధనిష్ఠ ధనుర్మతాంతర ఉ.గం. 11-44.

24 గురు. త్రయోదశి. ఉ.భా. అన్నప్రాశన వివాహ వ్యాపారాదీనాం వృశ్చికేర ఉ.గం. 8-19. వివాహస్య మిథునంర రా.గం. 10-46.

26 శని. పూర్ణిమ. అశ్విని అన్నప్రాశన వివాహ వాణిజ్యాదీనాం ధనుర్మరాంశ ప.గం. 11-24.

30 బుధ. నవమి. మృగశిర అన్నప్రాశన వివాహాదీనాం వృశ్చికేర ఉ.గం. 7-56, వివాహ గర్భాదానాదీనాం వృషభేర రా.గం. 7-35. మిథునం మరాంశ రా.గం. 10-23.

నవంబరు 2 శని. సప్తమి. పుష్యమి డోలారోహణ క్రయవిక్రయాదీనాం మకరేర ప.గం. 12-26 గర్భాదానస్య మిథునంర రా.గం. 10-11.

3 ఆది. అష్టమి. పుష్యమి అన్నప్రాశనస్య వృశ్చికేర ఉ.గం. 7-36.

## కార్తీక మాసము (12-11-96 నుండి 10-12-96 వరకు)

నవంబరు 15 శుక్ర. పంచమి. ఉ.షా. వివాహ గర్భాదానాదీనాం కర్కాటకేర రా.గం. 10-17.

17 ఆది. సప్తమి. శ్రవణ వివాహ గృహారంభ వ్యాపారాదీనాం ధనుర ఉ.గం. 9-56, మకరేపిమతాంశ ఉ.గం. 11-25, ధనిష్ఠ గృహారంభస్య తులామతాంశ తె.గం. 5-49.

18 సోమ. అష్టమి. ధనిష్ఠ అన్నప్రాశన గృహారంభ ప్రవేశాదీనాం ధనుర్మతాంశ ఉ.గం. 9-52, గృహారంభస్య మకరేర ఉ.గం. 11-23, డోలారోహణ వ్యాపారాదీనాం మేషేర సా.గం. 4-50.

20 బుధ. దశమి. పూ.భా. ధనుర ఉ.గం. 9-44. ఉ.భా. వివాహగృహ ప్రవేశాదీనాం మిథునంర రా.గం. 9-2, వివాహ గృహారంభాదీనాం తులారాజా తె.గం. 5-37.

21 గురు. ఏకాదశి. రేవతి మేషేర సా.గం. 4-39 వివాహస్య కర్కాటకేర రా.గం. 9-53 వివాహగృహారంభాదీనాం తులార తె.గం. 5-31.

22 శుక్ర. ద్వాదశి. అశ్విని వివాహస్య మిథునంర రా.గం. 8-52.

25 సోమ. పూర్ణిమ. రోహిణి అన్నప్రాశన గృహారంభ వాణిజ్యాదీనాం మకరే మతాంశ ఉ.గం. 10-55.

26 మంగళ. బ.పాడ్యమి. మృగశిర వివాహ గృహారంభాదీనాం తులార తె.గం.5-04.

27 బుధ. విదియ. మృగశిర అన్నప్రాశన వివాహ గృహారంభాదీనాం మకరే మతాంశ ఉ.గం. 10-39. ఆర్ద్ర గర్భాదానస్య మిథునంర రా.గం. 8-31.

29 శుక్ర. తదియ. పుష్యమి గర్భాదాన గృహ ప్రవేశాదీనాం మిథునం మతాంశ రా.గం. 8-24. గృహారంభస్య తులార తె.గం. 5-01.

30 శని. పంచమి. పుష్యమి అన్నప్రాశన గృహారంభ క్రయవిక్రయాదీనాం మకరేర ఉ.గం.10-35.

డిసెం. 4 బుధ. నవమి. ఉత్తర అన్నప్రాశన వివాహ గృహారంభ ప్రవేశాదీనాం ధనుర ఉ.గం. 8-49 డోలారోహణ క్రయ విక్రయాదీనాం మేషేమతాంశ ప.గం. 3-47 వివాహగృహారంభాదీనాం తులార తె.గం. 4-40.

5 గురు. దశమి. హస్త వివాహ గర్భాదానాదీనాం మిథునం మరాంశ రా.గం. 8-02.

## మార్గశిరమాసము (11-12-96 నుండి 9-1-97)

డిసెం. 13 శుక్ర. శు.తదియ. ఉ.షా. అన్నప్రాశన వివాహ గృహ ప్రవేశ వ్యాపారాదీనాం ధనూర ఉ.గం. 8-12, వివాహ గృహారంభాదీనాం తులార రా.గం. 4-4.

14 శని. చవితి. శ్రవణ డోలారోహణ క్రయవిక్రయాదీనాం మేషోర ప.గం. 3-07, ధనిష్ఠ వివాహస్య తులార తె.గం. 4-0.

15 ఆది. పంచమి. ధనిష్ఠ అన్నప్రాశన వివాహ, వాణిజ్య మకరోర ఉ.గం. 9-35 వివాహ, గృహప్రవేశాదీనాం మిథునంమతాం నము రా.గం. 7-20, శతభిషం వివాహస్య తులార తె.గం. 3-57.

18 బుధ. నవమి. ఉ.భా. అన్నప్రాశన, వివాహ, వాణిజ్యాదీనాం మకరోర ఉ.గం. 9-24, డోలారోహణక్రయ విక్రయాదీనాం మేషోమతాంర ప.గం. 2-52, వృషభోర పా.గం. 4-20, వివాహ, గర్భాధాన కర్కాటకోర రా.గం. 8-6, రేవతి వివాహస్య తులార రా.గం. 3-46, వివాహ గృహప్రవేశాదీనాం వృశ్చికోర తె.గం. 4-42.

19 గురు. దశమి. అశ్విని వివాహస్య సింహోర రా.గం. 11-15, వివాహస్య తులార రా.గం. 3-42, వృశ్చికోపి మతాంర తె.గం. 4-40.

22 ఆది. త్రయోదశి. రోహిణి వివాహ, గర్భాధానా కర్కాటకో మతాంర రా.గం. 7-51, వివాహ గర్భాధాన గృహప్రవేశా సింహోర రా.గం. 11-03.

23 సోమ. చతుర్దశి. మృగశిర గర్భాధానస్య కర్కాటకోర రా.గం. 7-48, గర్భాదాన, గృహప్రవేశాదీనాం సింహే మతాంర రా.గం. 10-59.

26 గురు. బ.విదియ. పునర్వసు గర్భాధానస్య కర్కాటకోర రా.గం. 7-35, పుష్యమి మాతస్యగృహప్రవేశస్య వృశ్చికోర తె.గం. 4-10.

27 శుక్ర. బ.తదియ. పుష్యమి డోలారోహణస్య మేషోర ప.గం. 2-17 గర్భాధానస్య కర్కా[illegible]ోర రా.గం. 7-30, గృహప్రవేశ గర్భాధానాదీనాం సింహో మతాంర రా.గం. 10-41.

31 మంగళ. షష్ఠి. ఉత్తర వివాహ గృహప్రవేశాదీనాం వృశ్చికోమతాంర తె.గం. 3-52.

1997 జన.1 బుధ. సప్తమి. ఉత్తర అన్నప్రాశన వివాహ వాణిజ్యాదీనాం మకరో మతాంర ఉ.గం. 8-30, హస్త డోలారోహణక్రయవిక్రయాదీనాం వృషభోర ప.గం. 3-26, వివాహస్య వృశ్చికోర తె.గం. 3-49.

2 గురు. అష్టమి. హస్త అన్న ప్రాశన వివాహాదీనాం మకరోర ఉ.గం. 8-26.

4 శని దశమి స్వాతి అన్నప్రాశన, వివాహ, వాణిజ్యాదీనాం కుంభోర ఉ.గం. 10-37, డోలారోహణస్య వ్యాపారాదీనాం వృషభోర ప.గం. 3-15.

## పుష్య మాసము (10-1-97 నుండి 7-2-97 వరకు)

జనవరి 11 శని. తదియ. ధనిష్ఠ డోలారోహణస్య మేషోర ప.గం. 1-19.

12 ఆది. చవితి. శతభిషం అన్నప్రాశనస్య కుంభోమతాంర ఉ.గం. 10-5 డోలారోహణస్య మేషోర ప.గం. 1-15.

16 గురు. అష్టమి. అశ్విని అన్నప్రాశనస్య కుంభోర ఉ.గం. 9-50.

19 ఆది. ఏకాదశి. రోహిణి అన్నప్రాశనస్య కుంభోర రా.గం. 9-39, దోలారోహణస్య వృషభోర ప.గం. 2-8.

23 గురు. పూర్ణిమ. పుష్యమి అన్నప్రాశనస్య కుంభోర ఉ.గం. 9-24.

ఫిబ్రవరి 2 ఆది. దశమి. అనూరాధ అన్నప్రాశనస్య కుంభోర ఉ.గం. 8-44, దోలారోహణస్య వృషభోర ప.గం. 1-21.

## మాఘ మాసము (8-2-97 నుండి 9-3-97 వరకు)

ఫిబ్రవరి 9 ఆది. శు.విదియ. పూ.భా. గర్భాధానస్య సింహోర రా.గం. 7-51.

10 సోమ. తదియ. పూ.భా మేషోమతాంర ప.గం. 11-22.

11 మంగళ. చవితి. రేవతి వివాహ, గృహారంభ, ప్రవేశాదీనాం ధనుర తె.గం. 4-18.

12 బుధ. పంచమి. అశ్విని దోలారోహణస్య క్రయవిక్రయాదీనాం మిథునంర ప.గం. 3-29, వివాహగృహారంభాదీనాం ధనుర తె.గం. 4-14.

15 శని. అష్టమి. రోహిణి అన్నప్రాశనస్య వివాహ గృహారంభాదీనాం మేషోర ప.గం. 11-01, దోలారోహణస్య మిథునంర ప.గం. 3-17 కర్కాటకో మతాంర సా.గం. 4-14, వివాహ, నూతన గృహారంభాదీనాం మకరోమతాంర తె.గం. 5-32.

16 ఆది. నవమి. మృగశిర అన్నప్రాశనస్య గృహారంభ, వివాహస్య వ్యాపారాదీనాం మేషో నమః ప.గం. 10-57, వివాహస్య తులార రా.గం. 11-49, గృహారంభం మకరోర తె.గం. 5-28.

18 మంగళ. ఏకాదశి. పునర్వసు నూతనగృహారంభస్య మకరోమతాంర తె.గం. 5-22.

19 బుధ. ద్వాదశి. పునర్వసు అన్నప్రాశనోపనయనాక్షరస్వీకార, గృహారంభాదీనాం మేషోర ఉ.గం. 10-46, పుష్యమి నూతన గృహా రంభస్య మకరో తె.గం. 5-16.

21 శుక్ర. చతుర్దశి. మఘ వివాహస్య వృశ్చికోర రా.గం. 12-29, ధనురపి రా.గం. 3-39.

22 శని. పూర్ణిమ. మఘ వృషభోర ప.గం. 12-3.

23 ఆది. పాడ్యమి. వివాహ గృహారంభ ప్రవేశ ధనుర రా.గం. 3-30.

మార్చి 1 శని. సప్తమి. అనూరాధ అన్నప్రాశనస్య వృషభశ్శోరః ఉ.గం. 11-34.

3 సోమ. నవమి. మూలం మేషోమతాంర ఉ.గం. 10-0.

## ఫాల్గుణమాసము (10-3-97 నుండి 7-4-97 వరకు)

10 సోమ. శు.విదియ. ఉ.భా. అన్నప్రాశనస్య వృషభోర ఉ.గం. 11-0

15 శని. సప్తమి. రోహిణి దోలారోహణస్య మిథునంర ప.గం. 1-28 కర్కాటకో రాజా ప.గం. 2-26, సింహోపిర సా.గం. 5-37

19 బుధ. ఏకాదశి. పుష్యమి అన్నప్రాశనస్య వృషభోర ఉ.గం. 10-24, డోలారోహణస్య కర్కాటకోర ప.గం. 2-10

23 ఆది. చతుర్దశి. ఉత్తర అన్నప్రాశనస్య వృషభోర ప.గం. 10-9, డోలారోహణస్య కర్కాటకోర ప.గం. 1-54

24 సోమ. పూర్ణిమ. ఉత్తర అన్నప్రాశనస్య వృషభోర ఉ.గం. 10-4.

27 గురు. తదియ. స్వాతి అన్నప్రాశనస్య మేషాపరాంశ ఉ.గం. 8-26.

ఏప్రిల్ 2 బుధ. దశమి. ఉ.షా. అన్నప్రాశనస్య మేషోర ఉ.గం. 8-03.



8. శుభముహూర్తములకు యోగ్యమగు తిథివార నక్షత్రలగ్నములను తెలుపు పట్టిక

ఈ ముహూర్తములకు ఏవిధమైన మహాదోషములు లేక యుండవలెను.

శాస్త్రసామగ్రి, వేళ, కాలశుద్ధముగా యుండవలెను.

| ముహూర్తములు | తిథులు | వారములు | నక్షత్రములు | లగ్నములు | విశేషములు |
|---|---|---|---|---|---|
| వివాహము | 2-3-5<br>7-10 | సో - బు<br>గు - శు | అ-రో-ఉ.ఫ-హస్త-స్వా-అనూ<br>ఉ.షా-శ్ర-శత-ఉ.భా. | వృష-మిథు-కట<br>కన్య-తు-ధ-మీ | లగ్నశుద్ధి మాఘాది<br>పంచకము శుభము |
| గర్భాదానము | 2-3-5<br>7-10-13 | సో - బు<br>గు - శు | రో-మృ-పున-పుష్య-ఉ.ఫ-హస్త<br>చి-స్వా-అనూ-ఉ.షా-శ్ర-ధ<br>శత-ఉ.భా | వృష-కట-కన్య-తుల<br>ధను-మీనం | 1-8 శుద్ధి సంవత్సరములు<br>కూడవు |
| పుంసవనము<br>సీమంతము | 2-3-5-7<br>7-13 లు | సో - బు<br>గు - శు | అశ్వ-రో-మృ-పున-పుష్య<br>ఉ.ఫ-హ-చి-స్వా-అనూ-మూ<br>ఉ.షా-శ్ర-ధ-శత-ఉ.భా-రే | మే-వృశ్చి-సిం<br>లగ్నములు కాక ఇతర<br>లగ్నములు శుభం | 4-8 స్థానములు |
| జాతకర్మ<br>నామకరణం | 2-3-5-7<br>10-13 లు | సో - బు<br>గు - శు | అశ్వ-రో-పున-పు-ఉ.ఫ-హ<br>స్వా-అనూ-ఉ.షా-శ్ర-ధ<br>శత-ఉ.భా | వృ-మి-కటక-కన్య<br>తుల-ధ-మీ | లగ్నశుద్ధి<br>సప్తమస్థానము<br>కూడదు |
| డోలారోహణం | 2-3-5-7<br>10-13 | సో - బు<br>గు - శు | అశ్వ-రో-మృ-పున-పుష్య<br>ఉ.ఫ-హస్త-చి-అనూ<br>ఉ.షా-ఉ.భా-రేవతి | వృ-మి-కట-కన్య-తు<br>ధను-మీనం | 1-3-6 స్థానములు<br>లగ్నశుద్ధి |
| అన్నప్రాశనం | 2-3-5-7<br>10-13 | సో - బు<br>గు - శు | అశ్వ-రో-మృ-పున-పు-ఉ.ఫ<br>హ-చి-స్వా-అనూ-ఉ.షా-శ్రవ<br>ధ-శత-ఉ.భా-రేవతి | వృ-మిథు-కన్య-కట<br>ధను-మీనం | 10 శుద్ధి<br>పురుషులకు సరిమాసం<br>స్త్రీలకు బేసిమాసం |
| క్షౌరం | 2-3-5-7<br>10-13 | సో - బు<br>గు - శు | అశ్వ-మృ-పున-పుష్య-ఉ.ఫ<br>హస్త-చి-అనూ-ఉ.షా-శ్రవ<br>ధని-ఉ.భా-రే | వృ-మి-కటక-కన్య<br>ధను-మీనం | లగ్నశుద్ధి 6-7-8<br>స్థానములు |
| ఉపనయనము | 2-3-5-7<br>10-13 | సో - బు<br>గు - శు | అశ్వ-మృ-పున-పుష్య-హ<br>చి-స్వా-శ్ర-ధ-శత-రే | వృ-మి-కటక-కన్య<br>తుల-ధను-మీనం | ఉత్తరాయణం<br>పూర్వాహ్ణం |
| గృహారంభము | 2-3-5<br>7-10 | సో - బు<br>గు - శు | అశ్వ-పున-పుష్య-హ-చి<br>స్వాతి-అనూ-శ్ర-రే | మే-కట-తు-మకర | లగ్నశుద్ధి ఉత్తరా<br>యణము కన సంపత్కరం |
| గృహప్రవేశము | 2-3-5<br>7-10 | ఆ-సో-బు<br>గు-శు | అశ్వ-మృ-పున-పుష్య-ఆర్ద్ర<br>ఉ.ఫ-హ-చి-స్వా-అనూ-మూ-శ్ర | కట-తుల-మక<br>మీనం-మేషం | లగ్నశుద్ధి<br>ఉత్తరాయణకాలం |

## శుభముహూర్తములకు యోగ్యమగు తిథివార నక్షత్రలగ్నములను తెలుపు చక్రము

ఈ ముహూర్తములకు ఏకవింశతి మహాదోషరాహిత్యము యుండవలెను

పాపగ్రహకర్తరి, వేధ, రాహిత్యముగూడా యుండవలెను.

| ముహూర్తములు | తిథులు | వారములు | నక్షత్రములు | లగ్నములు | విశేషములు |
|---|---|---|---|---|---|
| ఉపనయనము | 2-3-5-7-10 కృ 2-3 | బు-గు-శు | అశ్వి-రో-మృగ-పున-పుష్య ఉ.ఫ-హ-చి-స్వా-అనూ-ఉ.షా శ్ర-ధ-శ-ఉ.భా-రే | వృష-మిథున-కటక కన్య-ధను-మీనం | గురుశుద్ధి అవశ్యమున కూడదు కేంద్రమున పాపులుండకూడదు |
| వివాహం | 2-3-5-7 10-13 | బు-గు-శు | రో-మృ-మఘ-ఉ.ఫ-హ స్వా-అనూ-మూ-ఉ.షా ఉ.భా-రే | వృష-మిథు-కట-తుల కన్య-ధను-మీనం | సప్తమశుద్ధి మూఢాది వర్జితం |
| నూతన వస్త్రధారణ | 2-3-5-7 10-13 | బు-గు-శు | అశ్వి-రో-మృ-పున-ఉ.ఫ-హ చి-స్వా-అనూ-మూ-ఉ.షా శ్ర-ధ-శత-ఉ.భా-రే | వృష-మి-క కన్య-తుల-ధ-మీనం | తృతీయశుద్ధి |
| శంకుస్థాపనం | 2-3-5-7 10-13 | బు-గు-శు | అశ్వి-రో-మృ-పున-పు-ఉ.ఫ హ-చి-స్వా-అనూ ఉ.షా-శ్ర-ధ-శత-ఉ.భా | వృష-మిథు-కన్య ధను-మీనం | చతుర్థశుద్ధి అష్టమశుద్ధి |
| గృహ ప్రవేశము | 2-3-5-7 10-13 | బు-గు-శు | రో-మృ-ఉ.ఫ-చి-అనూ ఉ.షా-ధ-శత-ఉ.భా-రే | వృష-మిథు-కన్య ధను-మీనం | వ్యయ అష్టమశుద్ధి వృషభకుంభచక్రశుద్ధి స్థిరలగ్నము |
| కూపారంభం | 2-3-5-7 10-13 | సో-గు-శు | రో-పుష్య-మృ-ఉ.ఫ-హ అనూ-ఉ.షా-శ్ర-ఉ.భా | కట-మక-మీనం | లగ్నమున చంద్ర శుక్రులు, ఉత్తరము తూర్పు ఈశాన్యంశుభం |
| ప్రయాణం | 2-3-5-7 10-13 | సో - బు గు - శు | అశ్వి-మృ-పున-పుష్య-హ అనూ-శ్ర-ధ-రే-మూలం | మేష-వృష-కట-కన్య తుల-ధను-మీనం | వారశూలలు కూడదు పంచమశుద్ధి |
| ఔషధసేవనం | 2-3-5-7 10-13 | సో - బు గు - శు | అశ్వి-రో-మృ-పుష్య-ఉ.ఫ హ-స్వా-అనూ-ఉ.షా-శ్ర-ధ ఉ.భా-రేవతి | వృష-మిథు-కటక కన్య-ధను-మీనం | చిత్తనముల రంగు ననుసరించివారములు మంచివి |
| క్షౌరం | 2-3-5-7 7-10 | సో-బు-శు | అశ్వి-మృ-పున-పు-హ-చి స్వా-శ్ర-ధ-శత | వృష-మిథు-కట-తుల ధను-మీనం | భోజనానంతరం కూడదు భార్య 5 మాసములు గర్భవతిగనుండకూడదు |
| వాణిజ్యం | 2-3-5-7 10-13 | సో-బు గు-శు | అశ్వి-రో-మృ-పుష్య-హ చి-అనూ-రేవ-ఉ.ఫ-ఉ.షా ఉ.భా | వృష-మిథు-కట కన్య-తు-ధ-మీనం | రాశి 11 స్థానమున శుభగ్రహములున్న దృష్టివారి శుభము |

ఓమ్

శ్రీయైనమః

శ్రీవేంకటేశాయనమః

# పంచాఙ్గ విషయ విజ్ఞానమార్గము

భారతదేశమున వేదాంగమగు జ్యోతిశ్శాస్త్రము ప్రతి మానవునకు అవసరమగు సాహాయ్యమును చేయుచున్నది. ఆ జ్యోతిశ్శాస్త్రము జాతకభాగము, ముహూర్తభాగము, సిద్ధాన్తభాగము అని మూడు విధములుగా ప్రచారములోనున్నది. ప్రతి మానవునకు 1. జాతకభాగము, భూతభవిష్యద్వర్తమాన రూపమగు త్రికాల విషయములను చెప్పచూ జీవయాత్రకు తోడ్పడుచున్నది. 2. ముహూర్తభాగము, కార్యసిద్ధిని శుభఫలములను సమకూర్చుచు సాహాయ్య మాచరించుచున్నది. 3. సిద్ధాంతభాగము, పంచాంగరూపముగా నేర్పడి, దైనందినయాత్రలో సర్వవిధముల సాహాయ్య మాచరించుచున్నది.

ఈ భాగములన్నియు కాలమునకు సంబంధించి యున్నవిగా తెలియుదగియున్నది :
సమయ వేత్తలు, ఆ కాలమును వత్సరము, అయనము, ఋతువు, మాసము, పక్షము, దినము అని ఆరువిధములుగా విభజించి ధర్మాచరణమునకు శ్రేయఃప్రాప్తికి మార్గమును చూపి యున్నారు.

## 1. వత్సరము --- అయిదు విధములు :

చాంద్రవత్సరము, సౌరవత్సరము, సావనవత్సరము, నాక్షత్రవత్సరము, బార్హస్పత్య వత్సరము.

1. చాంద్రవత్సరము : అనగా శుక్లప్రతిపత్ మొదలు దర్శాన్తములగు చైత్రాదిమాసములు 12 కలదై 354 దినములు కలిగియుండును. ఈ చాంద్రవత్సరము ప్రభవాది అరువది నామములు కలదైయున్నది.
2. సౌరవత్సరము : అనగా మేషాది ద్వాదశరాశులయందు రవిసంక్రమణముచే ఏర్పడే 365 దినములు కలిగియుండును.
3. సావనవత్సరము : అనగా మాసమునకు ముప్పది దినముల చొప్పన 360 దినములు కలదై యుండును. ఇది యుగమన్వంతాది విభాగక్రమమును తెలియజేయును.
4. నాక్షత్రవత్సరము : అనగా అశ్విని మొదలు 27 నక్షత్రములయందు చంద్ర సంచారముచేత యేర్పడిన 12 మాసములుకలదై 324 దినములు కలిగియుండును.
5. బార్హస్పత్యవత్సరము : అనగా మేషాది రాశులయందు బృహస్పతి సంచారముచేత యేర్పడి 361 దినములు కలిగియుండును.

## 2. అయనము -- రెండు విధములు : ఉత్తరాయణము - దక్షిణాయనము

1. ఉత్తరాయణము -- అనగా సూర్యునియొక్క మకర సంక్రమణము మొదలు ఆరు రాశులయందు సంచారముచేత యేర్పడునది. అప్పుడు భూమధ్యరేఖకు ఉత్తరముగా సంచరించును.
2. దక్షిణాయనము -- అనగా సూర్యునియొక్క కటక సంక్రమణము మొదలు ఆరు రాశులయందు సంచారముచేత యేర్పడునది. అప్పుడు భూమధ్యరేఖకు దక్షిణముగా సంచరించును.

## 3. ఋతువు -- రెండు విధములు : సౌరము - చాంద్రము

1. సౌరము -- అనగా సూర్యునియొక్క రాశి ద్వయ సంచారముచే యేర్పడి వసంతాది ఆరునామములు కలిగియున్నది.
2. చాంద్రము -- అనగా చైత్రాదిమాస ద్వయ రూపమై వసంతాది ఆరు నామములు కలిగియున్నది.

**మాసము --- నాలుగు విధములు : చాంద్రము - సౌరము - సావనము - నాక్షత్రము**

1. చాంద్రమాసము -- అనగా శుక్ల ప్రతిపత్ మొదలు దర్శాంతముగాని కృష్ణ ప్రతిపత్ మొదలు పూర్ణిమాంతము గాని చాంద్రమాసము అని రెండు విధములుగా నున్నవి. అది చైత్రాదినామములు కలిగియున్నది.

   దర్శాంతమాసము -- ముఖ్యపక్షము : పూర్ణిమాంతమాసము - వింధ్యకు ఉత్తరదేశమునందు గ్రహింపబడి యున్నది.

2. సౌరమాసము -- అనగా కొందరు సూర్యుని మీనరాశి సంక్రమణము ప్రారంభించియు, కొందరు మేషరాశి సంక్రమణము ప్రారంభించియు, చైత్రాదిమాసములని చెప్పుచున్నారు.

3. సావనమాసము -- అనగా ముప్పది దినములుగలదైయుండును.

4. నాక్షత్రమాసము -- అనగా చంద్రుడు అశ్విని మొదలు 27 నక్షత్రములయందు సంచరించు కాలము.

**5. పక్షము -- రెండు విధములు : శుక్లపక్షము - కృష్ణపక్షము**

1 శుక్లపక్షము -- అనగా శుక్ల ప్రతిపత్ మొదలు పూర్ణిమాంత పక్షము.
2 కృష్ణపక్షము -- అనగా బహుళ ప్రతిపత్ మొదలు దర్శాంతపక్షము.

**6. దినము --- అనగా :**

అరువది ఘడియల కాలము. అది సూర్యోదయము మొదలు తిరిగి సూర్యోదయమువరకు గల కాలము. ఇటుల ఆరు విధములగు కాలమును తెలియజేయుటకు ప్రవర్తించునది పంచాంగము. ఇది మానవులకు కల్పవృక్షమువంటిది. అట్టి పంచాంగమును వివరణములతోను, విశేషములతోను తెలియుటకు మార్గమును చూడుము.

**(1) పంచాంగము :** అనగా అయిదు అంగములు కలది. 1 తిథి, 2 వారము, 3 నక్షత్రము, 4 యోగము, 5 కరణము.

**తిథులు 15 :** 1 పాడ్యమి, 2 విదియ, 3 తదియ, 4 చవితి, 5 పంచమి, 6 షష్ఠి, 7 సప్తమి, 8 అష్టమి, 9 నవమి, 10 దశమి, 11 ఏకాదశి, 12 ద్వాదశి, 13 త్రయోదశి, 14 చతుర్దశి, 15 ○ పూర్ణిమ, ○ అమావాస్య.

**వారములు 7 :** 1 ఆదివారము, 2 సోమవారము, 3 మంగళవారము, 4 బుధవారము, 5 గురువారము, 6 శుక్రవారము, 7 శనివారము.

**నక్షత్రములు 27 :** 1 అశ్విని, 2 భరణి, 3 కృత్తిక, 4 రోహిణి, 5 మృగశిర, 6 ఆర్ద్ర, 7 పునర్వసు, 8 పుష్యమి, 9 ఆశ్లేష, 10 మఖ, 11 పుబ్బ, (పూర్వఫల్గుని) 12 ఉత్తర, (ఉత్తరఫల్గుని) 13 హస్త, 14 చిత్త, 15 స్వాతి, 16 విశాఖ, 17 అనూరాధా, 18 జ్యేష్ఠ, 19 మూల, 20 పూర్వాషాఢ, 21 ఉత్తరాషాఢ, (అభిజిత్) 22 శ్రవణం, 23 ధనిష్ఠ, 24 శతభిషం, 25 పూర్వాభాద్రా, 26 ఉత్తరాభాద్రా, 27 రేవతి.

**యోగములు 27 :** 1 విష్కంభం, 2 ప్రీతి, 3 ఆయుష్మాన్, 4 సౌభాగ్యం, 5 శోభనం, 6 అతిగండం, 7 సుకర్మ, 8 ధృతి, 9 శూలం, 10 గండం, 11 వృద్ధి, 12 ధ్రువము, 13 వ్యాఘాతము, 14 హర్షణము, 15 వజ్రము, 16 సిద్ధి, 17 వ్యతీపాత్, 18 వరియాన్, 19 పరిఘా, 20 శివం, 21 సిద్ధం, 22 సాధ్యం, 23 శుభం, 24 శుభ్రం, 25 బ్రాహ్మం, 26 ఐంద్రం, 27 వైధృతి.

**కరణములు 11 :** 1 బవ, 2 బాలవ, 3 కౌలవ, 4 తైతుల, 5 గరజి, 6 వణజి, 7 భద్ర, 8 శకుని, 9 చతుష్పాత్, 10 నాగవం, 11 కింస్తుఘ్నం.

**పక్షములు 2 :** 1 శుక్లపక్షము. (చంద్రునకు కళలు వృద్ధియగు దినములు). 2 కృష్ణపక్షము. (చంద్రునకు కళలు తగ్గిపోవు దినములు).

**సూచన :** పంచాంగములో ఈ తిథి, వార, నక్షత్ర, యోగ, కరణములయొక్క ప్రథమాక్షరములను చూచి తిథి, వార, నక్షత్ర, యోగ, కరణములుగా చదువుకొనవలయును.

(2) మాసముల వివరణము :

| ఆంధ్ర | సౌర | ద్రావిడ | శాలి | ఇంగ్లీషు |
|---|---|---|---|---|
| చైత్రము | మేషం | చిత్రి | చైత్ర 30 | జనవరి 31 |
| వైశాఖము | వృషభం | వైయ్యాశి | వైశాఖ 31 | ఫిబ్రవరి 28 |
| జ్యేష్ఠము | మిథునం | ఆని | జ్యేష్ఠ 31 | మార్చి 31 |
| ఆషాఢము | కర్కాటకం | ఆడి | ఆషాఢ 31 | ఏప్రియల్ 30 |
| శ్రావణము | సింహం | ఆవణి | శ్రావణ 31 | మే 31 |
| భాద్రపదము | కన్య | పెరటాసి | భాద్రపద 31 | జూన్ 30 |
| ఆశ్వయుజము | తుల | అల్పిశి | ఆశ్వన 30 | జూలై 31 |
| కార్తీకము | వృశ్చికం | కార్తికి | కార్తికి 30 | ఆగస్టు 31 |
| మార్గశిరము | ధనుస్సు | మార్గశి | మార్గశీర్ష 30 | సెప్టెంబరు 30 |
| పుష్యము | మకరం | తై | పౌష 30 | అక్టోబరు 31 |
| మాఘము | కుంభం | మాశి | మాఘ 30 | నవంబరు 30 |
| ఫాల్గుణము | మీనం | పంగుని | ఫాల్గుణ 30 | డిశంబరు 31 |

సూచన : శాలి, ఇంగ్లీషు నెలలలో ప్రక్కనగల సంఖ్యలు ఆ నెలలకు గల రోజులుగా తెలియవలెను.

(3) ఆంధ్రమాసమున మాసనామనిర్ణయము ఇట్లు యేర్పడెను.

| | | | |
|---|---|---|---|
| పూర్ణిమయందు | చిత్తా | నక్షత్రముకల మాసము | చైత్రమాసము |
| ,, | విశాఖా | ,, | వైశాఖమాసము |
| ,, | జ్యేష్ఠ | ,, | జ్యేష్ఠమాసము |
| ,, | పూర్వాషాఢ, ఉత్తరాషాఢ | ,, | ఆషాఢమాసము |
| ,, | శ్రవణ | ,, | శ్రావణమాసము |
| ,, | పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర | ,, | భాద్రపదమాసము |
| ,, | అశ్వని | ,, | ఆశ్వయుజమాసము |
| ,, | కృత్తిక | ,, | కార్తీకమాసము |
| ,, | మృగశిర | ,, | మార్గశిరమాసము |
| ,, | పుష్యమి | ,, | పుష్యమాసము |
| ,, | మఖ | ,, | మాఘమాసము |
| ,, | పూర్వఫల్గుని, ఉత్తరఫల్గుని | ,, | ఫాల్గుణమాసము |

**(4) సౌరమాసమున మాసనామనిర్ణయము ఇట్లు యేర్పడెను.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| సూర్యుడు | మేష లగ్నమున | ప్రవేశించినది | | మొదలు | మేషమాసము |
| ,, | వృషభ | ,, | ,, | ,, | వృషభమాసము |
| ,, | మిథున | ,, | ,, | ,, | మిథునమాసము |
| ,, | కర్కాటక | ,, | ,, | ,, | కర్కాటకమాసము |
| ,, | సింహ | ,, | ,, | ,, | సింహమాసము |
| ,, | కన్య | ,, | ,, | ,, | కన్యామాసము |
| ,, | తులా | ,, | ,, | ,, | తులామాసము |
| ,, | వృశ్చిక | ,, | ,, | ,, | వృశ్చికమాసము |
| ,, | ధనుస్సు | ,, | ,, | ,, | ధనుర్మాసము |
| ,, | మకర | ,, | ,, | ,, | మకరమాసము |
| ,, | కుంభ | ,, | ,, | ,, | కుంభమాసము |
| ,, | మీన | ,, | ,, | ,, | మీనమాసము |

(5) ద్రావిడమానములు, సౌరమానముననుసరించి సూర్యుడు మేషము, వృషభము మొదలగు లగ్నములయందు ప్రవేశించిన దినములయందే చిత్రి, వైయ్యాశి మొదలగు మాసములు ప్రారంభమగుచున్నవి. చాంద్రమానచ్ఛాయ ననుసరించి సామాన్యముగా ఆ మాసముల నామములు యేర్పడుచున్నవిగా భావించవలెను.

(6) శాలిశకమాసములు, సౌరమానము ననుసరించి సూర్యునియొక్క మేషసంక్రమణమునకు ముందుగా మేషాయనము ప్రారంభమగుచున్నది. ఆ మేషాయన ప్రారంభదినమే శాలిశక చైత్రమాస ప్రారంభదినము. ఇటులనే సూర్యునియొక్క వృషభాది సంక్రమణములకు ముందుగా వృషభాద్యయనములు ప్రారంభమగుచున్నవి. ఆ వృషభాద్యయన ప్రారంభదినములే **శాలిశక** వైశాఖాదిమాస ప్రారంభదినములగుచున్నవి. ఇటుల శాలి శకమాసములు సౌరమానముననుసరించి ప్రారంభమగుట, చాంద్రమానము ననుసరించి చైత్ర వైశాఖాది నామములు యేర్పడుట అని తెలియదగియున్నది. ముఖ్యాంశమేమన సూర్యునియొక్క మేషాదిలగ్న సంక్రమణముల ననుసరించిద్రావిడమాసములు చిత్రి, వైయ్యాశి అను మొదలగు మాసనామములు ప్రారంభమగుచున్నవి. సూర్యునియొక్క మేషాద్యయనముల ననుసరించి శాలిశకమాసములు చైత్ర, వైశాఖ మొదలగు మాసములు ప్రారంభమగుచున్నవిగా తెలియదగియున్నది. రెంటికి మాసముల నామములు చాంద్రమానచ్ఛాయలోనే యేర్పడుచున్నవి గాని వేరుగాదు అని తెలియదగియున్నది.

(7) 1. చైత్రశుద్ధపాడ్యమి -- చాంద్రమాస సంవత్సర ప్రారంభమగును. 2. మేషమాసము 1 వ తేదీ సూర్యుని మేషసంక్రమణ ప్రారంభమే సౌరమాన సంవత్సర ప్రారంభమగును. 3. చిత్రినెల 1 వ తేదీ ద్రావిడ సంవత్సర ప్రారంభమగును. 4. సూర్యుని మేషాయన ప్రారంభమే చైత్ర 1వ తేదీ **శాలివాహనశక** వత్సరారంభమగును. 5. జనవరి 1వ తేదీ

హూణశకవత్సర ప్రారంభమగును. ఇటులనే భారతదేశమున పలువిధములగు సంవత్సరములు, తత్ప్రారంభములున్నూ కలిగియున్నవి.

(8) విశేషములు -- హూణశక సంవత్సరములను నాలుగుచే భాగించిన శేషము సున్న వచ్చిన యెడల ఆ సంవత్సరమునకు లీప్ సంవత్సరమని పేరు. అట్లు లీప్ సంవత్సరములో ఫిబ్రవరి నెలకు 29 దినములు వచ్చును. శాలివాహనశక వత్సరములను నాలుగుచే భాగించిన శేషము రెండువచ్చిన లీప్ సంవత్సరమనబడును. అట్లు లీప్ సంవత్సరములో చైత్ర 31 రోజులు -- మామూలు సంవత్సరములో ఆ చైత్ర 30 రోజులుకలదై యుండును. వైశాఖ, జ్యేష్ఠ, ఆషాఢ, శ్రావణ, భాద్రపద ఈ ఐదు నెలలలో ఎల్లప్పుడు ప్రతినెలకు 31 రోజులు ఉండును. మిగతా అశ్వన, కార్తీక, మార్గశీర్ష, పౌష, మాఖ, ఫాల్గుణ ఈ ఆరునెలలలో ఎల్లప్పుడు ప్రతినెలకు 30 రోజులుండును.

(9) ఋతువులు 6 : 1 వసంతర్తువు, 2 గ్రీష్మర్తువు, 3 వర్షర్తువు, 4 శరదృతువు, 5 హేమంతర్తువు, 6 శిశిరర్తువు.

(10) అయనములు 2 : 1 ఉత్తరాయణము అనగా భూమధ్యరేఖకు ఉత్తరమున సూర్యుడు సంచరించుకాలము (మాఖమాసము మొదలు ఆషాఢమాసము వరకు). 2 దక్షిణాయనము అనగా భూమధ్యరేఖకు దక్షిణమున సూర్యుడు సంచరించుకాలము (శ్రావణమాసము మొదలు పుష్యమాసము వరకు) అని తెలియదగియున్నది.

(11) సంవత్సరములు 60 :

| | | | |
|---|---|---|---|
| 1 ప్రభవ | 16 చిత్రభాను | 31 హేమలంబ | 46 పరిధావి |
| 2 విభవ | 17 సుభాను | 32 విలంబ | 47 ప్రమాదీ |
| 3 శుక్ల | 18 తారణ | 33 వికారి | 48 ఆనంద |
| 4 ప్రమోద | 19 పార్థివ | 34 శార్వరి | 49 రాక్షస |
| 5 ప్రజాపతి | 20 వ్యయ | 35 ప్లవ | 50 నల |
| 6 అంగిరా | 21 సర్వజిత్ | 36 శుభకృత్ | 51 పింగళ |
| 7 శ్రీముఖ | 22 సర్వధారి | 37 శోభకృత్ | 52 కాళయుక్త |
| 8 భావ | 23 విరోధి | 38 క్రోధీ | 53 సిద్ధార్థి |
| 9 యువ | 24 వికృతి | 39 విశ్వావసు | 54 రౌద్రి |
| 10 ధాత | 25 ఖర | 40 పరాభవ | 55 దుర్మతి |
| 11 ఈశ్వర | 26 నందన | 41 ప్లవంగ | 56 దుందుభి |
| 12 బహుధాన్య | 27 విజయ | 42 కీలక | 57 రుధిరోద్గారి |
| 13 ప్రమాధి | 28 జయ | 43 సౌమ్య | 58 రక్తాక్షి |
| 14 విక్రమ | 29 మన్మథ | 44 సాధారణ | 59 క్రోధన |
| 15 వృష | 30 దుర్ముఖ | 45 విరోధకృత్ | 60 క్షయ |

ఇవి పురాణప్రసిద్ధములగు సంవత్సరములుగా తెలియవలయును. ఇంగ్లీషు సంవత్సరములలో మార్చి, ఏప్రియల్ నెలలలో ఈ సంవత్సరములు ప్రారంభమగును. ఇంగ్లీషు సంవత్సరములలో మార్చి 21, 22 తేదీలలో శాలివాహనశక వత్సరము ప్రారంభమగును.

(12) నవగ్రహములు 9 : 1 సూర్యుడు, 2 చంద్రుడు, 3 కుజుడు, 4 బుధుడు, 5 గురువు, 6 శుక్రుడు, 7 శని, 8 రాహువు, 9 కేతువు.

(13) ద్వాదశరాశులు 12 : 1 మేషము, 2 వృషభము, 3 మిథునము, 4 కర్కాటకము, 5 సింహము, 6 కన్య, 7 తుల, 8 వృశ్చికము, 9 ధనుస్సు, 10 మకరము, 11 కుంభము, 12 మీనము. ఈ రాశులను లగ్నములు అనియు, హోరలనియు వ్యవహరించు చున్నారు. ఈ ద్వాదశ రాశులలో 1,4,7,10 చరరాసులు, 2,5,8,11 స్థిరరాశులు, 3,6,9,12 ద్విస్వభావ రాశులుగా తెలియువలెను.

(14) ఈ ద్వాదశరాశులకధిపతులు :

1 మేషమునకు 8 వృశ్చికమునకు = కుజుడు.
2 వృషభమునకు 7 తులకు = శుక్రుడు.
3 మిథునమునకు 6 కన్యకు = బుధుడు.
4 కర్కాటకమునకు = చంద్రుడు
5 సింహమునకు = సూర్యుడు.
9 ధనుస్సుకు 12 మీనమునకు = గురువు.
10 మకరమునకు 11 కుంభమునకు = శని.

(15) ఈ రాశులు నక్షత్రములవలన యేర్పడుచున్నవి. ఎట్లు అనగా ఒక్కొక్క నక్షత్రమునకు నాలుగు పాదములు. అందుచే 27X4=108 పాదములు. ఈ పండ్రెండు రాశులకు 108 పాదములు చేర్పవలెను. 12X9=108 పాదములు గాన ఒక్కొక్కరాశికి 9 పాదములు చేరుచున్నవి. అనగా వివరణ మిట్లు :

| | | |
|---|---|---|
| 1. అశ్విని 4, భరణి 4, కృత్తిక 1 | = | 9 పాదములు మేషము |
| 2. కృత్తిక 3, రోహిణి 4, మృగశిర 2 | = | 9 పాదములు వృషభము |
| 3. మృగశిర 2, ఆర్ద్ర 4, పునర్వసు 3 | = | 9 పాదములు మిథునము |
| 4. పునర్వసు 1, పుష్యమి 4, ఆశ్రేష 4 | = | 9 పాదములు కర్కాటకము |
| 5. మఖ 4, పుబ్బ 4, ఉత్తర 1 | = | 9 పాదములు సింహము |
| 6. ఉత్తర 3, హస్త 4, చిత్త 2 | = | 9 పాదములు కన్య |
| 7. చిత్ర 2, స్వాతి 4, విశాఖ 3 | = | 9 పాదములు తుల |
| 8. విశాఖ 1, అనూరాధా 4, జ్యేష్ఠ 4 | = | 9 పాదములు వృశ్చికము |
| 9. మూల 4, పూర్వాషాఢ 4, ఉత్తరాషాఢ 1 | = | 9 పాదములు ధనుస్సు |
| 10. ఉత్తరాషాఢ 3, శ్రవణం 4, ధనిష్ఠ 2 | = | 9 పాదములు మకరం |
| 11. ధనిష్ఠ 2, శతభిషం 4, పూర్వాభాద్రా 3 | = | 9 పాదములు కుంభము |
| 12. పూర్వాభాద్రా 1, ఉ-భాద్రా 4, రేవతి 4 | = | 9 పాదములు మీనము |

(16) ఈ నక్షత్రముల వలన యేర్పడు మహాదశలు వివరము.

| | | | |
|---|---|---|---|
| కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ | = | ఈ 3 నక్షత్రములకు రవిమహాదశ | ఆరు సంవత్సరములకాలము |
| రోహిణి, హస్త, శ్రవణము | = | ఈ 3 నక్షత్రములకు చంద్రమహాదశ | పది సంవత్సరములకాలము |
| మృగశిర, చిత్త, ధనిష్ఠ | = | ఈ 3 నక్షత్రములకు కుజమహాదశ | ఏడు సంవత్సరములకాలము |
| ఆర్ద్ర, స్వాతి, శతభిషం | = | ఈ 3 నక్షత్రములకు రాహుమహాదశ | పదునెనిమిది సంవత్సరములు |
| పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర | = | ఈ 3 నక్షత్రములకు గురుమహాదశ | పదహారు సంవత్సరములు |
| పుష్యమి, అనూరాధా, ఉ.భాద్ర | = | ఈ 3 నక్షత్రములకు శనిమహాదశ | పందొమ్మిది సంవత్సరములు |
| ఆశ్రేష, జ్యేష్ఠ, రేవతి | = | ఈ 3 నక్షత్రములకు బుధమహాదశ | పదిహేడు సంవత్సరములు |
| మఖ, మూల, అశ్విని | = | ఈ 3 నక్షత్రములకు కేతుమహాదశ | యేడు సంవత్సరములు |
| పుబ్బ, పూర్వాషాఢ, భరణి | = | ఈ 3 నక్షత్రములకు శుక్రమహాదశ | ఇరువది సంవత్సరములు |

మహాదశలు మొత్తము 120 సంవత్సరములుగా తెలియువలసియున్నది. ఈ పై తెలిపిన నక్షత్రములలో జాతకుడు ఏనక్షత్రములో జన్మించెనో ఆ నక్షత్రము జన్మనక్షత్రము, ఆ నక్షత్రమునకు చెప్పిన దశ జననకాల మహాదశగా తెలియువలయును.

(17) భగణము = ద్వాదశరాశ్యాత్మక కాలచక్రము. ఇది రాశి భాగ లిప్త విలిప్తరూపములుగా గుణింపబడుచున్నది. అందు 60 విలిప్తలు 1 లిప్త. 60 లిప్తలు 1 భాగ. 30 భాగలు 1 రాశి, 12 రాశులు 1 భగణము. ఈ భగణము సప్తవింశతి నక్షత్రాత్మకమును అగుచున్నది. మొదుము భగణము = 12 రాశులు మరియు 27 నక్షత్రములు. నక్షత్రమునకు 4 పాదముల చొప్పున 108 పాదములు కలది అగుచున్నది.

## దివాహోరాచక్రము

(ప్రతిహోరము సూర్యోదయము మొదలు ఒక్కొక్క గంటకాలము చొప్పున తిరిగి సర్యోదయము వరకు జరుగుచుండును)

| వారం | 6మొ7వ | 7-8 | 8-9 | 9-10 | 10-11 | 11-12 | 12-1 | 1-2 | 2-3 | 3-4 | 4-5 | 5-6 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆది | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని |
| సోమ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య |
| మంగళ | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర |
| బుధ | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ |
| గురు | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ |
| శుక్ర | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు |
| శని | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర |

## రాత్రిహోరాచక్రము

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆది | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ |
| సోమ | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు |
| మంగళ | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర |
| బుధ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని |
| గురు | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య |
| శుక్ర | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర |
| శని | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ |

షరా : చంద్ర, గురు, శుక్ర, హోరలు శుభఫలమును, బుధ కుజ హోరలు మధ్యమఫలమును, సూర్య శని హోరలు అధమ ఫలమును ఇచ్చును. చంద్ర గురు శుక్ర హోరలయందు రాహుకాలముగానుండినను కార్యానుకూలముగా నుండును. క్షీణ చంద్రుడు, పాపసహిత బుధుడు వీరుపాపులు, అని తెలియవలసియున్నది.

ఇటులనే తిథి, నక్షత్ర, యోగ, కరణములు కూడా సూర్య చంద్ర గమన, స్థితి, వైషమ్యముల చేతను, చంద్రస్థితి, గమనాదుల చేతను, సూర్యచంద్రగతి స్థిత్యాదులచేతను, సూర్యచంద్రుల స్ఫుటరీతి చేతను యేర్పడుచున్నవి. ఇటుల పంచాంగము యేర్పడియున్నది.

విశేషము : సూర్యుడు ద్వాదశరాశ్యాత్మక భచక్రమును పూర్ణముగా చుట్టివచ్చుటచేత 360 దినములు 12 మాసములుగల ఒక సంవత్సరము యేర్పడుచున్నది. ఇట్టి సంవత్సరములు 4,32,000 సంవత్సరముల పరిమితిగల కాలము కలియుగము, 8,64,000 సంవత్సరముల పరిమితిగల కాలము ద్వాపరయుగము, 12,96,000 సంవత్సరముల పరమితికాలము త్రేతాయుగము, 17,28,000 సంవత్సరముల పరిమితి కాలము కృతయుగము, ఈ నాలుగు యుగముల పరిమాణకాలము మొత్తము 43,20,000 సంవత్సరములు. ఇట్టి పరిమాణముగల కాలమును మహాయుగము అని చెప్పుచున్నారు.

ఇట్టి మహాయుగములు 71 అయిన కాలమును ఒక మనువు పరిపాలించుచున్నాడు. దానిని మన్వన్తరము అనుచున్నారు. ఇట్టివి 14 మన్వంతరముల కాలము సృష్టికర్తయగు బ్రహ్మదేవునకు ఒక పగలు అగుచున్నది. ఇటుల బ్రహ్మయొక్క పగటికాలము వెయ్యి మహాయుగములు (అనగా 4320000000 సంవత్సరములు) ఇది ఉదయకల్పము. అనియు ఇంత పరిమాణముగల రాత్రి కాలమును క్షయకల్పమనియు వ్యవహరించుచున్నారు.

1. ఉదయకల్పము అనగా ప్రపంచ రచనాకాలము (పగటికాలము), 2. క్షయకల్పము అనగా బ్రహ్మ నిద్రించుకాలము (రాత్రికాలము). ఈ రెండు కల్పములయొక్క పరిమితికాలము 864,00,00,000 సంవత్సరములు. ఇట్లు ఉదయ క్షయకల్పములు రెండును సృష్టికర్తయగు బ్రహ్మకు అహోరాత్రమగుచున్నది. అనగా బ్రహ్మకు ఒకదినము. ఇట్టి 360 దినములు బ్రహ్మకు ఒక సంవత్సరమగుచున్నది.

ఇట్టి సంవత్సరములు నూరు (శతసంవత్సరములు) బ్రహ్మకు ఆయుర్భాగ్యము కలిగియున్నది. అనాదియగుకాలమునందు ఒక సంకేతము ననుసరించి ఈ చతుర్ముఖబ్రహ్మను 7-వ బ్రహ్మగా చెప్పుచున్నారు. శ్రీభారతమున శాన్తిపర్వమున వేదవ్యాసులవారు వివరించినట్లు అఖిల హేయ ప్రత్యనీక కల్యాణగుణాకరుండును, అఖిలవేద వేదాన్తవేద్యుండును, అఖిల చరాచర సృష్టి స్థితి లయ కర్తయునగు శ్రీమన్నారాయణుని సంకల్పము వలన 1 మానవజన్మ, 2 చాక్షుషజన్మ, 3 వాచికజన్మ, 4 శ్రావణజన్మ, 5 నాసికజన్మ, 6 అండజన్మగల ఆరుగురు సృష్టికర్తలు బ్రహ్మలు అనాదికాలంలో ఒకసంకేతకాలం నుంచి ఇప్పటికి గతించినారు.

ఇప్పుడు సప్తమ జన్మయగు (పద్మభూః) నాభికమలమున జన్మించిన చతుర్ముఖుడు సృష్టి కర్తృత్వమును స్వీకరించియున్నాడు. ఈ బ్రహ్మకు ఆయుర్భాగ్యమగు నూరు సంవత్సరములలో

యేబది సంవత్సరములు గడచినవి. (దీనిని పూర్వపరార్థము అనుచున్నారు). ఇప్పుడు ద్వితీయ పరార్థము ప్రారంభమైనది. అనగా 51-వ సంవత్సరము ప్రారంభమైనది. ఆ ప్రథమ సంవత్సరములో ప్రథమమాసము, ప్రథమపక్షము, ప్రథమ దినము జరుగుచున్నది. ఆ ప్రథమదినములో పగటికాలములో (ద్వితీయయామమున తృతీయముహూర్తము నందు) 13 ఘడియల 42 విఘడియల కాలము గతించినది.

ఈ సమయము లోపల 1 స్వాయంభువ, 2 స్వారోచిష, 3 ఉత్తమ, 4 తామస, 5 రైవత, 6 చాక్షుష అను నామధేయములుగల 6గురు మనువులు ఒక్కొక్కరు 71 మహాయుగముల కాలమును పరిపాలించి గతించినారు. ఇప్పుడు 7వ మనువు అగు వైవస్వతమనువు పరిపాలించుచున్నాడు. ఈ వైవస్వతమనువుకు ఆయుర్భాగ్యముగా నేర్పడియున్న 71 మహాయుగముల కాలములో 28-వ మహాయుగములో కలియుగము నడుచుచున్నది. 4,32,000 సంవత్సరముల పరిమాణముగల ఆ కలియుగములో వర్తమానమున ఈ సంవత్సరము ప్రారంభమగుచున్నది -- అని కాలవిజ్ఞాన సంపన్నులగు మహాశయులు శాస్త్రైకదృక్కులై తెలుసుకొని యున్నారు. ప్రాచీనులగు మనపూర్వులు అంతర్ముఖులై నియమ నిష్ఠాగరిష్ఠులై పరమేశ్వరోపాసన మొనరించి సర్వజ్ఞు లగుటయేగాక వారి విజ్ఞానమును శాస్త్రములయందు నిక్షేపించి అర్వాచీనులగు మన పూర్వుల ద్వారా మనకందజేయుటచే నీ విజ్ఞానమును బడయగలుగుచున్నామని మనము సంతసించవలసియున్నది.

విశేషములు: సూర్యునియొక్క స్థిరరాశులయందలి సంక్రమణమును "విష్ణుపదం" అనియును ద్విస్వభావ రాశులయందలి సంక్రమణమును "షడశీతి" అనియును, చరరాశులైసమసప్తకములగు తులామేషరాశులయందలి సంక్రమణమును "విషువం" అనియును, చరరాశులై సమసప్తకములగు కటకమకరరాశులయందలి సంక్రమణమును "అయనం" అనియును శాస్త్రములు చెప్పుచున్నవి.

## అధికమాసాది విజ్ఞానము

చాంద్రమాసమునందు యే మాసములు సూర్యుని సంక్రమణము లేకయున్నవో అనగా సౌర మాసము ప్రారంభము కానేరదో, మాసముయొక్క శుక్లపాడ్యమి మొదలు అమావాస్య వరకు సూర్యుడున్న రాశికి చలనములేదో ఆమాసము అధికమాసముగా తెలియనగును.

చాంద్రమాసమునందు యే మాసమునందు సూర్యుడు రెండురాశులయందు ప్రవేశించునో, అనగా రెండు సంక్రమణము లుండునో ఆ మాసము క్షయ మాసముగా తెలియదగినది. దానిని రెండు మాసములుగా వ్యవహరించుచున్నారు.

సంక్రాన్తి శూన్యమగు మాసము అధికమాసము.

సంక్రాన్తిద్వయముతోకూడిన మాసము క్షయ మాసము.

**అధికమాసము--పూర్వ అధికమాసము మొదలు ముప్పది మాసములకుపైన 8వ మాసమునగాని 9వ మాసమునగాని రాగలదు.**

క్షయమాసము 141 సంవత్సరములకుగాని 19 సంవత్సరములకుగాని రాగలదు. అధిక మాసమువలె స్వల్పకాలమున రానేరదు. మరియు నా క్షయమాసము కార్తికమాసముగాని, మార్గశిర మాసముగాని పుష్యమాసముగాని, కాగలదు. ఇతర మాసములు క్షయమాసములు కానేరవు.

యే సంవత్సరమునందు క్షయమాసము వచ్చుచున్నదో, ఆ క్షయమాసమునకు పూర్వమునందు ఒక అధికమాసమున్నూ పరమునందు ఒక అధికమాసమున్నూ తప్పకరాగలవు అనితెలియువలెను.

## సంక్రమణ పుణ్యకాల విజ్ఞానము

1. మేషరాశియందు సూర్యుడు ప్రవేశించిన సంక్రమణమునకు విషువమని పేరు. ఈ సంక్రమణమునకు పూర్వము 10 ఘడియలకాలము, పరమునందు 10 ఘడియలకాలము విషువపుణ్యకాలము. ఆపుణ్యకాలమునందు స్నానదానములు చేయుట పుణ్యముగా భావించవలెను.

| | | | |
|---|---|---|---|
| 2. వృషభమునందు | సంక్రమణమునకు | విష్ణుపదమని పేరు | పూర్వమునందు 16 ఘడియలు పుణ్యకాలము |
| 3. మిథునమందు | ,, | షడశీతి | పరము 16 ఘడియలు |
| 4. కటకమునందు | ,, | అయనము | పూర్వము 30 ఘడియలు |
| 5. సింహమునందు | ,, | విష్ణుపదము | పూర్వము 16 ఘడియలు |
| 6. కన్యయందు | ,, | షడశీతి | పరము 16 ఘడియలు |
| 7. తులయందు | ,, | విషువము | పూర్వము 15 ఘడియలు<br>పరము 15 ఘడియలు |
| 8. వృశ్చికమునందు | ,, | విష్ణుపదము | పూర్వము 16 ఘడియలు |
| 9. ధనుస్సుయందు | ,, | షడశీతి | పరము 16 ఘడియలు |
| 10. మకరమునందు | ,, | అయనము | పరము 40 ఘడియలు |
| 11. కుంభమునందు | ,, | విష్ణుపదము | పూర్వము 16 ఘడియలు |
| 12. మీనమునందు | ,, | షడశీతి | పరము 16 ఘడియలు |

ఈ విష్ణుపద, షడశీతి, విషువ, అయన అను నామములు గల సూర్యసంక్రమణ పుణ్యకాలములలో ఉత్తరోత్తరము పుణ్య మధికముగా తెలియువలెను.

## వాస్తు కర్తరీ విజ్ఞానము

సూర్యుడు భరణీ నక్షత్రము యొక్క మూడు నాలుగు పాదములయందు సంచరించుచుండగాను, కృత్తికా నక్షత్రము 1,2,3,4, పాదములయందు సంచరించు చుండగాను, రోహిణీ నక్షత్రము యొక్క మొదటి పాదమునందు సంచరించు చుండగాను, ఆ కాలము కర్తరీ యను పేరుతో వ్యవహరింప బడుచున్నది. ఆ కాలమునందు గృహమునకు శంకుస్థాపన మొనరించినను, గృహనిర్మాణ మొనరించినను అగ్నిహోత్ర ప్రీతికరములగును అని కాలామృతము, కృష్ణవాస్తు మొదలగు గ్రంథములు చెప్పుచున్నవి.

## కృష్యారంభమునకు యుక్తకాలము

శ్లో॥ మైత్రార్కత్రయరోహిణీ వసుమఘా దస్రోత్తరాంత్యాసురే ష్వాద్యార్కజ్ఞకవేర్దినేషు శుభదో మధ్యస్తు చాంద్రేదినే ।
త్యక్త్వా రిక్తదినాని దగ్ధదినపాన్దర్శామమావైధృతి వ్యాఘాతవ్యతిపాతవిష్టిదినపాన్ శేషాః కృషౌ శోభనాః ॥

(జ్యోతిషఫలాభిదర్శిని)

తా॥ అనూరాధ, హస్త, చిత్త, స్వాతి, రోహిణి, ధనిష్ఠ, మఘ, అశ్వని, ఉత్తరఫల్గుని, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి, మూల ఈ నక్షత్రములును, భాను, భౌమ, బుధ, శుక్రవారములును, భూమి దున్నుట కారంభించుటచేత శుభము గలుగుననియును, సోమవారము మధ్యమమనియును, రిక్తతిథులును, దగ్ధతిథులును, పౌడ్యమియును, అమావాస్యయును, అవమయును, వైధృతి, వ్యాఘాత, వ్యతీపాతయోగములును, భద్రవాకరణమును అనువానిని విడిచిపెట్టి, మిగిలిన దినములయందు కృషిని చేయుటకు నూతనముగా ప్రవేశించుటచేత శుభములు గలుగును.

## ఏరువాకకు యుక్తకాలము

శ్లో॥ శూర్పా రేందుమఘాదితీ విధిహయశ్రీశత్రయత్ర్యుత్తరక్రవ్యాదాంత్యసమీరమిత్రగురుషు క్ష్మాజార్యతీక్ష్ణత్విషామ్
వారే స్యాద్ధలకర్మ గోంత్యయుగకన్యాచాపకీటే శుభం తౌలీనక్రఘటాజకర్కిహరిషు ప్రాణఘ్నసస్యక్షయౌ ॥
చోరత్రాసపశుఘ్న దాహభుజగత్రాసా భవేయుః క్రమాత్ ॥

తా॥ విశాఖా, హస్త, మృగశిర, మఖ, పునర్వసు, రోహిణి, అశ్వని, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, మూల, రేవతి, స్వాతి, అనూరాధ, పుష్యమి, ౧౮ నక్షత్రముల యందును, కుజ, గురు, భానువారముల యందును, వృషభము, మీనము, మిథునము, కన్య, ధనుస్సు, వృశ్చికము ఈ లగ్నముల యందును కృషి కర్మ నారంభించుటచేత నానావిధములయిన శుభఫలములు గలుగును. తులాలగ్నమునందు కృషి కర్మ నారంభించిన ప్రాణహాని గలుగును. మకరమునందారంభించిన సస్యనాశనమును, కుంభమునందారంభించిన చోరభయమును, మేషమునందారంభించిన పశుహానియు, కర్కాటకము నందారంభించిన దహనమును, సింహమందారంభించిన యెడల సర్పముల వలన మనుష్యులకు భయమును గలుగునని తాత్పర్యము.

## చెఱకు, అరటి, మామిడి చెట్లు వేయుటకు యుక్తకాలము

శ్లో॥ రేవత్యుత్తర రోహిణీ గురుకరాదిత్యేషు నక్తంచరే
వాయౌ వారుణ వాజివైశ్వ శశిజేంద్వార్యేషు వారేషు చేత్ ।
వృక్షస్థాపన బీజవాపనహల ప్రారంభకార్యే శుభం
కన్యాకర్కియుగోక్షమీనమకరే సంపూర్ణ ధాత్రీఫలమ్ ॥

తా॥ రేవతి, ఉత్తర, రోహిణి, పుష్యమి, హస్త, పునర్వసు, మూల, స్వాతి శతభిషం, అశ్వని ఈ పది నక్షత్రములును; గురు, బుధ, సోమవారములును; కన్యా, కర్కట, మిథున, వృషభ, మీన, మకర రాశులును అన్ని విత్తనములు నాటుటకు, కృషికర్మ నారంభించుటకు, విత్తనములు చల్లుటకు ప్రశస్తము లయినవి. పై చెప్పబడిన కార్యములను ముహూర్తములు చూచి ప్రారంభించిన సంపూర్ణముగా సకల సస్యములు ఫలించును.

## ఉల్లితోట వేయుటకు యుక్తకాలము

శ్లో॥ రేవత్యశ్విని మైత్రవాయువరుణాదిత్యేంద్రవిష్ణ్వ్యజ్యమూ
లార్కార్యేందుషు భానుసోమగురువారే ష్వేవ వృద్ధిప్రదమ్ ।
పూర్ణాయాం మృగమీనకర్కటధనుః కుంభేషు చార్కోదయే
స్థాప్యం గృంజనముక్కమాహురితి వాసిష్ఠాత్రిగార్గ్యాదయః ॥

తా॥ రేవతి, అశ్విని, అనూరాధ, స్వాతి, శతభిషం, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, జ్యేష్ఠ, శ్రవణము, మూల, మృగశీర్ష, ఈ పదమూడు నక్షత్రములును; ఆది, గురు, సోమవారములును, పంచమీ, దశమి, పూర్ణిమా తిథులును; మకర, మీన, వృశ్చిక, ధనుః, కుంభములు ఈ లగ్నములున్ను ఉల్లి విత్తనములు పాతి పెట్టుటకు మేలని వశిష్ఠాది మహామునులు చెప్పిరని తాత్పర్యము.

### శనగవిత్తనము మొదలగునవి చల్లుటకును, విత్తనములు కట్టకట్టుటకును యుక్తకాలము

శ్లో॥ మూలాత్ర్యుత్తర వైష్ణవేంద్వదితివస్వంత్యాజ మైత్రానిలే
ష్వేవం కర్కిధనుర్ఘట స్థిరగృహేష్వాహుశ్చ వారే శుభే ।
బీజావాపనమన్వహం చణక గోధూమాఢకానాం శుభం
మూలాత్ర్యుత్తర మైత్ర శూర్పమఘ విష్ణ్వంత్యేజ్యభే బంధనమ్ ॥

తా॥ మూల, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, శ్రవణము, మృగశిర, పునర్వసు, ధనిష్ఠ, రేవతి, రోహిణి, అనూరాధ, స్వాతి ఈ ౧౨ నక్షత్రములయందును, కటకము, ధనుస్సు, తుల, వృషభము, సింహము, వృశ్చికము, కుంభము ఈ లగ్నములయందును, బుధ, గురు, శుక్ర వారములయందును శనగ, గోధుమ, కందులు ఈ విత్తనములు చేలయందు చల్లుటచేత అధికముగా ఫలించునని యెరుంగవలయును. మరియు మూల, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, అనూరాధ, విశాఖ, మఖ, శ్రవణము, రేవతి, పుష్యమీ -- ఈ పది నక్షత్రములయందు నానాజాతి విత్తనములను మూటలు కట్టిపెట్టుటచే నానావిధములగు శుభములు గలుగునని తాత్పర్యము.

### మౌఢ్యమందు జేయతగని కార్యములు

గురు శుక్రులలో నెవరయినను అస్తంగతుఁడగుచుండగా బావి, కొలను, చెరువు త్రవ్వుట, యాగము గమనము, క్షురకర్మ, దేవతా ప్రతిష్ఠ, వివాహోపనయనములు, విద్యారంభము, నూతన గృహారంభము, కర్ణవేధ, మహాదానములు, వనములు స్థాపించుట, పుణ్యతీర్థములు సేవించుట, నూతన మంత్రానుష్ఠానము చేయుట, పట్టాభిషేకములు మొదలయిన సమస్త శుభకర్మములు చేయుట వర్జింపవలయును. వివాహాది శుభకార్యములు క్షయమాసాధిక మాసములయందుకూడా చేయఁగూడదు.

### మౌఢ్యమందు జేయతగిన కార్యములు

ఆశ్లేషా జ్యేష్ఠా మూలాది గండనక్షత్రముల శాంతులకును, రోగసంబంధమైన జపహోమాది శాంతులకును, గ్రహశాంతికిని, అభిషేకము, సమస్తవ్రతములు, ఉత్పాతదోషములు మొదలగువాని

శాంతులకును మాస ప్రయుక్తములగు పుంసవనాది కార్యములకును గురు శుక్రమౌఢ్యములు దోషములు కానేరవు.

## కర్తరియందు జేయతగని కార్యములు

కర్తరియందు చెట్లు నఱకుట, నారతీయుట, కృష్యారంభము చేయుట, విత్తనము వేయుట, భూమిని త్రవ్వుట, క్రొత్త గ్రామమును కట్టుట, గృహమును కట్టుట, క్షౌరము చేసికొనుట, తోటలు వేయుట, చెరువులు బావులు త్రవ్వుట, క్రొత్తబండి నెక్కుట ఇట్టి కార్యములు చేయఁగూడదు.

## కర్తరియందు జేయతగిన కార్యములు

శ్లో॥ "మౌంజీబంధే వివాహే చ ప్రవేశే యజ్ఞకర్మణి ।
భరణీ కృత్తికా చైవ న దోషో మంటపాదిషు ॥"

తా॥ కర్తరియందు ఉపనయనము, వివాహము, ప్రవేశము, యజ్ఞము, మంటపాదులు గట్టుట ఇట్టి కార్యములు చేయవచ్చును అని కొందరి అభిప్రాయము.

## ఆయా మాసములయందు చేయతగని కార్యములు

చిత్రి ౬-౧౫, వైయ్యాశి ౭-౧౬-౧౭, ఆని ౧-౬ ఆడి ౨-౧౦- ౨౦, ఆవణి ౨-౯ - ౨౮, పెరటాశి ౧౬-౨౯, అల్పిశి ౬-౨౦, కార్తికి ౧-౧౦ - ౧౭, మార్గళి ౬-౯ - ౧౧, తై ౧-౨ - 3 - ౧౧ - ౧౭, మాశి ౧౫-౧౬ - ౧౭. ఫంగుని ౬-౧౫ - ౧౭ ఇందులో కనిన తేదులలో పగలు శుభకార్యములు వర్జింపతగినవి. ఇది ద్రావిడాచారము.

## జన్మనక్షత్రమందు చేయతగిన కార్యములు

నిషేకము, యాగము, చౌలము, అన్నప్రాశనము, వ్యవసాయము, ఉపనయనము, పట్టాభిషేకము, భూసంపాదనము, అక్షరాభ్యాసము ఇట్టి కార్యములు చేయవచ్చును.

## జన్మనక్షత్రమందు చేయతగని కార్యములు

పుంసవనము, యుద్ధము, సీమంతము, గర్భాదానము, శ్రాద్ధము, క్షౌరము, ఔషధసేవ, ప్రయాణము, వివాహము ఇవి చేయగూడదు. మఱియును స్త్రీలకు వివాహవిషయమందు జన్మనక్షత్రము శ్రేష్ఠమని గ్రంథాంతరమందు జెప్పియుండుట వలన ఈ వివాహనిషేధము పురుషుని విషయమని తెలియదగినది.

### లగ్నములయందు వదలతగిన కాలము

మేష, వృషభ, ధను, కన్యాలగ్నముల ఆదియందు భుజంగమను పేరుతోను; మీన, మకర, కర్కాట, వృశ్చికముల కడపట రాహువను పేరుతోను; మిథున, కుంభ, తులా, సింహముల మధ్య భాగమందు గృధమను పేరుతోను లగ్నత్యాజ్యము కలదు. కనుక త్యాజ్యకాలము అరఘడియ దాటిన విడువవలయును. మరియు కాలవిధానమందు

శ్లో॥ లగ్నస్యాదౌ విషం త్యక్త్వా పశ్చాత్కర్మాణి కారయేత్ ।
తల్లగ్నం వర్జయేద్ధీమాన్ లగ్నస్యయాన్తే విషం యది ॥

లగ్నమునకు ఆదియందు విషఘడియలు వచ్చినచో ఆ ఘడియలను మాత్రము త్రోసి శుభకర్మలు చేయవచ్చును. కడపట విషఘడియలు తగిలిన లగ్నమునే విడువవలయును.

# వివాహ ప్రకరణము

## వివాహానంతరము చేయుతగని కార్యములు

కుటుంబమునందొకరికి వివాహము జరిగిన ఆరుమాసములలోగా చెవులు కుట్టుట, ఉపనయనము, తీర్థయాత్ర, వ్రతములు ఉద్యాపనము మొదలైన కార్యములు పనికిరావు. సంవత్సర ఋతుభేదమువున్నచో పనికి వచ్చునని కొందరి మతము.

శ్లో॥ కర్ణవేధన మౌంజ్యాది తీర్థయాత్రాది వేశ్మని ।
వ్రతోద్యాపనకర్మాణి నిందితాని మహర్షిభిః ॥

### వివాహ చక్రము -- ఫలములు

| | | |
|---|---|---|
| ఈశాన్యం<br>సకల సంపదలు | పూర్వ<br>శుభము | ఆగ్నేయం<br>వంశహాని |
| ఉత్తరం<br>ధనము ధాన్యము | మధ్య<br>దంపతులకు<br>మరణం | దక్షిణం<br>వైధవ్యం |
| వాయువ్యం<br>స్త్రీ వ్యభిచారిణి | పశ్చిమం<br>ఋణం, వ్యాధి | నైఋతి<br>కులవృద్ధి |

రేఖాః పూర్వముఖాశ్చతస్ర ఉదితా, స్తద్వచ్చతిర్యఙ్ముఖాః
చక్రం స్యాన్నవకోష్ఠకం పరిణయేఽర్కర్క్షాద్విధోర్భాంతకమ్।
మధ్యేప్రాగనలాది దిక్షులిని త్రీణి త్రీణి క్రమాత్త్రీణి వై
తన్మధ్య స్థితికోష్ఠగ త్రిమిదం హంత్యాశు తౌదంపతీ॥
ప్రాగాద్యష్ట సుతత్క్రమాదలి శుభం తద్వంశ హానింతతో
వైధవ్యంకులవర్ధనం బహురుణవ్యాధిస్త్రియం జారిణీమ్।
భావ్యార్థేఽఖిల సంపదశ్చ కురుతేవైవాహికం చాంద్రభం
దైవం చక్రకదంబ మద్రిపతినా శ్రీనందినే భాషితమ్॥

తూర్పు నిడువుగా నాలుగు రేఖలును అడ్డముగా నాలుగు రేఖలును లిఖింపగా తొమ్మిది గదులుగల వివాహచక్రమేర్పడును. ఆ చక్రమునందు సూర్యుడున్న నక్షత్రము మొదలుకొని, మధ్యం, ప్రాక్, ఆగ్నేయాది క్రమముగా గదికి మూడు నక్షత్రముల చొప్పున 9 గదులకు (9X3=27) నక్షత్రములు లిఖించవలయును. అప్పుడు చంద్రుడున్న నక్షత్రము అనగా వివాహ ముహూర్త కాలికి నుండు నక్షత్రము, యేదిక్కున గదిలో నున్నదో తెలుసుకొనవలయును. ఆ దిక్కున ఏ ఫలము ఈ ఫల చక్రమున చూపబడినదో చూడుము. అది శుభఫలమేని. ఆ నక్షత్రమున వివాహము శుభప్రదము. ఈ చక్రమును, ఫలములను, శివుడు నందికేశ్వరునకు చెప్పినాడు. అని కాళిదాసు చెప్పచున్నాడు.

## వధూవరుల పొంతనములు

| నామాద్యక్షరములు | నక్షత్రం | పాదము | రాశులు | రాశ్యాధిపతులు | ౧ గణము | ౨ జంతువులు | ౩ నాడి | ౪ రజ్జు |
|---|---|---|---|---|---|---|---|---|
| చూ చే చో ల | అశ్విని | ౪ | మేషం | కుజ | దేవ | గుఱ్ఱం | ఆది | పాద |
| లీ లూ లే లో | భరణి | ౪ | మేషం | కుజ | మను | ఏనుగ | మధ్య | కటి |
| అ ఈ ఉ ఏ | కృత్తిక | ౧-౩ | మే-వృష | కు-శు | రాక్ష | మేక | అంత్య | ఉదర |
| ఓ వా వీ వో | రోహిణి | ౪ | వృషభం | శుక్ర | మను | పాము | అంత్య | కంఠ |
| వే వో కా కి | మృగశిర | ౨-౨ | వృష-మిథు | శు-బు | దేవ | పాము | మధ్య | శిరస్సు |
| కూ ఘ ఙ ఛ | ఆర్ద్ర | ౪ | మిథునం | బుధ | మను | కుక్క | ఆది | కంఠ |
| కే కో హ హి | పునర్వసు | ౩-౧ | మిథు-కట | బు-చం | దేవ | పిల్లి | ఆది | ఉదర |
| హు హే హో డా | పుష్యమి | ౪ | కటకం | చంద్ర | దేవ | మేక | మధ్య | కటి |
| డి డూ డే డో | ఆశ్రేష | ౪ | కటకం | చంద్ర | రాక్ష | పిల్లి | అంత్య | పాద |
| మా మీ మూ మే | మఖ | ౪ | సింహం | రవి | రాక్ష | ఎలుక | అంత్య | పాద |
| మో టా టీ టూ | పుబ్బ | ౪ | సింహం | రవి | మను | ఎలుక | మధ్య | కటి |
| టే టో పా పి | ఉత్తర | ౧-౩ | సింహం-కన్య | రవి-బుధ | మను | గోవు | ఆది | ఉదర |
| పూ ష ణ ఠ | హస్త | ౪ | కన్య | బుధ | దేవ | ఎనుము | ఆది | కంఠ |
| పే పో రా రి | చిత్త | ౨-౨ | కన్య-తుల | బు-శు | రాక్ష | పులి | మధ్య | శిరస్సు |
| రూ రే రో త | స్వాతి | ౪ | తుల | శుక్ర | దేవ | దున్న | అంత్య | కంఠ |
| తి తూ తే తో | విశాఖ | ౩-౧ | తుల-వృశ్చికం | శు-కు | రాక్ష | పులి | అంత్య | ఉదర |
| నా నీ నూ నే | అనూరాధ | ౪ | వృశ్చికం | కుజ | దేవ | జింక | మధ్య | కటి |
| నో యా యీ యూ | జ్యేష్ఠ | ౪ | వృశ్చికం | కుజ | రాక్ష | జింక | ఆది | పాద |
| యే యో బా బీ | మూల | ౪ | ధనుస్సు | గురు | రాక్ష | కుక్క | ఆది | పాద |
| బూ ధా భా ఢా | పూ.షా. | ౪ | ధనుస్సు | గురు | మను | కోతి | మధ్య | కటి |
| బే బో జా జీ | ఉ.షా. | ౧-౩ | ధను-మక | గు-శని | మను | ముంగిస | అంత్య | ఉదర |
| జూ జే జో ఖా | అభి | | మకరం | శని | 0 | ముంగిస | 0 | 0 |
| ఖీ ఖూ ఖే ఖో | శ్రవణ | ౪ | మకరం | శని | దేవ | కోతి | అంత్య | కంఠ |
| గా గీ గూ గే | ధనిష్ఠ | ౨-౨ | మక-కుంభ | శని-శని | రాక్ష | సింహం | మధ్య | శిరస్సు |
| గో సా సీ సూ | శతభిష | ౪ | కుంభం | శని | రాక్ష | గుఱ్ఱం | ఆది | కంఠ |
| సే సో దా దీ | పూ.భా. | ౩-౧ | కుంభ-మీన | శ-గురు | మను | సింహం | ఆది | ఉదర |
| దు శం ఝా థా | ఉ.భా. | ౪ | మీనం | గురు | మను | గోవు | మధ్య | పాద |
| దే దో చా చి | రేవతి | ౪ | మీనం | గురు | దేవ | ఏనుగు | అంత్య | కటి |

కృష్ణ-మృగ ౩, హృష్ణ-స్వాతి ౧, శ్రీధరః-చిత్త౪, క్షేత్రపాల-హస్త ౨, జ్ఞాన-ఆర్ద్రా ౩, భీమ-మూల ౩, భైరవ-పూ.షా. ౩, బ్రహ్మ-చిత్త ౩-౪, ద్రోణ-స్వాతి ౧, ప్రభాకర-చిత్త ౩-౪, ప్రహ్లాద-చిత్త ౩-౪, ప్రాణ-ఉత్తర ౩ ద్రౌపది-స్వాతి ౩ ఇవి నామనక్షత్రములు.

షరా : ఈ వధూవరుల పొంతనములు జన్మనక్షత్రముల ననుసరించి చూచుట యుక్తముగా భావించవలెను. జన్మనక్షత్రములు లభించనప్పుడు నామనక్షత్రములను ఉపయోగించవచ్చును. 30 సంవత్సరములకు పైన నామ నక్షత్రములు ఫలదాయకములు అని శాస్త్రములు చెప్పుచున్నవి గాన వధూవరులను గూర్చి జన్మనక్షత్రములే పూర్ణ ఫలము లిచ్చునవి. నామనక్షత్రములైనను మానవుల అదృష్టానుసారముగా నామములేర్పడి అందువలన నక్షత్రము లేర్పడుచున్నవి గాని వేరు కాదు అని విచారించి పెద్దలు ఆ నామనక్షత్రములకు ఉపయోగమును చెప్పిరి.

# వధూవరగుణమేళన చక్రము (వరనక్షత్రము)

| వధూ నక్షత్రం | అశ్వి | భ | కృ 1 | కృ 3 | రో | మృ 2 | మృ 2 | ఆర్ద్ర | పున 3 | పున 1 | పుష్య | ఆశ్లే | మ | పు | ఉఫ 1 | ఉఫ 3 | హ | చి 2 | చి 2 | స్వా | వి 3 | వి 1 | అనూ | జ్యే | మూ | పూ | ఉషా 1 | ఉషా 3 | శ్ర | ధ 2 | ధ 2 | శ | పూభా 3 | పూభా 1 | ఉభా | రే |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అశ్విని | 28 | 33 | 28 | 18 | 21 | 22 | 26 | 17 | 18 | 22 | 31 | 27 | 21 | 26 | 17 | 11 | 9 | 13 | 22 | 26 | 22 | 19 | 26 | 15 | 13 | 27 | 24 | 26 | 24 | 21 | 21 | 15 | 16 | 14 | 24 | 26 |
| భరణి | 34 | 28 | 29 | 19 | 22 | 15 | 18 | 26 | 26 | 30 | 23 | 24 | 21 | 19 | 28 | 21 | 19 | 6 | 14 | 29 | 22 | 19 | 17 | 19 | 20 | 20 | 27 | 28 | 26 | 10 | 10 | 20 | 24 | 22 | 16 | 28 |
| కృత్తిక 1 | 27 | 27 | 28 | 17 | 9 | 15 | 19 | 20 | 21 | 25 | 26 | 23 | 17 | 21 | 22 | 15 | 15 | 18 | 27 | 15 | 19 | 16 | 20 | 26 | 24 | 19 | 14 | 15 | 10 | 25 | 25 | 27 | 19 | 17 | 19 | 11 |
| కృత్తిక 3 | 18 | 18 | 19 | 28 | 19 | 25 | 16 | 17 | 18 | 22 | 23 | 20 | 19 | 23 | 24 | 21 | 21 | 23 | 22 | 10 | 14 | 21 | 25 | 31 | 20 | 13 | 9 | 14 | 10 | 23 | 29 | 31 | 23 | 20 | 22 | 14 |
| రోహిణి | 23 | 23 | 10 | 19 | 28 | 36 | 27 | 23 | 23 | 27 | 26 | 13 | 12 | 26 | 28 | 25 | 26 | 20 | 19 | 15 | 9 | 16 | 30 | 24 | 14 | 20 | 11 | 17 | 18 | 20 | 26 | 24 | 30 | 27 | 26 | 19 |
| మృగశిర 2 | 22 | 13 | 15 | 27 | 34 | 28 | 20 | 25 | 23 | 26 | 19 | 22 | 21 | 17 | 25 | 23 | 27 | 13 | 10 | 25 | 17 | 23 | 22 | 25 | 15 | 11 | 18 | 21 | 24 | 13 | 19 | 27 | 29 | 26 | 17 | 27 |
| మృగశిర 2 | 27 | 18 | 21 | 18 | 25 | 20 | 28 | 33 | 31 | 19 | 10 | 15 | 24 | 20 | 28 | 30 | 34 | 21 | 14 | 27 | 19 | 14 | 11 | 13 | 23 | 18 | 24 | 20 | 25 | 12 | 13 | 21 | 23 | 27 | 17 | 27 |
| ఆర్ద్ర | 19 | 27 | 21 | 18 | 24 | 26 | 34 | 28 | 25 | 13 | 20 | 13 | 23 | 29 | 22 | 24 | 24 | 27 | 20 | 27 | 20 | 13 | 17 | 4 | 16 | 27 | 27 | 22 | 22 | 17 | 18 | 11 | 13 | 19 | 27 | 27 |
| పునర్వసు 3 | 19 | 26 | 22 | 19 | 23 | 24 | 32 | 24 | 28 | 16 | 23 | 16 | 22 | 27 | 21 | 23 | 24 | 25 | 18 | 27 | 21 | 13 | 20 | 5 | 13 | 26 | 27 | 27 | 23 | 17 | 18 | 11 | 17 | 19 | 27 | 28 |
| పునర్వసు 1 | 21 | 28 | 23 | 20 | 24 | 25 | 19 | 10 | 14 | 28 | 35 | 28 | 15 | 20 | 14 | 18 | 18 | 20 | 20 | 27 | 20 | 19 | 26 | 10 | 8 | 20 | 21 | 28 | 27 | 21 | 12 | 7 | 11 | 17 | 25 | 25 |
| పుష్యమి | 30 | 21 | 26 | 23 | 24 | 17 | 10 | 18 | 21 | 35 | 28 | 30 | 18 | 14 | 23 | 26 | 27 | 12 | 11 | 26 | 21 | 20 | 19 | 22 | 17 | 11 | 22 | 26 | 25 | 13 | 4 | 14 | 18 | 24 | 18 | 27 |
| ఆశ్లేష | 25 | 23 | 22 | 19 | 12 | 21 | 13 | 12 | 15 | 28 | 28 | 28 | 15 | 15 | 17 | 20 | 20 | 26 | 25 | 11 | 16 | 15 | 20 | 26 | 22 | 16 | 8 | 12 | 13 | 27 | 18 | 18 | 12 | 18 | 20 | 12 |
| మఖ | 21 | 21 | 17 | 18 | 11 | 19 | 22 | 22 | 21 | 16 | 18 | 16 | 28 | 30 | 26 | 16 | 16 | 22 | 25 | 11 | 17 | 24 | 26 | 34 | 24 | 21 | 11 | 5 | 4 | 18 | 24 | 25 | 18 | 17 | 18 | 12 |
| పుబ్బ | 27 | 19 | 21 | 22 | 25 | 17 | 20 | 28 | 27 | 22 | 16 | 16 | 30 | 28 | 34 | 24 | 22 | 8 | 11 | 25 | 19 | 26 | 24 | 24 | 19 | 19 | 27 | 21 | 18 | 4 | 11 | 19 | 24 | 23 | 16 | 24 |
| ఉ.ఫల్గుని 1 | 18 | 27 | 22 | 23 | 27 | 25 | 28 | 21 | 21 | 16 | 25 | 18 | 26 | 34 | 28 | 18 | 16 | 14 | 17 | 26 | 17 | 24 | 32 | 19 | 10 | 27 | 28 | 22 | 20 | 11 | 18 | 12 | 16 | 15 | 26 | 24 |
| ఉ.ఫల్గుని 3 | 13 | 21 | 16 | 21 | 25 | 23 | 30 | 23 | 23 | 19 | 28 | 21 | 17 | 25 | 19 | 28 | 25 | 24 | 16 | 25 | 16 | 18 | 27 | 13 | 15 | 28 | 29 | 26 | 25 | 16 | 16 | 10 | 14 | 18 | 29 | 27 |
| హస్త | 11 | 20 | 16 | 21 | 26 | 26 | 33 | 23 | 23 | 19 | 28 | 21 | 17 | 22 | 17 | 26 | 28 | 27 | 19 | 26 | 17 | 19 | 26 | 12 | 14 | 26 | 27 | 23 | 24 | 19 | 19 | 7 | 14 | 19 | 27 | 27 |
| చిత్త 2 | 13 | 6 | 19 | 25 | 20 | 12 | 19 | 26 | 24 | 20 | 12 | 26 | 23 | 9 | 15 | 24 | 27 | 28 | 20 | 19 | 26 | 28 | 11 | 25 | 28 | 13 | 21 | 17 | 19 | 18 | 18 | 24 | 18 | 22 | 11 | 21 |
| చిత్త 2 | 22 | 15 | 28 | 23 | 20 | 12 | 13 | 20 | 18 | 20 | 12 | 26 | 25 | 10 | 17 | 17 | 20 | 21 | 28 | 27 | 34 | 24 | 7 | 21 | 28 | 13 | 21 | 25 | 27 | 26 | 20 | 26 | 20 | 15 | 4 | 13 |
| స్వాతి | 27 | 29 | 17 | 12 | 16 | 27 | 27 | 26 | 26 | 28 | 28 | 15 | 13 | 25 | 25 | 25 | 27 | 21 | 28 | 28 | 20 | 10 | 23 | 18 | 23 | 26 | 18 | 22 | 23 | 27 | 21 | 20 | 25 | 19 | 20 | 13 |
| విశాఖ 3 | 22 | 22 | 20 | 15 | 10 | 8 | 19 | 21 | 21 | 22 | 21 | 19 | 17 | 19 | 18 | 17 | 18 | 27 | 34 | 18 | 28 | 18 | 17 | 21 | 28 | 21 | 13 | 17 | 17 | 32 | 26 | 26 | 22 | 16 | 13 | 5 |
| విశాఖ 1 | 16 | 16 | 14 | 19 | 14 | 22 | 13 | 14 | 14 | 19 | 18 | 15 | 21 | 23 | 21 | 18 | 19 | 28 | 23 | 8 | 17 | 28 | 27 | 31 | 23 | 17 | 9 | 12 | 12 | 27 | 27 | 26 | 22 | 21 | 18 | 9 |
| అనూరాధ | 24 | 14 | 19 | 24 | 27 | 20 | 11 | 16 | 21 | 26 | 18 | 21 | 24 | 20 | 29 | 26 | 27 | 12 | 7 | 22 | 17 | 28 | 28 | 31 | 16 | 14 | 22 | 25 | 26 | 12 | 12 | 22 | 24 | 24 | 18 | 27 |
| జ్యేష్ఠ | 12 | 18 | 24 | 29 | 22 | 22 | 13 | 3 | 6 | 10 | 20 | 26 | 31 | 23 | 16 | 13 | 12 | 25 | 20 | 17 | 20 | 31 | 30 | 28 | 15 | 17 | 17 | 20 | 20 | 25 | 25 | 18 | 11 | 9 | 21 | 21 |
| మూల | 12 | 20 | 24 | 19 | 13 | 14 | 21 | 15 | 12 | 8 | 17 | 24 | 25 | 19 | 9 | 13 | 13 | 27 | 27 | 21 | 27 | 24 | 26 | 16 | 28 | 27 | 25 | 15 | 15 | 21 | 25 | 21 | 11 | 17 | 25 | 27 |
| పూ.షా. | 27 | 20 | 19 | 13 | 20 | 12 | 18 | 26 | 26 | 23 | 13 | 17 | 21 | 19 | 27 | 27 | 26 | 11 | 11 | 26 | 19 | 18 | 18 | 19 | 27 | 28 | 34 | 24 | 23 | 8 | 15 | 22 | 29 | 32 | 23 | 32 |
| ఉ.షా 1 | 25 | 27 | 14 | 8 | 11 | 18 | 24 | 26 | 26 | 23 | 24 | 9 | 11 | 27 | 28 | 28 | 27 | 20 | 20 | 19 | 12 | 11 | 25 | 19 | 25 | 34 | 28 | 18 | 15 | 15 | 22 | 22 | 28 | 31 | 32 | 23 |
| ఉ.షా. 3 | 28 | 29 | 16 | 14 | 17 | 22 | 20 | 22 | 22 | 27 | 28 | 13 | 6 | 22 | 23 | 26 | 25 | 17 | 24 | 23 | 16 | 14 | 28 | 22 | 16 | 25 | 19 | 28 | 25 | 25 | 17 | 17 | 23 | 30 | 32 | 23 |
| శ్రవణం | 27 | 26 | 13 | 10 | 17 | 26 | 23 | 21 | 23 | 28 | 26 | 15 | 17 | 18 | 20 | 23 | 25 | 18 | 25 | 23 | 16 | 14 | 28 | 23 | 17 | 25 | 15 | 24 | 28 | 30 | 20 | 18 | 23 | 32 | 31 | 24 |
| ధనిష్ఠ 2 | 20 | 10 | 26 | 23 | 20 | 12 | 8 | 17 | 17 | 22 | 13 | 28 | 18 | 5 | 12 | 16 | 18 | 16 | 24 | 26 | 30 | 28 | 14 | 28 | 21 | 9 | 16 | 25 | 21 | 28 | 18 | 23 | 21 | 26 | 15 | 22 |
| ధనిష్ఠ 2 | 20 | 11 | 26 | 30 | 27 | 19 | 10 | 19 | 19 | 14 | 5 | 20 | 25 | 11 | 19 | 17 | 21 | 18 | 19 | 22 | 25 | 28 | 12 | 26 | 29 | 16 | 13 | 18 | 21 | 20 | 28 | 33 | 28 | 18 | 7 | 14 |
| శతభిషం | 15 | 21 | 28 | 32 | 25 | 25 | 18 | 10 | 10 | 7 | 15 | 20 | 26 | 20 | 13 | 11 | 8 | 26 | 26 | 19 | 26 | 26 | 21 | 19 | 22 | 23 | 23 | 18 | 18 | 25 | 33 | 28 | 19 | 9 | 17 | 16 |
| పూ.భా 3 | 18 | 25 | 20 | 24 | 31 | 31 | 24 | 17 | 17 | 13 | 20 | 14 | 19 | 25 | 17 | 15 | 17 | 18 | 19 | 28 | 21 | 21 | 27 | 12 | 15 | 30 | 29 | 24 | 25 | 20 | 27 | 19 | 28 | 18 | 23 | 20 |
| పూ.భా. 1 | 14 | 21 | 16 | 19 | 26 | 26 | 25 | 18 | 18 | 18 | 25 | 18 | 16 | 22 | 14 | 16 | 18 | 19 | 12 | 20 | 14 | 21 | 27 | 11 | 15 | 31 | 30 | 28 | 30 | 25 | 17 | 7 | 16 | 28 | 33 | 30 |
| ఉ.భా. | 24 | 15 | 18 | 21 | 25 | 17 | 16 | 25 | 27 | 26 | 19 | 20 | 17 | 15 | 25 | 27 | 26 | 9 | 3 | 19 | 12 | 19 | 20 | 22 | 24 | 22 | 31 | 29 | 29 | 14 | 6 | 16 | 21 | 33 | 28 | 34 |
| రేవతి | 25 | 24 | 11 | 14 | 17 | 26 | 25 | 24 | 25 | 24 | 27 | 13 | 12 | 22 | 22 | 24 | 26 | 20 | 13 | 11 | 5 | 12 | 27 | 22 | 27 | 30 | 21 | 19 | 22 | 22 | 14 | 16 | 18 | 29 | 33 | 28 |

బ్రాహ్మణులకు గ్రహమైత్రియును, క్షత్రియులకు గణకూటమును వైశ్యులకు రాశికూటము లేక స్త్రీదీర్ఘకూటము, శూద్రులకు యోని పొంతనము శుభముగానుండి 18 గుణములకు పైనవచ్చినచో వివాహమునకు అధిక శుభం. ఏకగణం శుభం. దేవ మనుష్యగణములు మధ్యమం – దేవ రాక్షస గణముల వైరం – రాక్షస మనుష్యగణముల మరణము "మనుష్య రాక్షసయో వివాహ నకార్య"

# వింశతి (కూట) వర్గములు

దైవజ్ఞులు వివాహప్రకరణమున వధూవరుల పొంతనములను గూర్చి కొందరు వింశతి వర్గములనియు, కొందరు ద్వాదశ వర్గములనియు, కొందరు దశవర్గములనియు, కొందరు అష్టవర్గములనియు, కొందరు షడ్వర్గములు ప్రధానమనియు, కొందరు చతుర్వర్గములు ప్రధానమనియు చెప్పుచున్నారు.

శాస్త్రముల అభిప్రాయము ననుసరించి ఇరువది వర్గములు ఈ క్రింద వివరించబడుచున్నవి. చూడుడు.

## వింశతివర్గ నామములు

1. గ్రహమైత్రవర్గము
2. గణవర్గము
3. స్త్రీదీర్ఘ వర్గము
4. యోనివర్గము
5. నాడీవర్గము
6. రాశివర్గము
7. మహేంద్రవర్గము
8. గణితగతాయుష్యవర్గము
9. ఆయవర్గము
10. వశ్యవర్గము
11. దినవర్గము
12. జాతివర్గము
13. వేదావర్గము
14. పక్షివర్గము
15. రజ్జువర్గము
16. యోగినీవర్గము
17. లింగవర్గము
18. భూతవర్గము
19. చంద్రయోగవర్గము
20. గోత్రవర్గము

### 1. గ్రహమైత్రవర్గః వివరణము :

| గ్రహములు | రవికి | చంద్రునకు | కుజునకు | బుధునకు | గురునకు | శుక్రునకు | శనికి |
|---|---|---|---|---|---|---|---|
| మిత్రులు | చం-కు-గు | ర-బు | ర-చం-గు | ర-శు | ర-చం-కు | బు-శ | బు-శు |
| సములు | బు | కు.గు.శు.శ | శు-శ | కు-గు-శ | శ | కు-గు | గు |
| శత్రువులు | శు-శ | లేరు | బు | చం | బు-శు | ర-చం | ర-చం-కు |

ఈ చక్రము నైసర్గికమగు (స్వభావసిద్ధమగు) శత్రుత్వమును, మిత్రత్వమును, సమత్వమును తెలియచేయుచున్నది.

## విశేషములు

రాశిచక్రమునందు గ్రహమునకు 2-3-4-10-11-12 స్థానములయందుగల గ్రహములు తాత్కాలిక మిత్రులగు చున్నారు.

1-5-6-7-8-9 స్థానములయందు గల గ్రహములు తాత్కాలిక శత్రువులగుచున్నారు.

నైసర్గికమిత్రులు తాత్కాలిక మిత్రులయిన, అధి మిత్రులగుచున్నారు.

నైసర్గిక శత్రువులు తాత్కాలిక శత్రువులైన అధి శత్రువులగుచున్నారు.

నైసర్గిక మిత్రులు తాత్కాలిక శత్రువులైనను, నైసర్గిక శత్రువులు తాత్కాలిక మిత్రులైనను సములు అగుచున్నారు.

నైసర్గిక సములు తాత్కాలిక శత్రువులైన, శత్రువులుగానే అగుచున్నారు. తాత్కాలిక మిత్రులైన మిత్రులుగానే అగుచున్నారు. అని తెలియదగియున్నది.

ఫలం : వధూవరులయొక్క జన్మ రాశ్యాధిపతులు మిత్రులైనను, ఏకరాశ్యాధిపత్యము కలిగియున్నను శుభప్రదము. శత్రువులైన వధూవరులు పరస్పరము కలహము కలవారగుదురు.

**2. గణవర్గః** పునర్వసు, పుష్యమి, స్వాతి, హస్త, శ్రవణం, రేవతి, అనూరాధ, మృగశిర, అశ్విని - ఈ తొమ్మిది నక్షత్రములు దేవగణ నక్షత్రములు.

రోహిణి, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, భరణి, ఆర్ద్ర, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర - ఈ తొమ్మిది నక్షత్రములు మనుష్యగణ నక్షత్రములు.

కృత్తిక, ఆశ్రేష, మఖ, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, ధనిష్ఠ, శతభిషం - ఈ తొమ్మిది నక్షత్రములు రాక్షసగణనక్షత్రములు.

**ఫలం: శ్లో॥** స్త్రీ రాక్షసగణాజ్జాతా హంతి మర్త్యగణం వరమ్ ।

**తా॥** వధూవరుల నక్షత్రములు ఏకగణమైన ఉత్తమం, దేవమనుష్యగణములలో చేరిన మధ్యమం, దేవ రాక్షసగణములలో చేరిన అశుభం, మనుష్యరాక్షస గణములలోచేరిన మరణం అని తెలియదగినది.

**3. స్త్రీదీర్ఘవర్గః** వధూనక్షత్రమారభ్య వరభంయోర్ధ్వ సంస్థితమ్। వరభం శుభదం ప్రోక్తమితిదైవవిదాంవరైః॥

**ఫలం: తా॥** వధూనక్షత్రము మొదలు వరనక్షత్రమువరకు లెక్కించగా ప్రథమ నవకములోచేరియున్న అశుభం, సదాకలహ ప్రదము అనియు, రెండవనవకములో చేరియున్న మధ్యమఫలము అనియు, మూడవ నవకములో చేరియున్న శుభదాయకము, సుఖదాయకము అనియు దైవజ్ఞులలో కొందరు చెప్పుచున్నారు. మరికొందరు అట్లు లెక్కించుటలో వరనక్షత్రము వధూనక్షత్రము నుండి 13 నక్షత్రములకు పైనయున్న అత్యంత శుభదాయకమని చెప్పుచున్నారు. మరికొందరు వర నక్షత్రము వధూనక్షత్రమునకు పై సంఖ్యలోనున్న శుభకరమేననియు చెప్పుచున్నారు.

**4. యోనివర్గః** అశ్విని-శతభిషం గుఱ్ఱములు, భరణి-రేవతి ఏనుగులు, కృత్తిక-పుష్యమి మేకలు, రోహిణి-మృగశిర సర్పములు, ఆర్ద్ర-మూల కుక్కలు, పున-ఆశ్రేష పిల్లులు, మఖ-పుబ్బ ఎలుకలు, హస్త- స్వాతి ఎనుములు, చిత్త-విశాఖ పులులు, అనూ-జ్యేష్ఠ జింకలు, ఉ.ఫ.-ఉ.భా. ఆవులు, అభి-ఉ.షా. ముంగిసలు, పూ.భా.-ధని సింహములు, పూ.షా.-శ్రవ కోతులు. ఈ నక్షత్రముల జంటలలో మొదటి నక్షత్రము పురుష నక్షత్రము గాను రెండవ నక్షత్రము స్త్రీ నక్షత్రముగాను తెలియదగియున్నది.

**ఫలం: తా॥** స్త్రీ పురుషులు ఏక యోనివర్గములో చేరియున్న సంపద కలుగును. వేరు వేరు యోనివర్గములలో నున్న మధ్యమ ఫలము. శత్రుత్వముగల యోనివర్గములలో చేరిన అశుభప్రదము మరియు స్త్రీ తారలకు స్త్రీ తారల తోటి సంబంధము కలుగకూడదు. అట్లు జరిగెనేని మధ్యమ ఫలము, పురుష తారలకు పురుష తారలతోటి సంబంధము కలిగిన దాంపత్యము, సర్వకాల సర్వావస్థల యందును కలహములు కలదై అశుభమును పొందుచున్నది.

## వైసర్గిక విరోధముకల జంటలు వివరము

1. గో-వ్యాఘ్రములు, 2. గజ-సింహములు, 3. అశ్వ-మహిషములు, 4. శునక-హరిణములు, 5. నకుల-సర్పములు, 6. వానర-మేషములు, 7. మార్జాల-మూషకములు.

ఇటుల యే నక్షత్రములకు పరస్పర విరోధము స్వతస్సిద్ధమో అట్టి విరుద్ధ నక్షత్రముల సంబంధము కలిగిన వధూవరులు సదా వైరములు కలవారై యుందురు అని తెలియదగియున్నది.

**5. నాడీవర్గః** (18) చతుష్పాన్నక్షత్రములు - ఈ నక్షత్రముల యందు బుట్టిన స్త్రీకి అశ్విన్యాదిగా మూడు వ్రేళ్ళయందును,
**ఫలం :** (6) త్రిపాన్నక్షత్రములు - ఈ నక్షత్రములయందు బుట్టిన స్త్రీకి కృత్తిక మొదలుగా నాలుగు వ్రేళ్ళయందును,
(3) ద్విపాన్నక్షత్రములు - ఈ నక్షత్రములయందు బుట్టిన స్త్రీకి మృగశిర మొదలుగా ఐదు వ్రేళ్ళయందును లెక్కించగా కన్యాజన్మ నక్షత్రము వరుని జన్మనక్షత్రమున్న వ్రేలియందు కాక మరియొక వ్రేలియందున్న శుభకరమున్నూ సౌభాగ్య ప్రదాయకమున్నూ అగుచున్నది. అని తెలియవలెను.

N. Anantha Padmanabhan



6. రాశివర్గః స్త్రీ రాశికి - పురుష రాశి 12 అయిన } దీర్ఘాయుష్యం

ఫలం : పురుషరాశికి - స్త్రీ రాశి 2 అయిన

వ్యుత్క్రమముగా

స్త్రీరాశికి - పురుషరాశి 2 అయిన } మృత్యువు

పురుషరాశికి - స్త్రీ రాశి 12 అయిన

ఇటులనే పై భాగములను తెలియదగియున్నది.

అనగా స్త్రీ రాశికి పురుషరాశి 12-11-10-9-8 అయిన క్రమముగా దీర్ఘాయుష్యం, సౌఖ్యం ధనసమృద్ధి, శుభము, పుత్రసంపదలు గలుగును. శుభకరములు, అని తెలియవలయును.

స్త్రీ రాశికి పురుషరాశి 2-3-4-5-6 అయిన క్రమముగా మరణము, దుఃఖము, దారిద్ర్యము, అశుభము, పుత్రనాశనము కలుగును గాన అశుభకరమని తెలియదగియున్నది.

స్త్రీ రాశి పురుషరాశి ఒక్కటియైనను సమ సప్తక రాశులైనను అత్యుత్తమము. అనగా పుత్రలాభము, అన్యోన్యానురాగము, మాంగల్యము, సర్వసంపదలు లభించును. శుభదాయకము అని తెలియదగియున్నది.

7. మహేంద్రవర్గః ఫలం : వధూనక్షత్రం మొ॥ వరనక్షత్రం వరకు గణనముచేయగా 4-7-10-13-16-19-22-25 ఈ యెనిమిది వర్గములు మాహేంద్రవర్గములు. ఈ సంఖ్యలు వచ్చేనేని దంపతులకు సుపుత్ర ప్రదములు. ఇతర వర్గములు (అనగా 1-2-3-5-6-8-9-11-12-14-15-17-18-20-21-23-24-26-27) ఈ సంఖ్యలు వచ్చేనేని దంపతులకు కలహ ప్రదములు అని తెలియవలెను.

8. గణితగతాయుష్య వర్గః వధూవరుల జన్మనక్షత్రములలో వధూనక్షత్రము మొదలు వరనక్షత్రము వరకు (అభిజిత్తుతో లెక్కించవలెను) లెక్కించి ఆ సంఖ్యను 7చే గుణించి 28చే భాగించగా మిగిలిన శేషము వధూశేషము. తిరిగి ఇటులనే వరనక్షత్రము మొదలు వధూనక్షత్రము వరకు (అభిజిత్తుతో లెక్కించవలెను) లెక్కించి ఆ సంఖ్యను 7చే పెంచి 28 చే భాగించగా మిగిలిన శేషము వరశేషము.

ఫలం : ఈ వరశేషము వధూశేషము కంటే తక్కువ అగునెడల దంపతులలో ముందు పురుషునకు మరణంకలుగును. వరశేషమధికమాయెనేని ముందుస్త్రీకి మరణం కలుగును అని తెలియవలెను.

9. ఆయువర్గః

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| తూర్పు | - | ధ్వజ | అశ్విని | ఆశ్లేష | అనూరాధ | పూర్వాభాద్ర |
| ఆగ్నేయం | - | ధూమ | భరణి | మఖ | జ్యేష్ఠ | ఉత్తరాభాద్ర |
| దక్షిణం | - | సింహ | కృత్తిక | పుబ్బ | మూల | రేవతి |
| నైఋతి | - | శునక | రోహిణి | ఉత్తర | పూర్వాషాఢ | |
| పడమర | - | వృషభ | మృగశిర | హస్త | ఉత్తరాషాఢ | |
| వాయువ్యం | - | ఖర | ఆర్ద్ర | చిత్త | శ్రవణం | |
| ఉత్తరం | - | గజ | పునర్వసు | స్వాతి | ధనిష్ఠ | |
| ఈశాన్యం | - | కాక | పుష్యమి | విశాఖ | శతభిషం | |

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములలో పురుష జన్మనక్షత్రము యే ఆయముగల నక్షత్రములలో నున్నదో తెలుసుకొని ఆ ఆయమునకు అయిదవ ఆయమునగల నక్షత్రములయందు స్త్రీ జన్మనక్షత్రముండెనేని నిత్యము వధూవరులు కలహములు కలిగియుందురు.

10. వశ్యవర్గః॥

| | | | |
|---|---|---|---|
| మేషరాశికి సింహవృశ్చికరాశులు | వశ్యములు | తులారాశికి మకర కన్యారాశులు | వశ్యములు |
| వృషభరాశికి కటక తులా రాశులు | " | వృశ్చికరాశికి కటకరాశి | " |
| మిథునరాశికి కన్యారాశి | " | ధనూరాశికి మీనరాశి | " |
| కటకరాశికి వృశ్చిక ధనూ రాశులు | " | మకరరాశికి మేష కుంభ రాశులు | " |
| సింహరాశికి తులారాశి | " | కుంభరాశికి మేషరాశి | " |
| కన్యారాశికి మీన మిథున రాశులు | " | మీనరాశికి మకరరాశి | " |

ఫలం: శ్లో॥ "వశ్యయోగాత్పృథం ప్రోక్తం స్త్రీరాశేః పురుషస్య చ"

తా॥ స్త్రీ రాశికి పురుషరాశికి వశ్యయోగము కలుగుట వలన శుభమని తెలియదగినది.

11.దినవర్గః॥శ్లో॥ కన్యాదివరబుక్షాన్తం గణయేన్నవభాజితమ్। శిష్టం సమంయది శుభం విషమంచేదరిష్టదమ్॥

ఫలం: తా॥ వధూనక్షత్రం మొదలుకొని వరనక్షత్రం వరకు లెక్కించి 9చే భాగించగా శేషం 1. మృత్యువు, 2. ప్రేమ, 3. ఆపద, 4. సుఖం, 5. పీడ, 6. పశులాభం, 7. రోగప్రాప్తి, 8. ప్రజావృద్ధి, 9. శత్రువృద్ధిగాన సరిసంఖ్య శుభదాయకమనియు విషమసంఖ్య అశుభదాయకము అనియు తెలియవలెను.

12. జాతివర్గః॥

| | | | |
|---|---|---|---|
| కటకరాశి | మీనరాశి | వృశ్చికరాశి | బ్రాహ్మణజాతి |
| సింహరాశి | ధనూరాశి | మేషరాశి | క్షత్రియజాతి |
| తులారాశి | మిథునరాశి | కుంభరాశి | వైశ్యజాతి |
| వృషభరాశి | కన్యారాశి | మకరరాశి | శూద్రజాతి |

ఫలం : శ్లో॥ న దద్యాద్వర్ణహీనస్య వర్ణశ్రేష్ఠాం తు కన్యకామ్ ॥

తా ॥ వధూవరుల రాశులొకవర్గము కలవైయున్న శుభకరం, వరరాశికంటె వధూరాశి అధికవర్గము కలదైయున్న అశుభకరం, హీనరాశియైయున్న మధ్యమ ఫలము అని తెలియదగియున్నది.

3.వేధావర్గః॥ అశ్విని-జ్యేష్ఠ, భరణి-అనూరాధ, కృత్తిక-విశాఖ, రోహిణి-స్వాతి, ఆర్ద్రా-శ్రవణం, పునర్వసు-ఉత్తరాషాఢ, పుష్య-పూర్వాషాఢ, ఆశ్రేష-మూల, మఖ-రేవతి, పుబ్బ-ఉత్తరాభాద్ర, ఉత్తర-పూర్వాభాద్రా, హస్త-శతభిషం.

ఫలం : ఈ జంట నక్షత్రములు పరస్పర విరోధములు కలవి. చిత్త, మృగశిర, ధనిష్ఠ ఈ ద్విపాన్నక్షత్రములు మూడు అన్యోన్య విరోధములు కలవి గాన ఈ నక్షత్రముల జంటలలో నొకజంట దంపతుల జన్మనక్షత్రద్వయమై యుండెనేని దంపతులకు సదా విరోధము సిద్ధమైయుండును.

14. పక్షివర్గః॥ 1. గరుడ పక్షి, 2. పింగళపక్షి, 3. కాకి, 4. కోడి, 5. నెమలి. ఇవి అయిదు పక్షులు.

| | | | |
|---|---|---|---|
| 5 అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర కు | -- | గరుడపక్షి | అధిపతి |
| 5 ఆర్ద్రా, పునర్వసు పుష్యమి, ఆశ్రేష, మఖ, పుబ్బ కు | -- | పింగళపక్షి | " |
| 6 ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ కు | -- | కాకి | " |
| 5 జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణం | -- | కోడి | " |
| 6 ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి | -- | నెమలి | " |

ఫలం ॥ వధూవరులజన్మనక్షత్రములు, ఒక పక్షి ఆధిపత్యములోయున్న అన్యోన్యము ప్రీతికలవారై యుందురు. ఆ నక్షత్రములు వేరువేరు పక్షుల ఆధిపత్యములలోయున్న నిత్యము కలహముకలవారై యుందురు.

15. రజ్జువర్గః ॥ అశ్విని, ఆశ్రేష, మఖ, జ్యేష్ఠ, మూల, రేవతి - ఈ ఆరు పాదరజ్జు నక్షత్రములు.
భరణి, పుష్యమి, పుబ్బ, అనూరాధ, పూ.షా., ఉ.భా. - ఈ ఆరు కటిరజ్జు నక్షత్రములు.

కృత్తిక, పునర్వసు, ఉత్తర, విశాఖ, ఉ.షా. పూ.భా. - ఈ ఆరు ఉదరరజ్జు నక్షత్రములు.
రోహిణి, ఆర్ద్ర, హస్త, స్వాతి, శ్రవణం, శతభిషం - ఈ ఆరు కంఠరజ్జు నక్షత్రములు.
మృగశిర, చిత్త, ధనిష్ఠ - ఈ మూడు శిరోరజ్జు నక్షత్రములు.

ఫలం: శ్లో॥ ఏకరజ్జుర్మృత్యుకరీ భిన్నరజ్జుశ్శుభావహా ॥

తా॥ స్త్రీ పురుష నక్షత్రములు, శిరోరజ్జువుయందున్న భర్తను, కంఠరజ్జువుయందున్న భార్యను, ఉదర రజ్జువుయందున్న కుమారులను నశింపచేయును. కటిరజ్జువుయందున్న దారిద్ర్యమును పాదరజ్జువుయందున్న వ్యభిచారమును కలుగచేయును అని తాత్పర్యము.

16.యోగినీవర్గః॥ 1. బ్రాహ్మణీ, 2. కౌమారీ, 3. వారాహీ, 4. సిద్ధా, 5. వైష్ణవీ, 6. మాహేంద్రీ, 7. చాముండీ, 8. మాహేశ్వరీ అను యెనిమిది దిక్పక్తులు కలవు.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| బ్రాహ్మణీ | : | తూర్పు | - | అశ్విని | ఆశ్రేష | అనూరాధ | పూర్వాభాద్ర |
| కౌమారీ | : | ఆగ్నేయం | - | భరణి | మఖ | జ్యేష్ఠ | ఉత్తరాభాద్ర |
| వారాహీ | : | దక్షిణం | - | కృత్తిక | పుబ్బ | మూల | రేవతి |
| సిద్ధా | : | నైఋతి | - | రోహిణి | ఉత్తర | పూర్వాషాఢ | |
| వైష్ణవీ | : | పడమర | - | మృగశిర | హస్త | ఉత్తరాషాఢ | |
| మాహేంద్రీ | : | వాయవ్యం | - | ఆర్ద్ర | చిత్త | శ్రవణం | |
| చాముండీ | : | ఉత్తరం | - | పునర్వసు | స్వాతి | ధనిష్ఠ | |
| మాహేశ్వరీ | : | ఈశాన్యం | - | పుష్యమి | విశాఖ | శతభిషం | |

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములు ఒక శక్తి నక్షత్రములలో యున్న యెడల అన్యోన్య ప్రేమ కలవారై యుండుట. భిన్న శక్తుల నక్షత్రములలో యున్న యెడల పరస్పరము కలహము కలవారై యుందురు.

17.లింగవర్గః॥ భరణి, ఆర్ద్ర, ఆశ్రేష, మఖ, పుబ్బ, ఉత్తర, చిత్త, స్వాతి, విశాఖ, జ్యేష్ఠ, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, ధనిష్ఠ, రేవతి - ఈ 14 నక్షత్రములు స్త్రీ లింగములు.
మృగశిర, మూల, శతభిషం - ఈ 3 నక్షత్రములు నపుంసకలింగములు.
అశ్విని, కృత్తిక, రోహిణి, పునర్వసు, పుష్యమి, హస్త, అనూరాధ, శ్రవణం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర - ఈ పది నక్షత్రములు పుంలింగములు.

ఫలం: వధూవరుల జన్మనక్షత్రములు ఏకలింగము కలవైయున్న పరస్పరము ప్రేమకలవారై యుందురు. భిన్నలింగము కలవైయున్న పరస్పరము కలహము కలవారై యుందురు.

18.భూతవర్గః॥

| | | |
|---|---|---|
| 5 పృథివీ | - | అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర |
| 6 జలం | - | ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్రేష, మఖ, పుబ్బ |
| 6 అగ్ని | - | ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ |
| 5 వాయువు | - | జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణం |
| 5 ఆకాశం | - | ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి |

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములలో నొకటి జలవర్గములోను మరియొకటి అగ్నివర్గములోను చేరిన వధూవరులకు మరణము సంభవించును. మిగిలిన నక్షత్రములు శుభకరంబులగును.

19.చంద్రయోగవర్గః

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| తూర్పు-ఇంద్రుడు | పాడ్యమి-నవమి | అశ్విని | ఆశ్లేష | అనూరాధ | పూర్వాభాద్ర | సూర్యః |
| ఆగ్నేయం-అగ్ని | విదియ-దశమి | భరణి | మఘ | జ్యేష్ఠ | ఉత్తరాభాద్ర | చంద్రః |
| దక్షిణము-యముడు | తదియ-ఏకాదశి | కృత్తిక | పుబ్బ | మూలం | రేవతి | కుజః |
| నైఋతి-నిర్ఋతి | చవితి-ద్వాదశి | రోహిణి | ఉత్తర | పూర్వాషాఢ | | బుధః |
| పశ్చిమం-వరుణుడు | పంచమి-త్రయోదశి | మృగశిర | హస్త | ఉత్తరాషాఢ | | గురుః |
| వాయవ్యం-వాయువు | షష్ఠి-చతుర్దశి | ఆర్ద్ర | చిత్త | శ్రవణం | | శుక్రః |
| ఉత్తరం-కుబేరుడు | సప్తమి-పూర్ణిమ | పునర్వసు | స్వాతి | ధనిష్ఠ | | శనిః |
| ఈశాన్యం-ఈశానుడు | అష్టమి-అమావాస్య | పుష్యమి | విశాఖ | శతభిషం | | రాహుః |

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములలో పురుషుని జన్మనక్షత్రము ఏ దిక్కున యున్నదో ఆ దిక్కునగల దినాధిపతిని, నక్షత్రాధిపతిని, గ్రహాధిపతిని, దిక్పతిని తెలుసుకొని వారికిని, స్త్రీ జన్మనక్షత్రమే దిక్కున యున్నదో, ఆదిక్కునగల దినాధిపతిని, నక్షత్రాధిపతిని, గ్రహాధిపతిని, దిక్పతిని తెలుసుకొని వీరికిని, మిత్రత్వమున్న దంపతులకు మిత్రత్వమును, శత్రుత్వమున్న దంపతులకు శత్రుత్వమును, సమత్వమున్న దంపతులకు సమత్వమును ఉండునని తెలియవలెను.

20.గోత్రవర్గః

| | | | | |
|---|---|---|---|---|
| మరీచిః | అశ్విని | భరణి | కృత్తిక | రోహిణి |
| అత్రిః | మృగశిర | ఆర్ద్ర | పునర్వసు | పుష్యమి |
| వసిష్ఠః | ఆశ్లేష | మఖ | పుబ్బ | ఉత్తర |
| అంగిరాః | హస్త | చిత్త | స్వాతి | విశాఖ |
| పౌలస్త్యః | అనూరాధ | జ్యేష్ఠ | మూల | పూర్వాషాఢ |
| పులహః | ఉత్తరాషాఢ | అభిజిత్ | శ్రవణం | ధనిష్ఠ |
| క్రతుః | శతభిషం | పూర్వాభాద్ర | ఉత్తరాభాద్ర | రేవతి |

అశ్విన్యాది నాలుగు నక్షత్రములు మరీచి గోత్రమునకు చెందియున్నవి. మృగశీర్షాది నాలుగు నక్షత్రములు అత్రిగోత్రమునకు చెందియున్నవి. ఇటులనే పై నక్షత్రముల గోత్రములను కూడా తెలియవలెను.

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములు ఒక గోత్రమునకు చెందియున్న యెడల వధూవరులు నిత్యము కలహము కలవారై యుందురు. భిన్నగోత్రములకు చెందియున్న యెడల శుభప్రదము.

ఈ పైన వివరింపబడిన వింశతివర్గములు వధూవరుల పొంతనములను గూర్చి ముఖ్యములైనవి. ఈ ఇరువది వర్గముల యందు అనుకూల్యమును చూచి స్త్రీ పురుషులకు దాంపత్యమును సమకూర్చుట ఉత్తమోత్తమము అయియున్నది. ఇది దుర్లభము. అదృష్టాయత్తము కూడ అయియున్నది. మొదటి ఆరువర్గములు వివాహ సమయమున ముఖ్యతరములనియు, మిగిలిన 14 వర్గములు అముఖ్యలైనను అభ్యుదయములుగా కాలజ్ఞులు చెప్పుచున్నారు. గాన ఆ ఆరు వర్గములయందు అనుకూల్యమును చూచి దాంపత్యమును నిర్ణయించుట ఉత్తమము.

శ్లో॥ గ్రహమైత్రం ద్విజాతీనాం క్షత్రియాణాం గణస్తథా ।

కన్యాదూరం తు వైశ్యానాం శూద్రాణాం యోనిరేవ చ ॥ ఇత్యాది.

తా॥ ప్రమాణముచే బ్రాహ్మణులు గ్రహమైత్రవర్గమును, క్షత్రియులు గణవర్గమును, వైశ్యులు స్త్రీ దీర్ఘ వర్గమును, శూద్రులు యోనివర్గమును నియతముగా విచారించి స్త్రీ పురుషులకు దాంపత్యమును నిర్ణయించవలెను. ఇతర వర్గములు అప్రధానములు అభ్యుదయ సాధనములుగా భావించవలెను. ఇతర వర్గములు దేశభేదముచే ప్రత్యేకముగా ప్రాధాన్యము నొందుచూ సాఫల్యమును గడించుచునే యున్నవి. వైఫల్యమేమాత్రమును లేదు. అని సమయశాస్త్రపారదృశ్వులు చెప్పుచున్నారు.

## పంచక రహితమును చేయుట

పంచకము॥ ప్రతిపదాది తిథులు, భానువారాది వారములు, అశ్విన్యాది నక్షత్రములు, మేషాది లగ్నములను జేర్చి ఆ సంఖ్యను తొమ్మిదితో భాగించగా మిగిలిన సంఖ్య ౧ మృత్యు, ౨ అగ్ని, ౪ రాజ, ౬ చోర, ౮ రోగ పంచకములు అనబడును. ఇవి అశుభములు. చోర రోగములు రాత్రియందును, రోగాగ్నులు పగటియందును, మృత్యువు దివారాత్రములయందును పనికిరావేరలు. అవసరమై ఆచరించ వలసి వచ్చినప్పుడు 1-2-4-6-8 పంచకములకు క్రమముగా రత్నములు, చందనము, నిమ్మపండ్లు, దీపము, ధాన్యము దానముచేసిన రోగపరిహారమగును అని కొందరిమతము. శాక, గుడ, లవణ, సతిలబంగారము, బంగారము వీట్లను దానము చేయవలెనని కొందరిమతము.

## పంచకరహితములో విశేషములు

సుముహూర్త నిర్ణయమునందు తిథి, వార, నక్షత్రలగ్నములుకాక ధ్రువకమును కూడా చేర్చిన పంచకమగును. అప్పుడు పంచకరాహితమును చేయవలెను అని కొందరిమతము.

ధ్రువకమనగా-- శ్రుతిః బాణః ఋతుః పంచ వేద త్రీణి ద్వి చంద్రమాః ।
గగవేందు ద్వయం త్రీణి ధ్రువకంచే త్యనుక్రమాత్ ॥ ఇతి.

తా॥ ధ్రువకసంఖ్య మేషమునకు 4 వృషభమునకు 5 మిధునమునకు 6 కటకమునకు 5 సింహమునకు 4 కన్యకు 3 తులకు 2 వృశ్చికమునకు 1 ధనస్సుకు 0 మకరమునకు 1 కుంభమునకు 2 మీనం 3గా తెలియవలెను. పై నాలుగు సంఖ్యలతో ధ్రువకసంఖ్యను కూడా చేర్చి పంచకరాహిత్యము చేయవలెను.

## తారాబలమును చూచుట

శ్లో॥ జన్మనక్షత్రమారభ్య నిత్యభాంతం చ గణ్యతే । నవసంఖ్యాహృతంభాగం నవతారాః ప్రకీర్తితాః ॥
జన్మభం దేహనాశాయ సంపత్సంపద ఏవ చ । విపచ్చ కార్యనాశాయ క్షేమం క్షేమకృతేభవేత్ ।
ప్రత్యక్చ కార్యనాశాయ సాధనం కార్యసాధనే । నై ధనం విధనేఽపిస్యాన్మిత్రం చ సుఖసంపది ।
పరమమైత్రం సుఖే వింద్యాత్తారాబలమితి క్రమాత్ ॥

తారాబలము॥ జన్మనక్షత్రము, (లేక నామనక్షత్రము) మొదలు దినక్షత్రమువరకు ఎంచి ఆ సంఖ్యను తొమ్మిదిచే భాగించగా మిగిలినసంఖ్య ౧ జన్మతార, ౨ సంపత్తార, ౩ విపత్తార, ౪ క్షేమతార, ౫ ప్రత్యక్తార, ౬ సాధనతార, ౭ నై ధనతార, ౮ మిత్రతార, ౯ పరమ మైత్రతార.

పై చెప్పబడిన తొమ్మది తారలలో జన్మతారవలన దేహనాశమును, సంపత్తారవలన సంపదయును విపత్తారవలన కార్యనాశమును, క్షేమతారవలన క్షేమమును, ప్రత్యక్తార వలన కార్యహానియు, సాధనతార వలన కార్యసాధనమును, నై ధనతార వలన మరణమును, మిత్రతారవలన సుఖసంపద్వృద్ధియు, పరమ మైత్రతారవలన దేహసౌఖ్యమును కలుగును.

శుభతారలు: సంపత్ - క్షేమ - సాధన - మిత్ర - పరమమైత్రములు ॥

అశుభతారలకు దానములు: జన్మతారకు శాకము - విపత్తారకు గుడము - ప్రత్యక్తారకు లవణము, నై ధనతారకు తిలసహిత కాంచనము, అశుభతారలయందు మిక్కిలి క్రూరకాలము - జన్మతారయందు 3 పాదము, విపత్తారయందు ౧ పాదము, ప్రత్యక్తారయందు ౪ పాదము, నై ధనతారయందు ౨ పాదము.

శ్లో॥ ప్రథమే ప్రథమం త్యాజ్యం ద్వితీయేతు తృతీయకం ।
తృతీయే పంచమంత్యాజ్యం నైధనం త్రిషువర్జయేత్ ॥

తా॥ పరిగణనమున 1-వ పర్యాయము జన్మతారయు, 2-వ పర్యాయము విపత్తారము, 3-వ పర్యాయము ప్రత్యక్తారయు, మూడు పర్యాయములయందు నై ధనతారయు పనికిరానేరవు.

## చంద్రబలమును చూచుట

చంద్రబలము । జన్మరాశి (లేక నామరాశి) మొదలు ౧-౩-౬-౭-౧౦-౧౧ రాశులయందు చంద్రుడు శుభుడు. ౨-౪-౫-౮-౯-౧౨ రాశులయందు అశుభుడు. శుక్లపక్షమున ౨-౫-౯ రాశులయందును, కృష్ణ పక్షమున ౪-౮- ౧౨ రాశులయందును శుభుడు.

## కుజదోషము

వధూవరుల జాతకములలో కుజుడు ౨-౪-౭-౮-౧౨. ఈ స్థానములలో నుండినయెడల కుజదోషము. ఆ దోషము పురుషునకు భార్యావియోగము, స్త్రీకి భర్తృ వియోగమును చేయును.

## కుజదోష పరిహారము

కటక సింహ రాశులలోను, మకరరాశియందును, కుజునికి మిత్రక్షేత్రములందును జన్మించిన వారలకు ఈ కుజదోషము లేదు.

ద్వితీయే భౌమదోషస్తు యుగ్మకన్యకయోర్వినా । ద్వాదశే భౌమదోషస్తు వృషతౌళికయోర్వినా । చతుర్థే భౌమదోషస్తు మేషవృశ్చికయోర్వినా । సప్తమే భౌమదోషస్తు నక్రకర్కటయోర్వినా । అష్టమేభౌమ దోషస్తు ధనుర్మీనద్వయం వినా । కుంభే సింహే న దోషస్స్యాత్సర్వత్ర్యక్తం దేవకేరళే ।

తా । కుజుడు రెండవస్థానమునందుండెడి కుజదోషము మిథున కన్యలలో నుండునప్పుడు లేదు. అటులనే పంన్రెండ వస్థానము వృషభతులలైనను, నాల్గవస్థానము మేషవృశ్చికములైనను, ఏడవ స్థానము మకర కర్కాటకములైనను, అష్టమస్థానము ధనుర్మీనములైనను కుజదోషములేదు.

కుజుడు బృహస్పతితో చేరినప్పుడును, చంద్రునితో చేరినప్పుడును కుజదోషములేదు.

వధూవరులకు పైనచెప్పినట్లు ౨-౪-౭-౮-౧౨. ఈ స్థానములలో ఉభయులకు కుజుడుండిన యెడల దోషములేదు. దీర్ఘకాలము దాంపత్య సుఖమనుభవించి పుత్రారామ ధన క్షేత్రాదులతో సుఖింతురు. ఒకరిజాతకమందే యుండిన యెడల కష్టనష్టములు కల్గును. ఇట్లని దేవ కేరళమందు చెప్పబడినది.

పురుషులకు ౨, ౧౨ యందును స్త్రీలకు ౪, ౭ యందును ఉభయులకు అష్టమమందును కుజుడుండెనేని కుజదోషము తప్పదని పెద్దల అభిప్రాయము.

1. వివాహమునకు తగిన వయస్సు : పురుషునకు 21వ సం॥మండి తదుపరి బేసి సంవత్సరములు, కన్యకు 18వ సం॥మండి సరిసంవత్సరములందునా వివాహమునకు యుక్తవయస్సుగా చెప్పబడినది.

2. వధూవరులకు చూడవలసిన నాడీకూటమి : అశ్విని మొదలు మూడు వ్రేళ్ళయందు మూడేసిచొప్పున లెక్కించగా వధూవరుల నక్షత్రములు ఒకే వ్రేలిపైకి రారాదు. వచ్చినచో అశుభమందురు.

3. రాశికూటము : వధువు జన్మరాశి మొదలు - వరుని జన్మరాశి వరకు గణించగా - వరుని రాశి 7 వ దైన శుభము. వధూవరుల రాశులు రెండూ ఒకటే అయిన శుభము. వధువురాశికి వరుని రాశి 3,4,5,10,11 యగుట-వరుని రాశికి వధువురాశి 3,4,9,10,11 యగుట శుభము.

4. గ్రహమైత్రి : వధూవరుల జన్మనాశాధిపతులు ఒకరే అయినను, మిత్ర అధిమిత్రసములైనను శుభము. శత్రువులైన అశుభము.

5. స్త్రీ దీర్ఘకూటము : వధువు నక్షత్రము నుండి 27 నక్షత్రములను 3 నవకములక్రింద తొమ్మిదేసి చొప్పున వేసుకొనవలెను. అందు వరుని నక్షత్రము మొదటి నవకములో పడినచో కలహము. రెండవ నవకమందైన సామాన్యము. 3వ నవకమైన శుభము. వధువు నక్షత్రమునకు వరుని నక్షత్రము 13 నక్షత్రములపైన ఉన్నచో శుభమేనని కొందరు చెప్పియున్నారు.

6. గణకూటము : అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, రేవతి, ఇవి దేవ గణములు. భరణి, రోహిణి, ఆరుద్ర, పుబ్బ, ఉత్తర, పూర్వాషాఢ,. ఉత్తరాషాఢ, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర- ఇవి మనుష్య గణములు. కృత్తిక, ఆశ్రేష, మఖ, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, ధనిష్ఠ, శతభిషం- ఇవి రాక్షసగణములు. వధూవరుల నక్షత్రములు ఒకే గణమందుండినచో మంచిది. వరుని నక్షత్రము దేవగణము, వధువుతార మానవ గణమైనను మంచిదే. వధువుతార రాక్షసగణమై వరుని తార ఇతర గణములందున్నచో ఆ సంసారము కష్టతరము.

ఈ పొంతనములు మేనరికము విషయములో చూడనక్కరలేదు.

7. త్రిజ్యేష్ఠ : వివాహమున వధూ వరులకు త్రిజ్యేష్ఠ శబ్దము రాకూడదు. అనగా - వధూ వరులిరువురకు జ్యేష్ఠ సంతానములై జ్యేష్ఠ మాసముగాని, జ్యేష్ఠా నక్షత్రముగాని కారాదు. అట్లే ఇరువురకు జ్యేష్ఠ జన్మనక్షత్రమై-ఒకరు జ్యేష్ఠులైనచో త్రిజ్యేష్ఠ యగును. ఒకరి జన్మతార జ్యేష్ఠయై, ఇరువురును జ్యేష్ఠ జన్ములైన అదియు త్రిజ్యేష్ఠయే. అట్లే ఒక జన్మతార జ్యేష్ఠయై, మరొకరు జ్యేష్ఠులై, జ్యేష్ఠ మాసమైననూ త్రిజ్యేష్ఠయే. ఈ విధముగా చూచుకొని-త్రిజ్యేష్ఠను తప్పనిసరిగా వదలివేయవలెను. జ్యేష్ఠులనగా స్త్రీపురుష సంతానములలో తొలివారిగా లెక్కించవలెను. వీరికన్న ముందరి వారు ఎవరైనను మృతులైనచో-బ్రతికినవారిలో జ్యేష్ఠులుగా లెక్కించరాదు.

8. వధూవరులకు కుజదోషము : వధూవరులు ఇద్దరి జాతకమందును లగ్నమునుండియు, చంద్రుని నుండియు, శుక్రుని నుండియు 1-2-4-7-8-12-స్థానములలో అంగారకుడు వున్నచో-ఆ దంపతులు దీర్ఘకాలము సుఖించెదరు. సంతాన సంపత్తి కల్గి యుందురు. కావున-కుజ దోషముగల వరునకు కుజదోషముగల కన్యనిచ్చి పెండ్లి చేసినచో శుభమగును. అట్లుగాక, ఒక జాతకమున కుజదోషముండి మరియొకరి జాతకము కుజదోషములేనిదైనచో ఆ దాంపత్యము వర్ధిల్లదు. పుత్రనాశనము, మరణభయము కల్గును.

9. పెండ్లి ముహూర్తమునకు కుజాష్టమ దోషం : వధూవరు లిరువురకు కుజదోషమున్న శుభమే గాని - వివాహ ముహూర్తమునకు మాత్రము కుజుడు అష్టమమందుండరాదు. ఆ ముహూర్తం నిషిద్ధం.

10. సగ్రహ చంద్ర దోషము : చంద్రుడితర గ్రహములు వేనితోనూ కల్సియుండరాదు. ఏలననగా - ముహూర్త సమయమునకు చంద్రుడు రవితో కలిసినచో దరిద్రము, కుజుని కూడిన మృత్యుభీతి, బుధ సంబంధీకుడైన సంతానహీన కష్టములు, గురుసంయోగమున ధననష్టాదులు, శుక్రసంపర్కంవల్ల భార్యా విరోధము - ఎడబాటు, శనితో కలయికవలన దరిద్రము కలుగును. అందుచే చంద్రుడు ఏ గ్రహముతోటి కలవకుండునట్లు చూడవలెను.

11. జామిత్రస్థానం : ముహూర్త లగ్నమునకు సప్తమస్థానము శుద్ధిగా ఉండవలెను. వివాహముహూర్తమునకిది అత్యంత ప్రధానం.

12. పాప షడ్వర్గు : లగ్న, హూర, ద్రేక్కాణ, నవాంశ, ద్వాదశాంశ, త్రింశాంశాధిపతులు - శుభగ్రహయుతులైగాని-శుభ స్థానములందుగాని యుండవలెను. పాపస్పర్శ మహాదోషము.

13. రిఃఫచంద్ర దోషం : వివాహ ముహూర్త లగ్నమునకు 1-6-8-12 స్థానములలో చంద్రుడున్నచో అది చెరుపు చేయును.

14. శుభతిథులు : ఉభయపక్షములందలి 2,3,7,10 తిథులును, శుక్ల 11,12,13,15 బహుళ పాడ్యమి తిథులును శ్రేష్ఠములు-ఉభయపక్షములలోని 4,6 తిథులు-శుక్ల 8,9 తిథులు రెండవ మతము.

15. శుభవారములు : బుధ గురు శుక్రవారములు శ్రేష్ఠము. తప్పని పరిస్థితైనప్పుడు శని, ఆదివారములు కూడా అంగీకరింపబడుచున్నవి. మంగళవారము నిషిద్ధము. దూష్యము. సోమవారము పునర్వివాహప్రదము. కావున సోమ, మంగళ వారములలో పెండ్లి తలపెట్టరాదు.

16. శుభతారలు : రోహిణి, మృగ, మఖ, ఉత్తర, హస్త, స్వాతి, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి--ఈ పదకొండు తారలూ శ్రేష్ఠమైనవి. వీటికి పాపగ్రహసంబంధము లేకుండ చూసుకొని ముహూర్తము నిర్ణయించుకొనవలెను. జన్మతారకు పదియవతార కర్మతార అనబడును. ఆ తారలో పెండ్లి జరుపరాదు. పై నక్షత్రములలో -ఏవైనా వధూవరులకు కర్మతారలైనచో ఆ నక్షత్రములు ఎంత గొప్పవైనను పనికిరానివని తెలియవలెను.

17. నిషిద్ధములు : పుట్టినతిధికి 30వ తిధినాడును, జన్మమాసమునకు ఎనిమిదవ మాసమందును, జన్మరాశికి 8వ రాశి యందును, జనన లగ్న రాశికి 8వ రాశి యందును వివాహము చేయరాదు. సూర్యుడు మీన మందున్న చైత్ర మాసములోను, మిధున మందున్న ఆషాఢములోను, కన్య యందున్న భాద్రపదములోను, ధనుస్సు నందున్న పుష్యమాసమందును పెండ్లి చేయరాదు.

18. వివాహ విషయములు : ఒక వరునకు లేక యిరువురు అన్నదమ్ములకు అక్క చెల్లెండ్ర నీయకూడదని, ఒకే లగ్నమందు భిన్నోదరవరులకైనను కన్యాకార్యయము నియ్యకూడదనియు, పుత్రికా పుత్రులకు వివాహము చేయకూడదనియు, ఒకనికి ఉపనయనము ఒకనికి వివాహము ఒకే గృహములో ఒకే లగ్నమందు చేయరాదనియు, భిన్నోదరులకైనను ఒక లగ్నవేదికయందు చేయకూడదని, శాస్త్రములో చెప్పిరి. అపత్యాలవిషయమై మనువు మొదలైన కొందరు మాసాంతరమందు చేయవచ్చునని, కొందరు పుత్రికా వివాహానంతరమున పుత్రవివాహము చేయవచ్చుననియు చెప్పిరి.

ఏకకాలములో పుత్ర పుత్రికా వివాహము చేయవలసివచ్చినచో, ముందు పుత్రికావివాహముచేసి, అనంతరము పుత్రవివాహము చేయవలెను. పుత్ర వివాహానంతరము, పుత్రికా వివాహమైనను పుత్రోపనయన మైనను చేయకూడదు. పుత్రునికి వివాహము చేసిన తరుపరి ఆరు నెలలు పర్యంతము ఏకోదరున కుపనయనాదులు శుభకరము. మరియు వివాహాది కార్యములలో ఆ సంవత్సరములో ఆరునెలలు చేయకూడదనియు చెప్పబడినను సంవత్సర భేదమైనచో చెప్పబడిన పరిమితి లేకయే వివాహాదులు చేయవచ్చును. అనగా ఫాల్గుణములో వివాహము చేసి చైత్రమాసమందు మరల వివాహ శుభకార్యములు చేయవచ్చును.

## బాలారిష్ట దోషములు

జననకాల లగ్నమునకు చంద్రుడు ౮ టను, కుజుడు ౭ టను, రాహువూ ౯ టను, శని ౧ టను, గురుడు 3టను, సూర్యుడు ౫టను, శుక్రుడు ౬టను, బుధుడు ౪టను ఉన్నపక్షమున బాలారిష్టదోషములు సంభవించును.

శిశువు జన్మించిన లగ్నమునకు ౧-౫-౬-౭-౮-౧౨ రాశులయందు పాపగ్రహము లుండినను లేక పాపగ్రహములచే జూడబడినను, మరియు క్షీణచంద్రుడు ౧౨వ రాశియందుండినను బాలారిష్టదోషములు సంభవించును.

జన్మకాలమున అష్టమాధిపతి దశవచ్చిన బాలారిష్టము. లగ్నమందు శనియు, సప్తమమందు రవియు, అష్టమమందు కుజుడును ఉండి చంద్రుడు పాపగ్రహములచే చూడబడిన బాలారిష్టము.

కుజుడు లగ్నమందును శని షష్టమమందుగాని అష్టమమందుగాని ఉన్నయెడల బాలారిష్టము.

చంద్రుడు శనిరాహువులతోకలసి లగ్నమందుండి అంగారకు దష్టమందున్న యెడల బాలారిష్టము.

## బాలారిష్ఠ దోషభంగములు

శిశు జన్మలగ్నమునకు పై రాశులందు ఆయా గ్రహములుండినను, ఆయా రాశులను బలమగు శుభగ్రహములు చూచినను, కేంద్రములందు ఒక శుభగ్రహముండినను దోషములేదు.

లగ్నాధిపతి బలవంతుడై శుభగ్రహ వీక్షణము కలిగియున్న బాలారిష్టము లేదు.

పూర్ణచంద్రుడు శుభాంశయందుండి శుక్రునిచే చూడబడిన బాలారిష్టము లేదు.

గురుశుక్రులు కేంద్రములయందున్న బాలారిష్టములేదు.

శుక్లపక్షమున రాత్రియందైనను, కృష్ణపక్షమున పగటియందైనను జన్మించిన బాలారిష్టములేదు.

## శిశుజననము - నక్షత్రపాద దోషములు

| నక్షత్రములు | 1వ పాదము | 2వ పాదము | 3వ పాదము | 4వ పాదము |
|---|---|---|---|---|
| అశ్విని | తండ్రికి | మంచిది | మంచిది | మంచిది |
| భరణి | మంచిది | మంచిది | మంచిది | శిశువుకు |
| కృత్తిక | మంచిది | మంచిది | మంచిది | తల్లికి |
| రోహిణి | పిత్రు, మేనమామ | పిత్రు, మేనమామ | పిత్రు, మేనమామ | పిత్రు, మేనమామ |
| మృగశిర | మంచిది | మంచిది | మంచిది | మంచిది |
| ఆర్ద్రి | మంచిది | మంచిది | మంచిది | తల్లికి |
| పునర్వసు | మంచిది | మంచిది | మంచిది | మంచిది |
| పుష్యమి | మంచిది | పిత్రు, మాత్రు | పిత్రు, మాత్రు | మంచిది |
| ఆశ్రేష | మంచిది | శిశువుకు | తల్లికి | తండ్రికి |
| మఘ | తండ్రికి | తండ్రికి | మంచిది | మంచిది |
| పుబ్బ | మంచిది | మంచిది | మంచిది | తల్లికి |
| ఉత్తర | పిత్రు, మాత్రు | మంచిది | మంచిది | మంచిది |
| హస్త | మంచిది | మంచిది | పిత్రు, మాత్రు | మంచిది |
| చిత్త | తల్లికి | తండ్రికి | మంచిది | మంచిది |
| స్వాతి | మంచిది | మంచిది | మంచిది | మంచిది |
| విశాఖ | మంచిది | మంచిది | మంచిది | తల్లికి |
| అనూరాధ | మంచిది | మంచిది | మంచిది | మంచిది |
| జ్యేష్ఠ | తల్లికి | సోదరులు,మేనమామ | శిశువుకు | తండ్రికి |
| మూల | తండ్రికి | తల్లికి | ధనముకు | మంచిది |
| పూ.షా. | మంచిది | మంచిది | తండ్రికి | మంచిది |
| ఉ.షా. | మంచిది | మంచిది | మంచిది | మంచిది |
| శ్రవణం | మంచిది | మంచిది | మంచిది | మంచిది |
| ధనిష్ఠ | మంచిది | మంచిది | మంచిది | మంచిది |
| శతభిషం | మంచిది | మంచిది | మంచిది | మంచిది |
| పూర్వాభాద్ర | మంచిది | మంచిది | మంచిది | శిశువుకు |
| ఉత్తరాభాద్ర | మంచిది | మంచిది | మంచిది | మంచిది |
| రేవతి | మంచిది | మంచిది | మంచిది | తండ్రికి |

సూచన : తల్లిదండ్రులు లేదా అన్నలు లేదా అక్కల జన్మ నక్షత్రమందు శిశు జననమయిననూ, వర్జ్యము, దుర్ముహూర్తము, రాహుకాలము, లేక గ్రహణములందు గాని, అమావాస్యనాడు గానీ జన్మించిననూ, ప్రేగులు మెడకు చుట్టుకుని పుట్టిననూ నక్షత్ర జపము, నవగ్రహశాంతి దానములు, హోమశాంతి, రుద్రాభిషేకము, అమ్మవార్కి కుంకుమార్చన, సువర్ణదానము జరిపించినచో దోషము తొలగి ఆయురారోగ్య సుఖశాంతులతో వర్ధిల్లెదరు. ఇంకనూ వివరములు ఇందు చూపబడినవి.

# నిత్యకృత్యములకు శుభాశుభములు

## జననమందు దుష్టకాల ఫల నిర్ణయము

**తిథులు :** కృష్ణచతుర్దశి, అమావాస్య, అశుభకరములు.

**వివరణము :** అమావాస్యా అనునది సినీవాలీ, కుహూ. దర్శ అని మూడు విధములుగా నున్నది. ఈ అమావాస్య యొక్క 8 ఝాముల కాలములో (1) మొదటి ఝాము సినీవాలీ, చివర 7-8 ఝాములు రెండు కుహూ, మధ్యగల 5 ఝాములు దర్శ అని కొందరు అభిప్రాయపడుచున్నారు.

అమావాస్య యొక్క వృద్ధి యందు మధ్య దినమందుగల 60 ఘడియల కాలము దర్శ-కృష్ణచతుర్దశీతో కూడిన అమావాస్య పూర్వకాలము సినీవాలీ - ప్రతిపత్తుతో కూడిన అమావాస్యా ఉత్తర కాలము కుహూ అనియు అమావాస్యా క్షయ సమయమున అంతయు దర్శ అనియు మయూఖమునందు తెలియవచ్చుచున్నది.

**శిశుజననము :** దర్శయందైన తల్లితండ్రులకు దారిద్ర్యము, సినీవాలీయందైన మహాదోషము. అనగా ఆకాలమునందు తన ఇంటగల ఆవు, ఎనుము, దాసి, కుక్క, పక్షి మొదలగునవి యేవి ప్రసవించిన తనకు ఇంద్రైశ్వర్యమున్నను నశింపచేయును. కుహూ యందైన సర్వదోషములు కలుగును గాన, గ్రహశాన్తి గోముఖ ప్రసవశాన్తి వెంటనే చేయవలయును.

నక్షత్రములు: చిత్త 1-2 పాదములు, పుష్యమి 2-3, పూర్వాషాఢ 3, ఉత్తర 1, మఖ 1, రేవతి 2-3-4, అశ్విని 2-3 పాదములు అశుభప్రదములు.

ఆశ్రేష 1వ పాదము శుభము, 2 ధనహాని, 3 మాతృహాని 4 పితృహాని, స్త్రీ పురుష శిశువులు ఎవరైనను అత్తగారికి హాని కలుగజేయుదురు.

జ్యేష్ఠా పురుషుడైన అన్నగారికి, స్త్రీ అయిన భర్త అన్నగారికి హానిని కలుగజేయును.

జ్యేష్ఠా నక్షత్ర కాలమును పదిభాగములు చేసిన 1 భాగమున జననము మాతామహికి, 2 మాతా మహునకు, 3 మేనమామకు, 4 తల్లికి, 5 తనకు, 6 గోత్రస్థులకు, 7 ఉభయకులములకు, 8 తన అన్నగారికి, 9 తన మామకు, 10 సర్వమునకు హానిని కలుగజేయును.

మూల 1వ పాదమునందు తండ్రికి, 2 తల్లికి, 3 ధనమునకు, 4 కులమునకు హానిని కలుగజేయును.

స్త్రీ జననము: మూలయందు మామగారికిని, ఆశ్రేషయందు అత్తగారికిని, జ్యేష్ఠయందు భర్త అన్నగారికిని, విశాఖయందు భర్త తమ్మునకు హానిని కలుగజేయును. ఈ నక్షత్రములయందు యథాశాస్త్రముగా శాన్తి చేయవలయును.

మూలా నక్షత్ర కాలమును 15 భాగములు చేయగా 1 తండ్రికి, 2 పినతండ్రికి, 3 సోదరులకు, 4 పితామహికి, 5 తల్లికి, 6 పినతల్లికి, 7 మేనమామకు, 8 పెద్దమామకు, 9 మామకు, 10 పశువులకు, 11 దాసీజనమునకు, 12 శిశువునకు, 13 సోదరులకు, 14 తోబుట్టువులకు, 15 జననీజనమునకు సర్వథా దోషకరము గాన శాన్తిని వెంటనే చేయవలయును.

గండాన్త దోషములు మూడు విధములుగా నున్నవి. 1 లగ్నగండాన్తము, 2. తిథిగండాన్తము, 3. నక్షత్ర గండాన్తము.

1. **లగ్నగండాన్తము :** 12-1 లగ్నములయొక్కయు 4-5 యొక్కయు, 8-9 యొక్కయు సంధికాలముల యందు $(\frac{1}{2}+\frac{1}{2})$ ఒక గడియకాలము అశుభదాయకము.

2. **తిథిగండాన్తము :** 5-6 తిథులయొక్కయు, 10-11 యొక్కయు 15-1 తిథులయొక్కయు సంధి కాలము (4+4) 8 ఘడియల కాలము అశుభదాయకము.

3. నక్షత్ర గండాన్తము : రేవతి అశ్వినుల యొక్కయు, ఆశ్రేష మఖల యొక్కయు, జ్యేష్ఠ మూలల యొక్కయు, సంధికాలము (2+2) 4 ఘడియల కాలము అశుభదాయకము.

ఈ జ్యేష్ఠా మూలలయొక్క సంధి కాలమును అభుక్తమూలము అని శాస్త్రములు చెప్పుచున్నవి. ఈ సంధికాల పరిమాణము ($\frac{1}{2}+\frac{1}{2}$) 1 ఘడియ అని బృహస్పతి, (1+1) 2 ఘడియలు అని వశిష్ఠుడు. (2+2) ఘడియలు అని నారదుడు (4+4) 8 ఘడియల కాలము అని కాలామృతకారుడు చెప్పుచున్నారు.

యోగములు : విష్కంభము, వ్యతీపాత్, శూలం, వజ్రం, అతిగండం, వ్యాఘాతం, పరిఘా పూర్వార్ధం, వైధృతి, ఈ యోగములు అశుభదాయకములు.

కరణములు : భద్ర, (విష్టి) అశుభదాయకము.

విశేషములు : సంక్రమణము, గ్రహణము, విషఘడియలు, రాహుకాలము, యమగండము, అవమా త్రిద్యుస్పృక్, వై-ప్ర, వ్య-ప్ర, వేధ, క్రాన్తి మొదలగు దుష్ట కాలములందు జన్మించిన అశుభదాయకము, మరియు యమల జననము, త్రికప్రసవము, ప్రసవ వైకృతి, సదంత జననము మొదలగు వికృత ప్రసవములు అశుభదాయకములు. ఇవి సామాన్య దోషములు.

ఏకనక్షత్ర జననదోషము: తండ్రి, తల్లి, అన్న వీరల నక్షత్రమందు శిశుజననము అశుభదాయకము గాన యథాశాస్త్రముగా శాన్తి జేయవలెను.

"శాన్తిర్వాపుష్కలాస్యాచేత్కర్హి దోషో న విద్యతే" అని శాస్త్రములు చెప్పుచున్నవి. గాన శాన్తి అవసరము.

ఆశ్రేష, జ్యేష్ఠ, మూలాది నక్షత్రములయందు కొన్ని పాదములయందు దోషము లేదన్నను ఉగ్రనక్షత్రములగుటచేత తప్పక నవగ్రహశాన్తిని చేయుట యుక్తముగా భావించవలెను.

విశేషం : ఉత్తర నక్షత్రమందు జన్మించిన రెండు మాసములును, పుష్యమి నక్షత్రమున జన్మించిన మూడు మాసములును, చిత్తానక్షత్రమందు జన్మించిన ఆరు మాసములును, పూర్వాషాఢ నక్షత్రమందు జన్మించిన యెనిమిది మాసములును, ఆశ్రేషా నక్షత్రమునందు జన్మించిన తొమ్మిది మాసములును, జ్యేష్ఠా నక్షత్రమందు జన్మించిన పదునైదు మాసములును, మూలా నక్షత్రమందు జన్మించిన 8 సంవత్సరములును తండ్రి పుత్ర దర్శనము మానివేయవలయును అని కూడా శాస్త్రములు చెప్పుచున్నవి. అందుచే శాస్త్రోక్తముగా నవగ్రహశాన్తి సర్వధా చేయతగియున్నది.

1. వెండి, బంగారు పాత్రలు వాడుటకు : బుధ, గురు, శుక్రవారములు- అశ్వి, రో, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రయం, హ, చి, స్వా, అనూ, శ్ర, శత, రేవతీ తారలుండగా-అమృతయోగ ఘడియలలో భుజించుట ఆరంభించవలెను.

2. యజ్ఞోపవీతధారణ : శ్రావణపౌర్ణమి, గ్రహణమోక్షం, జాతామృతాశౌచానంతరాన క్రొత్తజంధ్యం ధరించాలి.

3. ఉద్యోగంలో చేరుటకు : బుధ, గురు, శుక్రవారాలు-అశ్వి, హ, పుష్య, మృగ, చి, అనూ, రేవతీ తారలు-రవి కుజులు 10,11 స్థానాలలో వున్న మంచి లగ్నాలలో చేరవలెను.

4. యజమాని, సేవకుల అన్నుబాటు : యజమాని నామ నక్షత్రము మొదలు, సేవకుని నామనక్షత్రమువరకు లెక్కించి, 4చే గుణించి, దానిని 7చే భాగించగా మిగిలిన సంఖ్య ధనమగును. సేవకుని నామ నక్షత్రమునుండి, యజమాని నామ నక్షత్రమువరకు లెక్కించి 4చే గుణించి 7చే భాగించగా మిగిలిన సంఖ్య ఋణమగును. ధనము ఎక్కువైన మేలు. ఋణము హెచ్చయిన లాభము.

5. క్రొత్తవాహనములు వాడుట ప్రారంభించుటకు : 2,3,5,7,10 శు-11,13 తిధులును, సోమ, బుధ, గురు,శుక్రవారాలు-రో, పున, పుష్య, ఉత్తరాత్రయం, హ, చి, స్వా, అనూ, జ్యే, శ్ర, రేవతీతారలు-అష్టమ, శుద్ధిగల వృష, మిధు, కట, కన్యా, తులా, ధమర్మీనలగ్నాలు మంచివి.

6. మంచములు, కుర్చీలు వగైరా ఫర్నీచర్‌వాడుటకు : 1,2,3,5,7,10 తిధులు-బుధ, గురు, శుక్రవారాలు అశ్వి, రో, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రయం, హ, చి, అనూ, శ్ర, రేవతీతారలు శ్రేష్ఠము.

7. ఋణవిషయం : హస్తాయుక్త ఆదివారం, సంక్రమణం నాడు, మంగళవారంనాడూ అప్పుయివ్వకూడదు. పుచ్చుకోకూడదు. అశ్వి, పున, పుష్య, స్వా, వి, శ్ర, ధ, శతభిషా తారలుండి అష్టమశుద్ధి కలిగి, 5,9 స్థానాల్లో శుభులున్న చరలగ్నమైతేనే ఋణమీయవలెను. ఇవన్నీ కలిసొచ్చినా సరే-బుధవారంగాని, బుధహోరలోగాని అప్పీయకూడదు.

8. క్షురకర్మకు : 2,3,5,7,10 శు-14 తిధులు సోమ, బుధవారాలు మేలు. శనివారం మధ్యమం. తక్కినవి అశుభం, కన్యా, కటక, ధమాలగ్నాలు తప్ప తక్కినవి మంచివి.

తలంటు, నేత, నూతన వస్త్ర ధారణలకు వారఫలములు

| వారము | తలంటు | మంచంనేత | వస్త్రధారణ |
|---|---|---|---|
| ఆదివారము | సంతానం | ధనలాభం | చిరుగుట |
| సోమవారము | శాంతి | సౌఖ్యం | చింతన |
| మంగళవారము | అల్పాయువు | దుఃఖం | శుభహాని |
| బుధవారము | ధనలాభం | పీడ | ధనప్రాప్తి |
| గురువారము | ధననష్టం | సౌఖ్యం | జ్ఞానవృద్ధి |
| శుక్రవారము | సౌఖ్యహాని | రాజ్యలాభం | మిత్రప్రాప్తి |
| శనివారము | సర్వలాభం | నాశనం | మాలిన్యత |

౧౦. క్రొత్తస్టీలుపాత్రలు, కంచములువాడుటకు : శుభతిధులు సో, బు, గు, శుక్రవారాలు అశ్వి, రో, మృ, (ఆర్ద్ర) పున, పుష్య, ఉత్తర, హ, చి, (స్వా) అనూరాధా, (రే ) తారలు-శుభలగ్నములు మంచివి.

11. క్రొత్తబట్టలు తదుపుటకు : శ్రాద్ధదినములు - పంచపర్వములు పనికిరావు. శుభతిధులలో సోమ, బుధ, గురు, శుక్రవారములు - అశ్వి, పున, పుష్య, హ, చి, స్వా, వి, అనూ, ధనిష్టా తారలందును క్షేమము.

12. గ్యాస్ స్టౌ, ఫ్రిజ్, మిక్సీలవంటి ఆధునికపరికరాలవాడకం మొదలు పెట్టుటకు : 2,3,5,7,10,11,13 తిధులూ బుధ, గురు, శుక్రవారములు వర్జ్య, దుర్ముహూర్తాలు లేని కుజహోరలో మంచివి.

13. పరామర్శకు : ద్విపాద త్రిపాద తారలు, ధనిష్ఠా పంచకం పనికిరావు. సంఘటించినదాది సంవత్సరంలోపల ఏదో ఒక బేసి నెల మంచిది. మంగళ, శుక్రవారాలు కూడవు.

# తెల్సుకోదగినవి

1. మూఢము : గురు, శుక్ర గ్రహములు రవితో కలిసివుండే వేళను మూఢము/మౌఢ్యము అంటారు. ఈకాలంలో వారు శుభఫలాలనీయరు. కావున వివా హాది ఎట్టి శుభకార్యాలు చేయరాదు. ఆశ్లేషాగండనక్షత్రములకు శాంతి, హోమ, జప, అభిషేకంవంటివి మాత్రమే చేయవలెను.

2. గోధూళికా ముహూర్తం : సూర్యుదున్న ముహూర్తమునుండి 7వది గోధూళికమనబడును. మేతకు వెళ్ళిన గోవులు మరలివచ్చే - సూర్యాస్తమయ పూర్వవేళ అన్ని ప్రయాణాలకు మంచివి.

3. వివిధయాత్రలకు : స్త్రీ యాత్రకు వృషభ కన్యా మిధునరాశులు, గోయాత్రకు తులా, వృషభ, మేష, సింహ, మకర లగ్నములు - ధనార్థులకు కుంభ, కటక, మీన, మకర రాశులు - యుద్ధయాత్రకు వృషభ, సింహ, ధనుర్మేష లగ్నములు జయప్రదములు.

4. తిథిసంధి : అమావాస్యకు శుద్ధపాడ్యమికి నడుమ, పంచమి, షష్ఠీలమధ్య, దశమీ ఏకాదశుల నడుమ 4 ఘడియల కాలం తిథి సంధి.

5. నక్షత్రసంధి : రేవతీ అశ్వినులమధ్య, ఆశ్లేషా మఖానడుమ, జ్యేష్ఠా మూలాతారల మధ్య-4 ఘడియల కాలం నక్షత్రసంధి.

6. లగ్నసంధి : మీన మేషములు, కటక సింహములు, వృశ్చికధనుస్సులు-వీటినడుమ 1ఘడియ లగ్న సంధి.

7. కనుమలు : మరణం, శవదహనం, సపిండీకరణం, జాతర, సంక్రమణం, గ్రహణం-ఇవి జరిగిన మరుసటి రోజును 'కనుమ' అంటారు.

8. నిషిద్ధనవమీత్రయం : ఏదైనా ఒక ప్రయాణంచేసిన 9వ రోజునగాని ఆ తిథికి 9వ తిథినిగాని, ప్రవేశము చేయరాదు. ప్రవేశించినవాటి 9వ నాడుగాని, 9వ తిథినిగాని-అటునుండి బయలుదేరరాదు. వీటినే ప్రయాణనవమి, ప్రవేశనవమి, ప్రత్యక్షనవమి అంటారు. ఈ మూడునవములు నిషిద్ధములు.

9. సిద్ధియోగములు : శుక్రవారం 1,6,11 తిథులు-బుధవారం 2,7,12 తిథులు-మంగళవారం 3,8,13 తిథులు-శనివారం 4,9,14 తిథులు-గురువారం 5,10,15 తిథులు-వీటిని సిద్ధియోగము అంటారు. కార్యానుకూలత-విశేషఫలప్రదాయకత వీటి లక్షణం.

10. అధికమాసము : సూర్యుడు నెలకు 1రాశి చొప్పున సంవత్సరమునకు 12రాశులలో సంచరించును. ఆయనయొక్క రాశీ ప్రవేశమునకే సంక్రమణమని పేరు. అలా సూర్యసంక్రమణం జరుగని శుద్ధపాడ్యమి నుండి అమావాస్యవరకు గల మాసం అధికమాసంగా చెప్పబడుచున్నది.

11. పక్షచ్ఛిద్ర తిథులు : 4,6,8,9,12,14-తిథులు.

12. క్షయమాసము : చాంద్రమాసమందలి ఏమాసమున సూర్యుడు రెండురాశులలో ప్రవేశించునో-ఆమాసమును క్షయమాసమందురు.

13. శూన్యమాసము : సూర్యుడు మీనంలో వున్న చైత్రమాసం. మిధునంలోవున్న ఆషాఢం, కన్యలోవున్న భాద్రపదం, ధనుస్సులోవున్న పుష్యమాసం-ఇవి శూన్యమాసము లనబడును.

14. త్రిస్పోష్టకం : మార్గశిర, పుష్య,మాఘ,ఫాల్గుణము 4మాసముల్లోనూ-కృష్ణపక్షాన వచ్చే 7,8,9, తిథులతో కూడిన దినములను త్రిస్పోష్టకములందురు. ఇవి అనాధ్యాయములు.

15. విసర్జించవలసిన వేళలు : గ్రహణాది 7 రోజులు, లగ్నాంత $\frac{1}{2}$ ఘడియ, నక్షత్రాంత $2\frac{1}{2}$ ఘ॥లు మాసాంత 3రోజులు, సం॥రాంతమున 15రోజులు వర్జనీయాలు. శుభకార్యములు చేయరాదు.

16. కర్తరులు : సూర్యుడు భరణి 3,4 పాదాలు సంచరించడం డొల్లుకర్తరి. పెద్దదోషం లేదు. కృత్తికలో సంచరించడం అగ్నికర్తరి. కర్తరీకాలములో చెట్లు నరకడం, కృష్యారంభం, విత్తు జల్లుట, వాపీకూపతటాక గృహనిర్మాణాదులు, క్రొత్త వాహనములు వాడకము ప్రారంభించుట చేయరాదు. ఉపనయనం, వివాహం, గృహప్రవేశం, యజ్ఞయాగాదులు మొ॥నవి చేయవచ్చును.

17. జన్మనక్షత్ర విధులు : జన్మనక్షత్రములో వ్యవసాయ, నిషేక, యజ్ఞాదులు చెవులు కుట్టుట, అన్నప్రాశన, ఉపనయనం, భూ సంపాదన, అక్షరాభ్యాసం చేయవచ్చును. గర్భాదానం, పుంసవనసీమంతాలు, ప్రయాణం, వివాహం, ఔషధసేవ, శ్రాద్ధం, క్షౌరం మొ॥వి చేయరాదు.

18. పాముశోక్యము : రైతు తనమానాన తనుపోతుండగా పడగ ఎత్తి ఆడుచున్న పాము కనబడితే పొలం బాగా పండును. చచ్చినపాము కనబడితే మరణవార్త వినును. పాము పారిపోతే ఫలితం శూన్యము.

19. ముక్కు ఎదురుదోషము : శుక్ర మూఢములో ప్రయాణమునే ముక్కెదురు దోషమందురు. నవవధువు, గర్భిణి, బిడ్డతో కలిసి బాలెంత-వీరు ముగ్గురునూ శుక్రాభిముఖముగా ఎప్పుడు ప్రయాణము చేయరాదు.

20. సర్వార్థసాధన చక్రము : ఈ దిగువ చక్రము ప్రకారము వార నక్షత్రములున్నచో సర్వకార్యారంభములకును శుభప్రదము.

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| అశ్విని | శ్రవణం | అశ్విని | - | అశ్విని | అశ్విని | శ్రవణ |
| పుష్య | పుష్యమి | ఆశ్లేష | - | పుష్య | - | - |
| ఉత్తర | రోహిణి | - | రోహిణి | - | - | రోహిణి |
| హస్త | - | - | హస్త | రేవతి | రేవతి | - |
| మూల | మృగశిర | - | మృగ | పునర్వ | పునర్వ | - |
| ఉ॥షాఢ | - | కృత్తిక | కృత్తిక | - | - | స్వాతి |
| ఉ॥భాద్ర | - | ఉ॥భాద్ర | అనూ | అనూ | అనూ | - |

## శుభశకునములు

సువాసినీ, వేశ్య, ఇద్దరు బ్రాహ్మణులు, దండధరుడగు శూద్రుడు, మంగళవాద్యము, ఫలములు, పుష్పములు, ఛత్రము, చామరము, అశ్వము, ఏనుగు, పూర్ణ జలకుంభము, చెఱకు, అన్నము, పాలు, పెరుగు, మాంసము, పొగలేని అగ్ని, తేనె, తెలుపు వస్త్రములు, అక్షతలు, వీణ, మద్దెల, శంఖము, వధూవరులు, ఘంటానాదము, జయశబ్దము మంగళ వస్తువులు, అభిముఖముగా వచ్చిన మృదుశీతలవాతము, అనుకూలమగు పశ్చాద్వాతము, కోడి, కుక్క, నక్క మొదలగువాని వామగమనము మొదలగునవి శుభశకునములు శుభఫలములను ఇచ్చును.

## అశుభశకునములు

ఒంటి బ్రాహ్మణుడు, విధవ, కాషాయ వస్త్రధారి, కట్టెలు మోపు, పాము, కొత్తకుండ, మాసె కుండ, దిగ్వాసుడు, కుంటికుక్క, ముక్కులేనివాడు, రోగి, అంధుడు, కుంటివాడు, రజస్వల, ఒంటితుమ్ము, పలికించుట, వస్త్రాదికము జారిపడుట,

దురుక్తులు వినుట, భుజించి పొమ్మనుట, నేను కూడా వచ్చెదననుట, ఈ పూట వద్దనుట, ప్రధాన వస్తువులు మరచుట, వెదకిన దొరకకపోవుట, ఎదురుదెబ్బ తగులుట మొదలగునవి అశుభశకునములు అశుభ ఫలములను ఇచ్చును.

## సుస్వప్నములు

మేడలు, పర్వతములు, ఫల వృక్షములు, రథము, గుర్రము, ఏనుగులను చూచుట, ఎక్కుట ప్రభువు, బంగారము, ఎద్దు, ఆవు, పండ్లు, పూలు, గోక్షీరము, గోఘృతము, కన్య, వేశ్య, రత్నములు, ముత్యములు, శంఖము, దేవతా విగ్రహములు, చందనము, పుణ్య స్థలములను చూచుట, పాలు, పెరుగు, నెయ్యి, తేనె, భక్ష్యములను భక్షించుట, పీతాంబరమును ధరించుట, ఆభరణములు ధరించుట, జయములను పొందుట ఈ మొదలగు స్వప్నములు శుభస్వప్నములు శుభఫలములనిచ్చును.

## దుస్వప్నములు

సర్పము, దున్నపోతు, మానె, ఆముదము, బురదలో దిగుట, సముద్రములోదిగుట, బండినుంచి పడుట, మృతవార్త వినుట, ప్రలాపము చేయుట, ఖైదుపడుట, వైద్యుని చూచుట, విధవను చూచుట, క్షౌరము చేయించుకొనుట, ముండ్ల పొదలోపడుట, తన గొంతుకు ఉరివేయుట, తన చేతిలోని ఫలములను ఇతరులు లాగికొనుట, తనను కొట్టుట, గాడిదను ఎక్కుట, దున్నపోతును ఎక్కుట, కాకిని చూచుట మొదలగు స్వప్నములు దుస్వప్నములు దుష్ఫలములనిచ్చును.

* * *

### రాహుకాలము

| వారములు | ఘంటలు మొదలు | ఘంటలు వరకు |
|---|---|---|
| ఆది ... | 4½ | 6 |
| సోమ ... | 7½ | 9 |
| మంగళ ... | 3 | 4½ |
| బుధ ... | 12 | 1½ |
| గురు ... | 1½ | 3 |
| శుక్ర ... | 10½ | 12 |
| శని ... | 9 | 10½ |

### యమకంటకకాలము

| వారములు | ఘంటలు మొదలు | ఘంటలు వరకు |
|---|---|---|
| ఆది ... | 12 | 1½ |
| సోమ ... | 10½ | 12 |
| మంగళ ... | 9 | 10½ |
| బుధ ... | 7½ | 9 |
| గురు ... | 6 | 7½ |
| శుక్ర ... | 3 | 4½ |
| శని ... | 1½ | 3 |

### గుళికకాలము

| వారములు | ఘంటలు మొదలు | ఘంటలు వరకు |
|---|---|---|
| ఆది ... | 3 | 4½ |
| సోమ ... | 1½ | 3 |
| మంగళ ... | 12 | 1½ |
| బుధ ... | 10½ | 12 |
| గురు ... | 9 | 10½ |
| శుక్ర ... | 7½ | 9 |
| శని ... | 6 | 7½ |

సోమోశనిర్భృగుశ్చైవ,
సౌమ్యోజీవః కుజోరవిః
ఆదిలోపశ్చతుర్నాడ్యః
రాహుకాలః ప్రకీర్తితః

గురుస్సౌమ్యః కుజస్సోమః,
భానుర్మందశ్చ భార్గవః
అన్త్యలోపః చతుర్నాడ్యః
కాలోఽయం యమకంటకః

శనిశ్శుక్రో గురుస్సౌమ్యః
కుజస్సోమోదివాకరః
అన్త్యలోప శ్చతుర్నాడ్యః
కాలోయంగుళికస్స్మృతః

ఉదయం ౬ ఘంటల మొదలు కాలం ౧ కి ౧½ ఘంటవంతున సాయంకాలం ౬ ఘంటల వరకు ౮ కాలములు ప్రతిదినము ఆ వారాధిపతి మొదలు రవి కుజ గురు బుధ శుక్ర శని చంద్ర రాహువులు క్రమంగా ౮ కాలములకు అధిపతులు. పాపగ్రహాధిపత్య కాలములు, రాహుకాలము శుభ కార్యములకు మిక్కిలి వర్జింపతగినది. ఉదయాస్త మానముల వృద్ధిక్షయములనుబట్టి కాలముల నిర్ణయింపదగి యున్నవి.

# వింశోత్తరీదశాన్తర్దశా చక్రము

| భుక్తులు | సూర్యమహాదశా సం॥౬ | | | భుక్తులు | చన్ద్రమహాదశా సం॥౧౦ | | | భుక్తులు | కుజమహాదశా సం॥౭ | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | సం. | మా. | ది. | | సం. | మా. | ది. | | సం. | మా. | ది. |
| రవి | ౦ | ౩ | ౧౮ | చన్ద్రి | ౦ | ౧౦ | ౦ | కుజ | ౦ | ౪ | ౨౭ |
| చన్ద్రి | ౦ | ౬ | ౦ | కుజ | ౦ | ౭ | ౦ | రాహు | ౧ | ౦ | ౧౮ |
| కుజ | ౦ | ౪ | ౬ | రాహు | ౧ | ౬ | ౦ | గురు | ౦ | ౧౧ | ౬ |
| రాహు | ౦ | ౧౦ | ౨౪ | గురు | ౧ | ౪ | ౦ | శని | ౧ | ౧ | ౯ |
| గురు | ౦ | ౯ | ౧౮ | శని | ౧ | ౭ | ౦ | బుధ | ౦ | ౧౧ | ౨౭ |
| శని | ౦ | ౧౧ | ౧౨ | బుధ | ౧ | ౫ | ౦ | కేతు | ౦ | ౪ | ౨౭ |
| బుధ | ౦ | ౧౧ | ౬ | కేతు | ౦ | ౭ | ౦ | శుక్ర | ౧ | ౨ | ౦ |
| కేతు | ౦ | ౪ | ౬ | శుక్ర | ౧ | ౮ | ౦ | రవి | ౦ | ౪ | ౬ |
| శుక్ర | ౧ | ౦ | ౦ | రవి | ౦ | ౬ | ౦ | చన్ద్రి | ౦ | ౭ | ౦ |

| భుక్తులు | రాహుమహాదశా సం॥౧౮ | | | భుక్తులు | గురుమహాదశా సం॥౧౬ | | | భుక్తులు | శనిమహాదశా సం॥౧౯ | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | సం. | మా. | ది. | | సం. | మా. | ది. | | సం. | మా. | ది. |
| రాహు | ౨ | ౮ | ౧౨ | గురు | ౨ | ౧ | ౧౮ | శని | ౩ | ౦ | ౩ |
| గురు | ౨ | ౪ | ౨౪ | శని | ౨ | ౬ | ౧౨ | బుధ | ౨ | ౮ | ౯ |
| శని | ౨ | ౧౦ | ౬ | బుధ | ౨ | ౩ | ౬ | కేతు | ౧ | ౧ | ౯ |
| బుధ | ౨ | ౬ | ౧౮ | కేతు | ౦ | ౧౧ | ౬ | శుక్ర | ౩ | ౨ | ౦ |
| కేతు | ౧ | ౦ | ౧౮ | శుక్ర | ౨ | ౮ | ౦ | రవి | ౦ | ౧౧ | ౧౨ |
| శుక్ర | ౩ | ౦ | ౦ | రవి | ౦ | ౯ | ౧౮ | చన్ద్రి | ౧ | ౭ | ౦ |
| రవి | ౦ | ౧౦ | ౨౪ | చన్ద్రి | ౧ | ౪ | ౦ | కుజ | ౧ | ౧ | ౯ |
| చన్ద్రి | ౧ | ౬ | ౦ | కుజ | ౦ | ౧౧ | ౬ | రాహు | ౨ | ౧౦ | ౬ |
| కుజ | ౧ | ౦ | ౧౮ | రాహు | ౨ | ౪ | ౨౪ | గురు | ౨ | ౬ | ౧౨ |

| భుక్తులు | బుధమహాదశా సం॥౧౭ | | | భుక్తులు | కేతుమహాదశా సం॥౭ | | | భుక్తులు | శుక్రమహాదశా సం॥౨౦ | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | సం. | మా. | ది. | | సం. | మా. | ది. | | సం. | మా. | ది. |
| బుధ | ౨ | ౪ | ౨౭ | కేతు | ౦ | ౪ | ౨౭ | శుక్ర | ౩ | ౪ | ౦ |
| కేతు | ౦ | ౧౧ | ౨౭ | శుక్ర | ౧ | ౨ | ౦ | రవి | ౧ | ౦ | ౦ |
| శుక్ర | ౨ | ౧౦ | ౦ | రవి | ౦ | ౪ | ౬ | చన్ద్రి | ౧ | ౮ | ౦ |
| రవి | ౦ | ౧౦ | ౬ | చన్ద్రి | ౦ | ౭ | ౦ | కుజ | ౧ | ౨ | ౦ |
| చన్ద్రి | ౧ | ౫ | ౦ | కుజ | ౦ | ౪ | ౨౭ | రాహు | ౩ | ౦ | ౦ |
| కుజ | ౦ | ౧౧ | ౨౭ | రాహు | ౧ | ౦ | ౧౮ | గురు | ౨ | ౮ | ౦ |
| రాహు | ౨ | ౬ | ౧౮ | గురు | ౦ | ౧౧ | ౬ | శని | ౩ | ౨ | ౦ |
| గురు | ౨ | ౩ | ౬ | శని | ౧ | ౧ | ౯ | బుధ | ౨ | ౧౦ | ౦ |
| శని | ౨ | ౮ | ౯ | బుధ | ౦ | ౧౧ | ౨౭ | కేతు | ౧ | ౨ | ౦ |

## ప్రథమార్తవమున దుష్టమాసాది నిర్ణయము

1. మాసములు : చైత్రము, జ్యేష్ఠము, ఆషాఢము, భాద్రపదము, కార్తీకము, పుష్యము, ఈ ఆరుమాసములు స్త్రీ ప్రథమ రజస్వలయైన అశుభదాయకము.

2. తిథులు : ప్రతిపత్, షవితి, షష్ఠి, అష్టమి, నవమి. ద్వాదశి, చతుర్దశి, పూర్ణిమ, అమావాస్య, అవమాత్రిద్యుస్పృక్ ఈ తిథులు అశుభప్రదములు.

3. నక్షత్రములు : భరణి, కృత్తిక, పునర్వసు, ఆశ్లేష, మఖ, పూ-ఫ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, విశాఖ, జ్యేష్ఠ ఈ నక్షత్రములు అశుభప్రదములు. మరియు భర్తృనక్షత్రము తనకు నైదనతార, భర్తకు అష్టమి చంద్రుడు అశుభప్రదములు.

4. వారములు : ఆదివారము, మంగళవారము, శనివారము అశుభప్రదములు.

5. యోగములు : విష్కంభము, గండము, అతిగండము, శూలము, వ్యాఘాతము, పరిఘ పూర్వార్థము, వ్యతీపాత్, వైధృతి ఈ యోగములు అశుభప్రదములు.

6. కరణములు : భద్ర (విష్టి) అశుభప్రదము.

7. లగ్నములు : మేషము, సింహము, వృశ్చికము, మకరము, కుంభము ఈ లగ్నములు అశుభప్రదములు.

8. విశేషములు : సంక్రమణము, గ్రహణకాలము, సూర్యోదయము, సూర్యాస్తమయము, అపరాహ్ణము, అర్థరాత్రి, అపరరాత్రి, వర్జ్యకాలము, రాహుకాలము, యమగండకాలము, నిద్రాసమయము ఆర్తి సమయము వ్య.ప్ర.వై.ప్ర. వేధలు. క్రాన్తలు మొదలగు కాలములు అశుభప్రదములు.

9. వస్త్రములు : నీలవస్త్రము, రక్తవస్త్రము, చిత్రావస్త్రము, జీర్ణవస్త్రము, దిగంబరత్వము అశుభదాయకములు.

10. స్థానములు : పరగృహము, గ్రామాన్తరము, మార్గమధ్యము, అపవిత్రార్థములు అశుభప్రదములు.

11. సంనివేశము : సంమార్జనీ, కాష్టము, తృణము, అగ్ని, చేట, కత్తి హస్తములో ధరించియున్న అశుభప్రదములు.

12. బిందుఫలము : వస్త్రమునందు ఒకటి రెండు బిందువులు శుభప్రదము, అనేక బిందువులు అశుభప్రదములు, కొందరు బేసి బిందువులు శుభప్రదములు, పుత్ర ప్రదమలు, సరిబిందువులు రోగ ప్రదములు పుత్రికా ప్రదములు అనియు చెప్పుచున్నారు.

13. ప్రథమార్తవశుభకాలపు నిర్ణయము : అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్ర, స్వాతి, విశాఖ, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర రేవతి ఈ 17 నక్షత్రములయందును, సోమ, బుధ, గురు, శుక్రవారములయందును, ఈ గ్రహములయొక్క లగ్నముల యందును, ఆర్తవ లగ్నమునకు శుభగ్రహములు 2,4,5,7,9,10,11 ఈ స్థానముల యందుండగాను పాప గ్రహములు 3,6,11 స్థానములయందుండగాను, చంద్రహోరయందును ప్రథమార్తవము జరిగెనేని సౌఖ్యము, సౌభాగ్యము, సంతానము, సంపద, ఆయుష్యము, అర్థలాభము, ఆరోగ్యము, ఆనందము, ప్రియవాలభ్యము, యశస్సు మొదలగు శుభఫలములు లభించును.

# ఆశౌచ నిరూపణమ్

## ధర్మశాస్త్రములు

కూటస్థుని దగ్గిరనుంచి యేడుగురు పురుషుల వరకు సపిండులు, తరువాత యేడుగురు పురుషుల వరకు (14) సమానోదకులు, తరువాత యేడుగురు పురుషుల వరకు (21) సగోత్రులు అనియు చెప్పుచున్నవి. మరియు సాపిండ్యము పురుష జనన విషయములో సప్తపూరుషము - స్త్రీ జనన విషయములో త్రిపూరుషమనియు చెప్పుచున్నవి. - ఈ సాపిండ్యాదులననుసరించియే ఆశౌచము ప్రవర్తించుచున్నది. ఈ ఆశౌచము, 1 జాతా శౌచము, 2 మృతాశౌచము అని రెండు విధములుగా నున్నది.

## జాతాశౌచము

జననమందు : జ్ఞాతులందరకు పది దినములు జాతా శౌచము, గర్భస్రావము 4వ మాసమున జరిగిన తండ్రికి మాత్రము స్నానము. 5, 6 మాసములయందు జరిగిన తండ్రికి జ్ఞాతులకు స్నానము. 7, 8, 9 మాసములయందు జరిగిన అందరకు 10 దినముల ఆశౌచము.

తల్లికి పురుష ప్రసవమునందు 30 దినములు - స్త్రీ ప్రసవమునందు 40 దినములు ఆశౌచము అనంతరము శుద్ధియగును. దీనిని చెలపురుడు అందురు.

10 దినముల వరకు - అనిరీక్ష్యత్వాది (చూడకుండుట) రూపమగు ఆశౌచము.

అనంతరము - అస్పృశ్యత్వ (తాకకుండుట) కర్మానర్హత్వ (కర్మలకు పనికిరాకుండుట) రూపమగు ఆశౌచము.

కుమార్తె ప్రసవించిన మొదట పుత్ర జననమైతే ఆ కుమార్తె యొక్క తల్లిదండ్రులకు 3 మూడు దినములు జాతాశౌచము.

## మృతాశౌచము

జననము మొదలు 10 దినములలోగా శిశువు మరణించిన తండ్రికి జ్ఞాతులకు అందరకు జాతాశౌచ శేషములో శుద్ధియగును - మృతాశౌచము లేదు.

పదిదినములకు పైన 6 మాసములకు లోగా శిశువు మరణించిన జ్ఞాతులకు స్నానమాత్రము. 6 మాసములకు పైన 3 సంవత్సరములకు లోగా శిశువు మరణించిన తల్లిదండ్రులకు, జ్ఞాతులకు బాల మరణమున 1 దినమును, బాలికా మరణమున సద్యశ్శౌచము.

3 సంవత్సరములకు పైన ఉపనయనమగు వరకు జ్ఞాతులకు త్రిరాత్రము ఆశౌచము.

ఉపనయనానంతరము వటువు మరణించిన, తల్లిదండ్రులకు, భ్రాతలకు, అందరు జ్ఞాతులకు దశరాత్రము ఆశౌచము.

3 సంవత్సరములకు పైన, వివాహములోపల బాలికా మరణమునందు తల్లిదండ్రులకు భ్రాతలకు దశరాత్రాశౌచము. జ్ఞాతులకు దినము ఆశౌచము.

## దశరాత్రాశౌచము

జ్ఞాతి (సపిండుని)మరణమునందు జ్ఞాతులకు దశరాత్రాశౌచము.

## త్రిరాత్రాశౌచము

శిశు జననమందును, ఉపనీతుని మరణమందును సమానోదకులకు మూడు దినములు ఆశౌచము, సగోత్రులకు అహస్సు ఆశౌచము, అనుపనీతుని మరణమునందు స్నానమాత్రము.

(సపిండుడు, సమానోదకుడు, సగోత్రుడు మొదటే వివరించబడియున్నారు.) ఆశౌచ విషయములో ప్రమాణము.

దశాహేన సపిండానాం శుద్ధి స్స్యాత్తు త్రిరాత్రతః సమానోదక జాతానాం, గోత్రాజానా మహస్స్మృత్యం॥ భగినీపుత్ర (తోబుట్టువు కుమారుని) మరణమందు తల్లితోబుట్టువులకు, తల్లిసోదరులకు త్రిరాత్రా పరోక్షమున పక్షిణీ - అనుపనీత మరణమునందు స్నానమాత్రము.

పినతల్లి అనూఢ అయిన మేనమామ అనుపనీతుడైన స్నానమాత్రము.

మాతామహి మాతామహులయొక్క మరణమునందు దౌహిత్రునకు త్రిరాత్రము పక్షిణీ.

అత్త, మామల మరణమునందు - అల్లునకు తన భార్యా జీవించియున్న త్రిరాత్రము.

## పక్షిణ్యాశౌచము

వివాహితయగు స్త్రీకి :1. తల్లితండ్రి 2. తల్లితల్లి 3. మేనమామ 4. ఆయన కొడుకు 5. కూతురు 6. తల్లితోబుట్టువు 7. ఆమె కొడుకు 8. కూతురు 9. తనతోబుట్టువు, 10. ఆమె కొడుకు 11. కూతురు 12.తనతోబుట్టినవాడు 13. ఆయన కొడుకు 14. కూతురు 15. తండ్రితోబుట్టువు 16.ఆమె కొడుకు 17. కూతురు 18.తండ్రితోబుట్టినవాడు 19. ఆయన కొడుకు 20. కూతురు. 21.కొడుకు, కూతురు 22.కూతురి కూతురు 23.తండ్రి తండ్రి 24. తండ్రి, తల్లి.

ఈ పై తెల్పిన 24 మంది యొక్క మరణమునందు వివాహిత యగు స్త్రీకి పక్షిణీ ఆశౌచము సంభవించును.

పురుషునకు : 1. మేనమామ కొడుకు 2. కూతురు 3. తల్లితోబుట్టువు కొడుకు 4. కూతురు 5. తండ్రితోబుట్టువు కొడుకు 6. కూతురు 7. తనతోబుట్టువు 8. ఆమె కొడుకు 9. కూతురు 10. తన సోదరుని కూతురు 11. తండ్రి సోదరుని కూతురు 12. కుమారుని కూతురు 13. కూతురి కూతురు.

ఈ పై తెల్పిన 13 మంది మరణమునందు పురుషునకు పక్షిణీ ఆశౌచము సంభవించును. ఈ పక్షిణీ ఆశౌచము వివాహితలగు స్త్రీలయొక్కయు, ఉపనీతులగు పురుషులయొక్కయు మరణమునందే సంభవించును. అంతకు పూర్వమైన స్నానముచేతనే శుద్ధియగును. పక్షిణీ అనగా ఆశౌచము విన్న పగలుభాగము, ఆ రాత్రి భాగము మరుదినము పగలుభాగము, 3 భాగములు కలసిన పక్షిణీ అనబడును. రాత్రి విన్నను ఇటులనే రాత్రి పగలు రాత్రి మూడు భాగములు పక్షిణీ అనబడును.

## ఏకదినాశౌచము

సవతి కూతురుయొక్క మరణమునందు సవతితల్లికి, సవతి తల్లియొక్క మరణమునందు సవతి కూతురునకు, ఏకదినము. భిన్నోదరమాతుల మరణమునందు ఒక దినము రాజుయొక్క మరణమునందు సన్నిధానమున ఒక దినము.

## అతిక్రాంతాశౌచము

జనన విషయములో అతిక్రాన్తాశౌచములేదు అని చెప్పబడినది.

మరణ విషయములో దశాహాశౌచము కలవారికి 10 దినములు అతిక్రమించిన తరువాత స్నానమాత్రము.

త్రిరాత్రా శౌచము అతిక్రమించిన యెడల ఒక దినము ఆశౌచము.

ఏకదినాశౌచము అతిక్రమించిన యెడల స్నానమాత్రం.

పక్షిణ్యాశౌచము అతిక్రమించిన యెడల దశాహమధ్యమందైన ఏక కాలము, అనగా పగలు విన్న పగలు రాత్రి విన్న రాత్రి ఆశౌచము, దశాహానంతరమందైన స్నానమాత్రము.

## ఆశౌచసాంకర్యమునందు

జాతాశౌచకాలములో సమాన పరిమాణముగల మరియొక జాతాశౌచము వచ్చిన ఆదిపూర్వాశౌచ శేషము తోడనే శుద్ధియగును.

మృతాశౌచకాలములో సమపరిమాణముగల మృతాశౌచముకాని జాతాశౌచముగాని వచ్చిన యెడల రెండును పూర్వాశౌచము శేషముతోడనే శుద్ధియగును.

సూతకాదుల ప్రారంభనిర్ణయము : జాతా, శౌచ, మృతాశౌచ, రజస్వలాదులందు అవిరాత్రి జరిగినచో రాత్రిఘడియలు 3 భాగములుచేసి తొలిరెండుభాగములందైన పూర్వదినముగనూ, తుదిభాగమందైన పరదినముగాను గణింపవలెను. తల్లిదండ్రులు మరణించినచో 1 సం॥ము సూతకము. తానే కర్తయైన సవితితల్లి మృతివిషయములో 6 నెలలు సూతకము. స్వభార్యమృతికి 3 నెలలు ఇతరులు యందు సూతక ప్రసక్తిలేదు.

తర్పణక్రమం : ముందుగా తల్లిదండ్రులకు, సవతితల్లి, మాతామహ, పితామహ, ప్రపితామహాదులు, తనభార్య, కుమారులు, పినతండ్రి. పెదతండ్రులు, మేనమామ, కూతురు, బావలు, మరదులు, అత్తమామలు, ఆచార్యుడు, గురువు, ప్రభువు, స్నేహితుడు ఈక్రమమందే తర్పణాలీయవలెను. మాతామహ్యాదులకు పితృపితామహ్యాదులలో కలపకుండగా వేరుగా తర్పణములిచ్చుట, భార్యలు పోయినవారికి సభార్యానాం అనియు, బిడ్డలుపోయినవారికి ససంతతేయనియు, భర్తలుపోయినవారికి సభర్తృణాం అనియు గోత్రపూర్వకముగా తర్పణమిచ్చుట. ఇందలి గొప్పవిశేషము. సవతితల్లికి వలెనే సాపత్న్య సోదరులుకు కూడా తర్పణమీయవలెను.

## మృతవిషయమై గృహవర్జన

1-2-3-6-9-12-14-30 తిథులు, ఆది-మంగళ-శుక్రవారములు దోషములు, చిత్త,మృగశిరానక్షత్రములందలి మృతివిషయమై 3 నెలలు; కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ, విశాఖా పునర్వసులందైనచో 4 నెలలు; రోహిణి, మఘ, ధనిష్ఠ, శతభిషము, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతులందైనచో 6 నెలలు; భరణీ నక్షత్రమైన 1 నెల; ఆగృహమును విసర్జించవలెను. చెడుతిథి, చెడువారము లయి-నక్షత్రము బాగున్నచో అర్థదోషమగును. తిథి వారములతో నక్షత్రము కలిసినచో పూర్ణదోషము తిథికంటె వారదోషము ఎక్కువ. శుక్రవారముకంటె మంగళవారము కీడుకల్గించును. ఈవారములతో ద్వి-త్రిపాద-ధనిష్ఠా పంచక నక్షత్రములు కల్సినచో ఒక మరణముతో మరొక మరణము సూచ్యము. కాన గృహమును విసర్జించుట మంచిది.

## నక్షత్రశూలలు

శ్లో॥ పూర్వే జ్యేష్ఠాధనిష్టే చ శ్రోణాశ్విన్యౌ చ దక్షిణే ।
పశ్చిమేపుష్య రోహిణ్యావుత్తరేహస్త ఫల్గుని ఏత న్నక్షత్ర శూలాసు యాత్రా న పునరాగమః ॥

తా॥ జ్యేష్ఠ ధనిష్ఠ తూర్పుదిక్కునకును, శ్రవణాశ్వినులు దక్షిణ దిక్కునకును, పుష్యమీ రోహిణులు పశ్చిమ దిక్కునకును, హస్త పుబ్బ ఉత్తరలు ఉత్తర దిక్కునకును శూల సంజ్ఞలు గలవి. కనుక ఈ నక్షత్ర శూలలలో ప్రయాణము చేసిన వారు తిరిగిరారు అని తాత్పర్యము. వీనికి శాంతులు:

శ్లో॥ నక్షత్ర శూలాశాంత్యర్థం దధితైలం గుడం తథా ।
పాయసం చ ప్రదాతవ్యం దిక్షుప్రాగాదిషు క్రమాత్ ॥

తా॥ తూర్పుదిక్కునందు శూలలుగల నక్షత్రములకు పెరుగును, దక్షిణ దిక్కునందు శూలలుగల నక్షత్రములకు తైలమును, పశ్చిమ దిక్కునందు శూలలుగల నక్షత్రములకు బెల్లమును, ఉత్తర దిక్కునందు శూలలుగల నక్షత్రములకు క్షీరాన్నమును దానము చేయవలెను.

## తిథి సమీక్ష

శ్లో॥ ద్వితీయా చతృతీయా చ పంచమీ సప్తమీ తథా!
దశమ్యేకాదశీ చైవ యాత్రాసిద్ధిం త్రయోదశీ!!
కృష్ణే వా యదివా శుక్లే వర్జనీయా చతుర్దశీ!
పౌర్ణమాస్యామమాయాంచ న గంతవ్యం కదాచన!

తా॥ కృష్ణ పక్షమునందును, శుక్ల పక్షమునందును విదియ, తదియ, పంచమీ, సప్తమీ, దశమీ, ఏకాదశీ, త్రయోదశీ అను యీ తిథులు కార్యసిద్ధిని గలిగించును. శుక్ల, కృష్ణ పక్షములయందు చతుర్దశిని విడువవలయును. పూర్ణిమ, అమావాస్య తిథులలో ఎప్పుడును ప్రయాణము చేయరాదు.

## కాల సమీక్ష

ఉషః కాలము ప్రయాణమునకు శుభదాయకము.

ఉషః కాలము అనగా సూర్యోదయమునకు పూర్వ ముహూర్తము, శకున్యుషః కాలము ప్రయాణమునకు ముఖ్యతమము అని గర్గమహర్షి మతము.

ప్రయాణము చేయువారు శకునమును చూచి కార్యసిద్ధిని నిర్ణయించుకుని ప్రయాణము చేయవలయును గాన శుభ శకున కాలమే ప్రయాణ కాలము అని బృహస్పతి మతము.

"జగామలంకాం మనసా మనస్వీ" అను హనుమద్యాన న్యాయముచే కార్యసిద్ధిత్వరాభినివేశములుగల మానసిక వేగము కల కాలమే ప్రయాణ కాలము అని మాండవ్యమతము.

నమోస్తురామాయ స లక్ష్మణాయ
దేవ్యైచ తస్యై జనకాత్మజాయై ।
నమోస్తు రుద్రేంద్రయమానిలేభ్యః
నమోస్తు చంద్రార్కమరుద్గణేభ్యః ॥

అని కార్యసిద్ధి సాధక దేవతాధ్యాన కాలమే ప్రయాణ శుభకాలము అని సంప్రదాయవేత్తలు చెప్పుచున్నారు.

దుశ్శకునములు ఎదురైన వెంటనే ఇంటిలోనికి వెళ్ళి-కాళ్ళూ చేతులూ కడుగుకొనవలెను. పన్నెండుసార్లు నీళ్ళు పుక్కిలించి పూయవలెను. తలపై నీరు చల్లుకొని, కండ్లు నీళ్ళతో తుడుచుకొని-కూర్చొని-గుక్కెడు నీరు సేవించి - ఇష్ట దైవమును ప్రార్థించి అప్పుడు మరో మంచి శకునమును చూచుకొని ప్రయాణము చేయవలెను. ప్రయాణమునకు

## అమృతాదియోగములు

| నక్షత్రములు | ఆ | సో | మం | బు | గు | శు | శ |
|---|---|---|---|---|---|---|---|
| అశ్విని | సి | సి | సి | మృ | అ | అ | సి |
| భరణి | ప్ర | సి | సి | సి | సి | సి | సి |
| కృత్తిక | సి | మృ | సి | అ | మృ | సి | అ |
| రోహిణి | సి | అ | అ | సి | మృ | మృ | అ |
| మృగశిర | సి | అ | సి | సి | మృ | సి | సి |
| ఆర్ద్రా | సి | సి | మృ | సి | మృ | సి | సి |
| పునర్వసు | సి | అ | సి | సి | అ | సి | సి |
| పుష్యమి | సి | సి | సి | సి | అ | మృ | సి |
| ఆశ్లేష | సి | సి | సి | సి | సి | మృ | మృ |
| మఖ | మృ | మృ | సి | సి | అ | మృ | అ |
| పు.ఫ | సి | సి | సి | అ | సి | సి | సి |
| ఉ.ఫ | అ | సి | అ | అ | మృ | సి | మృ |
| హస్త | అ | సి | సి | మృ | సి | అ | మృ |
| చిత్త | సి | ప్ర | సి | సి | సి | సి | మృ |
| స్వాతి | సి | అ | సి | సి | అ | సి | అ |
| విశాఖ | మృ | మృ | మృ | సి | సి | సి | సి |
| అనూరాధ | మృ | సి | సి | సి | సి | సి | సి |
| జ్యేష్ఠ | మృ | సి | సి | సి | ప్ర | మృ | సి |
| మూల | అ | సి | అ | మృ | సి | అ | సి |
| పూ.షా. | సి | ప్ర | సి | అ | సి | ప్ర | సి |
| ఉ.షా. | అ | మృ | ప్ర | అ | సి | సి | సి |
| శ్రవణం | అ | అ | సి | సి | సి | మృ | సి |
| ధనిష్ఠ | మృ | సి | సి | ప్ర | సి | సి | సి |
| శతభిషం | సి | సి | మృ | సి | మృ | సి | అ |
| పూ.భా. | సి | మృ | మృ | అ | సి | సి | మృ |
| ఉ.భా. | అ | సి | అ | సి | సి | సి | సి |
| రేవతి | అ | సి | సి | మృ | సి | అ | ప్ర |

అ.--అమృతయోగము
సి.--సిద్ధయోగము
ప్ర.--ప్రబలారిష్టయోగము
మృ.--మృత్యుయోగము

బయులుదేరునప్పుడు - "ఎక్కడకు?" అనిగాని "ఎప్పుడు వస్తావు?" అనికాని-ఎవరునూ అడుగరాదు. ప్రయాణమై వెళ్ళిన వెంటనే ఇల్లుకడుగుట-ఇల్లాలు తలస్నానము చేయుట దరిద్ర హేతువులు.

రాత్రి 1వ ఝామూలో వచ్చిన కల 1 సంవత్సరమునకు, 2వ ఝామూలో కల 6 నెలలకు, 3వ ఝామూలో కల 1 నెలలోను, 4వ ఝామూలో కల శీఘ్రముగను ఫలించును. పగలు నిద్రించునపుడు వచ్చు స్వప్నములకును, పైత్యము, అజీర్ణము, వాత దోషములవలన వచ్చు స్వప్నఫలములకు ఫలితములుండవు. దుస్వప్నములు వచ్చినచో లేచి శిరఃస్నానము చేసి శివుని ఎదుట దీపముంచి ప్రార్థించవలెను. మంచి కల వచ్చినపుడు మెలకువ వచ్చినయెడల తిరిగి నిదురించరాదు.

## ఏల్నాటి శని ప్రభావము

జన్మరాశికి - 12,1,2 రాశులలో శని సంచరించుటనే ఏల్నాటి శని యందురు. ఒక్కొక్క రాశిలో $2\frac{1}{2}$ సం॥రములు చొప్పున మొత్తం $7\frac{1}{2}$ సం॥రములు దోషమగును. 12వ రాశిలోనికి రాగానే ధనవ్యయముపై దెబ్బతీయును. దరిద్రము, ఇంటిపోరు, కష్టములు, మానహాని, వ్యవహార చిక్కులు కలుగును. జన్మ (1) రాశిలోనికి రాగానే గతంలో మిగిలిన దేమైనావుంటే అదికూడా ఖర్చు చేయించి శరీరమును బాధించును. బంధు అరిష్టము, కళత్రపీడ, గుర్తించలేని వ్యాధులు, మతిభ్రమణం, కళాకాంతులు లేకపోవుట కలిగించును. 2వ రాశికిరాగానే - ఎనలేని ఆశలు కల్పించును. కాని నిందలుపడుట, నిత్యదుఃఖము కలుగును. మానసికముగా క్రుంగదీయును. 3వ రాశిలోనికి ప్రవేశించగానే సర్వ శుభములూ కలిగించును. 12,1,2 రాశులలో శని సంచారమిట్లుండును.

| | సం॥ | నె | రో | |
|---|---|---|---|---|
| 1. | 0 - | 3 - | 10 | ముఖమునందు - హాని, పీడ |
| 2. | 1 - | 1 - | 00 | దక్షిణభుజము - జయం, లాభం |
| 3. | 1 - | 8 - | 10 | పాదములు - త్రిప్పుట, బెంగ, అశాంతి |
| 4. | 1 - | 4 - | 20 | హృదయస్థానం - ధనప్రాప్తి, గౌరవం |
| 5. | 1 - | 1 - | 10 | వామభుజం - రోగము, దుఃఖము |
| 6. | 0 - | 10 - | 00 | శిరోభాగం - సంతోషం, లాభం |
| 7. | 0 - | 6 - | 20 | కన్నులు - మర్యాద, మన్నన, సంతోషం |
| 8. | 0 - | 6 - | 20 | గుదము - గొప్ప దుఃఖం, మానహాని |
| | 7 - | 6 - | 00 | |

మొత్తంమీద శని సంచారవేళ-'గురుబలం' కొంత ఉపయుక్తమౌతుంది. ఏది యేమైనా ఈ $7\frac{1}{2}$ సంవత్సరాలు శనిస్తోత్రం, జపం, దాన, ధ్యాన - శాంత్యాదులు మృత్యుంజయ మంత్ర జపం చేయాలి.

శని పీడా పరిహారార్థమై తూ॥గో॥ జిల్లా - కొత్తపేట తాలూకా (రావులపాలెం దగ్గర) 'మందపల్లి' గ్రామమందు వెలసియున్న శ్రీ శనీశ్వరస్వామి వారికి తైలాభిషేకము, హోమాదులు జరుపుట శ్రేయస్కరం.

మరీ చిక్కులుపడేవారు తంత్రశాస్త్రం ప్రకారం కాలిమట్టి, పాతమేకు, గ్రహించి నల్లగుడ్డలో శనీశ్వరయంత్రం లిఖించి అప్పట కాల్చలోవర్జించవలెను. నువ్వులు, నూనె, బెల్లము, నవధాన్యాలుమున్నైన పదార్థాలు అభిషేకమునకు వినియోగించదగును.

ఈ సం॥రములలో కొద్దిమందికి విశేష అష్టైశ్వర్యములు, స్థిరాస్తులు ఈ శని కల్గించును. ఈ ఏల్నాటిశని ప్రవేశము తరువాత ఏ మాత్రము దోష సూచనలులేని యెడల ఏని జోలికి పోరాదు.

* * *

# ప్రయాణమునకు ఆనందాది యోగములు

| వారము / యోగములు | ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని | ఫలములు |
|---|---|---|---|---|---|---|---|---|
| ఆనందయోగము | అ | మృ | ఆశ్లేష | హ | అనూ | ఉ.షా | శ | ద్రవ్యలాభము |
| కాలదండయోగము | భ | ఆర్ద్ర | మ | చి | జ్యే | అభి | పూ.భా | విఘ్నము |
| ధూమ్రయోగము | కృ | పున | పూ.ఫ | స్వా | మూ | శ్ర | ఉ.భా | హాని |
| ధాతృయోగము | రో | పు | ఉ.ఫ | వి | పూ.షా | ధ | రే | కార్యసిద్ధి |
| సౌమ్యయోగము | మృ | ఆ | హ | అనూ | ఉ.షా | శ | అ | శుభము |
| ధ్వాంక్షయోగము | ఆరు | మ | చి | జ్యే | అభి | పూ.భా | భ | విఘ్నము |
| ధ్వజయోగము | పున | పూ.ఫ | స్వా | మూ | శ్ర | ఉ.భా | కృ | రాజ్యలాభము |
| శ్రీవత్సయోగము | పు | ఉ.ఫ | వి | పూ.షా | ధ | రే | రో | లక్ష్మీప్రదము |
| వజ్రయోగము | ఆ | హ | అనూ | ఉ.షా | శ | అ | మృ | కలహము |
| ముద్గరయోగము | మ | చి | జ్యే | అభి | పూ.భా | భ | ఆరు | మరణము |
| ఛత్రయోగము | పూ.ఫ | స్వా | మూ | శ్ర | ఉ.భా | కృ | పున | రాజ్యలాభము |
| మిత్రయోగము | ఉ.ఫ | వి | పూ.షా | ధ | రే | రో | పు | కార్యసిద్ధి |
| మానసయోగము | హ | అనూ | ఉ.షా | శ | అ | మృ | ఆ | స్త్రీలాభము |
| పద్మయోగము | చి | జ్యే | అభి | పూ.భా | భ | ఆరు | మ | ఐశ్వర్యము |
| లంబయోగము | స్వా | మూ | శ్ర | ఉ.భా | కృ | పున | పూ.ఫ | కార్యహాని |
| ఉత్పాతయోగము | వి | పూ.షా | ధ | రే | రో | పు | ఉ.ఫ | ద్రవ్యనాశనము |
| మృత్యుయోగము | అనూ | ఉ.షా | శ | అ | మృ | ఆ | హ | హాని |
| కాలయోగము | జ్యే | అభి | పూ.భా | భ | ఆరు | మ | చి | కార్యహాని |
| సిద్ధయోగము | మూ | శ్ర | ఉ.భా | కృ | పున | పూ.ఫ | స్వా | కార్యసిద్ధి |
| శుభయోగము | పూ.షా | ధ | రే | రో | పు | ఉ.ఫ | వి | శుభకార్యసిద్ధి |
| అమృతయోగము | ఉ.షా | శ | అ | మృ | ఆ | హ | అనూ | స్త్రీసంతోషము |
| ముసలయోగము | అభి | పూ.భా | భ | ఆరు | మ | చి | జ్యే | భోజనహాని |
| గదాయోగము | శ్ర | ఉ.భా | కృ | పున | పూ.ఫ | స్వా | మూ | అశుభము |
| మాతంగయోగము | ధ | రే | రో | పు | ఉ.ఫ | వి | పూ.షా | స్వర్ణలాభము |
| రాక్షసయోగము | శ | అ | మృ | ఆ | హ | అనూ | ఉ.షా | క్లేశము |
| చరయోగము | పూ.భా | భ | ఆరు | మ | చి | జ్యే | అభి | దుర్వార్తాశ్రవణము |
| స్థిరయోగము | ఉ.భా | కృ | పున | పూ.ఫ | స్వా | మూ | శ్ర | కార్యసిద్ధి |
| వర్ధమానయోగము | రే | రో | పు | ఉ.ఫ | వి | పూ.షా | ధ | అధికలాభము |
| విషయోగము* | కృ | వి | రో | భ | అనూ | శ్ర | రే | |
| | ౫ | ౨ | ౧౫ | ౩ | ౧౩ | ౬ | ౮ | |

## గౌరీపంచాంగము

| | | | ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|---|---|
| పగటి ముహూర్తములు | ఒక్కొక్కటి $1\frac{1}{2}$ గంట ప్రమాణం | 1 | ఉద్యోగం | అమృతం | రోగం | విషం | ఉద్యోగం | రోగం | విషం |
| | | 2 | లాభం | విషం | ఉద్యోగం | అమృతం | విషం | జ్వరం | అమృతం |
| | | 3 | విషం | ఉద్యోగం | జ్వరం | శుభం | జ్వరం | అమృతం | జ్వరం |
| | | 4 | అమృతం | లాభం | లాభం | ఉద్యోగం | లాభం | కలహం | ఉద్యోగం |
| | | 5 | శుభం | జ్వరం | అమృతం | రోగం | అమృతం | లాభం | శుభం |
| | | 6 | ధనం | అమృతం | ఉద్యోగం | శుభం | విషం | సుఖం | లాభం |
| | | 7 | అమృతం | లాభం | విషం | ధనం | కలహం | ధనం | ధనం |
| | | 8 | విషం | ధనం | లాభం | అమృతం | జ్వరం | అమృతం | లాభం |

| | | | ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|---|---|
| రాత్రిముహూర్తములు | ఒక్కొక్కటి $1\frac{1}{2}$ గంట ప్రమాణం | 1 | శుభం | రోగం | జ్వరం | లాభం | శుభం | అమృతం | విషం |
| | | 2 | అమృతం | లాభం | ఉద్యోగం | రోగం | రోగం | జ్వరం | ఉద్యోగం |
| | | 3 | జ్వరం | ఉద్యోగం | కలహం | విషం | కలహం | కలహం | శుభం |
| | | 4 | రోగం | ధనం | లాభం | ఉద్యోగం | లాభం | లాభం | అమృతం |
| | | 5 | కలహం | రోగం | రోగం | శుభం | ఉద్యోగం | శుభం | కలహం |
| | | 6 | లాభం | అమృతం | లాభం | లాభం | జ్వరం | ధనం | రోగం |
| | | 7 | ఉద్యోగం | విషం | ఉద్యోగం | ధనం | లాభం | అమృతం | అమృతం |
| | | 8 | జ్వరం | జ్వరం | ధనం | లాభం | ఉద్యోగం | విషం | లాభం |

శ్లో॥ న తిథిర్న చ నక్షత్రం న యోగం కరణం తథా ।
న హోరా యోగినీచక్రం న లగ్నం స తమోగుణః ॥
వ్యతీపాతే చ సఙ్క్రాన్తౌ భద్రాయామశుభే దినే ।
దేవదేవార్చనం కృత్వా సర్వత్ర విజయీభవేత్ ॥

## పురుశ్శుక్రదోషములు

గర్భిణీస్త్రీ, శిశుసహిత స్త్రీ, నూతనవధువు వీరలు శుక్రుడు తూర్పుదిక్కున నున్నప్పుడు పశ్చిమ దిక్కునుండి వాయువ్యదిక్కునకు, ఉత్తరమునకు, ఈశాన్యమునకు, తూర్పుదిక్కునకు ప్రయాణము చేయకూడదు. పశ్చిమదిక్కున శుక్రుడున్నప్పుడు తూర్పుదిక్కునుండి ఆగ్నేయము, దక్షిణము, నైఋతి, పశ్చిమములకు ప్రయాణము చేయకూడదు. ఏకగ్రామమందు ఈ దోషము లేదు. దుర్భిక్ష, రాజవిద్వర, వివాహ తీర్థయాత్రలలో ఈ దోషము వర్తింపదు.

## గౌళిపతన (బల్లిపాటు) ఫలములు

| స్థానములు | ఫలములు | స్థానములు | ఫలములు |
|---|---|---|---|
| చెవిమీద | దుర్వార్త వినుట | ముచ్చిలిగుంటలో | భారము మోయుట |
| కనుబొమలమీద | ధనలాభము | పాదమందు | కల్యాణము |
| కనుబొమలమధ్య | కలహసూచకము, | నడుము వెనుక | వస్త్రలాభము |
| | దైవిక భయము | పిఱుదున | శయ్యాలాభము |
| కుడికన్నున | పరాజయము | తొడవెనుక | విషభయము |
| ఎడమకన్నున | అవమానము | ముందొడమీద | సుఖము |
| ముక్కుమీద | కార్యహాని | స్త్రీకి తొడమీద | వ్యభిచారము |
| ముక్కుకొనయందు | పరాజయము | తొడ మొదట | బలహీనము |
| ముక్కుప్రక్కన | మిత్రలాభము | శిశ్నమందు | సంతానము |
| మీసముమీద | అధికారలాభము | శిశ్నాగ్రమున | దాంపత్యభంగము |
| పై పెదవిమీద | భూలాభము | శిశ్నరోమములందు | దేశభ్రమణము |
| క్రింది పెదవిమీద | సుభోజనము | వృషణములయందును | |
| నాలుక యందు | విద్యాలాభము | దానికి దిగువను | చోరత్వము |
| గడ్డముమీద | అపమృత్యువు | గుదమందు | ఆయుధభయము |
| గండస్థలముమీద | భూమినష్టము | మోకాలియందు | వాహనలాభము |
| గడ్డము వెంట్రుకలమీద | కారాగృహప్రాప్తి | మోకాలిసంధియందు | వాహనభ్రంశము |
| వెనుక మెడయందు | మరణభయము | మోకాలిక్రింద | వాతరోగము |
| ముందువైపుకంఠమందు | బుద్ధి నాశనము, ఆత్మహత్య, | మోకాలిక్రింద నరములయందు | రోగమూలాద్ధనవ్యయము |
| | భయము | పిక్కలయందు | కార్యానుకూలము |
| గొంతుమెనుకమీద | ఉభయసంకటములు | మోకాలిక్రిందిమెనుకమీద | వ్యాపారలాభము |
| రొమ్మున | జయము | పాదములమెనుకమీద | కార్యహాని |
| గుండెలోన | అధైర్యము | పాదసంధియందు | రోగము |
| పైకడుపున | పుత్రలాభము | పాదములవెనుక | కారాగృహప్రవేశము |
| బొడ్డున | భయము | పాదమున | ప్రయాణము |
| బొడ్డునకు దిగువున | రోగము | వ్రేళ్ళయందు | రోగము |
| కడుపుప్రక్కన | ఆరోగ్యము | అరికాలియందు | రాజ్యలాభము |
| భుజములయందు | సహాయము | తలమీద బ్రహ్మరంధ్రమునకు | |
| రెట్టలయందు | యత్నకార్యభంగము | వెనుక బల్లిపడిన | లక్ష్మీకరము |
| అరచేతియందు | ద్రవ్యలాభము | నడినెత్తిమీద | రోగము |
| మోచేతియందు | సహాయనాశము | కుడినెత్తిమీద | సోదరునికి భయము |
| మణిబంధమున | గర్వభంగము | నెత్తి వెనుక | తమ్మునికరిష్టము |
| గోళ్ల యందు | జంతుభయము | బ్రహ్మరంధ్రమునకుముందు | మేనమామకు చేటు |
| చంకలో | ప్రేతభయము | బ్రహ్మరంధ్రమున | మృత్యుభయము |
| వెన్నున | శత్రుభయము | ముఖమునకు యెగువ | ధనలాభము |
| వెన్నువెనుకయందు | పిశాచభయము | గండస్థలమందు పురుషులకు | బంధువులు వత్తురు |
| ముంగురులమీద | హాని | గండస్థలమందు స్త్రీలకు | అశుభము |
| కేశాంతమందు | అనాయాస మరణము | స్త్రీలకు చెవి దగ్గర చెంపమీద | శుభము |
| జుట్టుమీద | కష్టము | తలముసుగుల మీద | కీడుసంభవించును |
| జడమీద | పతికి మృత్యువు | తలముసుగు స్త్రీ కైతే | వైధవ్యసూచకం |

## వాస్తుపురుష స్థితి

భాద్రపద ఆశ్వయుజ కార్తీకమాసములందు తూర్పుశిరస్సు గలిగి ఎడమప్రక్కను శయనించును. గావున ఈ మాసములందు పశ్చిమ సింహద్వారము, దక్షిణ సింహద్వారము గల గృహములకు శంకుస్థాపన చేయవలెను. మార్గశిర, పుష్య, మాఘ మాసములందు దక్షిణ శిరస్సుగ శయనించును. ఈ మాసములందు పడమర సింహద్వారము, ఉత్తర సింహద్వారము గల గృహములకు శంకుస్థాపన చేయవలెను. ఫాల్గుణ, చైత్ర, వైశాఖ మాసములందు పశ్చిమ శిరస్సుగ శయనించును. ఇందు తూర్పు సింహద్వారము, ఉత్తర సింహద్వారముగల గృహములకు శంకుస్థాపన చేయవలెను. జ్యేష్ఠ, ఆషాఢ, శ్రావణ మాసములందు ఉత్తర శిరస్సుగ శయనించును. ఇందు దక్షిణ సింహద్వారము, తూర్పు సింహద్వారము గల వాటికి శంకుస్థాపన చేయవలెను. వాస్తుపురుషునికి గల దృష్టికి అభిముఖ సింహద్వార గృహములను పాదములకు అభిముఖ సింహద్వార గృహములకు ఆ యా మాసములందు శంకుస్థాపన చేయరాదు. ఇదియే బహుదేశాచార సిద్ధమున్ను, వశిష్ఠ, నారద సంహితాది మూలగ్రంథ ప్రమాణ సిద్ధమున్ను అయియున్నది. ఇది త్రైమాసిక వాస్తుపురుషస్థితి పద్ధతి.

## క్షణిక వాస్తు నిర్ణయము

వాస్తు పురుషుడు ప్రతిదినమునందును పగలు మొదటి జామునను, రాత్రి మొదటి జామునను ఉత్తర శిరస్సు తూర్పునకు దృష్టియు గలిగి శయనించును. గావున 1 జామున తూర్పునకు సింహద్వారము దక్షిణమునకు సింహద్వారము గల వాటికి శంకుస్థాపన చేయవలెను. 2 జామున తూర్పు శిరస్సు దక్షిణ దృష్టి గలిగియుండును. 2 జామున దక్షిణ సింహద్వారము పశ్చిమ సింహద్వారము గల గృహములకు శంకుస్థాపన చేయవలెను. 3 జామున దక్షిణ శిరస్సు పడమర దృష్టి గలిగియుండును. 3 జామున పడమర సింహద్వారము, ఉత్తర సింహద్వారము గల వాటికి శంకుస్థాపన చేయవలెను. 4 జామున పడమర శిరస్సు, ఉత్తరమునకు దృష్టియు గలిగియుండును. గావున 4 జామున తూర్పు సింహద్వారము, ఉత్తర సింహద్వారము గల వాటికిని శంకుస్థాపన చేయవలెను. పైన చెప్పబడిన త్రైమాసిక వాస్తుపురుష స్థితిని బట్టి గృహమునకు శంకుస్థాపన చేయుకాలము లభించని సమయమున ఈ క్షణిక (యామ) వాస్తు నిర్ణయమును అనుసరించి గృహములను నిర్మించుటయు ఆచారసిద్ధము అయివున్నది.

మరియు నాల్గువైపులకు సింహద్వారములు గల (చతుశ్శాల) మండువా లోగిలికి శంకుస్థాపనను అన్ని మాసములందును చేయవచ్చును. మరి వక విశేషము సూర్యుడు స్థిరరాశులగు వృషభ, సింహ, వృశ్చిక కుంభ రాశులలో సంచరించు కాలమున ఏకశాలా (వంటి గర్భము) సర్వముఖ గృహములకును శంకుస్థాపన చేయవచ్చును. 1 వ పద్ధతిచే శంకుస్థాపన కాలమును నిర్ణయించుటకు అవకాశము లేనప్పుడు 2,3 పద్ధతుల బట్టియు ఆచరించుట అత్యవసర పరిస్థితిని బట్టి ఆచారసిద్ధమయి వున్నది.

## దేవాలయారంభము

ఉత్తరాయణము -- చైత్ర, వైశాఖ, జ్యేష్ఠ, ఫాల్గుణమాసములు ఉత్తమము; శ్రావణ కార్తీక మాసములు మధ్యమము; శుక్ల పక్షము ఉత్తమము, అష్ట్యవంచకమును వదలిన కృష్ణపక్షము మంచిది. సోమ, బుధ, గురు, శుక్రవారములు ప్రశస్తము -- రోహిణి, పునర్వసు, ఉత్తర, హస్త, స్వాతి, అనూరాధా, శ్రవణము, శతభిషము ఈ నక్షత్రములు ఉత్తమములు, స్థిరలగ్నము ముఖ్యము -- పాపులు 3-6-11 రాశులయందును శుభులు కేంద్ర త్రికోణముల యందును ఉండగా స్థిరలగ్నమున ప్రారంభించుట ఉత్తమోత్తమము.

## దేవాలయ ప్రతిష్ఠ

ఉత్తరాయణము -- చైత్రము, వైశాఖము, జ్యేష్ఠము, ఫాల్గుణ మాసములు ఉత్తమము -- శ్రావణ, అశ్వయుజ కార్తీక మాసములు మధ్యమము, మార్గశీర్ష, మాఘమాసములు పనికిరానివి. అశ్వనీ, రోహిణి, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణము ఈ పది నక్షత్రములు -- శుక్ల పక్షము; సోమ, బుధ, గురు, శుక్రవారములు ప్రశస్తములు, స్థిరలగ్నము ఉత్తమము చరలగ్నము పనికిరాదు--శుభులు కేంద్ర త్రికోణములయందును పాపులు త్రిషడాయములయందును ఉండగా స్థిరలగ్నమున దేవాలయము నందు పరమేశ్వరర్చారూపమును ప్రతిష్ఠించుట ఉత్తమోత్తమము.

విశేషము : శ్లో॥ మాతృభైరవ వారాహవారసింహత్రివిక్రమాః,

మహిషాసురహంత్రీ చ స్థాప్యా వై దక్షిణాయనే.

## గృహారంభము

ఉత్తరాయణము -- చైత్రము, వైశాఖము, కార్తీకము, మాఘము, ఈ మాసములు, శుక్ల పక్షమున 2,3,5,7,10,13 తిథులు ప్రశస్తము, కృష్ణపక్షమున చివర పంచకము పనికిరాదు. మిగతా 1,2,3,5 తిథులు పనికివచ్చును - అవమా, త్రిద్యుస్పృక్ మొదలగు దుష్ట తిథులు మంచివికావు -- రోహిణి, మృగశిర, ఉత్తర, హస్త, చిత్త, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం ఈ నక్షత్రములు ప్రశస్తములు. అశ్వని, పుష్యమి, స్వాతి, అనూరాధ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి ఈ ఏడు నక్షత్రములు మధ్యమములు -- ఇతర నక్షత్రములు మంచివికానేరవు -- బుధ, గురు, శుక్రవారములు పూర్ణేందువారము ప్రశస్తము -- పరిఘ, వైధృతి, వ్యతీపాత్, గండం, అతిగండం, వ్యాఘాతం ఈ యోగములు మంచివికావు -- భద్రకరణము మంచిదికాదు -- స్థిరలగ్నము, ద్విస్వభావ లగ్నములు మంచివి.

వృషభలగ్నము ప్రశస్తమైనది -- అష్టమశుద్ధి ఉండవలెను. కేంద్రత్రికోణములయందు పాపులు ఉండకూడదు.

శుభగ్రహములు కేంద్ర త్రికోణములయందున్నను పాపులు 3,6,11 రాశుల యందున్నను శుభప్రదము -- గురు శుక్రులయొక్క మౌఢ్యము, బాల్యము, వార్ధక్యము, చాతుర్మాస్యకాలము, శూన్యమాసము మంచివికావు.

## గృహప్రవేశము

ఉత్తరాయణము -- మాఘ, పాల్గుణ, వైశాఖ, జ్యేష్ఠమాసములు ప్రశస్తము. కుంభమాసము మంచిదికాదు, శుక్లపక్షము 2,3,5,7,10,13 తిథులు కృష్ణపక్షమున చివర పంచకముగాక 1-2-3- 5 తిథులు మంచివి. అవమాత్రిద్యుస్పృక్ మొదలగు దుష్టతిథులు పనికిరావు. బుధ, గురు, శుక్రవారములు పూర్ణేందువారము మంచివి- రోహిణి, మృగశిర, ఉత్తర, చిత్త, అనూరాధ, ఉత్తరాషాఢ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి ఈ నక్షత్రములు ప్రశస్తములు. అశ్విని, పునర్వసు, హస్త, స్వాతి, శ్రవణం ఈ నక్షత్రములయందు గృహమున ప్రవేశించిన గృహము కొలది కాలములోనే అన్యాక్రాంతమగును- శేషించిన నక్షత్రములు మంచివి కానేరవు -- పరిఘాది యోగములు భద్రకరణము మంచివికావు - జన్మరాశియందు గృహప్రవేశము శుభప్రదము -- గురు శుక్రులయొక్క మౌఢ్యము, బాల్యము, వార్ధక్యము, చాతుర్మాస్యకాలము, శూన్యమాసము మంచివికావు -- స్థిరలగ్నములు, ద్విస్వభావలగ్నములు మంచివి, వృషభలగ్నము ప్రశస్తమైనది -- ద్వాదశశుద్ధి ఉండవలెను. కేంద్ర త్రికోణములయందు పాపులు వుండకూడదు--శుభులు కేంద్రకోణములయందున్నను పాపులు 3,6,11 రాశులయందున్నను ప్రశస్తమైనది. చంద్రబలము గృహప్రవేశమునకు ముఖ్యముగా చూడతగినది. కలశ వృషభచక్రముల ఫలములనుగూడా చూడుము.

## గృహ నిర్మాణమునకు మాసములు

చైత్రమున శుభము, వైశాఖము సంపద, జ్యేష్ఠము మృత్యు ప్రదము, ఆషాడమున సిరిసంపదలు నశించును. శ్రావణమున శుభము, భాద్రపదమున రోగభయము, ఆశ్వియుజమున కలహములు, కార్తీకమున ధనయోగము, మార్గశిరమున ధాన్యము, పుష్యము చోర, అగ్ని ప్రమాదముల భయం, మాఘం వంశాభివృద్ధి, ఫాల్గుణం ధనలాభం.

## శంఖు స్థాపన

కుటుంబములో వివాహము జరిగిన సంవత్సరములోపలను, భార్య గర్భవతిగ యున్నప్పుడు ఆరు మాసముల లోపల గృహ నిర్మాణము చేయరాదు. దేవుని పూజా మందిరము ఈశాన్యములో తూర్పు గోడకుచేర్చి యుంచవలయును. అనగా పూజ చేయుటకు కూర్చుండు వారి ముఖము తూర్పు దిక్కుగ ఉండవలయును. వంట ఆగ్నేయములో తూర్పు గోడకు చేర్చి వంటచేయువారి ముఖము తూర్పును చూచునట్లుండవలయును. మరుగుదొడ్లు ఆగ్నేయ, నైరుతి వాయవ్యములలో వీలునుబట్టి యేర్పరచుకొనవలెను.

ధ్యానపుగాదులు ఉత్తరదిక్కున ఉండవలయును. వాటి ప్రవేశ ద్వారములు దక్షిణమును చూచునట్లుండవలయును. ఈశాన్యములో మరుగుదొడ్లు పెట్టరాదు. ఏ స్థలమునకైను ఉత్తర, ఈశాన్య, తూర్పుల నుండి నీరు బయటకుపోవునట్లు తూములు పెట్టుకొనుట మంచిది. ఆ విధముగ

వీలు లేనప్పుడు ఆగ్నేయ, వాయువ్యమూలల నుండి నీరు బయటకు పోవునట్లు పెట్టుకొనుట మంచిది.

గృహము నిర్మించు స్థలము చతురస్రముగ గాని, దీర్ఘ చతురస్రముగ గాని యుండవలయును. చతురస్రములో నాలుగు దిక్కుల కొలతలు సమానముగా యుండును. దీర్ఘ చతురస్రములో ఎదుటి భుజములు మాత్రమే సమానమైన కొలతలు కలిగియుండును.

నైరుతిమూలనుండి నీరు బయటకుపోవునట్లు తూములు పెట్టరాదు. నీటివాలుపులు స్థలములకు మాత్రమే చెప్పబడినవి. ఇండ్లలో యీ విధులు పాటించనవసరము లేదు. యింటిలో యుండు గదులను బట్టి నీటివాటములు యేర్పరచుకొనవచ్చును.

సింహద్వారమునకు రెండువైపుల కిటికీలు ఉండవలయును. ఇంటిద్వారములు మూయునప్పుడు తెరచునప్పుడు ధ్వనికలుగరాదు. ఎత్తు తక్కువయిల్లు కుబ్జ గృహమనబడును. అందు నివసించరాదు.

గృహమును కట్టదలచిన స్థలము తూర్పు, ఉత్తరములలో ఎత్తుగయుండి పశ్చిమ, దక్షిణములు పల్లముగ యున్నచో "ఉప్పవేధ" వచ్చును. ఇది శుభప్రదముకాదు. దక్షిణ, పశ్చిమములు లనగా ఇంటి బయట ఆవరణములయందు మాత్రమే ఎత్తుగా యుండుట మంచిది.

కిటికీలులేని గృహము "అంధకవేధ" కలదియగును. కొబ్బరి, అరటి, దానిమ్మచెట్లు ఉన్న గృహము సర్వదావృద్ధి పొందుచుండును.

పశ్చిమ, ఉత్తరదిక్కులకు శిరస్సు పెట్టి నిద్రించరాదు. దిగంబరుడుగ శయనించరాదు. దిగంబరుడుగా స్త్రీ సంభోగము చేయరాదు. తడికాళ్ళతో శయనించరాదు.

అన్నదమ్ములు ఒక గృహమును పంచుకొని, అందు నివసించునప్పుడు పెద్దవారు దక్షిణ, పశ్చిమ దిశలలోను, చిన్నవారు తూర్పు, ఉత్తర భాగములలోను యుండుట శుభము.

భోజనము -- తూర్పు లేక ఉత్తరదిశలను చూచుచు కూర్చుండి భోజనము చేయుట శుభప్రదము.

వసారాలు కట్టదలచినచో దక్షిణపుగోడమీద ఎత్తు ఉంచి చూరు ఉత్తరదిశకు దిగునట్లు కట్టవలయును. పడమరదిశలో వసారా చేయునప్పుడు, తూర్పునకు వాలుపెట్టి కట్టవలయును.

తన గృహమునకు చేర్చి తూర్పు, ఉత్తర, ఈశాన్యములలో యున్న స్థలములను కలుపుకొనవచ్చును. దక్షిణ దిశయందుండు స్థలములనుకొని, తన స్థలమునకు కలుపుకొనరాదు. తన గృహమునకు ఈశాన్యములో మట్టిదిబ్బలు, గుట్టలు, పేడకుప్పలు, మురుగుదొడ్లు ఉండరాదు. అట్లున్నచో కష్టనష్టములు కలుగుచుండును.

వాస్తుపురుషునకు సింహద్వారము ముఖము అగును. సంహద్వారమునుబట్టి, ఆ యిల్లు తూర్పు యిల్లు, దక్షిణపు యిల్లు, పడమర యిల్లు, ఉత్తరము యిల్లు అని చెప్పబడును.

1. తూర్పు యిల్లు : పడమరద్వారము పెట్టి, ముఖము తూర్పుగపెట్టి లోనికి ప్రవేశించునది. ఇది తూర్పు యిల్లు అగును. కార్తీక, మాఘమాసములలో కట్టుకొనవలయును. శ-అ-క వర్గుల వారికి అర్పణము.

2. దక్షిణపు యిల్లు : ఉత్తరమున సింహద్వారము పెట్టి, దక్షిణముగ ముఖము పెట్టి లోనికి ప్రవేశించుచున్నచో, అది దక్షిణపు యిల్లు అనబడును. వ-ట-త-ప వర్గుల వారికి అర్పణము. మాఘ, ఫాల్గుణ, వైశాఖములలో కట్టవలయును.

3. పడమర యిల్లు : తూర్పున సింహద్వారముపెట్టి, పడమర దిశగ ముఖముపెట్టి లోనికి ప్రవేశించునది పడమర యిల్లు. ఫాల్గుణ, వైశాఖ, శ్రావణమాసములలో నిర్మించుట శుభప్రదము. ట-త-ప వర్గుల వారికి శ్రేష్ఠము.

4. ఉత్తరపు యిల్లు : దక్షిణమున సింహద్వారము పెట్టి, ఉత్తరముఖము లోనికి ప్రవేశించునది ఉత్తరపు యిల్లు. శ్రావణ, కార్తీక మాసములలో కట్టవలయును. వ-య-శ వర్గుల వారికి అర్పణము.

గృహముకట్టువారి పేరులో మొదటి అక్షరము అ,క,చ,ట,త,ప,య,శ అను ఎనిమిది వర్గములో ఏ వర్గునకు చెందినదో ఆ వర్గు స్వస్థానమగును. దానికి 5 వ వర్గు శత్రుస్థానమగును. ఆ శత్రుస్థానములో గృహనిర్మాణము చేయరాదు. అర్పణము కాని వర్గులకు సంబంధించిన స్థలములలో గృహనిర్మాణము చేసి, అందు నివసించినచో, సదా కష్టనష్టములు కలుగుచుండును.

వంటకు ప్రతి గృహమునకు ఆగ్నేయ గదిలో తూర్పుగ ఆగ్నేయము మూల వంట చేయవలెను. తూర్పుముఖముగ మనము ఉండాలి. లేని యెడల ఆగ్నేయము కుదరనిచో నైఋతి గదిలో ఆగ్నేయము మూల మంచిది.

# స్థలములు పెరిగిన దిశల ఫలములు

| దిశ | పెరిగినచో ఫలము | తరిగినచో ఫలము |
| --- | --- | --- |
| ఈశాన్యం | ఉత్తరదిశకు పెరిగిన ధనవృద్ధి, తూర్పుకు పెరిగిన ధనంతోబాటు ధర్మబుద్ధి, ప్రతిష్ట, ఎటు పెరిగినా సిరిసంపద. | పురుష సంతానం లేకుండుట, ఆయుక్షీణత, సంపాదనకు మించిన ఖర్చులు, చిక్కులు, చికాకులు. |
| తూర్పు | ధనవృద్ధి, ఆయుర్వృద్ధి ప్రయోజకులైన పురుష సంతతి. | పురుష సంతతిలోపం, వేధ, అంగవైకల్యం, కీర్తినష్టము. |
| ఆగ్నేయం | తూర్పుకు నిర్వంశత, ఆగ్నేయం కలహాలు, దక్షిణం కీడు. | శుభం, ఒక పరిమితిలో సన్మానం, స్నేహం, ధైర్యం. |
| దక్షిణం | ఆర్థికనష్టం, స్త్రీ హాని, తగవులు. | స్త్రీలకు శుభం, ఈ దిశ ప్రభావం స్త్రీలపై ఎక్కువ. |
| నైఋతి | శత్రు, రోగ, ఋణబాధలు, దక్షిణపు వైపు పెరిగితే స్త్రీలకు, పశ్చిమం లోనైతే పురుషులకు అకాలమరణ ప్రమాదం. | సంతాన వృద్ధి, సుఖశాంతులు. |
| పశ్చిమం | పెరగకపోవడమే శ్రేయం. పెరిగితే చెట్లు పెంచడం మంచిది. ఈ దిక్కు ప్రభావము మగ సంతతిపై ఎక్కువ. | ఈ దిశ సమానంగా వుండాలి. అది గృహ స్థలాన్ని బట్టి జాగ్రత్తగా చూసుకోవాలి. |
| వాయువ్యం | అశాంతి, ఋణబాధలు, అధిక ఖర్చులు, సంతాన నష్టం. | ధన గౌరవములు, మనశ్శాంతి సుఖ సంతోషములు. |
| ఉత్తరం | అష్టయిశ్వర్యములు, సర్వశుభములు, ఉత్తరం తూర్పు ఖాళీస్థలం ఎక్కువ కలిగి వీటిపై ప్రహరీగోడ అలాగే పశ్చిమ సింహద్వారం ఉంచి, ఆగ్నేయం వంట గది ఏర్పర్చిన (దక్షిణం ఎక్కువైతే మంచిది) న్యాయశీలురు, భాగ్యవంతులు, మేధావంతులు అవుతారు. | గృహం పరులపాలవును, కీడు, చిక్కులు, కలహాలు, ఉత్తర ముఖద్వారం గల ఇంట తూర్పున కాళీ స్థలం తక్కువై అలాగే దక్షిణదిశ కాళీస్థలం ఈ రెంటికన్న ఎక్కువ వున్నచో ఆ ఇల్లు వేలం లేక బాకీల రూపంలో శీఘ్రమే పరాధీనమగును. యజమానులు కూడా మారుతుంటారు. |

# ఎనిమిది దిక్కులా ఎత్తు పల్లముల వలన ఫలములు

| దిశ | ఎత్తుగా వున్న ఫలములు | పల్లముగానున్న ఫలములు |
| --- | --- | --- |
| తూర్పు | సంతానమునకు తీవ్రహాని. | ఆయుర్వృద్ధి, సిరిసంపదలు మంచికీర్తి. |
| ఆగ్నేయం | వాయువ్య ఈశాన్యముల కంటే ఎత్తుగా యున్నచో ధన లాభము, నైఋతికన్న ఎత్తయినచో అశుభము. | వాయువ్య ఈశాన్యముల కన్న పల్లమైనచో దుష్ట ప్రవృత్తి, అగ్ని శత్రు భయము, పుత్ర సంతానారిష్టము. |
| దక్షిణము | పుష్టి, తుష్టి, ఆరోగ్యం, ఆర్థికంగా అధికృత. | దరిద్రము -- వ్యాధులూ. |
| నైఋతి | పరువుప్రతిష్టలు ధనవృద్ధి. | దీర్ఘవ్యాధులు, దుర్మరణములు, దుర్వ్యసనములు. |
| పడమర | సంతానవృద్ధి, ప్రతిష్ఠ - పలుకుబడి పెరుగుట. | ధననష్టం, సంతాన నష్టం. |
| వాయువ్యం | ఈశాన్యముకన్న ఎత్తయిన ధనప్రాప్తి, వ్యవహార జయము, నైఋతి, ఆగ్నేయములకన్న ఎత్తైన అశుభం. | ఈశాన్యముకన్న పల్లమైన వ్యాధులు, బాధలు, కలహాలు, నైఋతి, ఆగ్నేయములకన్న పల్లమైన శుభం. |
| ఉత్తరం | కష్టపరంపర, అరిష్టములు, మిక్కిలి అశుభము. | సర్వత్రా విశేష శుభప్రదం |
| ఈశాన్యము | అష్టకష్టములు - అతి దరిద్రములు, సెంటకుప్పలు, దిబ్బలు, గుట్టలు, పందిళ్లు, పాకలు, పాయిఖానా దొడ్లు, వంటగదులు, గుండ్రని ప్రహరీ గోడలతో స్థలం ఆక్రమించినా, ఎత్తైనా అష్టకష్టములు, దరిద్రములు, ప్రమాద సూచకం, పీడ, పేడ. | నిత్య సుఖ సంతోషములు - అష్టయిశ్వర్య ప్రాప్తి, ఈశాన్యపు తూర్పు వాలు మగవారికి, ఉత్తరముగా వసారాలు వాలన స్త్రీలకు సమస్త సత్ఫలితాలు కలిగిస్తాయి. నూతులు, కాలువలు, గోతులు, స్థల వైశాల్యము గృహములలో స్థలవ్యాప్తి, వాడకపు నీరు పారుటవలన ఆర్థికపుష్టి, సర్వ సౌభాగ్యదాయకము |

## కలశచక్రము యొక్క ఫలము

కలశచక్రమును లిఖించి రవియున్న నక్షత్రము మొదలు 27 నక్షత్రములు కలశముయొక్క పార్శ్వాది భాగములయందువ్రాసి చంద్రుడున్న సుముహూర్తకాలిక నక్షత్రము యెచ్చటనున్నదో తెలుసుకొని లెక్కించి ఫలము చెప్పబడుచున్నది.

దాని పరమార్థము ఈ క్రింద వివరింపబడుచున్నది. రవియున్న నక్షత్రము మొదటిదిగా వ్రాయుదగియున్నది. చంద్రుడున్న నక్షత్రమును తెలుసుకొని ఫలమును గుర్తింపుము.

| | | | |
|---|---|---|---|
| **1)** 1. నక్షత్రము | = శిరశ్ఛేదము | 5) 14, 15, 16, 17 నక్షత్రములు | = నిర్ధనం |
| **2)** 2, 3, 4, 5, నక్షత్రములు | = పరదేశగమనము | 6) 18, 19, 20, 21 నక్షత్రములు | = గర్భస్రావం |
| **3)** 6, 7, 8, 9 నక్షత్రములు | = నిర్భయము | 7) 22, 23, 24 నక్షత్రములు | = సంపద |
| **4)** 10, 11, 12, 13 నక్షత్రములు | = ధాన్యము | 8) 25, 26, 27 నక్షత్రములు | = పూర్ణాయువు |

## వృషభచక్రముయొక్క ఫలము

వృషభచక్రమును లిఖించి సూర్యుడున్న నక్షత్రము మొదలు అభిజిత్తుతో సహా 28 నక్షత్రములుగా నిర్ణయించి వృషభావయవములయందు వ్రాసి వృషభచక్రము లిఖించి అప్పుడు సుముహూర్తకాలికమగు చంద్రుడున్న నక్షత్రమెచ్చట మున్నదో కనుగొని లెక్కించి ఆ అవయవములననుసరించి ఫలము చెప్పబడుచున్నది. దాని పరమార్థము ఈ క్రింద వివరింపబడుచున్నది.

రవియున్న నక్షత్రము మొదటిదిగా వ్రాయదగియున్నది. చంద్రుడున్న నక్షత్రమును తెలుసుకొని ఫలమును గుర్తింపుము.

| | | | |
|---|---|---|---|
| **1)** 1, 2, 3 నక్షత్రములు | = మృత్యువు | 5) 15, 16, 17 18 నక్షత్రములు | = ధనము |
| **2)** 4, 5, 6, 7 నక్షత్రములు | = దురవస్థ | 6) 19, 20, 21, 22 నక్షత్రములు | = ధాన్యము |
| **3)** 8, 9, 10, 11 నక్షత్రములు | = చిరకాలస్థైర్యము | 7) 23, 24, 25 నక్షత్రములు | = సంపద |
| **4)** 12, 13, 14 నక్షత్రములు | = దేశభ్రమణము | 8) 26, 27, 28 నక్షత్రములు | = పశువృద్ధి |

## గృహములు కట్టరాని ప్రదేశములు

శక్తికి పార్శ్వమునను, రుద్రునకు దృష్టి ప్రదేశమునను, విష్ణువునకు పృష్ఠభాగమునను ఇండ్లు కట్టరాదు. రాజవీధి మధ్య అడ్డముగా మన్నను కట్టవచ్చును. ఇవి కొందరిమతము, గోవులుమంద మేయు స్థలము. శ్మశానభూమి, మరుభూమి, మలత్యాగము చేయుస్థలము. చెరువులు బావులు పూడ్చిన స్థలము లందును ఇండ్లు కట్టరాదు. క్రమముగా వంశమునకు లోపము తటస్థించును. దాయాదుల గృహముల గర్భ, వెనుపోటులు కూడదని బహు శాస్త్రములందు గలదు.

## గృహములో తేనెపట్టు పెట్టినందులకు ఫలము

ఇంటిలో తేనెపట్టు మధ్యభాగమున పెట్టిన యజమానునకు మరణము. తూర్పున ధనలాభము. ఆగ్నేయమున అగ్నిభయము, దక్షిణమున మరణము, నైరుతిభాగమున ధాన్యలాభము, పశ్చిమమున మహావ్యధ, వాయవ్యమున ధననష్టము,

ఉత్తరమున పుత్రలాభము, ఈశాన్యమున బంధు మిత్రదర్శనము. అశుభ స్థానములయందు పెట్టిన యెడల శాంతిని చేయవలయును.

## గృహములో పుట్టపెట్టినందులకు ఫలమ్

ఇంటి మధ్యలో పుట్టపెట్టిన కళత్రమునకు హాని, తూర్పున యజమానునకుకీడు, ఆగ్నేయమున అగ్నిభయము, దక్షిణమున మరణము, నైరుతిభాగమున ధనహాని, పడమర రాజపూజ్యత, వాయువ్యమున మిత్రదర్శనము. ఉత్తరమున పశునాశనము, ఈశాన్యమున ధనలాభము. అశుభస్థానములయందు పెట్టిన యథావిధిగా శాంతి చేయవలయును.

## గృహములో మొండిచేయి మొలచినందులకు ఫలమ్

తూర్పున యజమానునకు హాని, ఆగ్నేయమున అగ్నిభయము, దక్షిణమున మరణము, నైరుతి భాగమున శత్రువులకు కీడు, పడమర మరణము, వాయవ్యమున పశువులకు హాని, ఉత్తరమున, ఈశాన్యమున కళత్రహాని, ఈ మొండిచేయి రామహస్తమనియు, రావణహస్తమనియు రెండు విధములుగా నుండును. రామహస్తం సుగంధంతో కూడియుండును అందులకు శాన్తి అవసరములేదు. రావణహస్తము దుర్గంధముతోను ఎఱ్ఱని కొనుసిగ్గుతోను కుళ్ళు కరిగియుండును. ఇది యజమానునకు అశుభదాయకము గాన గృహమును ఆరుమాసములు వదలి తరువాత యథాశాస్త్రముగా శాన్తిచేసి ప్రవేశించవలయును. దిక్కులయందు విదిక్కులయందు దోషము కాన యథావిధిగా శాన్తి చేయవలయును. ఆ యా శాంతిని చేసినచో గృహమును వదలిపెట్టనవసరములేదు.

## గృహములో గుడ్లగూబ ప్రవేశించినందులకు ఫలమ్

కాపురము చేయుచున్న ఇంటిలో గుడ్లగూబ ముఖద్వారముగా వచ్చి ప్రవేశించిన పురుషునకు హాని. ఒక మాసము ఆ గృహమును వదలి శాన్తిని చేసి ప్రవేశించవలెను. పశ్చాద్ద్వారముగా ప్రవేశించిన స్త్రీకి హాని మూడుమాసములు ఆ గృహమును వదలి శాన్తిని చేసి ప్రవేశించవలెను.

## గృహమునకు పెరటిలో అరటిచెట్టు గెలవేసినందులకు ఫలమ్

తూర్పున శుభము, ఆగ్నేయమున శత్రువృద్ధి, దక్షిణమున బంధుమిత్రనాశనము, నైర్రుతి పుత్ర సంతాన లాభము, పడమర విపత్తు, వాయవ్యమున అనారోగ్యము, ఉత్తరమున ధనలాభము, ఈశాన్యమున కీర్తిలాభము ఇటులనే నారికేళ క్రముక ఖర్జూరాదివృక్షములకు కూడా తెలియవలెను.

## గృహమునందు పిడుగు పడినందులకు ఫలమ్

గృహమునందు పిడుగునకు పడిన యజమానునకు హాని, ఆవరణమందు పడిన అనుచరులకు హాని గాన యథావిధిగా శాన్తిని చేయవలయును. దేవాలయములందు పిడుగుపడిన గ్రామమునకు క్షేమములేదు. ధర్మకర్తకు, పూజకులకు గూడా నష్టము సంభవించును గాన యథోక్తముగా శాన్తిని చేయవలెను.

## గర్భిణీ స్త్రీ పురుషాది వివేకప్రశ్న

శ్లో॥ అగ్న్యాద్యాగ్యకళత్ర పుత్ర సహోస్యవ్యాకర జీవాః స్థితాః చేతస్సతం గమనా పృచ్ఛంత్ర రిపుగ చేష్టం ప్రతుష్టా నరమ్ ।
పేష్వర్క్యందుమతా నపుంసకమితి ద్విత్యానంగ్నే యది పృచ్ఛేత్తజ్జనపీగృహే అగమగం చేయుష్యగర్భం భవేత్ ॥

**తా॥** ప్రశ్నకాలీన లగ్నమునకు 9, 7, 5, 3 స్థానములయందు రవ్యంగారక గురువులున్నయెడల పురుష శిశువు గలుగుననియు, ఆ ప్రశ్న లగ్నమునకు 2, 4, 6, 8 స్థానములయందు శుక్రచంద్రులుండిరేని స్త్రీ శిశువు గలుగుననియు ఈ స్థానములయందే శని, బుధులున్న యెడల నపుంసకుడనియును, ప్రశ్నలగ్నము ద్విస్వభావలగ్నమై ఆ లగ్నమునకు నాల్గవ స్థానమునందు రెండు గ్రహము లున్నయెడల కవలబిడ్డలు పుట్టుదురనియు తాత్పర్యము.

## గోచారఫలము

శ్లో॥ సూర్యష్షట్త్రిదశస్థిత స్త్రిదశషట్సప్తాద్యగశ్చంద్రమాః
జీవస్సప్తనవద్విపంచమగతశ్చారార్క్యజౌ షట్త్రిగౌ
సౌమ్యష్షడ్ద్వి చతుర్దశాష్టమగతస్సర్వేప్యుపాంతే శుభాః
శుక్రస్సప్తమషడ్దశర్క్ష సహితశ్శేత్సర్వదా తే శుభాః

జన్మకాల చంద్రలగ్నము (లేక నామరాశి) మొదలు ద్వాదశరాశులయందు చారవశంబున రవ్యాది గ్రహములు యిచ్చెడి ఫలములు.

| రాసులు | రవి | చంద్రుడు | కుజుడు | బుదుడు | గురుడు | శుక్రుడు | శని | రాహు-కేతు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | స్థానభ్రంశం | సుఖభోజనం | ఖేదః | బంధనం | దేశభ్రంశః | ఆరోగ్యం | విపత్ | భయం |
| 2 | భయం | ధనక్షయః | భాగ్యహానిః | స్వర్ణలాభః | లాభః | భోగః | హానిః | కలహః |
| 3 | సంపత్ | ధనలాభః | భాగ్యం | పీడా | కార్యహానిః | లాభః | సంపత్ | సౌభాగ్యం |
| 4 | మానభంగం | రోగః | శత్రుపీడా | శత్రుక్షయః | వ్యయః | అధికసుఖం | కుక్షిరోగః | మానహానిః |
| 5 | పీడా | కార్యహానిః | శత్రుక్షయః | దారిద్ర్యం | సంపత్ | సుహోదయః | పుత్రక్షయః | వ్యయం |
| 6 | శత్రునాశః | ధనం | అర్థసిద్ధిః | భూమిలాభః | క్లేశం | మానహానిః | లక్ష్మీకరం | సుఖం |
| 7 | వ్యథా | ధనలాభః | అర్థనాశః | ఖేదః | ఆరోగ్యం | రోగః | దైన్యం | రిపుక్షయః |
| 8 | వ్యాధిః | మృత్యుప్రదం | శస్త్రభయం | సంతోషః | వ్యయః | శస్త్రలాభః | మృత్యుప్రదం | శోషణం |
| 9 | క్రోధః | రాజక్రోధం | వ్యయః | వ్యయః | లాభః | ఆభరణం | దేహపీడా | శత్రువృద్ధిః |
| 10 | కార్యసిద్ధిః | సుఖం | మనోదుఃఖం | సుఖం | పీడా | చింతా | పీడా | వ్యయః |
| 11 | ధనలాభం | లాభః | ధనం | ఆనందః | సుఖం | లాభః | లాభః | శుభం |
| 12 | వ్యయః | స్త్రీహానిః | క్రూరం | హానిః | వ్యయః | హానిః | నష్టం | మృత్యుప్రదం |

రవ్యాదినవగ్రహములు ప్రతి రాశియందుండు, కాలప్రమాణము, చంద్రుడు, $2\frac{1}{2}$ దినములు, సూర్య బుధ శుక్రులు ప్రతియొకరు ఒకనెల, అంగారకుడు $1\frac{1}{2}$ నెల, గురువు 1 సం॥రం, రాహు కేతువులు $1\frac{1}{2}$ సంవత్సరం శని $2\frac{1}{2}$ సంవత్సరం ఒక్కొక్క రాశియందు రమారమి సంచరించెదరు.

## నవగ్రహశాంతి

సూర్యగ్రహమును: యధావిధిగా పూజించి, సూర్యనమస్కారములు చేసినను, ఎర్రపువ్వులచే పూజించినను, ఎర్రగుడ్డ, మాణిక్యము ధరించినను, ఎర్ర ఆవు లేక గోధుమలు దానముచేసినను దోషనివృత్తి.

చంద్రగ్రహమునకు: యథావిధిగా పూజించి, శ్వేతపుష్పములచే పూజించినను, శ్వేతవస్త్రము, ముత్యములు వీటిని ధరించినను, శంఖము లేక బియ్యము వీటిని దానము చేసినను దోషనివృత్తి.

కుజగ్రహమునకు: యథావిధిగా పూజించి, రక్తవస్త్రము, పగడములు ధరించినను, ఎర్రయెద్దు లేక కందులు వీటిని దానము చేసినను దోషనివృత్తి.

బుధగ్రహమునకు: యథావిధిగా పూజించి, పీతాంబరము, మరకతము వీటిని ధరించినను, సువర్ణము లేక పెసలు వీటిని దానము చేసినను దోషనివృత్తి.

గురుగ్రహమునకు: యథావిధిగా పూజించి, పుష్యరాగము, పసుపువస్త్రము ధరించినను, లేక శనగలు వీటిని దానము చేసినను దోషనివృత్తి.

శుక్రగ్రహమునకు: యథావిధిగా పూజించి, శ్వేతవస్త్రము, వజ్రము ధరించినను, వెండి, తెల్లటి గుఱ్ఱము, అనుములు వీటిని దానముచేసినను దోషనివృత్తి.

శనిగ్రహమునకు: యథావిధిగా పూజించి, నల్లనివస్త్రము, ఇంద్రనీలము ధరించినను, నల్ల ఆవు లేక నువ్వులు వీటిని దానముచేసినను దోషనివృత్తి.

రాహుగ్రహమునకు: యథావిధిగా పూజించి, గోమేధికమును ధరించినను, కత్తి, ఇనుము, ఉద్దులు (మినుములు) వీటిని దానము చేసినను దోషనివృత్తి.

కేతుగ్రహమునకు: యథావిధిగా పూజించి, వైడూర్యము ధరించినను, దానము చేసినను, ఉలవలు దానము చేసినను దోషనివృత్తి.

శ్లో॥ గ్రహాయత్తానరేంద్రాణాముచ్ఛ్రియాః పతనానిచ
గ్రహా గావో నరేంద్రాశ్చ బ్రాహ్మణాశ్చ విశేషతః
పూజితాః పూజయన్త్యేవం నిర్దహన్త్యవమానితాః ఇతి.

ఇట్టి ప్రమాణములచే మహారాజులయొక్క ఔన్నత్యములు పతనములు నవగ్రహాధీనములైయున్నవి. నవగ్రహములు మహారాజులు మొదలగువారు తమను పూజించిన వారిని అనుగ్రహించెదరు. అవమానించిన వారిని బాధించెదరు. గాన మానవులయొక్క లోకయాత్ర నవగ్రహాయత్తమగుటచే ఆత్మనిరోధము సంభవించిన సమయమునందైనను నవగ్రహములను యథావిధిగా మనోవాక్కాయములచే పూజించుట ముఖ్య కర్తవ్యము.

## సుముహూర్తములు

దైవజ్ఞులు శుభకార్యములయందు శాస్త్రానుసారముగా తిథి వార నక్షత్ర యోగ కరణ శుద్ధులను సమయశుద్ధిని లగ్నశుద్ధిని పంచకరాహిత్యమును, తారాబల చంద్రబల సంపదలను లగ్నగుణములను సంపాదించి స్వల్పదోషములను మహాదోషములను తొలగించి శుభలగ్నమును ఏర్పరచి ఆ లగ్నములో 2 లేక 3 నిమిషముల పరిమితి గల పుష్కర కాలమును సుమూహూర్తముగా నిశ్చయించుచున్నారు. ఇదియే సుముహూర్తము.

# "నవగ్రహముఖపట్టిక"

| గ్రహములు<br>1 | వర్ణములు<br>2 | అధిదేవతలు<br>3 | స్థానములు<br>4 | పీఠములు<br>5 | అగ్ని కుండములు<br>6 | పుష్పములు<br>7 | ఓదనములు<br>8 | సమిధలు<br>9 | గ్రహ మంత్రము<br>10 | అధిదేవతా మంత్రము<br>11 | దానములు<br>12 | ప్రత్యామ్నాయములు<br>13 | ప్రత్యధి దేవతలు<br>14 | ప్రత్యధిదేవతా మంత్రములు<br>15 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆదిత్యః | రక్తః | అనలః | మధ్య | చతురస్రం | సభ్యాగ్ని | కరవీరం | గుడౌదన | అర్క | ఆసత్యేన | అగ్నిందూతం | రక్తధేనుః | గోధుమలు | పశుపతి | ఏషాహిదేవ |
| చంద్రః | సితః | అప్పుః | ఆగ్నేయం | వృత్తం | ఆహవనీయ | కుముదపుష్పం | పాయస | పలాశ | సోమోధేనుం | ఏతేశతం | శంఖం | బియ్యము | గౌరి | గౌరీమిమాయ |
| అంగారకః | లోహితః | గుహః | దక్షిణ | తుటస్ర కారం | అన్వాహార్య | ఉత్పలం | గుడౌదన | ఖదిర | అగ్నిర్మూర్ధా | స్యోనా పృథ్వి | తామ్రం | కందులు | క్షేత్రపతి | క్షేత్రస్యపతినా |
| బుధః | శ్యామః | హరిః | ఈశాన్య | త్రికోణం | అవసథ్య | నంద్యావర్తం | దధ్యోదన | అపామార్గ | ఉద్బుధ్యస్వ | ఇదంవిష్ణుః | హిరణ్యం | పెసలు | విష్ణుః | విష్ణోరరాటమసి |
| బృహస్పతిః | పీతః | ఇంద్రః | ఉత్తర | అష్టాశం | ఆవసథ్య | చంపకం | గాడిక | అశ్వత్థ | బృహస్పతే అతియత్ | ఇంద్రం ప్రణయంతం | శుక్లంవాసః | శనగలు | బ్రహ్మ | బ్రహ్మ జజ్ఞానం |
| శుక్రః | సితః | శచీ | పూర్వ | అర్ధచంద్రాకారం | ఆహవనీయ | మల్లికా | చిత్రౌదన | ఉదుంబర | శుక్రంతే అన్యత్ | గంధద్వారాం | హయః | అలచందలు | ఇంద్రః | ఇంద్ర వోవిశ్వతః |
| శనైశ్చరః | అసితః | ప్రజాపతిః | పశ్చిమ | ధనురాకారం | గార్హపత్య | గిరికర్ణికా | కృసర | శమీ | శన్నోదేవీ | బ్రహ్మ జజ్ఞానం | నీలగౌః | తిలలు | యమః | ఇమం యమప్రస్తరం |
| రాహుః | కృష్ణః | శేషః | నైరుతి | దండాకారం | అన్వాహార్య | కల్హారం | మాషౌదన | దూర్వా | కయా నశ్చిత్ర | శన్నోవి ధత్తాం | ఛాగః | మినుములు | నిర్ఋతికాళీ | యత్తేదేవీ |
| కేతుః | ధూమ్రః | యమః | వాయవ్య | ధ్వజాకారం | గార్హపత్య | [illegible] | కణౌదన | కుశ | కేతుం కృణ్వన్ | యమో దాధార | అయస దణ్డః | ఉలవలు | చిత్రగుప్తః | సచిత్రచిత్రం |

విశేషములు: 1. గ్రహములకు జపము చేయవలెను. 2. జపదశాంశము తర్పణము చేయవలెను. 3. తర్పణదశాంశము హోమము చేయవలెను. 4. (త్రిమధునాఽక్తాభిస్సమిద్భిర్హోమః) పాలు, పంచదార, తేనె త్రిమధువులు. 5. కొన్నిశాఖలవారు ప్రత్యధి దేవతలను కూడా పూజించుచున్నారు. 6. కొందరు కుజస్య - గుహః, రాహోః - కళింగః, ప్రత్యధిదేవతలుగా పూజించుచున్నారు. 7. అధిదేవతా ప్రత్యధిదేవతలను గ్రహములకు దక్షిణోత్తర పార్శ్వములయందు తదాకృతి పీఠములమీదగాని చతురశ్ర పీఠములమీదగాని పూజించవలెను. 8. అన్నిగ్రహములయొక్క దానములకు ప్రతినిధి సువర్ణముగాను యుండవచ్చును. 9. గ్రహములను, అధిదేవతలను, ప్రత్యధిదేవతలను సువర్ణ ప్రతిమలయందుగాని, కూర్చలయందుగాని ఆవాహనము చేయవచ్చును. 10. ఈ గ్రహశాంతిని పురస్కరించుకుని మహర్షులు "అద్భుతశాన్తి"ని ఉపదేశించినారు.

## లగ్న గుణములు

లగ్నమునకు గురు శుక్రాదులలో నొకరు కేంద్రకోణ ఉచ్చస్థాన మిత్రక్షేత్రములలోనున్న గుణము రవి శని కుజాదులు ౩-౬-౧౧ స్థానములయందున్నను గుణము. ఇటులనే గుణములను తెలియదగినది.

## స్వల్పదోషములు - పరిహారములు

దుశ్శకునములు, దుస్స్వప్నములు, ఇంద్రధనుస్సు ధూమకేతువు దుష్టవస్తుదర్శనము దుర్వాక్యశ్రవణము గురుశుక్రుల సమసప్తకము యమకంటకం గుళికదోషం ఖచరయోగం శుభగ్రహవేధ శూన్యతిథులు మొదలగునవి. వీనికి పరిహారములు పై చెప్పిన లగ్నగుణములు, 'హన్త్యేవదోషార్బుదం' అనుటచే శుభులు అర్బుద స్వల్పదోషములను 'హన్త్యాశుదోషాయుతం' అనుటచే పాపులు ఆయుత స్వల్పదోషములను తొలగించుచున్నారు. అని శాస్త్రములు చెప్పుచున్నవి.

## ఏకవింశతి మహాదోషములు

1. పంచాంగశుద్ధిరాహిత్యదోషం
2. సంక్రాన్తిదోషము
3. పాపిషడ్వర్గదోషము
4. కునవాంశదోషము
5. కుజాష్టమదోషము
6. భృగుషట్కదోషము
7. కర్తరీదోషము
8. అష్టమలగ్నదోషము
9. అష్టమచంద్రదోషము
10. షడష్టరిప్ఫచంద్రదోషము
11. సగ్రహచంద్రదోషము
12. దుర్ముహూర్తదోషము
13. భర్జూరిస్థనమాంఘ్రిభదోషము
14. గ్రహణభదోషము
15. ఉత్పాతభదోషము
16. క్రూరయుగ్భదోషము
17. అశుభవిద్ధభదోషము
18. విషయుగ్లగ్నదోషము
19. లగ్నాన్తదోషము
20. గండాన్తదోషము
21. వ్యతీపాతవైధృతిమహాదోషము

ఈ దోషములయొక్క స్వరూపమును శాస్త్రములవల్ల తెలుసుకొనుట యుక్తముగాన వ్రాయబడలేదు.

## లగ్న పుష్కరకాలములు

“ఏకవింశో నవమశ్చైవ జీవాత్మునయః క్రమాత్ । మేషాది మీనపర్యన్తం పుష్కరాంశాః ప్రకీర్తితాః॥”

## గోధూళిలగ్నము

సూర్యోదయ లగ్నమునకు సప్తమలగ్నము గోధూళిలగ్నము. ఇది సర్వశుభకార్యములయందు శుభప్రదము. ఈ లగ్నము పశ్చిమదేశీయులచేత కళింగ దేశీయులచేతను ముఖ్యముగా ఉపయోగించబడుచున్నది.

## అభిజిల్లగ్నము

సూర్యుడుదయించుచున్న లగ్నమునకు నాల్గవలగ్నము అభిజిల్లగ్నము. ఇది సర్వదోషములను నశింపచేయును. సర్వదేశములయందును సర్వవర్ణములయందును ఉపనయనాతిరిక్తములగు సర్వశుభకర్మల యందును సర్వకార్యముల యందును ప్రశస్తమైనది. అని మహర్షులు చెప్పుచున్నారు. దైవజ్ఞులు నిశ్చయించెడి సుముహూర్తములకు లగ్నబల సంపదచే స్వల్పదోషములు నశించినను మహాదోషములు తొలగుటనుగూర్చి చెప్పుటలేదు. ఈ అభిజిల్లగ్నమును గూర్చి శాస్త్రము “అశేషదోషాపహరం” అని దోషవిభేదము లేకనే సర్వదోషములను నశింపచేయును అని చెప్పుచున్నది. గాన

దైవజ్ఞభారము వహించలేనివారు ఈ అభిజిల్లగ్నమును సర్వకార్యములయందును ఆశ్రయించుట మంచిది. ఈ లగ్నము మన పూర్వులంగీకరించినదే గాన అభిజిల్లగ్నము శుభప్రదం.

## శుద్ధి విశేషములు

ప్రవేశే ద్వాదశే శుద్ధిః యుద్ధేచైకాదశే తథా ప్రాశనే దశమేశుద్ధిః నవమేచౌలకర్మణి
ఉపనాయేష్టమే శుద్ధిః వివాహే సప్తమే తథా నవమస్త్రైవ షట్ఛుద్ధిః ప్రయాణేపంచమే తథా
విద్యారంభే చతుశ్శుద్ధిః ఔషధే చ తృతీయకే ద్విశుద్ధిర్నామకరణే లగ్నశుద్ధిస్తుసంగమే

వివాహలగ్న విశేషములు : వివాహలగ్నమునకు పై చెప్పిన సప్తమశుద్ధిలేని యెడల జామిత్ర దోషము కలుగును. అనగా ఆ స్థానమునందు రవి, చంద్ర, కుజ, బుధ, గురు, శుక్రులలో నొక్కరున్న క్రమంగా వైధవ్యమును, సాపత్న్యమును, (పవలిని) మరణమును, పుత్రహానిని, నాశమును, రోగమును, స్త్రీకి కలుగజేయుదురు. శని, రాహు, కేతువులున్న క్రమముగా దంపతులకు మరణము బంధనం ఆపదలు కలుగచేయుదురు. అని కొందరు సమయవేత్తలు చెప్పుచున్నారు. కొందరు శుభగ్రహములున్న దోషము లేదని చెప్పుచున్నారు.

ఉపనయన లగ్నవిశేషములు : లగ్నమునకు 1-4-7-10 స్థానములయందు క్రూరగ్రహములు 1 రవి, 2 కుజుడు, 3 శని, 4 రాహువు, 5 కేతువు ఉండకూడదు. రవి యున్న స్వజిత దోషము వటువును తండ్రిని హరించును. కుజుడున్న కూజితదోషము తల్లిని హరించును. శనియున్న రుధిరదోషము ఉపనీతుని కులమును హరించును. రాహువున్న ఉగ్రదోషము వటువును హరించును. 1 కేతువున్న రంధ్రదోషము తండ్రిని హరించును. గాన ఇట్టి దోషములు లేక లగ్నగుణ సంపద కలిగి మహాదోషశూన్యమగు ముహూర్తమును నిశ్చయించుట దైవజ్ఞుని పూర్ణవిజ్ఞాన సాధ్యము చిరకాల సాధ్యముగా తెలియవలెను.

## శాస్త్ర ప్రబోధము

ఉద్వాహాదిషుచైకవింశతి మహాదోషాన్విసృజ్యేతరాన్ స్వల్పాన్ దోషగణాన్ గుణాంశ్చగణితాన్ నిశ్చిత్యశాస్త్రాత్స్ఫుటం లగ్నం యత్ర గణాధికం చ సకలైర్గ్రాహ్యం న దోషాధికం బ్రహ్మాపాపరిహర్తుమత్ర సకలాన్ దోషాన్సమర్థ న హి".

తా॥ వివాహాది శుభలగ్నములయందు ఏకవింశతి మహాదోషాని రక్తములగు స్వల్పదోషములను లగ్నగుణములను శాస్త్రముచే నిర్ణయించి దోషాధిక్యములేక గుణాధిక్యముగల లగ్నమును గ్రహించవలెను. లగ్నమందు సర్వదోషములు నివృత్తిచేయుటకు సృష్టికర్తయే సమర్థుడు కానేరడు. అందుచే దోషశూన్యమగు లగ్నము మృగ్యమని భావము.

## ఉపసంహారము

యావత్స్పందతిలోచనం శుభకరం తత్కోటిభాగో భవేత్ తల్లగ్నేశుభకాల ఏవ సతతం బ్రహ్మానజానాతితం।
అన్యేకింపునరేవ కర్తురధతత్కాలశ్శుభోవాఽశుభః పూర్వాదృష్టవశాద్భవేత్సమయవిత్తత్సాక్షిమాత్రంసదా'।

తా॥ కనురెప్పపాటు కాలములో కోట్యంశ కాలము లగ్నములో శుభకాలము అది చిత్ర విచిత్ర నిర్మాణ చతురుండగు విధాతకు గూడా తెలియ సాధ్యముకాదు, అట్టి సూక్ష్మకాలమును మానవుడెట్లు తెలియగలడు. జన్మాంతరీయాదృష్టము వలననే అతిసూక్ష్మమగు శుభకాలము సంప్రాప్తమగును. అది దైవాధీనము. దైవజ్ఞుడు లగ్నమునకు సాక్షిమాత్రుడే కాని లగ్నప్రధాత కానేరడు అందువలన అఖిల చరాచర సృష్టి కర్తయు ఆశ్రితవాత్సల్యైకజలధియునై శేషపర్వతమున

వేంచేసియున్న శ్రీశ్రీనివాస పరదైవముయొక్క అనుగ్రహముమీద నాధారపడియున్న ఆ సుముహూర్త కాలమును పొందుటకు మానవుడు ఆ మహాప్రభువు యొక్క అనుగ్రహమునకు ఎదురుచూచుటయే ముఖ్యకర్తవ్యమని సమయవేత్తలు వక్కాణించుచున్నారు.

హైమోర్ధ్వపుండ్రమజహన్మకుటం సునాసం మన్దస్మితం మకరకుణ్డలచారుగణ్డమ్ ।
బిమ్బాధరం బహులదీర్ఘ కృపాకటాక్షం శ్రీవేఙ్కటేశ మజమాత్మవిభావయేఽహమ్ ।

శ్రీలక్ష్మీవేంకటేశార్పణమస్తు



# శ్రీ ధాత్రునామ సంవత్సర చైత్రమాసః ఉత్తరాయణం
## వసన్తఋతుః, కల్యబ్దాః ౫౧౯౭ శాలిశకాబ్దాః ౧౯౧౮ ఇంగ్లీష్ 1996

| | | | |
|---|---|---|---|
| రవంశు బుధరా | శు | | |
| - | మాసాదిచక్రం | | — |
| గు | | | రా |

| ఇంగ్లీషు | అరవం | గ్రహ గతులు | |
|---|---|---|---|
| 20 మార్చి 1996 | ౭ | రకు | బుధ. శుక్ల. ప్రతిపత్ ౨౨-౪౨ ప.గం. 3-25 ఉ. భా. ౧౫-౪౫ ప.గం. 12-38 శుక్లం ౪-౧౫ బ్రాహ్మం ౫౪-౫౩ బవ ౨౨-౪౨ అహః ౨౯-౫౬ అమృ ౪-౩ రా. వ. 12-33 ల 2-8 ఉ.భా. ౨ రవిః ౪౮.౩౦ ఉ. భా. ౧ కుజః ౫౫.౨౦ ఉగాది ఆస్థానం, చాంద్ర సంవత్సరాది, వసన్త నవరాత్ర ప్రా॥ తిరుమల శ్రీవారి పవిత్రోత్సవారంభము, వింబ కుసుమభక్షణం, యుగః చంద్రోదయము, దక్షిణ శృంగం సమార్ఘం, అవాధ్యాయః, భోగ్యం ౩.౨౦ |
| 21 | ౮ | అయు బుశు | గురు. విదియ ౨౦-౪౩ ప.గం. 2-37 రేవతి ౧౫-౧౭ ప.గం. 12-26 ఐంద్రం ౫౫-౨౪ కౌల ౨౦-౪౩ అహః ౨౯-౫౮ అమృ ౯-౧౯ పునరమృ ౫౭-౨౨ త్యాజ్యాభావః. మేషాయనం ౪౮-౧౭ పూ.భా. ౪ మీనే. వీనే బుధః ౩-౧౧ భరణీ ౪ శుక్రః ౫౧-౧౫. మత్స్యజయన్తి. భో ౩.౧౨. |
| 22 | ౯ | బు | శుక్ర. తదియ ౨౦-౦ ప.గం. 2-18 అశ్విని ౧౬-౫ ప.గం. 12-44 వైధృతి ౫౨-౩౫ గర ౨౦-౦ అహః ౩౦-౦ ఉ.వ. 8-41 ల 10-20 రా.వ. 10-41 ల 12-20 ఉ.భా. ౧ బుధ ౪౮-౧. ౧౯౧౮ శాలిశకవత్సరాది, శ్రీ కోదండ రామస్వామివారి గరుడోత్సవం. భో. ౩-౪. |
| 23 | ౧౦ | | శని. చవితి ౨౦-౪౭ ప.గం. 2-38 భరణి ౧౮.౯ ప.గం. 1-34 విష్కం ౫-౬ భద్ర ౨౦-౪౭ అహః ౩౦-౨ అమృ ౫-౪౪ రా.వ. 2-13 ల 3-54. భో. ౨-౫౫ |
| 24 | ౧౧ (వాసంతిక) | రబు | ఆది. పంచమి ౨౨-౨౨ ప.గం. 3-15 కృత్తిక ౨౧-౨౬ ప.గం 2-52 ప్రీతి ౫౦-౨ బాలవ ౨౨-౨౨ అహః ౩౦-౪ అమృ ౧౫-౬ త్యాజ్యాభావః ఉ.భా. ౩ రవి ౧౦-౩ ఉ.భా. ౨ బుధః ౩౨-౨౨. భో. ౨-౪౭ |
| 25 | ౧౨ | కుశు | సోమ. షష్ఠి ౨౫-౨౩ ప.గం. 4-26 రోహిణి ౨౫-౫౦ పా.గం. 4-37 ఆయు ౫౦-౨ తై ౨౫-౨౪ అహః ౩౦-౬ ఉ.వ. 8-2 ల 9-45 రా.వ. 10-42 ల 12-26 అమృ ౧౭-౧౫ ఉ.భా. ౨ కుజః ౧౧-౪౭ కృత్తిక ౧ శుక్రః ౨-౫౨. తిరుపతి శ్రీ కోదండ రామస్వామి వారి రథోత్సవము, నాగులాపురం శ్రీ వే.నా. స్వామి వారి సూర్యపేవా సందర్భమున తెప్పోత్సవ ప్రారంభము. భో. ౨-౩౯ |
| 26 | ౧౩ | బు | మంగళ. సప్తమి ౨౯-౨౬ పా.గం. 6-04 మృగశిర ౩౧-౬ పా.గం. 6-44 సౌభా ౫౧-౦ వణి ౨౯-౨౬ అహః ౩౦-౮ తె.వ. 4-1 ల 5-47 అమృ ౨-౧౦ ఉ.భా. ౩ బుధః ౩-౩౨. తిరుపతి శ్రీకోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవ అబ్యుథము, ధ్వజావరోహణము. భో. ౨-౩౦ |
| 27 | ౧౪ | రబు | బుధ. అష్టమి ౩౪-౧౨ రా.గం: 7-59 ఆర్ద్ర ౩౭-౨౫ రా.గం. 9-14 శోభ ౫౨-౧౬ విష్టి ౧-౫౦ అహః ౩౦-౧౦ త్యాజ్యాభావః అమృ ౯-౩౭ ఉ.భా. ౪ రవిః ౩౦-౫౨ ఉ.భా. ౪ బుధః ౫౩-౩౫. నాగులాపురం శ్రీ వే.నా. స్వామివారి సూర్యపేవా సందర్భమున తెప్పోత్సవం సమాప్తి, శాలవాచ్చియార్ ఉత్సవారంభం. భో ౨-౨౩. |
| 28 | ౧౫ | శు | గురు. నవమి ౩౯-౩౭ రా.గం. 10-6 పునర్వసు ౪౪-౪ రా.గం. 11-53 అతి ౫౩-౫౬ బాల ౬-౫౮ అహః ౩౦-౧౨ ప.వ. 10-33 ల 12-20 అమృ ౩౭-౨౪ కృత్తికా౨ వృషభే స్వ. శుక్రః ౧౯-౨. శ్రీరామనవమి, ఆస్థానము. భో. ౨-౧౫ |
| 29 | ౧౬ | కుబు | శుక్ర. దశమి ౪౪-౩౬ రా.గం. 12-05 పుష్యమి ౫౦-౩౩ రా.గం. 2-28 సుకర్మ ౫౫-౨౧ తైతుల ౧౨-౬ అహః ౩౦-౧౪ ఉ.వ. 8-44 ల 10-31 అమృ ౩౨-౪౯ ఉ.భా. ౩ కుజః ౨౮-౧ రేవతి ౧ బుధః ౩౨-౮. ధర్మరాజ దశమీ, శ్రీరామ పట్టాభిషేకము. భో. ౨-౬ |
| 30 | ౧౭ | ర | శని. ఏకాదశి ౪౯-౪౪ రా.గం. ౨-౭ ఆశ్లేష ౫౬-౪౪ తె.గం. 4-55 ధృతి ౫౬-33 వణి ౧౭-౧౦ అహః ౩౦-౧౬ పా.వ. 4-34 ల 6-10 అమృ ౫౨-౧౯ రేవతీ ౧ రవిః ౫౪-౫. సర్వేషాంఏక. భో ౧-౫౮ |
| 31 | ౧౮ | బుశు | ఆది. ద్వాదశి ౫౩-౫౩ రా.గం. 3-47 మఖ ౬౦-౦ పూర్తి శూలం ౫౭-౪ బవ ౨౧-౪౮ అహః ౩౦-౧౮ పా.వ. 5-52 ల 7-36 అమృ ౫౫-౧౬ రేవతీ ౨ బుధః ౯-౨౨ కృత్తికా ౩ శుక్రః ౪౦-౫౩. తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి బుగ్గోత్సవ ప్రారంభం. శ్రీవారి వసంతోత్సవం ప్రారంభం. భో. ౧-౫౦ |
| 1 ఏప్రిల్ 1996 | ౧౯ | బు | సోమ. త్రయోదశి ౫౬-౪౫ తె.గం. 4-55 మఖ ౧-౪౬ ఉ.గం. 6-55 గండం ౫౬-౩౯ కౌల ౨౫-౧౯ అహః ౩౦-౨౦ ప.వ. 3-28 ల 5-11 అమృ ౪౮.౪౯ రేవతీ ౩ బుధః ౪౭-౩౪. శ్రీవారి సువర్ణ రథోత్సవం, అనంగ ౧౩శీ. భో. ౧-౪౨. |
| 2 | ౨౦ | కు | మంగళ. చతుర్దశి ౫౮-౩౫ తె.గం. 5-38 పుబ్బ ౫-౫౪ ఉ.గం. 8-34 వృద్ధి ౫౪-౩౦ గర ౨౭-౩౯ అహః ౩౦-౨౨ పా.వ. 4-8 ల 5-49 అమృ ౫౦-౪ ఉ.భా. ౪ కుజః ౪౫-౨౯ రవే. కేవే ౬ ఈ. తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి బుగ్గోత్సవ సమాప్తి, శాలవాచ్చియార్ శాత్తుమొర, శ్రీ గో.రా. స్వామివారి సంగుమ్మత్తరం, తిరుమల శ్రీవారి వసంతోత్సవ సమాప్తి. భో. ౧-౩౪. |
| 3 | ౨౧ | రబు గ్రహణం | బుధ. ◯ పూర్ణిమ ౫౮-౫౨ తె.గం. 5-44 ఉత్తర ౮-౫౭ ఉ.గం. 9-47 ధ్రువం ౫౨-౫౬ విష్టి ౨౮-౪౩ అహః ౩౦-౨౪ రా.వ. 6-24 ల 8-03 అమృ ౫౫-౧౩ రేవతీ ౨ రవిః ౧౭-౧౦ రేవతీ ౪ బుధః ౨౪.౩౬ రవే, కేవే ౯ ప. రాక్రాం కువే. శవే ౯ ఈ. , తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామివారి పొన్నకాల్వ ఉత్సవము, పూలంగి సేవ, తుంబురు తీర్థముక్కోటి, అన్వాధానం, చంద్రగ్రహణము. పీఠిక చూడుడు. భో. ౧-౨౬. |

ఏప్రిల్ 1996

| | | | |
|---|---|---|---|
| 4 | ౨౨ ఫాల్గుణం (మీనమాసః) | శు | గురు. బ. పాడ్యమి ౫౮-౫ తె.గం. 5-24 హస్త ౧౦-౩౯ ఉ.గం. 10-26 వ్యాఘా ౪౯-౩౪ బాలవ ౨౮-౨౭ అహః ౩౦-౨౬ రా.వ. 6-29 ల 8-06 అమృ ౫౮-౦ కృత్తికా ౪ శుక్రః ౬-౪౫ యోగః. శ్లో. ౧-౧౭ |
| 5 | ౨౩ | బు | శుక్ర. విదియ ౫౫-౩౮ తె.గం. 4-25 చిత్త ౧౧-౨ ఉ.గం. 10-34 హర్ష ౪౫-౦ తైతుల ౨౬-౫౧ అహః ౩౦-౨౮ పా.వ. 4-07 ల 5-42 అమృ ౪౮-౩౮ అశ్విని ౧ మేషే శు. బుధః ౧-౪౫ శ్లో. ౧-౯ |
| 6 | ౨౪ | రబు | శని. తదియ ౫౨-౩౧ రా.గం. 3-9 స్వాతి ౧౦-౨౪ ఉ.గం. 10-18 వజ్రం ౩౯-౫౪ వణి ౨౪-౪ అహః ౩౦-౩౧ పా.వ. 3-45 ల 5-18 అమృ ౪౭-౨౦ రేవతీ ౩ రవిః ౫౫-౫౧ అశ్విని ౨ బుధః ౪౦-౩. శ్లో. ౧-౧. |
| 7 | ౨౫ | కుశు | ఆది. చవితి ౪౮-౧౧ రా.గం. 1-24 విశాఖ ౮-౪౨ ఉ.గం. 9-17 సిద్ధి ౩౩-౪౨ బవ ౨౦-౨౧ అహః ౩౦-౩౩ వ.వ. 1-27 ల 2-59 అమృ ౪౧-౨౨ రేవతీ ౧ కుజః ౩-౩౮ రోహిణి ౧ శుక్రః ౩౯-౧౫. శ్లో. ౦-౫౩. |
| 8 | ౨౬ | బు | సోమ. పంచమి ౪౩-౧౮ రా.గం. 11-27 అనూరాధ ౬-౧౦ ఉ.గం. 8-36 వ్యతీ ౨౭-౧౨ కౌల ౧౫-౪౪ అహః ౩౦-౩౫ వ.వ. 1-54 ల 3-25 అమృ ౪౨-౭ అశ్విని ౩ బుధః ౨౦-౦. శ్లో. ౦-౪౫. |
| 9 | ౨౭ | రాకే | మంగళ. షష్ఠి ౩౭-౪౪ రా.గం. 9-13 జ్యేష్ఠ ౨-౫౬ ఉ.గం. 7-18 మూల ౫౬-౫౬ తె.గం. 6-04 వరీ ౨౦-౩ గర ౧౦-౩౧ అహః ౩౦-౩౭ వ.వ. 2-54 ల 4-25 తె.వ. 4-32 ల 6-4 అమృ ౪౪-౪౧ హస్త ౪ రాహుః రేవతీ ౨ కేతుః ౫౮-౨౯. శ్లో. ౦-౩౭. |
| 10 | ౨౮ | రబు | బుధ. సప్తమి ౩౧-౫౨ రా.గం. 6-54 పూ.షా. ౫౫-౫౦ తె.గం. 4-27 పరి ౧౨-౪౦ విష్టి ౪-౫౧ అహః ౩౦-౩౯ వ.వ. 3-01 ల 4-31 అమృ ౪౪-౪౦ రేవతీ ౪ రవిః ౪-౭ అశ్విని ౪ బుధః ౧౩-౧౫ ప్రదోషః. శ్లో. ౦-౨౮. |
| 11 | ౨౯ | కుబు శుశ | గురు. అష్టమి ౨౫-౫౧ పా.గం. 4-26 ఉ.షా. ౫౦-౫౬ రా.గం. 2-28 శివం ౫-౦ సిద్ధం. ౫౨-౧౦ కౌల ౨౫-౫౧ అహః ౩౦-౪౦ వ.వ. 11-47 ల 1-15 అమృ ౩౬-౧౪ రేవతీ ౨ కుజః ౨౫-౫౩ భరణి ౧ బుధః ౫౦-౪౧ రోహిణి ౨ శుక్రః ౧౭-౪౫ ఉ.భా. ౨ శనిః ౧౫-౩౯. శ్లో. ౦-౨౦. |
| 12 | ౩౦ | | శుక్ర. నవమి ౧౯-౪౮ వ.గం. 2-01 శ్రవణ ౪౬-౪౯ రా.గం. 12-49 సాధ్యం ౪౯-౨౮ గర ౧౯-౪౮ అహః ౩౦-౪౨ ఉ.వ. 6-12 ల 7-42 తె.వ. 4-33 ల 6-04 అమృ ౨౨-౩౬ తిథి (౯+౧౦) ద్వయము. శ్లో. ౦-౧౨. |
| 13 | ౧ | రబు | శని. దశమి ౧౪-౨ వ.గం. 11-42 ధనిష్ఠ ౪౩-౧౦ రా.గం. 11-21 శుభం ౪౨-౮ భద్ర ౧౪-౨ అహః ౩౦-౪౪ త్యాజ్యాభావః, అమృ ౧౮-౪౫ అశ్విని ౧ మేషే ప్రవే రవిః ౨౮-౧౫ భరణి ౨ బుధః ౪౪-౨ అస్మిద్దినే మేష సం. ప్ర విషువత్పుణ్య కాలః సమాప్తః, ఏకాదశి తిథిః. శ్లో. ౦-౦౪. |
| 14 | ౨ | | ఆది. ఏకాదశి ౮-౩౯ ఉ.గం. 9-32 శతభిషం ౩౯-౫౦ రా.గం. 10-0 శుక్లం ౩౫-౯ బాల ౮-౩౯ అహః ౩౦-౪౬ ఉ.వ. 6-8 ల 7-39 తె.వ. 4-07 ల 5-39 అమృ ౨౨-౪౯. సర్వైకాదశి, శ్రీ భాష్యకారుల ఉత్సవారంభము. మేష శ్లో. ౪-౨౪. |
| 15 | ౩ చైత్రం (మేషమాసః) | కుబుశు | సోమ. ద్వాదశి ౩-౫౨ ఉ.గం. 7-36 ఏష్యా ౫౫-౫౯ తె.గం. 5-59 పూ.భా. ౩౭-౨౩ రా.గం. 9-0 బ్రాహ్మం ౨౮-౫౨ తై ౩-౫౨ గర ౨౮-౮ అహః ౩౦-౪౮ త్యాజ్యాభావః అమృ ౧౮-౧౨ రేవతీ ౩ కుజః ౪౧-౪౦ భరణి ౩ బుధః ౪౫-౨౯ రోహిణి ౩ శుక్రః ౭-౨ శ్లో. ౪-౧౫. |
| 16 | ౪ | రగు | మంగళ. చతుర్దశి ౫౬-౨౧ తె.గం. 4-35 ఉ.భా. ౩౫-౪౦ రా.గం. 8-18 ఐంద్రం ౨౩-౯ భద్ర ౨౮-౬ అహః ౩౦-౫౦ ఉ.వ. 6-19 ల 7-52 అమృ ౨౪-౧ అశ్విని ౨ రవిః ౫౨-౨౪ పూ.షా. ౪ గురుః ౧౮-౩౯. కృష్ణాంగారకచతుర్దశి, మాసశివరాత్రి. శ్లో. ౪-౬. |
| 17 | ౫ | బు | బుధ. ● అమావాస్య ౫౪-౨౬ తె.గం. 3-48 రేవతీ ౩౫-౪ రా.గం. 8-03 వైధృతి ౧౮-౧౯ చతు ౨౫-౨౪ అహః ౩౦-౫౧ ఉ.వ. 8-10 ల 9-45 అమృ ౨౯-౮ భరణి ౪ బుధః ౫౮-౪౭ సర్వత్రావ్యా పిం.పి. యుణ్ణః దర్శం ౩౫ ఘ. శ్లో. ౩-౫౮. |

| ఇంగ్లీషు | అరవం | గ్రహ గతులు | శ్రీధాతృనామ సంవత్సర వైశాఖమాసః ఉత్తరాయణం<br>వసన్తఋతుః, శాలిశకాబ్దాః ౧౯౧౮ కల్యబ్దాః ౫౦౯౭ ఇంగ్లీష్ 1996 |
|---|---|---|---|
| 18 | ౬ | | గురు. శుక్ల. పాడ్యమి. ౫౩-౩౪ రా.గం. 3-26 అశ్విని ౩౫-౩౪ రా.గం.8-15 విష్కం ౧౪-౨౩ కింస్తు ౨౪-౦ అహః ౩౦-౫౨ పా.వ. 4-12 ల 5-53 అమృ ౧౭-౨౫ ర్కాం ౩౬ ప. యోగు. భో. ౩-౪౯. |
| 19 | ౭ | శు | శుక్ర. విదియ ౫౪-౧౫ రా.గం. 3-43 భరణి ౩౭-౨౪ రా.గం. 8-58 ప్రీతి ౧౧-౨౬ బాలవ ౨౩-౫౪ అహః ౩౦-౫౩ ఉ.వ. 6-07 ల 7-46 అమృ ౨౫-౨ రోహిణి ౪ శుక్రః ౧౧-౧౩. చంద్రదర్శనం, దక్షిణ శృంగం తూన్నత్యం. భో. ౩-౪౧ |
| 20 | ౮ | రకుబు | శని. తదియ ౫౫-౫౪ తె.గం. 4-21 కృత్తిక ౪౦-౨౧ రా.గం. 10-8 ఆయు ౯-౨౭ తై ౨౫.౫ అహః ౩౦.౫౫ ఉ.వ. 9-32 ల 11-13 అశ్విని ౩ రవిః ౧౭-౪౧ రేవతి ౪ కుజః ౭-౫౧ కృత్తికా ౧ బుధః ౩౧-౪౫. శ్రీ పరశురామ జయన్తి, అక్షతృతీయా. భో. ౩-౩౨. |
| 21 | ౯ | | ఆది. చవితి ౫౮-౪౯ తె.గం. 5-31 రోహిణి ౪౪-౨౮ రా.గం. 11-47 సౌభా ౮-౨౧ వణి ౨౭-౨౨ అహః ౩౦-౫౬ ప.వ. 3-13 ల 4-55 అమృ ౩౬-౦. భో. ౩-౨౪ |
| 22 | ౧౦ | | సోమ. పంచమి ౬౦-౦ పూర్తి. మృగశిర ౪౯-౩౮ రా.గం. 1-50 శోభ ౮-౧౧ బవ ౩౦-౫౨ అహః ౩౦-౫౮ ఉ.వ. 5-51 ల 7-35 అమృ ౨౫-౪౪. శ్రీ శంకర జయన్తి. భో. ౩-౧౫. |
| 23 (మే 1996) | ౧౧ | రబుశు | మంగళ. పంచమి ౨-౫౬ ఉ.గం. 7-8 ఆర్ద్రా ౫౫-౪౩ తె.గం. 4-15 అతి ౮-౫౫ [illegible] ౨-౫౬ అహః ౩౧-౦ ప.వ. 11-4 ల 12-50 అమృ ౨౫-౧౧ అశ్విని ౪ రవిః ౪౩.౪ కృత్తికా ౨ వృషషే మి. బుధః ౩౭-౪౯ మృగ ౧ శుక్రః ౩౩-౦. శ్రీ [illegible]కారుల శాత్తుమొర, శ్రీమధుర కవి యాళ్వారు ఉత్సవారంభం. భో. ౩-౭. |
| 24 | ౧౨ | కు | బుధ. షష్ఠి ౭-౪౧ ఉ.గం. 9-01 పునర్వసు ౬౦-౦పూర్తి సుకర్మ ౧౦-౭ తై ౭-౪౧ అహః ౩౧-౨ పా.వ. 5-32 ల 7-18 అమృ ౫౫-౩౩ అశ్విని ౧ మేషే ప్ర. కుజః ౩౧-౨౭. శ్రీరామజయన్తి, మొదలియాండాన్ వర్ష తి.న. భో. ౨-౫౮. |
| 25 | ౧౩ | | గురు. సప్తమి ౧౨-౫౧ ఉ.గం. 11-0 పునర్వసు ౨-౧౨ ఉ.గం. 6-49 ధృతి ౧౧-౪౧ వణి ౧౨-౫౧ అహః ౩౧-౪ పా.వ. 3-41 ల 5-27 అమృ ౫౧-౦ అష్టమీ తిథిః. భో. ౨-౫౦. |
| 26 | ౧౪ | | శుక్ర. అష్టమి ౧౭-౫౪ ప.గం. 1-06 పుష్యమి ౮-౪౪ ఉ.గం. 9-26 శూలం ౧౩-౧౩ బవ ౧౭-౫౪ అహః ౩౧-౬ రా.వ. 11-33 ల 1-19 అమృతాభావః నవమీ తిథిః. భో. ౨-౪౧. |
| 27 | ౧౫ | ర | శని. నవమి ౨౨-౩౬ ప.గం. 2-59 ఆశ్లేష ౧౪-౫౫ ప.గం. 11-54 గండం ౧౪-౨౯ కౌల ౨౨-౩౬ అహః ౩౧-౮ రా.వ. 12-58 ల 2-43 అమృ ౧౦-౩౦ భరణి ౧ రవిః ౯-౬ తూన్యాతిథిః, భరణి కార్తె, తిరుమలలో శ్రీ పద్మావతీ శ్రీనివాసుల పరిణయం ప్రా॥ భో. ౨-౩౩. |
| 28 | ౧౬ | కుబుశు | ఆది. దశమి ౨౬-౩౦ పా.గం. 4-31 మఘ ౨౦-౧౪ ప.గం. 2-04 వృద్ధి ౧౫-౮ గర ౨౬-౩౦ అహః ౩౧-౧౦ రా.వ. 10-40 ల 12-23 అమృ ౧౩-౪౯ అశ్విని ౨ కుజః ౫౫-౦ కృత్తికా ౩ బుధః ౯-౧౪ మృగ ౨ శుక్రః ౨౩-౩౧. తిరుమలలో శ్రీ పద్మావతీ శ్రీనివాసుల పరిణయమహోత్సవము. భో. ౨-౨౪. |
| 29 | ౧౭ | | సోమ. ఏకాదశి ౨౯-౨౪ పా.గం. 5-41 పుబ్బ ౨౪-౫౩ ప.గం. 3-53 ధ్రువం ౧౫-౪ భద్ర ౨౯-౨౪ అహః ౩౧-౧౦ రా.వ. 11-27 ల 1-08 అమృ ౭-౪౧. మత్త్రయగంగి, తిరుమలలో శ్రీ పద్మావతీ శ్రీనివాసుల పరిణయ సమాప్తి. భో. ౨-౧౫. |
| 30 | ౧౮ | ర | మంగళ. ద్వాదశి ౩౦-౫౨ పా.గం. 6-19 ఉత్తర ౨౮-౧౦ పా.గం. 5-11 వ్యాఘా ౧౪-౨ బాల ౩౦-౫౨ అహః ౩౧-౧౧ రా.వ. 1-52 ల 3-31 అమృ ౯-౧౧ భరణి ౨ రవిః ౨౫-౧౯ భో. ౨-౭. |
| 1 | ౧౯ | | బుధ. త్రయోదశి ౩౧-౨౨ పా.గం. 6-28 హస్త ౩౦-౧౭ పా.గం. 6-02 హర్ష ౧౨-౩ తై ౩౧-౨౨ అహః ౩౧-౧౩ రా.వ. 2-8 ల 3-45 అమృ ౧౪-౪౫. నాగులాపురం శ్రీ వే.నా. స్వామివారి బ్రహ్మోత్సవ అంకురార్పణం, మేడే. భో. ౧-౫౮. |
| 2 (జూన్ 1996) | ౨౦ | | గురు. చతుర్దశి ౩౦-౨౩ పా.గం. 6-03 చిత్ర ౩౧-౦౧ పా.గం. 6-18 వజ్రం ౯-౦ వణి ౩౦-౨౩ అహః ౩౧-౧౫ రా.వ. 11-53 ల 1-29 అమృ ౧౪-౪౮. శ్రీమధుర కవి ఆళ్వార్ శాత్తుమొర, నాగులాపురం శ్రీ వే.నా. స్వామివారి బ్రహ్మోత్సవ ప్రా॥ ధ్వజారోహణము, శ్రీనృసింహ జయంతి. భో. ౧-౫౦. |
| 3 | ౨౧ | కు | శుక్ర. ○ పూర్ణిమ ౨౮-౧౬ పా.గం. 5-12 స్వాతి ౩౦-౪౧ పా.గం. 6-10 సిద్ధి ౫-౧ బవ ౨౮-౧౬ అహః ౩౧-౧౬ రా.వ. 11-38 ల 1-12 అమృ ౮-౪౮ అశ్విని ౩ కుజః ౨౦-౨౧. శ్రీ కూర్మ జయంతి, అన్వాధానం. భో. ౧-౪౧. |

| | | | |
|---|---|---|---|
| కు శ కే | ర చం బు శు | | |
| — | మాసాదిచక్రం | | — |
| గు | | | రా |

| | | | |
|---|---|---|---|
| 4 | ౨౨ | రజుతు | శని. బ. ప్రతిపత్ ౨౫-౩ పా.గం. 3-54 విశాఖ ౨౭-౧౫ పా.గం. 5-35 వృద్ధి ౦-౯ వణి ౫౪-౨౯ కౌల ౨౫-౩ అహః ౩౧-౧౮ రా.వ. 9-26 ల 10-58 అమృ ౭-౪౮ భరణీ ౩ రవిః ౨-౦ బుధవక్రారంభః ౫౫-౩ వక్రారంభకాలేబుధః ౧-౪-౫౦-౩౦ మృగ ౩ మిధునే శుక్రః ౬-౪౨. దొడ్డ కర్తరీ, శ్రీ అన్నమాచార్య జయంతీ, యాగః. ళ్ళో. ౧-౩౩. |
| 5 | ౨౩ | గు | ఆది. విదియ ౨౦-౫౩ ప.గం. 2-14 అనూరాధ ౨౬-౫౪ పా.గం. 4-38 వరి ౪౮-౧౫ గర ౨౦-౫౩ అహః ౩౧-౧౯ రా.వ. 9-57 ల 11-28 అమృ ౧-౫౫ తిథి (౧+౩) ద్వయము. గురు వక్ర ప్రా ౫౬-౩ వక్రారంభ కాలే గురుః ౮-౨౩-౫౧-౦. శ్రీ పరాశరభట్టర్ వర్ష తి.న. ళ్ళో. ౧-౨౪. |
| 6 | ౨౪ | | సోమ. తదియ ౨౬-౦ ప.గం. 12-16 జ్యేష్ఠ ౨౩-౪౮ ప.గం. 3-24 శివం ౪౧-౧౨ భద్ర ౧౬-౦ అహః ౩౧-౨౦ రా.వ. 10-55 ల 12-25 పవిత్ర తిథిః. నాగులాపురం శ్రీ వే.నా. స్వామివారి గరుడోత్సవము. ళ్ళో. ౧-౧౬. |
| 7 | ౨౫ | రకు | మంగళ. చవితి ౧౧-౨౯ ఉ.గం. 10-03 మూల ౨౦-౧౧ ప.గం. 1-56 సిద్ధం ౩౩-౫౩ బాలవ ౧౧-౨౯ అహః ౩౧-౨౨ ప.వ. 12-26 ల 1-56 రా.వ. 10-54 ల 12-24 అమృ ౫-౯ భరణీ ౪ రవిః ౨౯-౯ అశ్విని ౪ కుజః ౪౮-౧౪. తిరుపతి గంగజాతర ప్రా ళ్ళో. ౧-౭. |
| 8 | ౨౬ | | బుధ. పంచమి ౪-౩౨ ఉ.గం. 7-40 ఏష్యా ౫౩-౫౨ తె.గం. 5-13 పూ.షా. ౧౬-౧౧ ప.గం. 12-19 సాధ్యం ౨౬-౧౯ తై ౪-౩౩ గర ౨౬-౫౬ అహః ౩౧-౨౪ రా.వ. 7-47 ల 9-17 అమృ ౫-౦ పునర్వసు ౫౭-౯. ళ్ళో. ౦-౫౯. |
| 9 | (వసంతనవ) ౨౭ | | గురు. షష్ఠమి ౫౩-౨౦ రా.గం. 2-47 ఉ.షా. ౧౨-౨ ఉ.గం. 10-40 శుభం ౧౮-౩౭ విష్టి ౨౫-౨౨ అహః ౩౧-౨౫ ప.వ. 2-24 ల 3-54 అమృ ౪౩-౪౧. నాగులాపురం శ్రీ వే.నా. స్వామివారి రథోత్సవము. ళ్ళో. ౦-౫౦. |
| 10 | ౨౮ | రజు | శుక్ర. సప్తమి ౪౬-౨౨ రా.గం. 12-24 శ్రవణం ౭-౫౪ ఉ.గం. 9-01 శుక్లం ౧౧-౦ బాల ౧౯-౨౧ అహః ౩౧-౨౭ ప.వ. 11-58 ల 1-28 అమృ ౩౯-౪౪ కృత్తికా ౧ రవిః ౫౬-౪౫ కృత్తికా ౨ వక్ర బుధః ౯-౨౭. నాగులాపురం శ్రీ వే.నా. స్వామివారి బ్రహ్మోత్సవ అవభృథము, చక్రస్నానము, ధ్వజావరోహణము. ళ్ళో. ౦-౪౨. |
| 11 | ౨౯ | ౬ | శని. నవమి ౪౧-౨ రా.గం. 10-15 ధనిష్ఠ ౪-౪ ఉ.గం. 7-28 బ్రాహ్మం ౩-౩౭ ఐంద్రం ౫౨-౪౩ తై ౧౩-౪౧ అహః ౩౧-౨౮ ప.వ. 2-15 ల 3-45 అమృ ౪౩-౪౨ ఉ.భా. ౩ శనిః ౪౨-౦. కృత్తిక కార్తె, పెద్ద కర్తరీ. ళ్ళో. ౦-౩౩. |
| 12 | ౩౦ | కుతు | ఆది. దశమి ౩౬-౧ రా.గం. 8-15 శతభిషం ౦-౪౧ ఉ.గం. 6-7 పూ.భా. ౫౭-౩ తె.గం. 4-56 వైధృతి ౫౦-౩౪ వణి ౮-౩౨ అహః ౩౧-౩౦ ప.వ. 12-12 ల 1-43 అమృ ౩౮-౪౩ భరణీ ౧ కుజః ౧౫-౨౮ మృగశిర ౪ శుక్రః ౨౦-౨౨. శ్రీ హనుమజ్జయంతీ. ళ్ళో. ౦-౨౫. |
| (13) | ౩౧ | | సోమ. ఏకాదశి ౩౧-౫౨ రా.గం. 6-33 ఉ.భా. ౫౫-౫౪ తె.గం. 4-07 విష్కం ౪౪-౭ బవ ౩-౫౭ అహః ౩౧-౩౨ ప.వ. 2-12 ల 3-45 అమృ ౪౪-౯. మతత్రయైకాదశీ. ళ్ళో. ౦-౧౬. |
| 14 | ౧ | ౬ | మంగళ. ద్వాదశి ౨౮-౪౨ పా.గం. 5-18 రేవతి ౫౪-౫౬ తె.గం. 3-48 ప్రీతి ౩౯-౧౧ కౌలవ ౦-౧౯ తైతుల ౨౮-౪౨ అహః ౩౧-౩౪ పా.వ. 3-58 ల 5-33 అమృ ౪౯-౦ కృత్తికా ౨ వృషభే పి. రవిః ౨౪-౩౨ అప్నిపైనే వృషభ సంక్రమణము ప్ర. హరివదపుణ్యకాలః కువ్వార్రు, తిరుపతి గంగ జాతర సమాప్తి. ళ్ళో. ౦-౦౭. |
| 15 | (వృషభ మాసః) ౨ | | బుధ. త్రయోదశి ౨౬-౩౨ పా.గం. 4-26 అశ్విని ౫౫-౦ తె.గం. 3-49 ఆయు ౩౪-౫౮ వణి ౨౬-౩౨ అహః ౩౧-౩౫ రా.వ. 11-48 ల 1-24 అమృ ౩౬-౫౮. మాస శివరాత్రి. వృషభ ళ్ళో. ౫-౦౦. |
| 16 | వైశాఖ (వృషభ మాసః) ౩ | కుజు | గురు. చతుర్దశి ౨౫-౩౮ పా.గం. 4-05 భరణీ ౫౬-౩౨ తె.గం. 4-26 సౌ.భా. ౩౧-౫౪ శకు ౨౫-౩౮ అహః ౩౧-౩౬ ప.వ. 1-40 ల 3-18 అమృ ౪౪-౧౩ భరణీ ౨ కుజః ౪౮-౧౬ కృత్తికా ౧ మేషే వక్ర బుధః ౧౨-౩౩ ళ్ళో. ౪-౪౯. |
| 17 | ౪ | ౬ | శుక్ర. ● అమావాస్య ౨౫-౫౭ పా.గం. 4-11 కృత్తిక ౫౯-౨౫ తె.గం. 5-35 శోభ. ౨౧-౪౧ నాగ ౨౫-౩౮ అహః ౩౧-౩౭ పా.వ. 5-0 ల 6-41 అమృ ౫౩-౫ కృత్తికా ౩ రవిః ౫౨-౩౭ అన్వారాధనం పిం.పి. యజ్ఞ ళ్ళో. ౪-౩౯. |

సెల 1998

గురు (శ్రీ ముఖ్ర) జన్మ నక్షత్రం
శుభ దినం నిర్ణయం

# శ్రీ ధాత్రునామ సంవత్సర జ్యేష్ఠమాసః ఉత్తరాయణం
## గ్రీష్మ ఋతుః, కల్యబ్దాః ౫౦౯౭ శాలివాహనశకాబ్దాః ౧౯౧౮ ఇంగ్లీష్ 1996

| శ కే | బు కు | ర వం | శు |
|---|---|---|---|
| — | మాసాదివక్రం | | — |
| గు | | | రా |

| ఇంగ్లీషు | అరవం | గ్రహ గతులు | |
|---|---|---|---|
| 18 | ౫ | | శని. శుక్ల. ప్రతి. ౨౭-౩౫ పా.గం. 4-51 రోహిణి ౬౦-౦ పూర్తి. అతి ౨౮-౩౨ బవ ౨౭-౩౫ అహః ౩౧-౩౮ రా.వ. 10-37 ం 12-19 అమృ ౫౪-౫౩ చంద్రోదయము, సమశృంగం, అర్ఘ్యః, యాగః. శ్లో. ౪-౩౦. |
| 19 | ౬ | | ఆది. విదియ ౩౦-౧౯ పా.గం. 5-57 రోహిణి ౩-౨౩ ఉ.గం.7-10 సుకర్మ ౨౮-౧౮ కౌల ౩౦-౧౯ అహః ౩౧-౩౯ ప.వ. 1-14 ం 2-58 అమృ ౪౪-౩౧. బౌద్ధ జయంతి. శ్లో. ౪-౨౬. |
| 20 | ౭ | శు | సోమ. తదియ ౩౪-౧౦ రా.గం. 7-28 మృగశిర ౮-౨౦ ఉ.గం. 9-8 ధృతి ౨౮-౫౨ తై ౨-౧౫ అహః ౩౧-౪౧ రా.వ. 6-20 ం 8-05 అమృ ౪౬-౪౦ శుక్రవక్రారంభః ౩౫-౧౫ వక్రారంభకాలే శుక్రః ౨-౪-౩౦-౦. శ్లో. ౪-౧౦. |
| 21 | ౮ | రవి | మంగళ. చవితి ౩౮-౩౪ రా.గం. 9-14 ఆర్ద్ర ౧౪-౩ ప.గం. 11-25 శూలం ౨౯-౫౫ వణి ౬-౨౨ అహః ౩౧-౪౨ రా.వ. 12-43 ం 2-29 అమృతఘాతః, కృత్తి ౪ రవిః ౨౧-౨౨ భరణి ౩ కుజః ౧౫-౩౭ ప్రదోషః. శ్లో. ౪-౦౧. |
| 22 | ౯ | | బుధ. పంచమి ౪౩-౫౨ రా.గం. 11-21 పునర్వసు ౨౦-౩౭ ప.గం. 2-03 గండం ౩౧-౪౨ బవ ౧౧-౧౩ అహః ౩౧-౪౩ రా.వ. 10-55 ం 12-41 అమృ ౧౪-౦. శ్రీ నమ్మాళ్వారు ఉత్సవారంభము. శ్లో. ౩-౫౧. |
| 23 | ౧౦ | బుగు | గురు. షష్ఠి ౪౮-౫౭ రా.గం. 1-23 పుష్యమి ౨౭-౧౩ [illegible] 4-41 వృద్ధి ౩౩-౨౨ కౌల ౧౬-౨౫ అహః ౩౧-౪౪ త్యాజ్యాభావః అమృ ౯-౨౩ భరణి ౪ వక్రే బుధః ౫-౫౫ పూ. షా. ౩ వక్రే గురుః ౦-౧. తిరుపతిలో శ్రీ గో.రా.స్వామి బ్రహ్మోత్సవ అంకురార్పణం. శ్లో. ౩-౪౧. |
| 24 మే 1996 | ౧౧ (జ్యేష్ఠ మాసం) | | శుక్ర. సప్తమి ౫౩-౩౮ రా.గం. 3-14 ఆశ్లేష ౩౩-౩౦ రా.గం. 7-11 ధ్రువం ౩౪-౫౪ గర ౨౧-౧౭ అహః ౩౧-౪౫ ఉ.వ. 6-49 ం 8-35 అమృ ౨౯-౫. శ్రీ గో.రా.స్వామి బ్రహ్మోత్సవ ప్రారంభం, ధ్వజారోహణం, రోహిణి కార్తె. శ్లో. ౩-౩౨. |
| 25 | ౧౨ | రవి | శని. అష్టమి ౫౭-౩౬ తె.గం. 4-49 మఖ ౩౯-౧౪ రా.గం. 9-29 వ్యాఘా ౩౫-౫౧ విష్టి ౨౫-౩౭ అహః ౩౧-౪౬ ఉ.వ. 8-20 ం 10-5 అమృ ౩౨-౪౦ రోహిణి ౧ రవిః ౫౦-౧౬ భరణి ౪ కుజః ౪౮-౫౩. శ్లో.౩-౨౨. |
| 26 | ౧౩ | | ఆది. నవమి ౬౦-౦ పూర్తి పుబ్బ ౪౪-౨ రా.గం. 11-24 హర్ష ౩౫-౫౩ బాలవ ౩౧-౫౩ అహః ౩౧-౪౭ ఉ.వ. 6-07 ం 7-51 అమృ ౨౬-౪౫. శ్లో. ౩-౧౨. |
| 27 | ౧౪ | శు | సోమ. నవమి ౦-౯ ఉ.గం. 5-51 ఉత్తర ౪౭-౩౮ రా.గం. 12-50 వజ్రం ౩౫-౬ కౌల ౦-౯ అహః ౩౧-౪౭ ఉ.వ 7-02 ం 8-44 అమృ ౨౮-౩౩ మృగ ౩ వక్రే శుక్రః ౪౯-౧౭. శ్లో. ౩-౩. |
| 28 | ౧౫ | రబు | మంగళ. దశమి ౧-౪౫ ఉ.గం. 6-29 హస్త ౫౦-౧ రా.గం 1-48 సిద్ధి ౩౩-౨౦ గర ౧-౪౫ అహః ౩౧-౪౮ ఉ.వ. 9-34 ం 11-14 అమృ ౩౪-౨౨ రోహిణి ౨ రవిః ౧౯-౦ బుధ వక్రత్యాగః ౫౭-౧౬ వక్రత్యాగకాలే బుధః ౨౫-౫౨-౩౦-౦ కర్తరీ త్యాగము. మెయిన్ వరదరాజస్వామి వర్ష తి.వ. తిరుపతి శ్రీ గో.రా.స్వామి గరుడోత్సవం, అప్పళాయుసుంట, నారాయణవనం, హృషీకేశ్ శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవ అంకురార్పణం, తిరుచానూరు శ్రీ పద్మావతీ తాయార్ల తెప్పోత్సవ ప్రా॥ శ్లో. ౨-౫౩. |
| 29 | ౧౬ | | బుధ. ఏకాదశి ౨-౧ ఉ.గం. 6-36 చిత్త ౫౧-౧ రా.గం 2-12 వృతి ౩౦-౩౨ భద్ర ౨-౧ అహః ౩౧-౪౯ ఉ.వ. 9-56 ం 11-34 అమృ ౩౪-౪౫. మత్స్యజయంతి, అప్పళాయుసుంట, నారాయణవనం, హృషీకేశ్ శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవ ప్రా॥ ధ్వజారోహణం. శ్లో. ౨-౪౩. |
| 30 | ౧౭ | కు | గురు. ద్వాదశి ౧-౭ ఉ.గం. 6-14 విష్కం ౫౮-౮ తె.గం. 5-28 స్వాతి ౫౧-౬ రా.గం.2-12 వరి ౨౬-౫౦ బాల ౧-౭ కౌల ౨౯-౪ అహః ౩౧-౫౦ ఉ.వ. 7-52 ం 9-28 అమృ ౨౯-౧ కృత్తి ౧ కుజః ౨౨-౨౭. తిరుమంగంబి వర్ష తి.వ. శ్లో. ౨-౩౪. |
| 31 | ౧౮ | ర | శుక్ర. చతుర్దశి ౫౬-౧౮ తె.గం. 4-18 విశాఖ ౪౯-౪౨ రా.గం 1-39 వరి ౨౨-౦ గర ౨౭-౪౫ అహః ౩౧-౫౧ ఉ.వ. 7-40 ం 9-14, తె.వ. 5-31 ం అమృ ౨౮-౧౧ రోహి ౩ రవిః ౪౯-౧౮. శ్రీ నమ్మాళ్వారు శాత్తుమొర, తిరుపతి శ్రీ గో.రా. స్వామివారి రథోత్సవం, తిరుమల శ్రీవారి జ్యేష్ఠాభిషేకం ప్రా॥ శ్లో. ౨-౨౪. |
| 1 | ౧౯ | బు | శని. ◯ పూర్ణిమ ౫౦-౫౨ రా.గం. 2-07 అనూరాధ ౪౭-౩౩ రా.గం. 12-48 శివం ౧౬-౩౫ విష్టి ౨౪-౭ అహః ౩౧-౫౨ ఉ.వ. 7-3 వ. అమృ ౨౨-౨౯ కృత్తికా ౧ బుధోదయః ౪౯-౧౯ అన్వాధానం, తిరుపతి శ్రీ గో.రా.స్వామి వారి బ్రహ్మోత్సవ అవభృథం, ధ్వజావరోహణము, ఏరువాక పూర్ణిమా, తిరుచానూరు శ్రీ పద్మావతీ తాయార్ల తెప్పోత్సవం సమాప్తి. శ్లో. ౨-౦౮. |

| | | | |
|---|---|---|---|
| 2 | ౨౦ | | ఆది. బ. పాడ్యమి ౪౬-౫౦ రా.గం. 12-30 జ్యేష్ఠ ౪౪-౩౫ రా.గం. 11-36 సిద్ధం ౧౦-౨౮ బాలవ ౧౮-౫౦ అహః ౩౧-౫౨ ఉ.వ. 6-7 ల 7-38 అమృ ౨౩-౪౧ దూష. తిరుమల శ్రీవారి జ్యేష్ఠాభిషేకం సమాప్తి, అప్పలాయిగుంట, నారాయణవనం, హృషీకేశ్ శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వార్ల గరుడోత్సవం. భో. ౨-౦౪. |
| 3 | ౨౧ | | సోమ. విదియ ౪౫-౧౮ రా.గం. 10-18 మూల ౪౧-౧ రా.గం. 10-11 సాధ్యం ౩-౪౩ శుభం ౫౨-౫౬ తైతులం ౧౪-౪ అహః ౩౧-౫౩ ఉ.వ. 7-8 ల 8-40, రా.వ. 8-39 ల 10-11 అమృ ౨౬-౦. భో. ౧-౫౫. |
| 4 | ౨౨ | రకుశు | మంగళ. తదియ ౩౫-౧౭ రా.గం. 7-53 పూ.షా. ౩౭-౦ రా.గం. 8-34 శుక్లం ౪౯-౦ వణి ౮-౧౮ అహః ౩౧-౫౪ ఉ.వ. 7-8 ల 8-38 తె.వ. 4-0 ల 5-31 అమృ ౨౫-౫౦ రోహిణి ౪ రవిః ౧౯-౧౨ కృత్తికా ౨ వృషభే మి. కుజః ౦-౧ మృగ ౨ వృషభే వక్రీ శుక్రః ౩౩-౫౬. భో. ౧-౪౫. |
| 5 | ౨౩ | | బుధ. చవితి ౨౯-౮ సా.గం. 6-26 ఉ.షా. ౩౨-౫౧ సా.గం. 6-55 బ్రాహ్మం ౪౧-౪౦ బవ ౨-౧౨ బాల ౨౯-౮ అహః ౩౧-౫౫ రా.వ. 10-38 ల 12-07 అమృ ౧౮-౦. అప్పలాయిగుంట, నారాయణవనం, హృషీకేశ్ శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వార్ల రథోత్సవం. భో. ౧-౩౫. |
| 6 | ౨౪ | శు | గురు. పంచమి ౨౨-౫౦ ప.గం.2-53 శ్రవణ ౨౮-30 సా.గం. 5-11 ఐంద్రం ౩౩-౩౨ తైతులం ౨౨-౫౦ అహః ౩౧-౫౬ రా.వ. 8-56 ల 10-26 అమృ ౪-౨౩ తిథి (౫+౬) ద్వయము, శుక్రమౌఢ్య ప్రారంభం, పశ్చాదస్తమితో శుక్రః ౨౫-౨. హృషీకేష్, అప్పలాయిగుంట, నారాయణవనం శ్రీ క.వెం. స్వామివార్ల బ్రహ్మోత్సవ అవభృథము, ధ్వజావరోహణము. భో. ౧-౨౬. |
| 7 | ౨౫ | రబు | శుక్ర. షష్ఠి ౧౭-౦ ప.గం. 12-34 ధనిష్ఠ ౨౪-౪౫ సా.గం. 3-41 వైధృతి ౨౬-౧౭ వణి ౧౭-౦ అహః ౩౧-౫౮ రా.వ. 10-27 ల 11-57 అమృ ౦-౨౨ మృగ ౧ రవిః ౪౯-౨౦ కృత్తికా ౨ వృషభే బుధార్యుధః ౨౫-౨౩ పష్టే పక్షః. మృగశిర కార్తె. భో. ౧-౧౬. |
| 8 (మే 1996) [illegible] | ౨౬ | శు | శని. సప్తమి ౧౧-౨౪ ఉ.గం. 10-24 శతభిషం ౨౧-౧౪ ప.గం. 2-16 విష్కం ౧౯-౧౪ బవ ౧౧-౨౪ అహః ౩౧-౫౮ రా.వ. 8-22 ల 9-54 అమృ ౪-౧౭ కృత్తికా ౩ కుజః ౩౫-౩౭. భో. ౧-౬. |
| 9 | ౨౭ | | ఆది. అష్టమి ౬-౨౮ ఉ.గం. 8-22 పూ.భా. ౧౮-౨౩ ప.గం. 1-8 ప్రీతి ౧౨-౪౧ కౌల ౬-౨౮ అహః ౩౧-౫౯ రా.వ. 10-23 ల 11-55 అమృ ౪-౩౯ అనధ్యాయః. భో. ౦-౫౭. |
| 10 | ౨౮ | శు | సోమ. నవమి ౨-౭ ఉ.గం. 6-38 ఏష్యా ౫౬-౨౧ తె.గం. 5-10 ఉ.భా. ౧౬-౧౨ ప.గం. 12-16 ఆయు ౬-౪౦ గర ౨-౭ వణి ౨౮-౧౦ అహః ౩౨-౦ రా.వ. 12-0 ల 1-36 అమృ ౯-౧౩ మృగ ౧ వక్రీ శుక్రః ౦-౫౩. భో. ౦-౪౭. |
| 11 | ౨౯ | రబు | మంగళ. ఏకాదశి ౫౬-౧౨ తె.గం. 4-16 రేవతి ౧౫-౬ ప.గం. 11-49 సౌభా ౧-౩౪ శోభ ౫౫-౧౮ బవ ౨౭-౨౦ అహః ౩౨-౦ అమృ ౫౭-౫ మృగ ౨ రవిః ౧౯-౨౮ త్యాజ్యాభావః కృత్తికా ౩ బుధార్యుధః ౧౨-౧౮ స్మార్త ఏకాదశి. భో. ౦-౩౭. |
| 12 | ౩౦ | రాకే | బుధ. ద్వాదశి ౫౫-౧౫ తె.గం. 3-53 అశ్విని ౧౫-౪ ప.గం. 11-48 అతి ౫౩-౪౩ కౌల ౨౫-౪౩ అహః ౩౨-౦ ఉ.వ. 7-49ల 9-35, రా.వ. 9-36 ల 11-14 అమృతా భావః హస్త ౩ రాహుః రేవతి ౧ కేతుః ౨-౧౮. వైష్ణవమార్గ ౧౧శి. భో ౦-౨౮. |
| 13 | ౩౧ | శు | గురు. త్రయోదశి ౫౫-౨౦ తె.గం. 3-56 భరణి ౧౬-౧౨ ప.గం. 12-17 సుక ౫౧-౧౮ గర ౨౫-౧౮ అహః ౩౨-౦౧ రా.వ. 12-44 ల 2-24 అమృ ౪-౦ కృత్తికా ౪ కుజః ౧౪-౩౭. భో. ౦-౧౮. |
| 14 | ౩౨ | రబు | శుక్ర. చతుర్దశి ౫౬-౫౩ తె.గం. 4-33 కృత్తిక ౧౮-౩౫ ప.గం. 1-14 ధృతి ౫౦-౪ భద్ర ౨౬-౭ అహః ౩౨-౦౨ త్యాజ్యాభావః అమృ ౧౨-౧౯ మృగ ౩ మిథునే మి. రవిః ౫౦-౦ మిథునసంక్రమణ ప్రయుక్త షడశీతి పుణ్యకాలః కృత్తికా ౪ బుధః ౧౭-౧. మాసశివరాత్రి. భో. ౦-౮. |
| 15 | ౧ | శు | శని. ● అమావాస్య ౫౯-౪౭ తె.గం. 5-37 రోహిణి ౨౨-౧౫ ప.గం. 2-42 శూలం ౪౯-౪౫ చతు ౨౮-౧౩ అహః ౩౨-౦౩ ఉ.వ. 6-12 ల 7-44, రా.వ. 8-44 ల 10-28 అమృ ౧౩-౪౬ రోహిణి ౪ వక్రీ శుక్రః ౨౫-౪౪ అన్వాధానం, పం.పి. యజ్ఞః, మిథున లోకం ౫-౨౮. |

# శ్రీ ధాతృనామ సంవత్సర అధిక ఆషాఢమాసః ఉత్తరాయణం
## గ్రీష్మ ఋతుః, కల్యబ్దాః ౫౦౯౭ శాలిశకాబ్దాః ౧౯౧౮ ఇంగ్లీష్ 1996

| | | | |
|---|---|---|---|
| శ కే | | కు బు శు | ర చం |
| — | మాసాదిచక్రం | | — |
| గు | | | రా |

| ఇంగ్లీషు | అరవం | గ్రహ గతులు | |
|---|---|---|---|
| 16 | ౨ | బుశు | ఆది. శుక్ల. ప్రతి. ౬౦-౦ పూర్తి మృగశిర ౨౬-౫౫ పా.గం. 4-34 గండం ౫౦-౨౩ కింస్తు ౩౧-౩౭ అహః ౩౨-౦౩ రా.వ. 1-46 ల 3-31 అమృ ౩-౧౨ రోహిణీ ౧ బుధః ౪౧-౫౨ ప్రాగుదితశుక్రః ౨౬-౩౫ యాగః శుక్రమౌఢ్య త్యాగం. ళో. ౫-౧౮. |
| 17 | ౩ | శు | సోమ. శు.ప్రతి. ౩-౨౮ ఉ.గం. 7-12 ఆర్ద్ర ౩౨-౩౪ రా.గం. 6-50 వృద్ధి ౫౧-౨౦ బవ ౩-౨౮ అహః ౩౨-౦౩ త్యాజ్యభావః, అమృ ౫-౧౨ రోహిణీ ౧ కుజః ౫౪-౪౪. చంద్రదర్శనం, ఉత్తర శృంగం, శూన్యార్ఘ, శ్రీ పెరియాళ్వారు ఉత్సవారంభం . ళో. ౫-౮. |
| 18 | ౪ | ర | మంగళ. విదియ ౮-౫౭ ఉ.గం. 9-0 పునర్వసు ౩౮-౫౩ రా.గం. 9-23 ధృవం ౫౨-౫౧ కౌల ౮-౫౭ అహః ౩౨-౦౩ ఉ.వ. 8-37 ల 10-23 అమృ ౩౨-౧౭ మృగ ౪ రవిః ౨౦-౫౨. ళో. ౪-౫౭. |
| 19 | ౫ | బు | బుధ. తదియ ౧౨-౪౫ ఉ.గం. 10-55 పుష్యమి ౪౫-౨౯ రా.గం. 12-01 వ్యాఘా ౫౪-౨౧ గర ౧౨-౪౫ అహః ౩౨-౦౩ ఉ.వ. 6-15 ల 8-01 అమృ ౧౧-౨౫ చవితితిథిః, రోహిణీ ౨ బుధః ౨౧-౧౨. ళో. ౪-౪౭. |
| 20 | ౬ | | గురు. చవితి ౧౭-౫౮ ప.గం. 1-0 ఆశ్రేష ౫౧-౫౬ రా.గం. 2-36 హర్ష ౫౬-౧౮ భద్ర ౧౭-౫౮ అహః ౩౨-౦౨ ప.వ. 2-12 ల 3-58 అమృ ౪౯-౩౦ పంచమీతిథిః ళో. [illegible]-౩౭. |
| 21 | ౭ | రబు | శుక్ర. పంచమి ౨౨-౪౫ ప.గం. 2-55 మఘ ౫౭-[illegible] తె.గం. 4-58 వజ్రం ౫౮-[illegible] బాల ౨౨-౪౫ అహః ౩౨-౦౨ పా.వ 3-47 ల 5-33 అమృ ౫౧-౧౭ శూన్యతిథిః, ఆర్ద్రా ౧ రవిః ౪౯-౨ రోహిణీ ౩ బుధః ౩౫-౦. ఆర్ద్రా కార్తె. ళో. ౪-౨౬. |
| జూన్ 1996 22 | ౮ | కుశు | శని. షష్ఠి ౨౬-౨౯ పా.గం. 4-25 పుబ్బ ౬౦-౦ పూర్తి సిద్ధి ౫౭-౪౫ తైతుల ౨౬-౨౯ అహః ౩౨-౦౨ ప.వ. 1-36 ల 3-20 అమృ ౪౫-౧౮ రోహిణీ ౨ కుజః ౩౬-౪౬ రోహిణీ ౩ శుక్ర [illegible] ౨౭-౩. ళో. ౪-౧౬. |
| 23 | ౯ | బు | ఆది. సప్తమి ౨౯-౧౯ పా.గం. 5-33 పుబ్బ ౨-౩౩ ఉ.గం. 6-50 వ్యతీ ౫౭-౧౫ వణి ౨౯-౧౯ అహః ౩౨-౦౨ ప. వ. 2-30 ల 4-12 అమృ ౪౭-౧౬ రోహిణీ ౪ బుధః ౩౮-౪౮. ళో. ౪-౬. |
| 24 | ౧౦ | | సోమ. అష్టమి ౩౦-౫౫ పా.గం. 6-11 ఉత్తర ౬-౨౫ ఉ.గం. 8-23 వరి ౫౫-౪౦ బవ ౩౦-౫౫ అహః ౩౨-౦౨ పా.వ. 5-9 ల 6-49 అమృ ౫౩-౨౧. ళో. ౩-౫౫. |
